ఆంధ్రజ్యోతి
20
అమరావతి కృష్ణా
www.andhrajyothy.com
ఆదివారం 27 ఆగస్టు 2017
Krishna

జయహో వెంకయ్య

- తెలుగు నేలపై ఉప రాష్ట్రపతికి ఘన స్వాగతం
- సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ కళా ప్రదర్శనలు
- వెలగపూడిలో పౌర సన్మానం



ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడిని సత్కరిస్తున్న సీఎం చంద్రబాబు



మాటల చమత్కారి, నెల్లూరు గడ్డపై పుట్టి, ఢిల్లీ వరకూ ఎదిగిన తెలుగు బిడ్డ ముప్పవరపు వెంకయ్య నాయుడు ఉపరాష్ట్రపతి పదవిని అధిరోహించిన తర్వాత తొలిసారిగా బెజవాడలో అడుగుపెట్టారు. పంచె కట్టులో 'పెద్ద'ల సభకు అధిపతిగా వచ్చిన ఆయనకు తెలుగు నేలపై ఘనస్వాగతం లభించింది. రాష్ట్ర సంప్రదాయాలను ప్రతిబింబించే కళాప్రదర్శనల మధ్య వెంకయ్య కాన్వాయ్ ముందుకు సాగింది. చిన్నారులు, పెద్దలు, ఉద్యోగులు, యువత, మహిళలు, కూలీలు అన్ని వర్గాలూ గన్నవరం విమానాశ్రయం నుంచి సీతమ్మవారి పాదాల వరకు స్వాగతహారం నిర్వహించాయి. తెలుగు జాతి రత్నం ఉన్నతమైన పదవి అధిరోహించినందుకు ప్రజలు ఉప్పొంగిన ఉత్సాహంతో కనిపించారు. నవ్యాంధ్ర రాజధాని వెలగపూడిలో అడుగిడిన వెంకయ్యకు ఘనంగా పౌర సన్మానం చేశారు.

6 లో

వీడని సందిగ్ధం

- ఊగిసలాటలో ఎంయూడీఏ వీసీ బదిలీ
- ఆయనకే ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించే అవకాశం
- జిల్లాలో అధికమవుతున్న ఇన్‌చార్జిల పాలన
- సతమతమవుతున్న పలు శాఖలు

12 లో

జిల్లా కేంద్రమైన మచిలీపట్నంతో పాటు పరిసర ప్రాంత అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఎంయూడీఏ (మచిలీపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) ఊగిసలాడుతోంది. ఆ సంస్థ వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి బదిలీపై సందిగ్ధం కొనసాగుతోంది. ఆయనను విద్యుత్, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ ఓఎస్‌డీగా బదిలీ చేసి నెల రోజులు కావస్తోంది. తిరిగి వేణుగోపాల్‌రెడ్డినే ఎంయూడీఏ ఇన్‌చార్జి వీసీగా నియమించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. మొత్తంగా జిల్లాలో ఇన్‌చార్జిల పాలన అధికమవుతోంది.



పొంచి ఉన్న గండి ముప్పు

- వరద సమయంలో ప్రమాదకరంగా తమ్మిలేరు కాజ్‌వే
- నెలల తరబడి రాకపోకలకు అంతరాయం
- రోజురోజుకూ కోతకు గురవుతున్న అప్రోచ్ రోడ్డు
- పట్టించుకోని అధికారులు

19

పత్తిని ముంచుతున్న వర్షాలు

- విజృంభిస్తున్న వేరుకుళ్లు తెగులు
- నిలువునా చచ్చిపోతున్న చెట్లు
- తీవ్ర ఆందోళనలో రైతులు

అధిక వర్షాలు పత్తి రైతులను నట్టేట ముంచుతున్నాయి. వేరుకుళ్లు తెగులు విజృంభించింది. పూత, పిందెలతో కళకళలాడుతున్న పత్తి చెట్లు ఈ తెగులు మహమ్మారి పుణ్యమా అంటూ నిలువునా చచ్చిపోతున్నాయి. వేలాది రూపాయల పెట్టుబడి పెట్టిన రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

3 లో



వేరుకుళ్లు వ్యాధి తెగులుతో దెబ్బతింటున్న పత్తి చేలు

క్రేజీ.. కేజీ... నోకియా-6

● ఆన్‌లైన్ బుకింగ్ జోష్
● సరికొత్త ఆండ్రాయిడ్ మొబైల్‌పై భారీ అంచనాలు
● స్పెసిఫికేషన్స్ అదుర్స్



Nokia 6 Specs

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): ప్రముఖ మొబైల్ సంస్థ 'నోకియా' ఆన్‌లైన్ వేదికగా ఆండ్రాయిడ్ సిరీస్‌లో '6' మోడల్‌ను మార్కెట్‌లోకి తీసుకురావటంతో మొబైల్ వినియోగదారుల్లో జోష్ నెలకొంది. ఆన్‌లైన్‌లోనే విక్రయాలు జరుపుతున్న నోకియా-6 మొబైల్‌పై భారీ అంచనాలు నెలకొనటంతో విపరీతంగా బుకింగ్స్ జరుగుతున్నాయి. ఈ ఫోన్ షోరూమ్‌లోకి రావటానికి ఇంకా సమయం పడుతుంది. నోకియా ఫోన్లు అంటే నాణ్యతలో వాటి బ్రాండే వారు. స్పెసిఫికేషన్స్‌లో ఫీచర్లు తక్కువగా ఉన్నా వీటి పనితీరు దానికి రెట్టింపు ఉంటుంది. అలాంటిది స్పెసిఫికేషన్స్‌లోనే హై ఎక్స్‌పెక్టేషన్స్ ఉంటే మరింతగా వాటి సామర్థ్యం ఉంటుందన్నది వినియోగదారుల అభిప్రాయం. ఆండ్రాయిడ్ సిరీస్‌లో పలు ఫోన్లను నోకియా మార్కెట్‌లోకి తీసుకు వచ్చినా రాని క్రేజ్ 'నోకియా - 6'కు వచ్చింది. ఇందులోని స్పెసిఫికేషన్స్‌ను చూస్తే.. ఫోన్ చాలా ఆకర్షణీయంగా ఉన్నాయి. ఐ ఫోన్‌ను తలదన్నే ఆకర్షణీయరూపం దీని సొంతం. ధృఢమైన మెటల్‌తో తయారుచేయటం వల్ల కిందపడినా పగలదు. ముందు భాగం అంతా గొరిల్లా గ్లాస్ ఉంటుంది. కింద పడినా కనీసం చిన్న గాట్లు కూడా పడవు. ఈ ఫోన్ 5.5 అంగుళాలు ఉంటుంది. హైడెఫినిషన్ (హెచ్‌డీ) క్వాలిటీతో ఉంటుంది. డాల్బీ సౌండ్ దీని ప్రత్యేకత. ముందు 8 మెగాపిక్సెల్, వెనుక 16 మెగాపిక్సెల్ కెమెరా ఉంటుంది. ఫింగర్ ప్రింట్ సెన్సర్ ద్వారా లాక్, అన్‌లాక్ చేసుకోవచ్చు. ఆండ్రాయిడ్ నౌగట్ సాఫ్ట్‌వేర్ మీద ఈ ఫోన్ పనిచేస్తుంది. ప్రస్తుత జెనరేషన్‌లో ఉపయోగిస్తున్న స్నాప్ డ్రాగన్ 430 ప్రాసెసర్ ఇందులో ఉంటుంది. ఈ మొబైల్‌లో 32 జీబీ స్టోరేజ్ సామర్థ్యం ఉంటుంది. 128 జీబీ మైక్రో ఎస్‌డీ కార్డును మొబైల్‌లో వేసుకోవచ్చు. ఈ మొబైల్ మొత్తం ఐదు రంగుల్లో ఆన్‌లైన్ మార్కెట్‌లోకి వచ్చింది. నల్ల రంగు మొబైల్‌కు 4జీబీ ర్యామ్ ఉండగా.. మిగిలిన రంగుల మొబైల్స్ 3 జీబీ ర్యామ్‌ను కలిగి ఉంటాయి.



● ఫండమెంటల్ జాబితాలో లేని షేర్లను అమ్మేయండి

● డాక్టర్ జి. శ్యామ్ ప్రసాద్, ప్రముఖ స్టాక్ ఎనలిస్ట్

డివిడెండ్ ఇవ్వని సంస్థల షేర్లు వదిలించుకోండి!

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): డివిడెండ్ ఇవ్వని సంస్థల షేర్లను వదిలించుకోవ టమే ఉత్తమం! ఇప్పటి వరకు ఒక్కసారి కూడా మీకు డివిడెండ్ చెల్లించక పోతే ఆ సంస్థల షేర్లను వదిలించుకోవటం మంచిది. ప్రస్తుత మార్కెట్ బూమ్‌లో డివిడెండ్ ఇవ్వని సంస్థల షేర్లు కూడా మంచిగా లాభాల్లో ఉన్నట్టుగా కనిపిస్తూ ఉండవచ్చు. మీకు డివిడెండ్ ఇవ్వకపోతే ఆ సంస్థ విశ్వసనీయత ప్రశ్నార్థకంగా ఉంటుంది. ఇప్పుడు మార్కెట్ బాగా ఉంది కాబట్టి ఈ షేర్లను అమ్ముకోవటం పెద్ద కష్టమేమీ కాదు. డివిడెండ్ ఇచ్చే కంపెనీలకు సంబంధించి మీరు కొన్ని విషయాలను గమనిస్తూ ఉండాలి. పెద్ద పెద్ద సంస్థలు కూడా ఒక్కోసారి కొన్ని ప్రత్యేక పరిస్థితుల వల్ల డివిడెండ్ చెల్లించవు. ఉదాహరణకు టాటా మోటార్స్ కూడా ఇటీవల కాలంలో డివిడెండ్లను చెల్లించలేదు. అంతమాత్రాన ఆ సంస్థ షేర్లను అమ్ముకోమని నేను చెప్పటం లేదు. టాటా మోటార్స్ షేర్ హోల్డర్లకు పూర్తిగా డివిడెండ్ చెల్లించకుండా ఉన్న సందర్భాలు లేవు. కాస్త అటు, ఇటుగా ఆలస్యమైనా క్రమం తప్పకుండా డివిడెండ్లను షేర్ హోల్డర్లకు చెల్లిస్తుంది. ఇలాంటి సంస్థల విషయంలో ఏమాత్రం తొందర పడనవసరం లేదు. ఇప్పుడున్న బూమ్ మార్కెట్ పరిస్థితులలో ఫండమెంటల్‌గా బలంగా లేని చిన్న చిన్న సంస్థల షేర్లు కూడా అనూహ్యంగా పెరిగాయి. ఉదాహరణకు రూ. 10 ముఖ విలువ కలిగిన షేర్ రూ. 5 నుంచి అసాధారణంగా రూ. 50 ఉంటే వీటిని కూడా షేర్ హోల్డర్లు తక్షణం వదిలించుకుంటేనే మంచిది.



● ఫండమెంటల్ షేర్స్ తక్కువుగా ఉన్నాయని తక్షణం అమ్ముకోవద్దు

ప్రస్తుతం షేర్ మార్కెట్‌లో ఫార్మా, ఐటీ సెక్టార్లు చాలా బలహీనంగా ఉన్నాయి. ఫండమెంటల్ షేర్స్‌లో ఇవి కూడా ఒకటి అయినప్పటికీ, అంతర్గత వివాదాలు, పాలసీ మేటర్స్ వల్ల షేర్లు బలంగా ఉండటం లేదు. వీటి ధరలు కూడా తగ్గుతున్నాయి. ఇలాంటి పరిస్థితులలో షేర్ హోల్డర్లు స్థిరమైన వైఖరితో ఉండాలి.

ఉదాహరణకు ఇటీవల జరిగిన ఒక వివాదాన్ని చూద్దాం... ఇన్ఫోసిస్ చాలా మంచి కంపెనీ. ఆ సంస్థలో కొన్ని పాలసీ మ్యాటర్స్ విషయమై అంతర్గతంగా వివాదం నడుస్తోంది. విశాల్ సిక్కా స్థానంలో నందన్ నీలేకని బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఇంతకీ ఆ సంస్థలో తలెత్తిన పాలసీ అంశం ఏమిటంటే.. కంపెనీలో పెద్ద వాళ్ల పెద్ద వేతనాలు పొందుతున్నారు. చిన్న వాళ్లు అంతగా వేతనాలు పొందలేకపోతున్నారు కాబట్టి.. వారికి మెరుగైన వేతనాలు ఇవ్వటానికి పెద్ద వాళ్లు తమ వేతనాలలో కొంత తగ్గించుకోవాలని ఇన్ఫోసిస్ పితామహులు నారాయణమూర్తి చెబుతున్నారు. ఈ అంశం ఇన్ఫోసిస్‌లో అంతర్గత వివాదంగా మారటం వల్ల షేర్ల ధరలు పడిపోయాయి. అంతమాత్రాన ఈ సంస్థ నుంచి తప్పుకోనవసరం లేదు. ఎందుకంటే ఈ సంస్థలో ఉన్నవి ఫండమెంటల్ షేర్స్ కాబట్టి షేర్ హోల్డర్లు స్థిర అభిప్రాయంతో ఉండాలి.

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : సెప్టెంబర్ 6 నుంచి నవంబరు 30 వరకు అందుబాటులో ఉన్నాయి.


కాటేజీలు : అక్టోబరు 25 నుంచి నవంబరు 30వ తేదీ వరకు అందుబాటులో ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

ఆర్జితం : అక్టోబర్ 26వ తేదీకి కల్యాణోత్సవం, దీపాలం కరణ, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్‌సేవ విశేష పూజా టిక్కెట్ల ను శుక్రవారం జారీ చేస్తారు.సెప్టెంబరు 23 నుంచి బ్రహ్మోత్స వాల నేపథ్యంలో గరుడోత్సవం రోజు మినహా మిగిలిన రోజుల్లో అందుబాటులో ఉన్న ప్రకారం 300 టికెట్లను జారీ చేస్తారు.

గమనిక : ఇప్పటి వరకు 60 రోజులు ముందుగా జారీ చేస్తున్న నిజపాదం, సుప్రబాతం, అష్టాదళ పాదపద్మారాధన సేవలు ఈ కౌంటర్‌లలో జారీ చేయటం నిలిపివేశారు.

● రూ.300 టికెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టికెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టికెట్ల కోసం వెళ్ళే భక్తులు తమ గుర్తింపు కార్డును, టికెట్లు ఎవరికి తీసుకుంటు న్నారో వారి గుర్తిం పు కార్డులు కూడా తీసుకువెళ్ళాలి. సేవా టికెట్లు 60 రోజులు ముందుగా, ప్రత్యేక దర్శనం టికెట్లు, కాటేజీలు 120 రోజులు ముందు ఖాళీగా ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 నుంచి తొమ్మిది గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 3.30 - 4.30 గంటల మధ్య స్వర్ణపుష్పార్చన
- సాయంత్రం 6- 6.30 పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

పత్తిని ముంచుతున్న వర్షాలు

●విజృంభిస్తున్న వేరుకుళ్లు తెగులు ●నిలువునా చచ్చిపోతున్న చెట్లు ● ఆందోళనలో రైతులు

(కంచికచర్ల)

అధిక వర్షాలు పత్తి రైతులను నట్టేట ముంచుతున్నాయి. వేరుకుళ్ల తెగులు విజృంభించింది. పూత, పిందెలతో కళకళలాడుతున్న పత్తి చెట్లు ఈ తెగులు మహమ్మారి పుణ్యమా అంటూ దెబ్బతింటున్నాయి. నిలువునా చచ్చిపోతున్నాయి. వేలాది రూపాయల పెట్టుబడి పెట్టిన రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

ఈ ఏడాది జిల్లాలో 1.30 లక్షల ఎకరాల్లో పైగా రైతులు పత్తి సాగు చేశారు. కౌలు కాకుండా ఇప్పటికే ఎకరానికి 15 వేల నుంచి 20 వేల రూపాయల దాకా పెట్టుబడి అయింది. పత్తి చేలు ఏపుగా పెరిగాయి. పూత, పిందెలతో చేలు కళకళలాడుతున్నాయి. ఆశాజనకమైన దిగుబడులు వస్తాయన్న సంతోషంతో రైతులు ఉన్నారు. కొద్ది రోజుల నుంచి ప్రతి రోజూ ఏదో ఒక సమయంలో వర్షం పడుతున్నది. అధిక వర్షాల వల్ల పత్తి చేలు నిలువునా దెబ్బ తింటున్నాయి. నీళ్ల నిల్వ ఉండటం, తేమ ఆరకపోవటం, గాలి తగలనందున వేరుకుళ్ల వ్యాధి శిలీంధ్రాలు అభివృద్ధి చెందాయి. వేళ్ల వ్యవస్థ దెబ్బతినటంతో సరైన పోషకాలు అందకపోవటం వల్ల చెట్లు నిలువునా మాడినట్టుగా ఎండిపోతున్నాయి. ఆకులు మొత్తం రాలిపోయి కొమ్మలు మాత్రమే మిగులుతున్నాయి.

తిరిగి చిగురించే ఆశ కూడా కనిపించటం లేదు. ముఖ్యంగా పల్లపు భూములు, లోతట్టు పొలాల్లో వేరుకుళ్ల వ్యాధి ఉధృతంగా కనిపిస్తున్నది. పలు గ్రామాల్లో ఈ తెగులు ఆనవాళ్లు కనిపిస్తుండగా, కంచికచర్ల మండలం కీసర గ్రామం పరిధిలో ఎక్కువగా ఉంది. ముఖ్యంగా ఎస్సీలు సాగు చేసిన పత్తి చేలల్లో ఈ తెగులు ఉధృతంగా ఉంది. కాపుకు వచ్చిన పత్తి చెట్లు కళ్ల ముందే చచ్చిపోతుండటంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ మధ్యకాలంలో వేరుకుళ్ల తెగులు పెద్దగా కనిపించలేదు. వర్షాలు తక్కువ కావటం వల్ల ఈ తెగులు ఆశించలేదు. పదిరోజుల నుంచి కురుస్తున్న వర్షాల వల్ల వేరుకుళ్ల తెగులు శిలీంధ్రాలు వ్యాప్తి చెందాయని వ్యవసాయాధికారులు అంటున్నారు.

నల్లగా మాడిపోయి చచ్చి పోయిన చెట్లు ఇక బతికే అవకాశం లేకపోవటంతో రైతులు కన్నీళ్లు పెడు తున్నారు. ప్రస్తుతం వడలిపోయిన చెట్లు, కొన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లయితే తిరిగి కోలుకుంటాయని అధికారులు చెపు తున్నారు. ఈ తెగులు ఉధృతి గురించి వ్యవసాయ శాస్త్రవేత్తల దృష్టికి తీసుకువెళ్లినట్టు మండల వ్యవసాయాధికారి సురేష్ చెప్పారు.



వేరుకుళ్లు వ్యాధి తెగులుతో దెబ్బతిన్న పత్తి చేలు

చేలల్లో నీళ్లు లేకుండా చూడాలి

పత్తి చేలు భారీ వర్షాలను, ముంపును తట్టుకోలేవు. లోతట్టు, పల్లపు భూముల్లో నీళ్లు నిలబడకుండా, బయటకు వెళ్లేటట్టుగా చూడాలి. వేరుకుళ్ల వ్యాధి శిలీంధ్రాల నివా రణకు ఎకరానికి కార్బెంజిడిమ్ 200 గ్రాములు లేదా, కాపర్ ఆక్సీక్లోరైడ్ 600 గ్రాముల మందును చెట్ల మొదళ్ల వద్ద పిచికారి చేయాలి. ట్రైకోడెర్మావిరిడి రెండు కిలోలు పత్తి సాళ్ల మధ్యలో వేయాలి. నీరు పోయిన తర్వాత ఎకరానికి 20 కిలోల యూరియా, పది కిలోల పోటాష్‌ను కలిపి చల్లుకోవాలి. పొలం ఆరిన తర్వాత పైపాటు చేయాలి. రెండు శాతం యూరియా, లేదా ఐదు గ్రాముల పోటాషియం నైట్రేట్‌ను రెండు రోజుల కొకసారి పిచికారి చేయాలి.

రమణమూర్తి, ఏడీఏ నందిగామ

కాపుకు వచ్చిన చెట్లు చచ్చిపోతున్నాయి



పత్తి చేలు ఇప్పుడే కాపుకు వంగుతున్నాయి. అధిక వర్షాలు, గాలులు వల్ల ఇంతకు ముందు గూడ, పూత రాలిపోయేది. ఇప్పుడు ఏకంగా చెట్లు చచ్చిపోతున్నాయి. ఎన్ని మందులు పిచికారి చేసిన చెట్లు తిరిగి జీవం పోసుకునే అవకాశం లేదు.

బోళ్ల ప్రసాదరావు, రైతు

ఎకరానికి 20 వేలు పెట్టుబడి అయింది



ఇప్పటికే ఎకరానికి 20 వేల రూపాయల దాకా పెట్టుబడి అయింది. కీసర చేలల్లో ఈ వేరుకుళ్ల తెగులు ఎక్కువగా ఉంది. అధికారులు వచ్చి చూసి వెళ్లారు. కాపుకు వచ్చిన చెట్లు చచ్చిపోతుండటంతో తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చింది.

కలతోటి జయరాజు, రైతు

పోలవరం పర్యటనకు గుడ్లవల్లేరు విద్యార్థిని

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు మండలం చంద్రాల గ్రామానికి చెందిన ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థిని సింధూర ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన నవ్యాంధ్ర ప్రదేశ్ నిర్మాణం అనే అంశంపై జిల్లాస్థాయిలో నిర్వహించిన పోటీల్లో ప్రథమ బహుమతిని సాధించింది. విజేతలను పోలవరం, పట్టిసీమలకు విద్యాశాఖ ఆధ్వర్యంలో పర్యటనకు తీసుకు వెళ్లారు. సింధూరకు జిల్లా నుంచి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి పోలవరం నిర్మాణ ప్రాంతాలను, పట్టిసీమ ప్రాజెక్టలను చూపించారు. వాటి విశిష్టతలను వివరించారు. 13 జిల్లాల విజేతలను విహారయాత్రకు తీసుకెళ్ళినట్టు రమాదేవి తెలిపారు.



పోలవరం ప్రాజెక్ట్ పనులను పరిశీలిస్తున్న చంద్రాల విద్యార్థిని సింధూర, ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి

ఎన్‌టీఎస్‌ఈ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

మచిలీపట్నం-టౌన్: రాష్ట్రస్థాయిలో నవంబరు 5వ తేదీన జరుగనున్న నేషనల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ (ఎన్‌టీఎస్‌ఈ) పరీక్షకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు డీఈవో డి.దేవానందరెడ్డి తెలిపారు. కేంద్రీయ విద్యాలయంలో సీబీఎస్‌ఈ, ఐసీఎస్‌ఈ విద్యాలయంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు సెప్టెంబరు 18వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 200 రూపాయలు పరీక్ష ఫీజు హెచ్‌ఎంలకు చెల్లించాలన్నారు.

రుణాల వివరాల కోసం మానిటరింగ్ సెల్

మచిలీపట్నం-టౌన్: వివిధ కార్పొరేషన్ల రుణాల మంజూరు వివరాలు తెలుసుకునేందుకు శనివారం కలెక్టరేట్‌లో ఒక మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేశారు. ఎస్సీ కార్పొరేషన్ ఉద్యోగి దుర్గారావును కలెక్టరేట్‌లో స్పెషల్ సెల్‌లో నియమించారు. వివిధ బ్యాంకుల ద్వారా రుణాలు అందించేందుకు, లబ్ధిదారులకు సబ్సిడీ వివరాలు అందించేందుకు, బ్యాంకులో రెండు ఖాతాలు తెరవడం తదితర సమాచారం తెలుసుకునేందుకు ఈ ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసినట్టు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సత్యనారాయణ తెలిపారు.

రజకుల సమస్యలపై ధర్నా రేపు

పెడన: రజక వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈనెల సోమవారం ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా, ఆందోళన నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి కాటూరి నాగభూషణం తెలిపారు. రజక వృత్తిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శనివారం పెడనలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నేటికీ రజక వృత్తిదారులు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా వారిపై గ్రామీణ ప్రాంతాల్లో దాడులు, అత్యాచారాలు జరుగుతున్నాయన్నారు. రజకుల సామాజిక రక్షణ చట్టం కోసం పోరాడుతున్నామన్నారు. అనారోగ్యంతో మృతి చెందిన వృత్తిదారులకు ఐదు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రజక సొసైటీలకు ఎక్కడా కూడా రుణాలు ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు. బ్యాంకులతో సంబంధం లేకుండా సొసైటీలకు 90 శాతం సబ్సిడీపై రుణాలు ఇవ్వాలని, గ్రామాల్లో రజకులకు చెరువులు కేటాయించాలని, దోబీఘాట్‌ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ నాయకుడు పంచల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

పేపర్ కంపెనీలకు ప్రభుత్వం ఫిదా

చందర్లపాడు: పేపర్ కంపెనీల అక్రమాలను అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు విమర్శించారు. సుబాబుల్ రైతుల సమస్యలపై అధ్యయనం చేసేందుకు సీపీఎం, సీపీఐ బృందం నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో పలు గ్రామాలలో పర్యటించింది. ఈ సందర్భంగా ముప్పాళ్లలో మధు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే కంపెనీలు తక్కువ ధరకు కర్ర కొనుగోలు చేస్తున్నాయని, అది కూడా పూర్తిగా దళారుల చేతుల్లోకి కొనుగోళ్లు వెళ్లాయన్నారు. సుబాబుల్ రైతుల నడ్డివిరిచేలా రాష్ట్ర ప్రభుత్వం 143, 490 జీవోలను అమలు చేసి కంపెనీలకు దోచిపెడుతున్నాయని విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఈ రెండు నియోజకవర్గాల్లో కొనుగోళ్లు మందగించాయని ఆరోపించారు. అధికారంలోని వచ్చి మూడేళ్లయినా ఎస్‌పీఎం బకాయిలు వసూలు చేయడం ప్రభుత్వానికి చేతకాలేదన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి సుబాబుల్ రైతుల సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన చేపడతామన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు యార్లగడ్డ జోయ, డి.రఘు, వై.కేశవరావు, చనుమోలు సైదులు, సయ్యద్ ఖాసిం, సీపీఐ జిల్లా కార్యదర్శి అక్కినేని వనజ, చుండూరు సుబ్బారావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి మధు

రైతు సమరభేరి దేనికోసం?

గుడివాడ టౌన్: రాష్ట్ర విభజనతో రూ. 16 వేల కోట్లు లోటు ఉన్నప్పటికీ రైతు రుణమాఫీ చేసి, పట్టిసీమ ద్వారా రైతాంగానికి మేలు చేసిన చంద్రబాబు ప్రభుత్వాన్ని ఆశీర్వదించాల్సిందిబోయి విమర్శించడం దారుణమని తెలుగు రైతు జిల్లా ఉపాధ్యక్షుడు కామినేని శ్రీరామకృష్ణప్రసాద్ అన్నారు. తన నివాసంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తోటపల్లి రిజర్వాయర్, చింతలపూడి ఎత్తిపోతల, గండికోట రిజర్వాయర్ తదితర నీటి పథకాలను ప్రవేశపెట్టి పూర్తిచేసినందుకా మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు రైతు సమరభేరి నిర్వహించేది అని విమర్శించారు. వై.ఎస్. ప్రభుత్వంలో రైతులు ఇబ్బందులు పడ్డారని, ఆధునీకరణ పనుల పేరుతో కోట్లు దండుకున్నారని, అప్పుడు విమర్శించని వడ్డే చంద్రబాబు ప్రభుత్వం రైతులకు అన్ని విధాల చేదోడు, వాడుగా నిలుస్తున్నప్పటికీ సెప్టెంబర్ 17న రైతు సమరభేరి నిర్వహిస్తామని ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు.చంద్రబాబు చేసే మంచి పనులను హర్షించండి, అభివృద్ధిని కాంక్షించండి అని హితవు పలికారు.

సినిమాలు

చల్లపల్లి: సాగర్: అర్జున్‌రెడ్డి, **కోమల:** వివేకం, **కమల్:** జయ జానకి నాయక, **అవనిగడ్డ: వెంకటేశ్వర:** జయ జానకి నాయక, **రామకృష్ణ:** అర్జున్‌రెడ్డి

గ్యాస్ సమాచారం

అవనిగడ్డ: విజయకృష్ణ గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 272381- సరఫరా తేదీ: ఆగస్టు 29 లోపు, **చల్లపల్లి:** శ్రీ సత్యసాయి గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 223911 -సరఫరా తేదీ: ఆగస్టు 27న

(ఆగస్టు 26వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి)

ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు


మోపిదేవిలో స్వామిని దర్శించుకుంటున్న భక్తులు


వేకనూరులో పూజలు చేస్తున్న భక్తులు


అవనిగడ్డలో ఎంపీపీ కనకదుర్గ..రాఘవ దంపతులు..

మోపిదేవి: మండలంలో వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన చలువపందిళ్లలో విభిన్న ఆకారాల్లో ఉన్న గణేష్ విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. తొమ్మిది రోజులపాటు నిర్వహించే ఈ మహోత్సవాల్లో భాగంగా మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, పెదకళ్లేపల్లి దుర్గానాగేశ్వరస్వామి ఆలయాల్లో మట్టితో తయారు చేసిన విగ్రహాలను ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామిని దర్శించుకుని పూజలు చేశారు.

హిందూ సంస్కృతీ, సంప్రదాయాలు ఎంతో ఘనమైనవి: డీఎస్పీ

నాగాయలంక: సనాతన హిందూ సంస్కృతీ, సంప్రదాయాలు ఎంతో ఘనమైనవని అవనిగడ్డ డీఎస్పీ ఎస్.ఖాదర్‌బాషా అన్నారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక ప్రసన్న గణపతి ఆలయంలో 60వ వార్షికోత్సవాలను ఆయన ప్రారంభించారు. ఉత్సవ పందిరిలోని కళావేదికలో దాతలు ఏర్పాటు చేసిన భారీ వినాయకుని విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ, హిందూ సంస్కృతీ, సంప్రదాయాల్లో వైజ్ఞానిక అంశాలు ముడిపడి ఉన్నాయన్నారు. ప్రజలు సమత, మమతా భావాలతో మెలిగి పండుగలు చేసుకోవాలని తెలిపారు. అనంతరం వరసిద్ధి వినాయక వ్రతం, సరస్వతీ పూజల్లో కూర్చున్న విద్యార్థులకు పూజా సామాగ్రి, పెన్ను, పుస్తకాలను అందజేశారు. ఆర్యవైశ్య ప్రముఖులు చిట్టా సాంబశివరావు వంద మందికి మట్టి వినాయకుని ప్రతిమలను అందజేశారు. బ్రహ్మశ్రీ కూరపాటి రాధాకృష్ణమూర్తి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఎస్సై కె.రాజారెడ్డి


ఉత్సవాలను ప్రారంభిస్తున్న డీఎస్పీ ఖాదర్‌బాషా

దంపతులు, ఎంపీపీ సజ్జా గోపాలకృష్ణ, బొర్రా వెంకటేశ్వరరావు, చిట్టా వెంకట పూర్ణచంద్రరావు, తలశిల వెంకట చిదంబరరావు, మాదివాడ నిరంజనరావు తదితరులు పాల్గొన్నారు. పెదగౌడపాలెంలో నాగాయలంక పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ బొర్రా వెంకటేశ్వరరావు, బొర్రా బసవేశ్వరరావు పాల్గొన్నారు.

రెండోవార్డు...

అవనిగడ్డ : స్థానిక రెండో వార్డులో ఏర్పాటు చేసిన వినాయకుని ఉత్సవ విగ్రహానికి ఎంపీపీ బి.కనకదుర్గ, టీడీపీ వాణిజ్యసెల్ విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు బండే రాఘవలు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

వేకనూరులో ఏర్పాటు చేసిన చవితి పందిరిలో గ్రామానికి చెందిన హరిబాబు దంపతులు స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పులిగడ్డ చౌరస్తాలో టీడీపీ నాయకులు మండలి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పందిరిలో పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. మండలి వెంకటేశ్వరరావు పర్యవేక్షించారు.

కోడూరు మండలం..

కోడూరు: మండలంలోని వి.కొత్తపాలెం, మాచవరం, జయపురం, కోడూరు ఐదవ వార్డు, ఉల్లిపాలెం, మెరకగౌడపాలెంతోపాటు పలు గ్రామాల్లోని వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయటంతో భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

చల్లపల్లి..

చల్లపల్లి: మండలంలో వాడవాడలా గణపతి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. లక్ష్మీపురం విద్యాగణపతి స్వామి దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కేసీపీ సీవోవో జి.వెంకటేశ్వరరావు..అనూరాధ దంపతులు పూజలు జరిపారు. శనివారం ఉదయం సహస్ర నామార్చనలు జరిపారు. డీజీఎం ఎం.రామ్మోహనరావు, కమిటీ సభ్యులు పర్యవేక్షిస్తున్నారు. చల్లపల్లి సెంటర్‌లో శ్రీలక్ష్మీగణపతిస్వామి దేవాలయం వద్ద టాక్సీ ఓనర్స్..వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యార్లగడ్డ శ్రీనివాసరావు దంపతులు పూజలు నిర్వహించారు.


హోమం నిర్వహిస్తున్న యార్లగడ్డ శ్రీనివాసరావు, నాదెళ్ల వెంకట నరసయ్య దంపతులు

భక్తిశ్రద్ధలతో శ్రీలక్ష్మీగణపతి హోమం

చల్లపల్లి: స్థానిక శ్రీలక్ష్మీ గణపతి దేవాలయం వద్ద శనివారం శ్రీలక్ష్మీగణపతి హోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అఖిల భారత నారా లోకేష్ సేవాసమితి అధ్యక్షుడు యార్లగడ్డ శ్రీనివాసరావు, కోశాధికారి నాదెళ్ల వెంకట నరసయ్య దంపతులు పీటలపై కూర్చుని హోమాన్ని నిర్వహించారు. ట్యాక్సీ ఓనర్స్.. వర్కర్స్ అసోసియేషన్ సహకారంతో ప్రధానార్చకులు వేమూరి శ్రీనివాసశాస్త్రి నేతృత్వంలో హోమాన్ని జరిపించారు. పట్టిసీమ ఫలాలు మరింతగా రైతులకు అందాలనీ, పోలవరం ప్రాజెక్టు, అమరావతి నిర్మాణం త్వరగా పూర్తికావాలని హోమాన్ని నిర్వహించినట్టు యార్లగడ్డ తెలిపారు. ఆలయం.. చవితి పందిట్లో ఉత్సవ మూర్తులకు విశేష అలంకారాలు చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఉభయ దాతలు యార్లగడ్డ, నాదెళ్లలను ఆలయ కమిటీ సభ్యులు నర్రా సురేంద్ర(చిన్ని), రేవతి వెంకటేశ్వరరావు ప్రభృతులు సత్కరించారు. టీడీపీ మండల అధ్యక్షుడు మోర్ల రాంబాబు, పురిటిగడ్డ సర్పంచ్ పరుచూరి సురేష్, ప్రసాద్, పెద్దబ్బాయ్, శ్రీనివాసరావు, వడ్లమూడి గోపీచంద్, షేక్ నబీఘోరి, టాక్సీ ఓనర్లు, వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలను సద్వినియోగం చేసుకోవాలి

కోడూరు: చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి బి.లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం స్థానిక వెలుగు కార్యాలయం వద్ద న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ, ఐపీసీ 100 సెక్షన్ ప్రకారం అత్యాచారం చేస్తున్న సమయంలో ఆ వ్యక్తిపై


సదస్సులో ప్రసంగిస్తున్న న్యాయమూర్తి లక్ష్మీనారాయణ

మహిళ దాడి చేసి హత్యచేసినా ఎటువంటి నేరం ఉండదని తెలిపారు. నిర్భయ చట్టం మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మహిళా చట్టాలపై ఆయన అవగాహన కల్పించారు. ఏజేఎఫ్‌సీఎం హెచ్.అమర రంగేశ్వరరావు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వనజాక్షి, ఉపాధ్యక్షురాలు నాగమణి, ఏపీఎం చంద్రమౌళి, వెలుగు కార్యాలయ సీసీ ఎన్.నాగరాజ్యం,సిహెచ్.జ్యోతి, జి.సువర్ణకుమారి, మహిళా మండలి అధ్యక్షురాళ్లు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

ఎదురుమొండిలో వరిసాగుకు శ్రీకారం

ఎదురుమొండి (నాగాయలంక): ఎట్టకేలకు ఎదురుమొండి దీవుల్లో వరిసాగుకు రైతులు శ్రీకారం చుట్టారు. శనివారం ఎదురుమొండి రిజర్వాయర్ నుంచి పంట కాలువలకు సాగునీటిని ఎదురుమొండి సర్పంచ్ నాయుడు బాబురావు, నీటిసంఘం అధ్యక్షులు నాయుడు మస్తానరావులు లాకులను ఎత్తి దిగువకు విడుదల చేశారు. గత ఐదు సంవత్సరాల నుంచి రిజర్వాయర్ నిండకపోవటం, సకాలంలో వర్షాలు కురవకపోవటంతో రైతులు వరిసాగును చేపట్టలేదు. ఈ ఏడాది గుంటూరు జిల్లాలోని రాజుకాలువకు ప్రభుత్వం ముందుగా సాగునీరు విడుదల చేయటంతో ఎత్తిపోతల ద్వారా రిజర్వాయర్‌ను నీటితో పూర్తిగా నింపారు. వర్షాలు కూడా ఆశాజనకంగా ఉండటంతో వరిసాగుకు రైతులు సంసిద్ధంగా ఉన్నారు.

నారుమళ్లుపోసే పనిలో రైతులు

ఎదురుమొండి, బ్రహ్మయ్యగారిమూల, బొడ్డువారిమూల, కృష్ణాపురం, యేసుపురం, జింకపాలెం, గొల్లమంద గ్రామాల్లో నారుమళ్ల పనులను ప్రారంభించారు. సైకం వెంకటేశ్వరరావు, లోకేశ్వరరావు, సాంబశివరావు, నాగేశ్వరరావు, నాంచారయ్య, అంకరాజు, రాఘవరావు, నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

సేవకు నిర్వచనం మదర్ థెరిస్సా


థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న తహసీల్దార్ భిక్షారావు

చల్లపల్లి : సేవకు నిర్వచనం మదర్ థెరిస్సా అని తహసీల్దార్ బి.భిక్షారావు పేర్కొన్నారు. సేవామూర్తి థెరిస్సా 108వ జయంతిని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మదర్ చిత్రపటానికి తహసీల్దార్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనాథల పాలిట మాతృమూర్తిగా థెరిస్సా నిలిచారన్నారు. మదర్ చూపిన బాటలో ప్రతి ఒక్కరూ పయనిస్తూ తోటివారికి సేవలందించాలని కోరారు. ఆర్ఐ కిరణ్మయి, సిహెచ్.నీలిమ, సర్వేయర్ కిషోర్‌బాబు, కె.జ్యోత్స్న, వీఆర్వోలు వెంకటేశ్వర రావు, కృష్ణమోహన్, కొండాయిగుంట వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వక్కలగడ్డలో థెరిస్సా జయంతిని పీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవరపల్లి సురేష్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. కొండూరి శ్రీను సమకూర్చిన పండ్లను వృద్ధులకు పంచిపెట్టారు. వార్డుసభ్యురాలు మట్టా వెంకటేశ్వరమ్మ, జి.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

జయంతి కార్యక్రమంలో పలువురు ఘననివాళి

సేవా కార్యక్రమాలు..

స్థానిక మదర్ థెరిస్సా హైస్కూల్ కరస్పాండెంట్ ఆండ్రూగోమ్స్ ఆధ్వర్యంలో స్థానిక నారాయణరావు నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో 30మంది చిన్నారులకు నోట్ బుక్స్, మిఠాయిలు పంచిపెట్టారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు, సిబ్బందికి రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. నిమ్మలతోట వృద్ధాశ్రమంలో 28మంది వృద్ధులకు దుప్పట్లు పంచారు. లక్ష్మీపురం వికలాంగుల కాలనీలో 20మంది వికలాంగులకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ ప్రశాంతి గోమ్స్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

అవనిగడ్డ గాంధీక్షేత్రం..

అవనిగడ్డ: స్థానిక గాంధీక్షేత్రంలో మదర్‌థెరిస్సాకు పలువురు టీడీపీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. జడ్పీటీసీ సభ్యుడు కె.వెంకటేశ్వరరావు, బచ్చు వెంకటనాథ్ ప్రసాద్‌లు థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బి.కనకదుర్గ, ఏఎంసీ మాజీ చైర్మన్ మండవ బాలవర్థిరావు, ఎంపీటీసీ సభ్యులు గాజుల మురళీకృష్ణ, అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, యాసం చిట్టిబాబు, బండే రాఘవ, కర్రా సుధాకర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి..

స్థానిక ప్రభుత్వ వైద్యశాల ఎదుట ఉన్న మదర్ థెరిస్సా విగ్రహానికి న్యాయవాది బడే శేషగిరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక శారదా విద్యానికేతన్ హెచ్ఎం ఎన్.హెచ్.ఆర్.కె.ప్రసాద్, విద్యార్థులు థెరిస్సాకు ఘనంగా నివాళులర్పించారు.


అవనిగడ్డ ఆసుపత్రి వద్ద థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న శేషగిరి, విద్యార్థులు

మండల కార్యాలయం..

స్థానిక మండల కార్యాలయంలో మదర్‌థెరిస్సా చిత్రపటానికి ఎంపీపీ బి.కనకదుర్గ, జడ్పీటీసీ కె.వెంకటేశ్వరరావు, ఎంపీడీవో సునీతాశర్మలు ఘననివాళులర్పించారు. గాజుల పోతురాజు, అబ్దుల్ నజీర్, అబ్దుల్ బషీర్ పాల్గొన్నారు. వైద్యశాల వద్ద థెరిస్సా విగ్రహానికి వైద్యశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మత్తి శ్రీనివాసరావు, శివాలయం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ సింహాద్రి రామనాథ్‌లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సూపరింటెండెంట్ కృష్ణదొర, ల్యాబ్ టెక్నిషియన్ శివరామ్ తదితరులు పాల్గొన్నారు.

హెడ్ పోస్టాఫీసులో ఆధార్ అప్‌గ్రేడేషన్ కేంద్రం ప్రారంభం

అవనిగడ్డ: స్థానిక హెడ్ పోస్టాఫీసులో ఆధార్ అప్‌గ్రేడేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు పోస్టుమాస్టర్ ఎ.వి.ఎన్.నరసింహారావు తెలిపారు. శనివారం అప్‌గ్రేడేషన్ కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజలు తమ ఆధార్‌కార్డులో పేరు, పుట్టిన తేదీ, చిరునామా తదితర వివరాలను మార్చుకోవటానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు.

ఒరిజినల్ ఆధార్‌కార్డులో లోపాలుంటే రూ.25 చెల్లించి సరిచేసుకోవచ్చన్నారు. అలాగే రూ.10 చెల్లించి ప్రింట్‌ను తీసుకునే అవకాశం కల్పించామన్నారు.

రహదారి ఛిద్రం..ప్రయాణికుల బెంబేలు!

పెదపాలెం-సార్లగొంది రహదారి అధ్వానంగా మారడంతో వాహనదారులు, ప్రజలు పలు ఇక్కట్లకు గురవుతున్నారు. తాత్కాలిక మరమ్మతులైనా చేపట్టమని అధికారులకు వినతి చేసినా పట్టించుకోలేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఛిద్రమైన ఈ రహదారికి నిధులు మంజూరు చేసి తక్షణమే అభివృద్ధి చేయాలని ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

- అధ్వానంగా మారిన పెదపాలెం-సార్లగొంది రహదారి
- పట్టించుకోని అధికారులు
- ఆందోళనలో గ్రామస్థులు
- తక్షణమే అభివృద్ధి పర్చాలంటూ వినతి

(నాగాయలంక)

మండల పరిధిలోని పెదపాలెం- సొర్లగొంది జడ్పీ రహదారి అధ్వానంగా మారడంతో ప్రయాణించాలంటేనే వాహనదారులు, ప్రజలు బెంబేలెత్తుతున్నారు. సుమారు 10 కిలోమీటర్ల పొడవున్న ఈ రహదారిని 2006లో కోట్లాది రూపాయల నాబార్డు నిధులు వెచ్చించి తార్రోడ్డుగా మార్చారు. ఈ రహదారి పరిధిలో పెదపాలెం, మెరకపాలెం, భోగాదివారిదిబ్బ, పర్రచివర, పెదగౌడపాలెం, దీనదయాళ్‌పురం, సొర్లగొంది గ్రామాలు ఉన్నాయి. పెదపాలెం నుంచి ఈ రహదారి మీదుగా ఆయా గ్రామాలకు ప్రతిరోజు వందలాది వాహనాలు వెళ్తుంటాయి. సమీప గ్రామాల ప్రజలు కాలినడకన ప్రయాణం చేస్తుంటారు. చిద్రమైన ఈ రహదారిపై ప్రయాణం చేయాలంటే వాహనదారులు , ప్రజలు బెంబేలెత్తుతున్నారు. వాహనాలు తరచూ మరమ్మతులకు గురవుతూ ఆర్థికంగా నష్టపోతున్నారు. గోతుల మయంగామారిన పెదపాలెం - సొర్లగొంది రహదారికి తాత్కాలిక మరమ్మతులైనా చేపట్టమని పలు గ్రామసభల్లో అధికారులను కోరినా కంఠశోషే మిగిలిందని పలువురు గ్రామస్థులు వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఛిద్రమైన ఈ రహదారికి నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయాలని కోరుతున్నారు.



పర్రచివర వంతెన వద్ద గోతుల్లో వేసిన రాళ్లు



భోగాదివారిదిబ్బలో చిద్రంగా మారిన రహదారి

ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపుతాం

ఎ.చంద్రశేఖర్, పంచాయతీరాజ్ ఏఈ

పెదపాలెం-సొర్లగొంది రహదారిని పరిశీలించాం. తాత్కాలిక మరమ్మతు లకు నిధుల మంజూరుకు ఉన్నతాధి కారులకు ప్రతిపాదనలు పంపుతాం. నిధులు మంజూరుకాగానే మరమ్మతులు చేపడతాం.



నడిచేందుకే ఇబ్బందిగా ఉంది

గాలి అన్నమ్మ, మెరకపాలెంవాసి

ఈ రోడ్డుపై నడవాలంటే చాలా ఇబ్బందిగా ఉంది. మరమ్మతులు చేపట్టి ప్రయాణానికి అనుకూలంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.



తక్షణమే మరమ్మతులు చేయాలి

భోగాది రమాదేవి, పర్రచివర సర్పంచ్

ఈ రహదారిని అభివృద్ధి పరచమని పలుమార్లు అధికారులకు వినతి చేశాం. అయినా ఇంత వరకు పట్టించుకో లేదు. రహదారి అధ్వాన్నంగా ఉండటంతో ప్రజల రాకపోకలకు చాలా ఇబ్బంది పడుతున్నారు. తక్షణమే నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయాలి.



సమస్యలపై నిలదీస్తున్న ఎంపీటీసీ సభ్యులు

జ్వరాలు పట్టిపీడిస్తున్నా పట్టించుకోరా?

- వ్యవసాయ పరికరాలపై ఎందుకు సమాచారం ఇవ్వరు?
- మండల సర్వసభ్య సమావేశంలో అధికారుల నిలదీత

మోపిదేవి: మండలంలో ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు అధికారులను నిలదీశారు. మోపిదేవి మండల సర్వసభ్య సమావేశం శనివారం ఎంపీపీ మోర్ల జయలక్ష్మి అధ్యక్షతన జరిగింది. దీనిలో భాగంగా ఆయా శాఖల వారీ సమీక్ష ప్రారంభించారు. పీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ ఫర్వేజ్ హైదర్, డాక్టర్ విజయబాబులు ఆయా పీహెచ్‌సీల పరిధిలో చేపడుతున్న కార్యక్రమాలను వివరిస్తుండగా.. గ్రామాల్లో పారిశుధ్య చర్యలు అధ్వాన్నంగా ఉన్నాయని, దోమల నివారణ మందు పిచికారి చేయటం లేదని, జ్వరాలు పట్టి పీడిస్తున్నప్పటికీ ఏ ఒక్కరూ పట్టించుకోవటం లేదంటూ పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు వారి దృష్టికి తీసుకొచ్చారు. దోమల నివారణ మందును వెంటనే పిచికారి చేసేలా చర్యలు తీసుకుంటామని వైద్యాధికారులు సమాధానమిచ్చారు. వ్యవసాయశాఖకు సంబంధించి రైతులకు ఏ విధమైన సమచారమివ్వటం లేదు.. రాయితీపై అందించే యంత్ర పరికరాలు, ఎరువుల గురించి కొంతమంది రైతులకే సమాచారమిస్తున్నారని, దీనిపై సమాధానం చెప్పాలంటూ బొబ్బర్లంక సర్పంచ్ కోనేరు వెంకట బసవ సుబ్బారావు ఏఈవో ఫ్రాన్సిస్‌ను నిలదీశారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఆయన సమాధానమిచ్చారు. పెదకళ్లేపల్లిలో మంగలివానిశింకు డ్రెయిన్‌పై శిథిలమైన వంతెన నిర్మాణానికి రూ.27 లక్షలు మంజూరయ్యాయని, త్వరలో టెండర్లు పిలవనున్నట్లు ఏఈ చిరంజీవి తెలిపారు. వంతెన శిథిలమై నాలుగు సంవత్సరాలు గడిచిందనీ, ఎప్పుడు నిర్మాణం చేపడతారంటూ పీఏసీఎస్ అధ్యక్షుడు అరజా నరసింహారావు, వైస్ ఎంపీపీ సుబ్రహ్మణ్యప్రసాద్‌లు ఏఈని ప్రశ్నించారు. టెండర్ల ప్రక్రియ పూర్తైన వెంటనే నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటామని ఏఈ చెప్పారు. 2017-18కి గాను ఎన్టీఆర్ గ్రామీణ గృహనిర్మాణ పథకంలో భాగంగా 228 గృహాలు మంజూరయ్యాయని, వాటిని వీలైనంత త్వరగా నిర్మాణాలు చేపట్టేలా ప్రజాప్రతినిధులు కృషి చేయాల్సిందిగా డీఈ భానూజీరావు కోరారు. మండలంలో నాలుగు లేవుట్లలో రహదారుల నిర్మాణానికి మోపిదేవివార్పు రూ.48 లక్షలు, బోడగుంట రూ.27 లక్షలు, పెదకళ్లేపల్లి రూ.47, వెంకటాపురంలో రూ.47 లక్షలతో అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి పంపించటం జరిగిందన్నారు. ఎవెన్యూ ప్లాంటేషన్‌లో భాగంగా ఇందిరాక్రాంతి పథంలో భాగంగా గ్రామాల్లో మొక్కలు నాటడం జరిగిందని, వాటి పోషణకు ప్రతి కిలోమీటర్‌కు ఒక కూలీని ఏర్పాటు చేసి మొక్కలు సంరక్షించేలా చర్యలు తీసుకుంటున్నట్లు సంబంధితశాఖ సిబ్బంది వివరించారు. అనంతరం ఎంపీడీవో స్వర్ణభారతి మాట్లాడుతూ, ప్రతి మూడు నెలలకు నిర్వహించే సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైన అధికారులపై కలెక్టర్‌కు నివేదిక పంపనున్నట్లు ఆమె చెప్పారు.

కానరాని సమయపాలన

మండల సర్వసభ్య సమావేశం మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా, మూడు గంటల వరకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఏ ఒక్కరూ రాకపోవటంతో సమావేశపు మందిరం వెలవెలబోయింది. కింది స్థాయి సిబ్బంది ఐదుగురు మాత్రమే ఉన్నారు. 3.20 గంటలకు ఎంపీడీవో, ఎంపీపీలు రాగా, 3.30 నిముషాలకు పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల ఉద్యోగులు రావటంతో సమావేశం ప్రారంభమైంది.

హిందువు అంటే మతం కాదు.. సనాతన ధర్మం

సమరసతా సేవా ఫౌండేషన్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సాయిరామ్



సమావేశంలో మాట్లాడుతున్న ముద్దు సాయిరామ్

నాగాయలంక: హిందువు అంటే మతం కాదని, సనాతన ధర్మమని సమరసతా సేవా ఫౌండేషన్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ముద్దు సాయిరామ్ అన్నారు. శనివారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో మండల స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సాయిరామ్ మాట్లాడుతూ, మతం అన్న పదానికి ఆలోచన, అభిప్రాయమని అర్థమన్నారు. క్రైస్తవ మతానికి ఏసు, ముస్లింలకు అల్లా ఒక్కడే దేవుడన్నారు. హిందువులకు ముక్కోటి దేవతలు ఉండటంతో దీనిని సనాతన ధర్మంగా పరిగణిస్తున్నారన్నారు. హిందూ భావజాలాన్ని మారుమూల ప్రాంతాలకు వ్యాప్తి చేసి హిందూ ఆలయాలను భక్తికేంద్రాలుగా కాకుండా శక్తికేంద్రాలుగా రూపొందించేందుకు ఫౌండేషన్ కృషి చేయాలని సాయిరామ్ పిలుపునిచ్చారు.

సమరసతా సేవా ఫౌండేషన్ మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రముఖ మత్స్యపారిశ్రామిక వేత్త చెన్ను లక్ష్మణరావుతోపాటు 14 మందితో కార్యవర్గాన్ని ప్రకటించారు. తొలుత దివంగత హిందూ ధర్మప్రచారక్ ట్రస్ట్ మాజీ చైర్మన్ పి.వి.ఆర్.ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. తోట సురేష్, డాక్టర్ ఎ.వి.ఎల్.నారాయణ, పిరాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కోడూరు మండలంలో భారీ వర్షం

- పొంగుతున్న డ్రెయిన్లు
- ముంపునకు గురైన పంట పొలాలు

కోడూరు: మండలంలో భారీ వర్షం కురిసింది. రెండు నెలలుగా సాగునీరు పూర్తిస్థాయిలో అందక రైతులు కొట్టుమిట్టాడుతున్న తరుణంలో శుక్రవారం ఉదయం ఎడతెరపి లేకుండా కురిసిన వర్షానికి డ్రెయిన్లు నిండుకోవటంతో పాటు పంటపొలాలు ముంపునకు గురయ్యాయి. వి.కొత్తపాలెం, జయపురం, నరసింహపురం గ్రామాల్లో ఇటీవలే నాట్లు వేశారు. నాట్లు వర్షం నీటితో మునిగిపోయాయి. అయితే అతివృష్టి లేకపోతే అనావృష్టి అన్నట్లుగా రైతుల స్థితి ఆగమ్యగోచరంగా మారింది. రత్నకోడు, లింగన్నకోడు, న్యూ ఇరాలితోపాటు పలు డ్రెయిన్లలో నీరు భారీస్థాయిలో చేరింది. పంట పొలాలు మునిగిపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



వి.కొత్తపాలెంలో ముంపునకు గురైన పంటపొలాలు (ఇన్‌సెట్) పొంగిపొర్లుతున్న రత్నకోడు డ్రెయిన్




అభివాదం చేస్తున్న ఉపరాష్ట్రపతి వెంకయ్య, గవర్నర్ నరసింహన్, సీఎం చంద్రబాబు





తెలుగు తేజానికి స్వాగత హారం

- గన్నవరం నుంచి సీతమ్మపాదాల వరకు ర్యాలీ
- 23 కిలోమీటర్ల మేర ఘన స్వాగతం
- 600 మంది కళాకారులతో ప్రదర్శనలు
- వెలగపూడిలో పండగ వాతావరణం
- భారీ సంఖ్యలో తరలివచ్చిన రాజధాని ప్రజలు
- మూడు నిమిషాలు మార్మోగిన కరతాళ ధ్వనులు



- ఆంధ్రజ్యోతి, విజయవాడ/ గన్నవరం/గుంటూరు/తుళ్లూరు

● ఉపరాష్ట్రపతి పదవిని అధిరోహించిన వెంకయ్యానాయుడికి విజయవాడ నగరంలో ఘనస్వాగతం లభించింది. ఉదయం 8.40 గంటలకు ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, గవర్నర్ నరసింహన్‌తోపాటు మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఓపెన్ టాప్ జీప్‌పై వెంకయ్యతోపాటు చంద్రబాబు, నరసింహన్ ఎక్కి ర్యాలీగా బయలుదేరారు.

● విమానాశ్రయం నుంచి సీతమ్మపాదాల వరకు దారిపొడవున విద్యార్థులు, ఉపాధ్యాయులు, పౌరులు, ఉద్యోగులు స్వాగతహారం నిర్వహించారు. జాతీయ జెండాలు ఊపుతూ వెంకయ్యకు స్వాగతం పలికారు.

● విమానాశ్రయం నుంచి బయలుదేరిన ర్యాలీ కేసరపల్లి, ఎనికేపాడు, ప్రసాదంపాడు, రామవరప్పాడు జంక్షన్, హెల్త్‌వర్సిటీ, బెంజ్ సర్కిల్, మహాత్మాగాంధీ రోడ్డు గుండా సీతమ్మవారి పాదాల వద్దకు చేరుకుంది. మొత్తం 23 కిలోమీటర్ల మేర ఈ ర్యాలీ సాగింది.

● తొలిసారిగా విజయవాడ గడ్డపై అడుగుపెట్టిన వెంకయ్యకు ఘనస్వాగతంలో భాగంగా ప్రత్యేక కళాప్రదర్శనలు ఏర్పాటు చేశారు. భాషా, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో మొత్తం పద్నాలుగు రకాల కళారూపాలను ప్రదర్శించారు.

● ఉదయం 11.40 గంటలకు వెలగపూడికి చేరుకొన్న ఆయన పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.

● వెలగపూడి సచివాలయ ప్రాంతానికి చేరుకోగానే మూడు నిమిషాలపాటు అంతా నిలుచుని కరతాళ ధ్వనులతో స్టాండింగ్ వొవేషన్ ఇచ్చారు. అమరావతిలో ఇటీవలకాలంలో ఎన్నో సభలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలు జరిగినా ఇలా స్టాండింగ్ వొవేషన్ ఎప్పుడూ జరగలేదు.

● వెంకయ్యానాయుడుకి తిరుమల తిరుపతి దేవస్థానం వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. పౌర సన్మాన కార్యక్రమంలో డాలర్ శేషాద్రి నేతృత్వంలో వచ్చిన వేద పండితులు వేద మంత్రోచ్ఛరణలతో వెంకయ్యానాయుడుకు ఆశీస్సులు అందజేశారు. సన్మాన కార్యక్రమంలో తొలుత గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ పుష్పమాల వేసి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

● ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రభుత్వం తరుపున నిలువెత్తు చిత్రపటానికి బహూకరించారు. కలియుగ దైవం వెంకటేశ్వరుడి ప్రతిమను అందించారు. ఆ తర్వాత కేంద్ర మంత్రులు సుజనా చౌదరి, అశోక్ గజపతిరాజు, స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు, మండలి ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యంలు పుష్పగుచ్ఛాలు, జ్ఞాపికలు అందజేశారు.

● రాజధాని రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా గ్యాలరీని కేటాయించింది. సభలో వెంకయ్యానాయుడు ప్రసంగిస్తోన్న సమయంలోనూ ప్రజలు చప్పట్లు కొడుతూ తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. రాజకీయాల నుంచి ఐయామ్ రిటైర్డు...బట్ నాట్ టైర్డ్, నేను ఉపరాష్ట్రపతిని అయినా ఉషాపతినే(భార్య పేరు ఉషమ్మ), ఇంట్లో మమ్మీ, డాడి, కేడీ, జాడీ, బీడీ వంటి పదాలను వాడటం మానేసి కమ్మనైన అమ్మ, నాన్న అని ఉచ్ఛరించాలంటూ చేసిన వ్యాఖ్యలకు ప్రజలు విశేషంగా ప్రతిస్పందించారు.



కొమ్ము నృత్యం చేస్తున్న కళాకారులు



హాస్య వేషధారణలో కళాకారులుల



చెక్క భజన చేస్తున్న చిన్నారులు



కళారూపాల ప్రదర్శన



బారులు తీరిన ప్రజలకు అభివాదం చేస్తున్న వెంకయ్య



జాతీయ పతాకాలు చేతబూని సందడి చేస్తున్న విద్యార్థినులు



వెంకయ్యనాయుడికి స్వాగతం పలుకుతున్న విద్యార్థులు



తరలివస్తున్న విద్యార్థినులు

భయపెట్టిన గూడ్స్ 'బంపర్'

- షంటింగ్ సమయంలో స్వల్పంగా గాల్లోకి లేచిన రైలు బోగీ
- గుంటూరు - విజయవాడ మార్గంలో ఘటన
- మరమ్మతులు నిర్వహించి సరి చేసిన అధికారులు
- గంటన్నరపాటు రైళ్ల రాకపోకలకు అంతరాయం

ఆంధ్రజ్యోతి, గుంటూరు : గుంటూరు - విజయవాడ మార్గంలో గూడ్స్ రైలు బోగి ఒకటి పట్టాల పైనుంచి స్వల్పంగా గాలిలోకి లేచింది. న్యూ గుంటూరు రైల్వేస్టేషన్ వద్ద గూడ్స్ రైలుకు షంటింగ్(బోగీలు అమర్చుతుండగా) శనివారం ఉదయం ఈ సంఘటన చోటు చేసుకుంది. దీంతో ఇంజిన్, దాని వెనక ఉన్న బోగీ బంపర్ ఒకదాని పైకి ఒకటి ఎక్కడం, బోగీ చక్రాలు గాలిలోకి లేవడంతో రైల్వేవర్గాలు ఆందోళన చెందాయి. తృటిలో రైలు పట్టాల నుంచి తప్పడం నిలిచింది. లేకుంటే పెద్ద ప్రమాదమే జరిగి ఉండేది. శనివారం రెడ్డిపాలెంలోని గూడ్స్ షెడ్డు వద్దకు కార్లను రవాణా చేసే గూడ్స్ రైలు వచ్చింది. అన్‌లోడింగ్ అనంతరం దానిని షంటింగ్ చేస్తున్నారు. గూడ్స్ రైలు పొడవుగా ఉంటుంది కాబటి దాని రేక్ భాగం గూడ్స్ షెడ్డు నుంచి గుంటూరు - విజయవాడ మార్గం వద్దకు వచ్చింది. ఈ క్రమంలో ప్రమాదం చోటు చేసుకుంది. దాంతో గుంటూరు - విజయవాడ మార్గంలో రైళ్లను మార్గంమధ్యలో నిలిపేశారు. నిత్యం విజయవాడ నుంచి బయలుదేరి ఉదయం 7.15 గంటలకు గుంటూరుకు వచ్చే ప్యాసింజర్ రైలుని నంబూరులో గంటన్నరకు పైగా నిలిపేశారు. అలానే దాని వెనక వస్తున్న విజయవాడ - హుబ్లీ ప్యాసింజర్ రైలుని మంగళగిరిలో నిలుపుదల చేశారు.

ఏ కారణం చేతన రైళ్లు నిలుపుదల చేశారో తెలియక ప్రయాణీకులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. ప్రమాద సమాచారం అందుకొన్న వెంటనే రైల్వే అధికారులు, సిబ్బంది హుటాహుటీన ఘటన జరిగిన ప్రదేశానికి చేరుకొన్నారు. యంత్రాలను రప్పించి గూడ్స్ రేక్‌ని సరి చేసి మెయిన్ లైన్ నుంచి తప్పించారు. దాంతో గుంటూరు - విజయవాడ రైలుమార్గం క్లియర్ అయింది. అనంతరం గుంటూరు ప్యాసింజర్‌ని నెమ్మదిగా నడిపారు. ఉదయం 9.05 గంటలకు ఆ రైలు గుంటూరు రైల్వేస్టేషన్‌కు చేరుకుంది.

ఈ రేక్‌నే గుంటూరు నుంచి రేపల్లెకు నడుపుతారు. విజయవాడ నుంచి వచ్చిన రేక్ గంటన్నర ఆలస్యం కావడం వలన రేపల్లె వెళ్లే ప్యాసింజర్ రైలు బయలుదేరే సమయంలో మార్పు జరిగింది. అలానే రేపల్లె - తెనాలి మధ్యన కూడా రైళ్ల రాకపోలకు ఆలస్యమయ్యాయి. హుబ్లీ నుంచి వచ్చిన ప్యాసింజర్ గంటకు పైగా ఆలస్యంగా గుంటూరుకు తీసుకొచ్చారు. మరోవైపు రెండు గూడ్స్ రైళ్లని గుంటూరు రైల్వేస్టేషన్‌లో నిలిపేయడం కారణంగా దూర ప్రాంతం నుంచి వచ్చిన రైళ్లకు ప్లాట్‌ఫాంల కేటాయింపులో ఇబ్బందులు ఏర్పడ్డాయి. గూడ్స్‌షెడ్డు వద్ద రైలు ఇంజిన్ భోగీ గాలిలోకి లేచిన విషయాన్ని రైల్వే అధికారులు కప్పిపుచ్చే ప్రయత్నం చేశారు. రైళ్ల రాకపోకల్లో ఎందుకు జాప్యం జరిగిందని పలువురు ప్రశ్నించగా తగిన సమాధానం ఇవ్వకుండా సాంకేతిక లోపం పేరుతో మసిబూశారు. విజయవాడ - గుంటూరు, గుంటూరు - రేపల్లె రైళ్లు ఆలస్యంగా నడవడం వలన ఉద్యోగులు, కార్మికులు సకాలంలో ఆఫీసులకు చేరుకోలేకపోయారు.







ఒకదానిపై ఒకటి ఎక్కిన బంపర్, పట్టాలపై నుంచి గాల్లోకి లేచిన చక్రాలు

పక్కా నిబంధనలతో ప్లాన్లు

- ఇంజనీర్లు, ఆర్కిటెక్ట్‌లకు సీఆర్డీయే డైరెక్టర్ రాముడు సూచన

ఆంధ్రజ్యోతి, అమరావతి: సీఆర్డీయే పరిధిలో వివిధ నిర్మాణాల్లో ఎటువంటి అతిక్రమణలను సహించే ప్రసక్తే లేదన్న విషయాన్ని గమనించి లైసెన్స్‌డ్ టౌన్‌ప్లానర్లు, ఇంజనీర్లు, ఆర్కిటెక్ట్‌లు వాటి ప్లాన్లలో నిబంధనలను తూచా తప్పకుండా రూపొందించాలని డెవలప్‌మెంట్ ప్రమోషన్ విభాగపు డైరెక్టర్ వి.రాముడు కోరారు. విజయవాడలోని సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో శనివారం వారితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన జీవో దృష్ట్యా నిర్మాణాలు చేపట్టే ప్రదేశాల్లోని రహదారుల వెడల్పు, ఓపెన్‌స్పేసెస్, పార్కింగ్ ప్రదేశాలు ఇత్యాది అన్ని విషయాల్లో నిబంధనలను పాటించడం తప్పనిసరన్నారు. ఈ నిబంధనలన్నీ సౌకర్యవంతమైన, నాణ్యమైన ప్రజా జీవనానికి ఉద్దేశించినవేనన్న వాస్తవాన్ని గుర్తించి, ప్లాన్ల తయారీ దశలోనే అవి పక్కాగా ఉండేలా చూడాలని సూచించారు. తద్వారా నిర్మాణదారులు, డెవలపర్లకు భవిష్యత్తులో న్యాయపరమైన వివాదాలు తలెత్తడాన్ని నివారించాలన్నారు. సీఆర్డీయే చట్టం ప్రకారం మాస్టర్ ప్లాన్ భూవినియోగం, నిబంధనలకు సంబంధించి ఉల్లంఘనలకు పాల్పడిన వారికి జరిమానాతోపాటు 3 సంవత్సరాల వరకు కారాగారశిక్ష విధించే అవకాశం ఉందని చెప్పారు. నియమ నిబంధనలపై అవగాహన కల్పించేందుకు లైసెన్స్‌డ్ టౌన్‌ప్లానర్లతో తరచుగా ఇటువంటి సమావేశాలను నిర్వహిం చనున్నట్లు చెప్పిన రాముడు వారికి కలిగే అనుమానాలను నివృత్తి చేసుకునేందుకు ప్రతి శనివారం తమ విభాగాధికారులను కలుసుకోవచ్చునని తెలిపారు.



మాట్లాడుతున్న రాముడు



కార్యక్రమానికి హాజరైన టౌన్‌ప్లానర్లు, ఆర్కిటెక్ట్‌లు

కాగా.. ప్రతి శుక్రవారం జరగాల్సిన ఓపెన్‌ఫోరాన్ని (వినాయకచవితి దృష్ట్యా) శనివారం నిర్వహించగా, 20 దరఖాస్తులందాయి. వాటిని పరిశీలించిన అధికారులు నిబంధనలకు అనుగుణంగా ఉన్న వాటిని పరిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో సీఆర్డీయే డెవలప్‌మెంట్ ప్రమోషన్ విభాగపు జేడీ, డీడీలు కూడా పాల్గొన్నారు.

నేడు ఆంధ్ర విశ్వవిద్యాలయం

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

గుంటూరు (విద్య)/ ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జునవిశ్వవిద్యాలయంలో ఆదివారం ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల సంఘం అమరావతి చాప్టర్ సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎల్.పాపారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యఅతిథిగా డీజీపీ ఎన్.సాంబశివరావు, వైస్‌చాన్సలర్లు ఆచార్య జి.నాగేశ్వరరావు (ఏయూ), ఆచార్య ఎ.రాజేంద్రప్రసాద్ (ఏఎన్‌యూ), ఆచార్య ఎస్.రామకృష్ణ (కృష్ణా వర్సిటీ), ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమామహేశ్వరరావు తదితరులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. వర్సిటీలోని డైక్‌మెన్‌హాలులో కార్యక్రమం జరుగుతుందన్నారు. ఇతర వివరాల కోసం ఆచార్య రాజేష్ సి జంపాల (98668 06069), డాక్టర్ ఎల్.పాపారావు (98663 99901), డాక్టర్ ఎం.రామిరెడ్డి (9866804948)లను సంప్రదించాలని సూచించారు.

శాఖమూరు పార్కులో 1.04 లక్షల మొక్కలు!

దేశ విదేశాలకు చెందిన 62 రకాల సేకరణ



ఆంధ్రజ్యోతి, అమరావతి: రాజధానిలోని శాఖమూరు వద్ద 241 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో అభివృద్ధి పరచనున్న భారీ ఉద్యానవనంలో దేశ, విదేశాలకు చెందిన సుమారు 1.04 లక్షల మొక్కలను నాటేందుకు అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ) చర్యలు తీసుకుంటోంది. వీటిల్లో 62 రకాలకు చెందిన పుష్పజాతి మొక్కలతోపాటు నేలపై పాకేవీ (క్రీపర్లు) ఉన్నాయి. ఈ పార్కును అణువణువునా ప్రకృతి సౌందర్యంతో తొణికిసలాడేలా చేయడం ద్వారా దీనిని రాజధానిలోని ప్రధాన పర్యాటక ఆకర్షణల్లో ఒకటిగా చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశించడం తెలిసిందే. తదనుగుణంగా ఈ ఉద్యానవనంలో అసంఖ్యాక మొక్కలను నాటడంతోపాటు యాంఫీ థియేటర్, క్రాఫ్ట్ బజార్ తదితర హంగులను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్న ఏడీసీ పైన పేర్కొన్న మొక్కల సరఫరాకు ఆసక్తి ఉన్న సంస్థలు, నర్సరీల నుంచి ఎక్స్‌ప్రెషన్‌ఆఫ్ ఇంట్రెస్ట్ (ఆసక్తి వ్యక్తీకరణ- ఈవోఐ) కోరుతూ బిడ్లను ఆహ్వానించింది. వీటి స్వీకరణకు వచ్చే నెల 3ను గడువుగా నిర్ణయించింది.

కాగా.. 59 రకాల మొక్కలను రకానికొక 1,000 చొప్పున కావాలన్న ఏడీసీ దేశ విదేశాలకు చెందిన వేర్వేరు రంగులు, జాతుల గులాబీలు, క్రైశాంతిమం రకాలను మాత్రం తలకొక 20,000 లెక్కన కోరింది. విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న, కొత్త హైబ్రిడ్ రకాల ఫ్లుమేరియా జాతి మొక్కలను 5,000 కావాలని పేర్కొంది. ఈ అన్ని రకాల మొక్కల ఎత్తు 4 అడుగుల నుంచి 7 అడుగుల వరకు ఉండాలని నిర్దేశించింది. వీటిని సరఫరా చేయాలనుకునే నర్సరీలు, సంస్థలు ఒక్కొక్క మొక్క ఖరీదును ఎంతో పేర్కొనాలని కోరింది.







సాదర స్వాగతం

- పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసు ఉన్నతాధికారులు

ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడి పర్యటన సందర్భంగా రాజధానిలోని వెలగపూడిలో, తెనాలిలో శనివారం పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. రూరల్, అర్బన్ ఎస్పీలు సీహెచ్ వెంకట అప్పలనాయుడు, విజయరావులు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డీఐజీ వేణుగోపాలరావు, అర్బన్, రూరల్ ఎస్పీలు విజయరావు, అప్పలనాయుడు తదితరులు ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. - గుంటూరు

రైతు సేవలో రెవెన్యూ

- 903 గ్రామ సభల నిర్వహణ
- 4,63,278 ఒన్ బీల పంపిణీ
- 1,18,289 బ్యాంకు అక్కౌంట్లు, 1,83,829 ఫోన్ నెంబర్ల సేకరణ
- 2,96,405 ఆధార్ నెంబర్ల అనుసంధానం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

రైతు సేవలో ‘ రెవెన్యూ’ తలమునకలుగా ఉంది. ‘ మీ ఇంటికి - మీ భూమి’ కార్యక్రమం తరహాలో నిర్వహిస్తున్న ‘ రైతు సేవలో రెవెన్యూ ’ కార్యక్రమం ఆశించిన లక్ష్యానికి అనుగుణంగా జిల్లాలో విజయవంతంగా నడుస్తోంది. ఆగస్టు 1 నుంచి 31 వరకు నిర్వహించాల్సిన ఈ కార్యక్రమంలో ఇప్పటికి 26 రోజులు పూర్తయ్యాయి. నేటి నుంచి కేవలం ఐదు రోజులు మాత్రమే ఉంది. ఏ ఉద్దేశంతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారో అది దాదాపుగా నెరవేరుతోంది. రాష్ట్ర భూ పరిపాలనా కమిషనర్ (సీసీఎల్ఏ) కార్యాలయంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో నూటికి నూరు శాతం రైతు సేవలో రెవెన్యూ కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి జిల్లా యంత్రాంగం కృషి చేస్తోంది. భూమి రికార్డులను 100 శాతం పారదర్శకంగా ఉండేలా చేయటానికి నెల రోజుల పాటు నిర్వహించే రైతు సేవలో రెవెన్యూ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది.

రికార్డు స్థాయిలో గ్రీవెన్స్‌లు

ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సంబంధిత గ్రీవెన్స్‌లు 33,777 వచ్చాయి. వీటిని పరిశీలించిన మీదట 8184 గ్రీవెన్స్‌లకు పరిష్కారం లభించింది. 122 దరఖాస్తులను మాత్రం తిరస్కరించటం జరిగింది. బ్యాలెన్స్‌లో ఉన్న 25,533 దరఖాస్తులను పరిష్కరించటానికి బదలాయించటం జరిగింది. త్వరలో ఇవి పరిష్కారం కానున్నాయి. గ్రీవెన్స్‌కు సంబంధించి పక్కాగా రిజిస్టర్ నిర్వహించారు.

903 గ్రామ సభల నిర్వహణ

రైతు సేవలో రెవెన్యూ ’ నెల రోజుల కార్యక్రమం. ఈ కార్యక్రమంలో భాగంగా ఇప్పటికి 903 గ్రామ సభలను నిర్వహించటం జరిగింది. ఇంకా 88 గ్రామ సభలను నిర్వహించాల్సి ఉంది. పండగరోజు కూడా రెవెన్యూ అధికారులు పనిచేశారు.

4.63 లక్షల ఒన్ బీల పంపిణీ

నెల రోజుల కార్యక్రమంలో వెబ్‌ల్యాండ్ పట్టాదార్లకు ఒన్‌బీలను పంపిణీ చేశారు. జిల్లా వ్యాప్తంగా 5,72,036 మంది పట్టాదారులు ఉండగా, 4,63,278 మంది పట్టాదారులకు ఒన్ బీలను పంపిణీ చేశారు. వీటిలో టాలీ అయినవి 3,79,972 పట్టాదారులు ఉండగా.. టాలీ కాని వారు 42,274 మంది పట్టాదారులు ఉండటం విశేషం.

ఆధార్, బ్యాంక్, ఫోన్ నెంబర్ల సేకరణ

వెబ్‌ల్యాండ్‌కు సంబంధించి మొత్తం 2,96,405 ఆధార్ నెంబర్లు టాలీ అయ్యాయి. పట్టాదారుల నుంచి 1,18,289 బ్యాంకు అక్కౌంట్లను, 1,83,829 ఫోన్ నెంబర్లను సేకరించటం జరిగింది.

మెడికల్ సీట్ల భర్తీకి ఐదో విడత కౌన్సెలింగ్..!

(ఆంధ్రజ్యోతి,విజయవాడ)

ఎంబీబీఎస్,బీడీఎస్ మెడికల్ సీట్ల భర్తీకి ఐదో విడత కౌన్సెలింగ్ ఉండే అవకాశం ఉంది. నాలుగో విడత వెబ్ కౌన్సెలింగ్ ఆదివారం మధ్యాహ్నంతో ముగుస్తుంది. ఆ తరువాత ఎ కేటగిరీలో ఎన్ని సీట్లు మిగిలి ఉన్నాయన్నదానిపై హెల్త్ యూనివర్శిటీ ప్రకటన చేస్తుంది. అయితే ఇప్పటికే మూడు విడతల కౌన్సెలింగ్‌లలో సీట్ల సంఖ్య తగ్గుతూ వస్తోంది. నాలుగో విడతలో దాదాపు అన్ని సీట్లు భర్తీ అవుతాయని భావిస్తున్నారు. ఇంకా మిగిలి ఉన్నట్లయితే కొద్ది రోజుల వ్యవధిలోనే ఐదోవిడత కౌన్సెలింగ్‌ను నిర్వహించాల్సి ఉంటుందని దాదాపుగా ఒక్క సీటు కూడా భర్తీ కాకుండా ఉండేందుకు వీల్లేదన్న లక్ష్యంతో ఇప్పటికే కౌన్సెలింగ్‌ల సంఖ్య పెంచడం జరిగిందని అంటున్నారు. నాలుగో విడత కౌన్సెలింగ్‌లో సీట్లు పొందిన విద్యార్థులు వాటిని విత్‌డ్రా చేసుకోవడానికి వీల్లేదని కూడా షరతు పెట్టారు. ఎంబీబీఎస్,బీడీఎస్ సీట్ల భర్తీకి వెబ్‌కౌన్సెలింగ్‌ను అమలు చేయడంతో విద్యార్థులు వారికి నచ్చిన కాలేజీలో సీటు పొందేందుకు మంచి అవకాశం వచ్చినట్లయిందని చెబుతున్నారు. ఏదైనా ఈనెలాఖరులోగా ఐదో విడత కౌన్సెలింగ్ కూడా నిర్వహించి సీట్లను భర్తీ చేసే ఆలోచనలో యూనివర్శిటీ అధికారులు ఉన్నట్లుగా సమాచారం.

రాష్ట్ర గ్రంథాలయ అధ్యక్షుడిని నియమించాలి

(ఆంధ్రజ్యోతి,విజయవాడ)

గ్రంథాలయ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడిని నియమించాలని రాష్ట్ర రచయితల సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సంఘ బాధ్యులు సోమేపల్లి వెంకట సుబ్బయ్య, కలిమిశ్రీ, చలపాక ప్రకాష్‌లు సంయుక్త ప్రకటన చేస్తూ గ్రంథాలయ పరిషత్‌కు అధ్యక్షుడు లేకపోవడంతో నాలుగు సంవత్సరాలుగా గ్రంథాలయాలకు పుస్తకాలు కొనుగోలు చేయడం లేదన్నారు. కోల్‌కతాలోని రాజారామ మోహనరాయ్ గ్రంథాలయం నుంచి రావాల్సిన నిధులు కూడా భారీ మొత్తంలో నిలిచిపోయాయని తెలిపారు. నగరపాలక సంస్థ కూడా ప్రజల నుంచి ఇంటి పన్నుతో పాటు గ్రంథాలయ సెస్సును వసూలు చేస్తున్నదని, నగరపాలక సంస్థ నుంచి భారీ మొత్తంలో నిధులు నిలిచిపోయాయని వారు పేర్కొన్నారు.

వసూళ్లే పరమావధి..!

- జాతీయ, అంతర్జాతీయ క్రీడల పేరుతో గుర్తింపులేని అసోసియేషన్ల దందా
- పనికిరాని సర్టిఫికెట్లతో బురిడీ
- శాప్ దృష్టికి వెళ్లినా చర్యలు శూన్యం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)



‘మచిలీపట్నంలో ఓ అసోసియేషన్ తరఫున జిల్లా స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించారు. విజేతలను జాతీయ స్థాయిలో ఆడించేందుకు ఎంపిక చేశారు. సెలవుల నిమిత్తం ఉపాధ్యాయుల అనుమతి కోసం వచ్చిన విద్యార్థులు చెప్పే వరకు ఆ క్రీడకు సంబంధించి పోటీలు నిర్వహించిన విషయం ఆ విద్యా సంస్థకు సమాచారం లేదు. శాప్ అధికారులను వివరణ అడగ్గా అసలు అలాంటి అసోసియేషన్లే లేవని, తాము గుర్తింపు ఇవ్వలేదని విద్యా సంస్థకు స్పష్టం చేశారు.’ ఇదీ జిల్లాలోని కొన్ని అసోసియేషన్ల మాయాజాలం. క్రీడల మాటున పైసా వసూళ్లే వారి లక్ష్యం. జాతీయ, అంతర్జాతీయ క్రీడల పేరుతో బురిడీ కొట్టించి కాసుల వేటే పరమావధిగా సాగుతున్న కొన్ని గుర్తింపు లేని అసోసియేషన్ల కారణంగా విద్యార్థులు, క్రీడాకారులు మోసపోతున్నారు. ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులపాలవుతున్నారు. ఏళ్ల తరబడి ఈ దందా కొనసాగుతుంది. గుర్తింపులేని అసోసియేషన్ల చిరునామా, కమిటీ సభ్యుల వివరాలు తెలియకుండా జాగ్రత్తపడుతున్నారని శాప్ అధికారులు స్పష్టం చేస్తున్నారు. స్టూడెంట్ ఒలింపిక్ అసోసియేషన్, రూరల్ గేమ్స్ ఫెడరేషన్, ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ తదితర సంఘాలు క్రీడాకారుల నుంచి వసూళ్లకు దిగుతున్నాయని అంటున్నారు.ఆ సంఘాల, కమిటీ సభ్యుల వివరాలు గోప్యంగా ఉంచుతున్నారు.

ఆర్థిక సాయం

జిల్లా, రాష్ట్ర క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులకు అసోసియేషన్లు, స్కూల్ బోర్డుల ద్వారా శాప్ అధికారులు ఆర్థికసాయం అందిస్తుంటారు. పలు జిల్లాల్లో, రాష్ట్రాల్లో నిర్వహించే క్రీడల నిమిత్తం అయ్యే ప్రయాణ ఖర్చులు, కిట్స్, కోచింగ్ క్యాంపు, డైట్, తదితర ఖర్చులన్నీ రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ ద్వారా అందుతాయి. అయితే గుర్తింపు ఉన్న వారికి మాత్రమే ఈ ఆర్థిక సాయం అందుతుంది. ఎవరైతే క్రీడాకారుల నుంచి డబ్బులు డిమాండ్ చేస్తారో వాళ్లకు రాష్ట్ర క్రీడారంగం నుంచి గుర్తింపులేదనేది గమనించాలని శాప్ అధికారులు హెచ్చరిస్తున్నారు. క్రీడల్లో పాల్గొనే విద్యార్థులకు ఆ విద్యా సంస్థల్లో ప్రముఖ క్రీడల్లో పాల్గొనే నిమిత్తం హాజరు విధానంలో ప్రత్యేక సడలింపు అవకాశం కల్పిస్తారు. కానీ ఇలాంటి గుర్తింపులేని క్రీడల్లో పాల్గొనడం ద్వారా అసలైన క్రీడల్లో పాల్గొనే అవకాశాలకు గండి పడుతుంది.

ఏయే లెవల్లో ఎలా?

విద్యార్థి దశ నుంచి క్రీడల్లో పురోగతి కోసం రాష్ట్ర ప్రభుత్వం తరఫున మొదటి నుంచి ఆర్థిక సాయం అందుతూనే ఉంది. అండర్ 14, 17లలో పాల్గొనే వారికి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విద్యా శాఖ తరఫున కావాల్సిన సౌకర్యాలను అందిస్తోంది. అండర్ 19లో పాల్గొనే వారికి ఇంటర్మీడియట్ బోర్డు తరఫున, ఆ పై చదువులకు సంబంధించి యూనివర్శిటీ స్థాయిలో సాయం అందిస్తున్నారు. అనంతరం సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ లెవల్లో ఆడే వారికి గుర్తింపు పొందిన అసోసియేషన్ల ద్వారా సాయం అందుతుంది.

గుర్తింపు ఉన్నదీ లేనిదీ తెలుసుకోండి

క్రీడలు ఆడటం కాదు, గుర్తింపు ఉన్న అసోసియేషన్ నుంచి ఆడామా లేదా? అన్నదే ముఖ్యం. జిల్లా తరఫున ఏ క్రీడకయినా జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ గుర్తింపును ఇవ్వాలని, అలా ఇచ్చిన వివరాలు నమోదు అవుతాయి. గుర్తింపు లేకుండా ఆడినా నిష్ఫలమే. తల్లిదండ్రులు క్రీడా అసోసియన్ల గురించి తెలుసుకోవాలి.

(రామకృష్ణ, శాప్ డీఎస్‌డీవో)

పిల్లలు చెప్పేదాకా తెలియలేదు

బందరులో తాము జిల్లా స్థాయి పోటీల్లో గెలిచామని, జాతీయ స్థాయికి అర్హత పొందామని, సెలవులు మంజూరు చేయాలని మా విద్యార్థులు సంప్రదించే దాకా ఆ పోటీల సంగతి కూడా తెలియదు. వెంటనే శాప్ అధికారులను సంప్రదించగా, ఆ అసోసియేషన్‌కు గుర్తింపు లేదని వివరించారు.

(శ్రీను, ఫిజికల్ డైరెక్టర్, సిద్దార్థ కళాశాల)

పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

- యుద్ధ ప్రాతిపదికన పారిశుధ్యం మెరుగుదల పనులకు కలెక్టర్ ఆదేశం
- డెంగ్యూ పేరుతో భయబ్రాంతులకు గురి చేస్తే చర్యలు : డీఎంఅండ్‌హెచ్‌వో

జి.కొండూరు: పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ లక్ష్మీకాంతం అన్నారు. విషజ్వరంతో మృతి చెందిన సాయి సింధుపావని కుటుంబాన్ని శనివారం పరామర్శించారు. అనంతరం పులివాగులో జరుగుతున్న పారిశుధ్య పనుల్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగ్యూ లక్షణాలతో బాలిక మృతి చెందిందని వార్తలు రావడంతో ఇక్కడ సుమారు 50 మందితో పారిశుధ్య మెరుగుదల పనులు చేయిస్తున్నామన్నారు. క్రమం తప్పకుండా దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని, డ్రెయినేజీ వ్యవస్థను ప్రక్షాళన చేస్తామన్నారు. ప్రజల్లో వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అవగహన పెరగాలన్నారు. జిల్లా వైద్యాధికారుల్ని ఇక్కడే ఉంచి పరిస్థితులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. విజయవాడలో జ్వరానికి చికిత్స పొందుతున్న బాలిక తల్లి, చెల్లికి అయ్యే వైద్య ఖర్చులను పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ హరీష్, జిల్లా మలేరియా అధికారి ఆదినారాయణ, తహసీలార్ కె.సుధారాణి తదితరులున్నారు.



బాలిక తాతతో చర్చిస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో



పారిశుధ్యంపై చర్చిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

డెంగ్యూ పేరుతో రోగుల్ని భయబ్రాంతులకు గురిచేస్తే కఠిన చర్యలు

డెంగ్యూ పేరుతో రోగుల్ని భయబ్రాంతులకు గురి చేసి తప్పుడు వైద్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్యాధికారి శాస్త్రి ప్రయివేటు వైద్యుల్ని హెచ్చరించారు. జి.కొండూరుకు చెందిన నారగాని సాయి సింధుపావని (10) అనే బాలిక విషజ్వరంతో మృతి చెందిన విషయంపై ఆయన విజయవాడ సబ్ కలెక్టర్ హరీష్‌తో కలిసి జి.కొండూరు పంచాయతీ కార్యాలయంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరాన్ని శుక్రవారం సందర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కొందరు వైద్యులు డబ్బు ఆశతో రోగుల్ని డెంగ్యూ జ్వరం పేరుతో భయబ్రాంతులకు గురి చేసి తప్పుడు వైద్యం చేస్తూ దోసుకుంటున్నారన్నారు. బాలిక తాత పజ్జూరు శివతో మాట్లాడారు. తన మనుమరాలికి జి.కొండూరు పీహెచ్‌సీలో బాగానే వైద్యం అందిందని విజయవాడలోని పాత పభుత్వ వైద్యశాలలోనే వైద్యం సరిగ్గా అందలేదని మొరపెట్టుకున్నాడు. తనకు న్యాయం చేయాలని వేడుకున్నాడు. అనంతరం వారు మాట్లాడుతూ బాలికకు చేసిన వైద్య పరీక్షల కిట్లను చూపిస్తూ బాలిక మృతికి డెంగ్యూ కారణం కాదన్నారు.

● మైలవరం సేవా కిరణ్ ఆసుపత్రిపై చర్యలు

మైలవరంలో సేవా కిరణ్ ఆసుపత్రిలో డెంగ్యూ జ్వరానికి వైద్యం చేయించుకున్న మూడి రమాదేవి, రమణలు అధికారుల వద్దకు వచ్చి సేవా కిరణ్ ఆసుపత్రిపై ఫిర్యాదు చేశారు.ప్లేట్లు లెట్ కౌంట్స్‌ను, వైద్యం చేసిన పత్రాలను వారికి చూపించారు. వాటిని పరిశీలించిన జిల్లా వైద్యాధికారి ఫోన్‌లో వైద్యుడిని మీరు హోమియో వైద్యులు కదా అల్లోపతికి ఎందుకు వైద్యం చేశారు. డెంగ్యూ లేని వారికి ఎందుకు డెంగ్యూ ఉందని చెప్పారని ప్రశ్నించారు. ఆసుపత్రి వైద్యుడిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

లక్ష్య సాధన దిశగా...


పాత చిత్రం

● వ్యవసాయ సాగు లక్ష్యం 3.30 లక్షల హెక్టార్లు

● 2.99 లక్షల హెక్టార్లలో నాట్లు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

జిల్లాలో వరి సాగు లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. అధికారుల లెక్కల ప్రకారం జిల్లాలో 3.30 లక్షల హెక్టార్లలో వరి సాగవుతుందని అంచనా వేశారు. ఇప్పటి వరకు 2.99 లక్షల హెక్టార్లలో వరినాట్లు పడ్డాయి. ఇంకా అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు ప్రాంతాలలో వరినాట్లు పడవలసి ఉందని అధికారులు చెబుతున్నారు. అయితే కొన్ని ప్రాంతాల్లో నీరందని పరిస్థితి. రైతు సంఘాల నాయకులు దీనిపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరి నాట్లను ముందస్తుగా పూర్తి చేసే ఉద్దేశంతోనే డెల్టాకు జూన్‌లోనే పట్టిసీమ ద్వారా వచ్చిన గోదావరి నీటిని విడుదల చేశారు. ఈ నీరు ఏలూరు కాలువ చివరికి చేరని కారణంగా, బాపులపాడు, పరిసర ప్రాంతాల్లో వరిసాగు చేసే పరిస్థితి లేదని చెబుతున్నారు. బోర్లలో కూడా ఆశించినంత నీరు లేనందున వాటి పరిధిలో కూడా వరినాట్లు తక్కువగానే వేసినట్లు చెబుతున్నారు, నీరు అందని పొలాల్లో తాజాగా పెసలు వేశారు. భారీ వర్షాలు పడితే పెసర పాడైపోతుందని పెసర సాగు రైతులు ఆందోళన చెందుతున్నారు. కాలువలకు నీరు వదిలి దాదాపు మూడు నెలలు కావస్తున్నా ఇంకా చివరి భూములకు అవసరమైన నీరు అందడం లేదని చెబుతున్నారు. కాగా వానలు కురిస్తే ఏం చేయాలన్నదానిపై కూడా వ్యవసాయఅధికారులు ముందస్తుగానే పంట ప్రణాళికలను సిద్ధం చేసుకున్నారు. రైతులకు కూడా అవగాహన కల్పిస్తున్నారు. వానలు వచ్చి పొలాల్లో నీరు నిలిస్తే వాటిని బయటకు పంపేందుకు కూడా అవసరమైన చర్యలు చేపట్టడానికి వ్యవసాయశాఖ కసరత్తు చేస్తోంది. పంట నష్టపోకుండా కూడా చర్యలు తీసుకుంటున్నారు.

వరి సాగు లక్ష్యాన్ని సాధిస్తాం

జిల్లాలో 2.99 లక్షల హెక్టార్లలో వరి నాట్లు పడ్డాయి. ఇంకా కొన్ని మండలాల్లో నాట్లు పడుతున్నాయి. 3.20 లక్షల హెక్టార్లలో వరి సాగు లక్ష్యాన్ని పూర్తి చేస్తాం. కొన్ని ప్రాంతాలకు నీరు రాక పోయి ఉండవచ్చు. అలాంటి ప్రాంతాలలో ఏం చేయాలన్న దానిపై ముందుగా రైతులకు అవగాహన కల్పించాం. చాలా మంది రైతులు మినుములు, పెసలు విత్తనాలు అడుగుతున్నారని, వాటిని సబ్సిడీపై అందించనున్నాం. డెల్టాను పట్టిసీమ నీరు బాగా ఆదుకుంది. సాగర్ ఎడమకాలువకు నీరు వస్తే బాగుండేది.

వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకుడు

డీఈవో పూల్‌లో ఉన్న టీచర్లకు 29,30 తేదీల్లో కౌన్సెలింగ్

డీఈవో దేవానంద రెడ్డి

మచిలీపట్నం-టౌన్ : రేషనలైజేషన్ ప్రక్రియ అనంతరం అదనంగా మిగిలిన, డీఈవో పూల్‌లో ఉన్న టీచర్లకు ఈ నెల 29,30 తేదీల్లో కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు డీఈవో దేవానంద రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సింగిల్ టీచరు ఉన్న స్కూళ్లలో, డిప్యూటేషన్‌పై అంగలూరు డైట్, ఎస్ఎస్ఏ, ఐటీ సెల్‌కు నియమించగా ఖాళీగా ఉన్న స్థానాలను, డీఈవో పూల్ లో ఉన్న టీచర్లతో భర్తీ చేయనున్నారు. డీఈవో పూల్‌లో 60 మంది ఎస్జీటీలు, ఆరుగురు పీఈటీలు, గణితం స్కూల్ అసిస్టెంట్ ఒకరు ఉన్నారు. వీరికి ఆన్ లైన్ విధానంలో మాన్యువల్ పద్ధతిలో కౌన్సెలింగ్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

28న ప్రత్యేక క్రీడలు

● 29న బహుమతుల ప్రదానం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో ప్రత్యేక క్రీడలు నిర్వహిస్తున్నారు. ఆగస్టు 28న హాకీ, వాలీబాల్, కబడ్డీల్లో పోటీలు నిర్వహించనున్నారు. 29వ తేదీ ఉదయం 7 గంటలకు నిర్వహించే ర్యాలీ అనంతరం జాతీయ పతకాలు సాధించిన వారికి సన్మానం జరుగుతుందని క్రీడాప్రాధికార సంస్థ శనివారం ఒక ప్రకటనలో తెలియజేసింది. అనంతరం ఈ పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదానం జరుగుతుందని సంస్థ తెలియజేసింది. పైన పేర్కొన్న క్రీడల్లో పాల్గొనదలచిన వారు ఈ కింది నెంబర్లను సంప్రదించాల్సిందిగా జిల్లా క్రీడాశాఖాధికారులు సూచించారు. ఫోన్ నెంబర్లు 8008803116, 08671-2472634.

28 నుంచి 30 వరకు డాక్టర్ విన్సీ రోబో ప్రదర్శన

విజయవాడ (లబ్బీపేట): డాక్టర్ విన్సీ రోబో పని తీరుపై విజయవాడలో ఈ నెల 28 నుంచి 30 వరకు ప్రదర్శన ఇస్తున్నట్లు అపోలో హెల్త్ సిటీ యూరో గైనకాలజిస్ట్ రమా సిన్హా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రశాంత్ హాస్పటల్‌లో 28 నుంచి 30 వరకు అదే విధంగా తిరుపతిలో సెప్టెంబర్ మొదటి వారంలో డాక్టర్ విన్సీ రోబో ప్రదర్శన ఉంటుందని తెలిపారు. ఈ రోబో పని తీరు సర్జన్లకు, వైద్యులకు, ఆసుపత్రుల నిర్వాహకులకు తెలిపేందుకు డెట్రాయిట్‌కు చెందిన వట్టికటి ఫౌండేషన్, ఇంటుషిప్ సర్జికల్ సంయుక్తంగా ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఒక బస్సులో ఈ రోబింగ్ రోబో భారతదేశ ద్వితీయశ్రేణి నగరాల్లో పర్యటిస్తుందని తెలిపారు. ఆపరేషన్ చేసే సమయంలో సర్జన్‌కు శరీరంలోని అంతర్ భాగాల దృశ్యం ఉన్న స్థానంలో కంటే పది రెట్లు పెద్దదిగా కనిపిస్తుందని తెలిపారు. కణజాలన్నీ తొలగించేందుకు, వాటిని సరిదిద్దేందుకు సరైన ఉపకరణాలు ఉపయో గిస్తారని ఆమె వివరించారు.

రొయ్యూరు ఇసుక క్వారీలో తవ్వకాల నిలిపివేత

● కార్మికులు నిబంధనలు పాటించకపోతే క్వారీ మూసివేత

● తహసీల్దార్ భద్రు


రొయ్యూరులో కార్మికులతో మాట్లాడుతున్న తహసీల్దార్ భద్రు

తోట్లవల్లూరు : మండలంలోని రొయ్యూరులో ఉచిత ఇసుక క్వారీని తాత్కాలికంగా శుక్రవారం నుంచి నిలిపివేశారు. 'రొయ్యూరు క్వారీలో అడ్డగోలు దోపిడీ' శీర్షికన శుక్రవారం ఆంధ్రజ్యోతి దినపత్రిక ప్రత్యేక కథనం ప్రచురించిన విషయం విదితమే. జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి రెవెన్యూ అధికారులను వివరణ కోరారు. ముందుగా క్వారీలో ఇసుక తవ్వకాలను తహసీల్దార్ భద్రు నిలిపివేయించారు. శుక్రవారం రొయ్యూరు వచ్చి కార్మికులతో సమావేశమయ్యారు. క్వారీలో ఇసుక లోడింగ్‌కు ఎంత వసూలు చేస్తున్నారో తెలుసుకున్నారు. తాము ఒత్తిడి చేయటం లేదని, ఎక్కువ ఇసుక పోయమని డ్రైవర్లే అదనపు సొమ్ములు ఇస్తున్నట్లు కార్మికులు తెలిపారు. డ్రైవర్ల నుంచి ఎక్కువగా ఎవరు వసూలు చేయవద్దన్నారు. ప్రభుత్వం సూచించినట్లుగా ఒక ట్రాక్టర్‌కు ఇసుక లోడింగ్ చేసినందుకు రూ 300 మాత్రమే తీసుకోవాలని తహసీల్దార్ కార్మికులకు చెప్పారు.

నిబంధనలు పాటించకపోతే క్వారీని పూర్తిగా మూసివేయాల్సి వస్తుందని హెచ్చరించారు. రహదారి మెయింటెనెన్స్‌కి రూ 100 వసూలు చేయమని ప్రభుత్వమే చెప్పిందని భద్రు చెప్పారు. తహసీల్దార్ వెంట ఆర్ఐ ప్రసాద్, వీఆర్వో రామ్‌కుమార్ ఉన్నారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

కేన్సర్ వ్యాధి నిపుణురాలు సులోచన



మాట్లాడుతున్న కేన్సర్ వైద్య నిపుణురాలు సులోచన

బెంజిసర్కిల్ : రొమ్ము వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ కేన్సర్ వైద్య నిపుణురాలు సి.హెచ్. సులోచన తెలిపారు. వాసవ్య నర్సింగ్ హోమ్‌లో స్త్రీల వక్షోజాల సమస్యలు - చికిత్స అంశంపై అవగాహన సదస్సు శనివారం జరిగింది. సులోచన మాట్లాడుతూ మహిళల వక్షోజాలలో వచ్చే గడ్డలు, ఇతర బాధలను కేన్సర్ అని భయపడుతుంటారన్నారు. రొమ్ములో కలిగే వ్యాధులు, గడ్డలు చాలా వరకు సాధారణమైనవేనని తెలిపారు. చాలా మంది మహిళల్లో వక్షోజాలలో హార్మోన్ల లోపం వలన నొప్పి కలుగుతుందన్నారు. రొమ్ము మీద చర్మం ఎర్రగా మారినా, వాచినా, దురద పెట్టినా, చర్మం మందంగా అయినా, గుంటలుగా కనబడినా వైద్యులకు చూపించుకుని పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ సమరం, మారు, ఓలాస్ గోరా తదితరులు పాల్గొన్నారు.

మిక్‌లో 28,29 తేదీల్లో వర్క్‌షాపు


వర్క్‌షాపు గోడపత్రికను ఆవిష్కరిస్తున్న మెకానిక్ విభాగం అధ్యాపకులు

కంచికచర్ల : స్థానిక మిక్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 28, 29 తేదీల్లో మెకానికల్ విభాగం ఆధ్వర్యంలో మోడలింగ్ అండ్ ఎనాలిసిస్ ఆఫ్ కాంపోజిట్ మెటీరియల్స్ యూసింగ్ యాన్సిస్ అంశంపై జాతీయ వర్క్‌షాపు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వై. సుదీర్‌బాబు చెప్పారు. వర్క్‌షాపు గోడపత్రికను శనివారం కళాశాలలో ఆవిష్కరించారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ, వివిధ రకాల పదార్థాలు, వాటి సామర్థ్యం, గుణగణాలపై పరిశోధన చేస్తున్న అధ్యాపకులకు ఈ వర్క్‌షాపులో ఆధునాతన సాంకేతిక విధానాలను, సాధనాలను పరిచయం చేయనున్నట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంజనీరింగ్ కళాశాలల్లో మెకానికల్ విభాగంలో పనిచేస్తున్న అధ్యాపకులు ఈవర్క్‌షాపులో తమ పేర్లు నమోదు చేసుకో వచ్చునని చెప్పారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అధ్యాపకుడు రాకేష్ ఫోన్ నెంబరు 95052 66522కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు. వర్క్‌షాపు సమన్వయకర్త కె. శ్రీనివాస్, ప్రొఫెసర్లు డాక్టర్ రాజేష్, డాక్టర్ కళాధర్, డాక్టర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రామేశ్వరయ్య హత్య దారుణం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

విజయవాడ సెంట్రల్ : రైతు సంఘం నాయకుడు రామేశ్వరయ్యను హత్య చేయడం దారుణమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ శనివారం ఒక ప్రకటనలో ఖండించారు. అనంతపురం జిల్లా యల్లమారు మండల సీపీఐ కార్యదర్శి, రైతు సంఘం నాయకుడు రామేశ్వరయ్యను హత్య చేసిన దుండగులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పథకం ప్రకారమే రామేశ్వరయ్య, అతని భార్యపై దాడి జరిగిందని అన్నారు. పెత్తందార్ల ఆగడాల నుంచి యల్లమారు మండలం దుగ్గుపల్లి గ్రామస్తులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.


పీఆర్టీయూ జిల్లా కార్యవర్గ సమావేశం నేడు

యనమలకుదురు (పెనమలూరు రూరల్) : పీఆర్టీయూ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని ఆదివారం యనమలకుదురు లోని జడ్పీ పాఠశాలలో నిర్వహించనున్నట్లు పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు డి.శ్రీను శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 50 మండలాలకు చెందిన అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొంటారని తెలిపారు.


బందరు ఖోజ్జిలిపేట ట్రాన్స్‌ఫారం వద్ద రాముడు, ఆంజనేయ, సుగ్రీవ సహిత విఘ్నేశ్వరుడు




విస్సన్నపేట గాంధీబొమ్మ సెంటర్లో 15అడుగుల గణనాథుడు



బందరు బైపాస్‌రోడ్డు బ్రహ్మంగారి మఠం వద్ద ఢమరుకం, పైన శివలింగం, మధ్యలో విఘ్నేశ్వరుడు



బందరు మాచవరంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడు





నందిగామ రైతుపేటలో అభయ వీర నారసింహ మహాగణపతికి పూజలు



బందరు చెమ్మనగిరిపేట స్టీలు కొట్ల సందులో




జగ్గయ్యపేట చేపల మార్కెట్ వద్ద ఏర్పాటు చేసి లక్ష్మీగణపతి విగ్రహం



బందరు సంతోష్ హోటల్ వద్ద శివునికి అభిషేకం చేస్తున్న విఘ్నేశ్వరుడు

కొలువు తీరిన గణనాథులు




తిరువూరు మధిరరోడ్డులో 15 అడుగుల భారీ మట్టి గణపతి



పమిడిముక్కల మండలం గుర్రాలంకలో మట్టి వినాయకుడు.



గుడివాడ వినాయకస్వామి దేవస్థానంలో నాట్యగణపతిగా...



ముసునూరు మండలం గోగులంపాడు ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద



పెడన వర్తక వాణిజ్య మండలి ఆధ్వర్యంలో బంగ్లాస్కూల్ సెంటర్‌లో



నందిగామ వాసవీ మార్కెట్‌లో



గుడ్లవల్లేరు ఎస్ఐఆర్ఎం హైస్కూల్‌లో

తెలుగు తేజానికి ఘన స్వాగతం



ఉపరాష్ట్రపతిగా తొలిసారిగా విజయవాడ గడ్డపై అడుగుపెట్టిన వెంకయ్యకు బెజవాడలో అపూర్వ స్వాగతం లభించింది. గన్నవరం విమానాశ్రయం నుంచి పౌరసన్మానం నిర్వహించిన వెలగపూడి వరకూ 23 కిలోమీటర్ల మేర రోడ్లకిరువైపులా విద్యార్థులు, ప్రజలు బారులుతీరారు. వెంకయ్యనాయుడు ఉదయం 8.40గంటలకు ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు సీఎం చంద్రబాబు నాయుడు, గవర్నర్ ఈఎల్ నరసింహన్‌తో పాటు మంత్రులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఓపెన్ టాప్ జీప్‌పై సీతమ్మ పాదాల వరకు ర్యాలీగా వెళ్లారు. దారి పొడవునా విద్యార్థులు స్వాగతం పలికారు. అక్కడ నుంచి ప్రత్యేక వాహనంలో వెంకయ్యనాయుడు, చంద్ర బాబు, గవర్నర్ నరసింహన్ లు సచివాలయానికి వెళ్లారు. ఘన స్వాగతంలో భాగంగా ప్రత్యేక కళాప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా దాదాపు మూడు గంట ల సేపు వాహనాల రాకపోకల కు తీవ్ర అంతరాయం కలిగింది. బెజవాడలో ఎక్కడ చూసినా ట్రాఫిక్ స్తంభించింది.



ర్యాలీలో హైలెట్ వినాయక వేషధారణ



వెంకయ్య నాయుడుని ఆశీర్వదిస్తున్న టీటీడీ వేదపండితులు



మెమెంటో అందజేస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్ గద్దె అనురాధ



డప్పుమేళాలతో స్వాగతం



థింసా నృత్యాలతో స్వాగతం



భారీ జెండాలతో అట్టహాసంగా...

వీడని సందిగ్ధం

- ఊగిసలాటలో ఎంయూడీఏ వీసీ బదిలీ
- ఆయనకే ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించే అవకాశం
- సతమతమవుతున్న పలు శాఖలు

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం)

మచిలీపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎంయూడీఏ) ఊగిసలాడుతోంది. ఆ సంస్థ వైస్ చైర్మన్ బి. వేణుగోపాల్‌రెడ్డి బదిలీపై సందిగ్ధం కొనసాగుతోంది. ఆయన్ను విద్యుత్, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ ఓఎస్‌డీగా బదిలీ చేసి నెల రోజులు కావస్తున్నా తిరిగి వేణుగోపాల్‌రెడ్డినే ఎంయూడీఏ ఇన్‌చార్జి వీసీగా నియమించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. మొత్తంగా జిల్లాలో ఇన్‌చార్జుల పాలన అధికమవుతోంది. ఫలితంగా పలు శాఖలు సతమతమవుతున్నాయి.

మచిలీపట్నం అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఎంయూడీఏపై నీలినీడలు కానవస్తున్నాయి. పోర్టుతో పాటు పరిశ్రమల ఏర్పాటు, మెగా టౌన్‌షిప్ నిర్మాణ లక్ష్యంతో మచిలీపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీనికి కొంత కాలంపాటు జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు ఇన్‌చార్జి వీసీగా పనిచేయగా, గత ఏడాది నవంబర్‌లో రెగ్యులర్ వీసీగా వేణుగోపాల్‌రెడ్డిని నియమించారు. అంతే కాకుండా ఇటీవల కలెక్టర్ లక్ష్మీకాంతంను ముడా చైర్మన్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ పరిణామాలతో ఎంయూడీఏ ప్రాధాన్యతను సంతరించుకుంది. తొలుత పోర్టు భూములపై దృష్టి కేంద్రీకరించిన ఎంయూడీఏ ఆ దిశగా పయనిస్తున్న సమయంలో వీసీ బదిలీ చర్చనీయాంశమయిన విషయం తెలిసిందే. గత నెల 28న వీసీ బదిలీకి సంబంధించి ఉత్తర్వులు వెలువడగా ఇప్పటి వరకు సందిగ్ధంలోనే ఉంది. ప్రస్తుతం ఆయన వీసీగానే కొనసాగుతున్నారు.

ఇదిలా ఉండగా, తాజా సమాచారం మేరకు తిరిగి ఆయన్నే ఎంయూడీఏ ఇన్‌చార్జి వీసీగా నియమిస్తారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు వెలువరించేందుకు కసరత్తు జరుగుతున్నట్టు సమాచారం. పోర్టు భూములు తుదిదశకు చేరే వరకు వీసీగా వేణుగోపాల్‌రెడ్డిని కొనసాగించాలనే తలంపుతో మంత్రి కొల్లు రవీంద్రతో పాటు కలెక్టర్ లక్ష్మీకాంతం ఉన్నారు. పోర్టు నిర్మాణం కోసం మొత్తంగా 5300 ఎకరాలు భూ సమీకరణ ద్వారా రైతుల నుంచి తీసుకోవాల్సి ఉంది. వీటిలో ప్రభుత్వ, అసైన్డ్ భూములు 3014 ఎకరాలు ఒక కొలిక్కి రాగా, ప్రైవేటు భూములు 600 ఎకరాలు వరకు పూర్తయ్యాయి. మిగిలిన భూములను భూ సమీకరణ ద్వారా తీసుకోవాల్సి ఉంది. ఇందుకు సంబంధించి రైతులను ఒప్పించాలి. కీలకంగా ఉన్న ఈ దశలో వీసీగా వేణుగోపాల్ రెడ్డిని కొనసాగిస్తేనే సత్‌ఫలితాలుండే అవకాశం ఉందని, అందుకు తగ్గ ఏర్పాట్లు జరుగుతున్నట్టు తెలుస్తోంది.

మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ ఓఎస్‌డీగా బదిలీ అయిన వేణుగోపాల్‌రెడ్డిని ఎంయూడీఏ ఇన్‌చార్జి వీసీగా కొనసాగించనున్నారు. త్వరలో ఓఎస్‌డీ విధులు చేపట్టనున్న ఆయనకు వీసీగా అదనపు బాధ్యతలు అప్పగించనున్నారు. ప్రస్తుతం ఆయన ఎంయూడీఏ వీసీతో పాటు ఇన్‌చార్జి జిల్లా రెవెన్యూ అధికారిగా పనిచేస్తున్నారు. వీసీగా రిలీవ్ అయి ఓఎస్‌డీ బాధ్యతలు చేపట్టాక ప్రభుత్వ ఆదేశాలతో ఇన్‌చార్జి వీసీగా కొనసాగే అవకాశం ఉంది. మంత్రి రవీంద్రతో పాటు కలెక్టర్ లక్ష్మీకాంతం సూచన మేరకు అదనపు బాధ్యతలు నిర్వహించేందుకు వేణు గోపాల్‌రెడ్డి సుముఖంగా ఉన్నప్పటికీ మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నుంచి సమ్మతి పొందాల్సి ఉంటుంది.

అయితే ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తే ప్రిన్సిపల్ సెక్రటరీ కాదనే అవకాశం ఉండదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. వీటన్నింటికి మించి పోర్టు భూముల వరకు భూసమీకరణ ప్రక్రియను ఒక కొలిక్కి తీసుకురావాలనే తపనతో ఉన్న వేణుగోపాల్ రెడ్డి వీసీ అదనపు బాధ్యతల పట్ల మొగ్గు చూపుతారనే అభిప్రాయం మెండుగా ఉంది. దీనిపై ప్రభుత్వం ఏవిధంగా స్పందిస్తుందో చూడాల్సి ఉంది.

అధికమవుతున్న ఇన్‌చార్జుల పాలన

జిల్లాలో అనేక శాఖల్లో ఇన్‌చార్జుల పాలన అధికమవుతోంది. దాదాపు అయిదారుశాఖల్లో ఈ పరిస్థితి కనిపిస్తోంది. మూడు రోజుల క్రితమే జిల్లాపరిషత్ సీఈవో గా కె.శ్రీదేవిని నియమించారు. ఏడాదికి పైబడి ఈ స్థానంలో ఇన్‌చార్జి అధికారులే కొనసాగుతున్నారు. గుంటూరు జిల్లా బాపట్ల శిక్షణా కేంద్రంలో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న శ్రీదేవిని జడ్పీ సీఈవోగా నియమించారు. ఏడాదికి పైబడి ఈస్థానంలో ఇన్‌చార్జి అధికారులే కొనసాగుతున్నారు. గుంటూరు జిల్లా బాపట్ల శిక్షణా కేంద్రంలో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న శ్రీదేవిని జడ్పీ సీఈవోగా నియమించారు. ఆమె జిల్లాకు రావడానికి మీనమేషాలు లెక్కిస్తున్నట్టు తెలుస్తోంది. రాష్ట్ర రాజధాని అమరావతి వల్ల తరచూ ప్రొటోకాల్ సమస్య ఎదురుకావడంతో కృష్ణాలో పనిచేయడానికి అధికారులు వెనుకడుగు వేస్తున్నారు.

ప్రస్తుతం జడ్పీ సీఈవోగా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సత్యనారాయణ ఇన్‌చార్జి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అలాగే దాదాపు రెండేళ్ల నుంచి డీఆర్వో పోస్టులో ఇన్‌చార్జి అధికారులే పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఇన్‌చార్జిగా పనిచేస్తున్న ఎంయూడీఏ వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి బదిలీతో మరో ఇన్‌చార్జి అధికారిని డీఆర్వోగా నియమించాల్సి ఉంది. ఇదే దారిలో విద్యాశాఖ, జిల్లా పంచాయతీశాఖ, వైద్య, ఆరోగ్యశాఖ తదితర శాఖలున్నాయి. కాకినాడ ఆర్జేడీ దేవానందరెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారిగా ఇన్‌చార్జి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అలాగే జిల్లా పంచాయతీ అధికారిగా జిల్లా సహకార శాఖాధికారి ఆనందబాబు ఇన్‌చార్జిగా ఉన్నారు. వైద్య ఆరోగ్య శాఖకు అడిషనల్ డీఎంహెచ్‌వో టివిఎస్ఎన్ శాస్త్రి ఇన్‌చార్జి అధికారిగా పనిచేస్తున్న విషయం తెలిసిందే. అయితే వీరంతా ఎఫ్ఏసీ అధికారులుగా ఉండడంతో సమస్యలు అంతగా లేనప్పటికీ రెగ్యులర్ అధికారులు లేరనే వెలితి ఆయా శాఖల్లో కానవస్తోంది. వీరికితోడు సెప్టెంబరు 1 నుంచి మరో ఇన్‌చార్జి అధికారి వచ్చే అవకాశం ఉంది. జిల్లా గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు అధికారి శరత్‌బాబు ఈనెలాఖరుకు పదవీ విరమణ చేయనున్నారు. ఆయన స్థానాన్ని ప్రస్తుతానికి ఇన్‌చార్జి అధికారితోనే భర్తీ చేసే అవకాశం ఉంది. ఫలితంగా జిల్లాలో అనేక శాఖల్లో ఇన్‌చార్జుల పాలన కొనసాగుతోంది.

మిలియన్ మార్చ్ విజయవంతం చేయండి

చల్లపల్లి: సీపీఎస్ (కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం)కు వ్యతిరేకంగా సెప్టెంబరు 1న చేపట్టనున్న మిలియన్ మార్చ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వీఆర్వోల సంఘం జిల్లా సంయుక్త కార్యదర్శి తూము వెంకటేశ్వరరావు పిలుపు నిచ్చారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, అన్ని ప్రభుత్వ శాఖల్లోని సీపీఎస్ ఉద్యోగులు 1వ తేదీన విజయవాడకు తరలి రావాలని కోరారు. సంఘం బందరు డివిజన్ అధ్యక్షుడు ఘంటసాల కృష్ణమోహన్, మండల అధ్యక్షుడు కొండాయిగుంట వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కొబ్బరిచెట్ల ఆదాయం రూ.60 వేలు

మోపిదేవి: మోపిదేవి పంచాయతీ పరిధిలో చెరువు గట్లపై ఉన్న కొబ్బరిచెట్ల ఫలసాయానికి వేలం ద్వారా రూ.60 వేల ఆదాయం లభించినట్లు ఈవో పి.వి.మాధవేంద్రరావు చెప్పారు. శనివారం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కె.పూర్ణచంద్ర రావు ఆధ్వర్యంలో కొబ్బరిచెట్ల ఫలసాయానికి బహిరంగ వేలం నిర్వహించగా, ఏడు చెరువు గట్టులపై ఉన్న కొబ్బరిచెట్లకు రూ.60,557 ఆదాయం లభించింది. ఈవోఆర్డీ వి.దిలీప్‌కుమార్, బి.శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సునీత పర్యటన రేపు

(ఆంధ్రజ్యోతి - మచిలీపట్నం)

రాష్ట్ర స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి పరిటాల సునీత ఈనెల 28న మచిలీపట్నంలో పర్యటించనున్నారు. అదే రోజు జిల్లా పరిషత్‌లో జరిగే పలు కార్యక్రమాల్లో ఆమె పాల్గొంటారని జడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ తెలిపారు. మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ, జడ్పీ ఫంక్షన్ హాలు పనులకు, అలాగే ఎన్టీఆర్ విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాలు సునీత చేతుల మీదుగా జరుగుతాయని పేర్కొన్నారు. వీటితోపాటు స్కిల్ డెవలప్ మెంట్‌పై మహిళలకు జరిగే అవగాహన కార్యక్ర మంలో మంత్రి పాల్గొంటారని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగే ఆయా కార్యక్రమాల్లో మంత్రి సునీతతో పాటు జిల్లా మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీడీవోలు, డ్వాక్రా మహిళలు పాల్గొంటారని చైర్‌పర్సన్ తెలిపారు.



టంగ్ ట్విస్టర్స్

1. She saw Sherif's shoes on the sofa. But was she so sure she saw Sherif's shoes on the sofa?
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3. Rhys watched Ross switch his Irish wristwatch for a Swiss wristwatch.

సూక్తి

ఆయుధాలతో గెలవలేని దాన్ని, చిరునవ్వుతో గెలవగలం.

- ఎమర్సన్

జంబ్లింగ్ వర్డ్స్

1. VFIE ▶ ....
2. BSTE ▶ ....
3. TYCI ▶ ....
4. KTEI ▶ ....

జంతర్‌మంతర్

1. స్వవంభా ▶ ....
2. నంపీడ ▶ ....
3. విర్ణంస్తీ ▶ ....
4. ర్లనిక్ష్యం ▶ ....

బొమ్మ గీయండి





పదకొండేళ్లకే నవలా రచన

చిన్నారుల ఆలోచనలన్నీ.. పుస్తకాలు, స్కూలు, స్నేహితులు, ఆటలు వీటి చుట్టూనే తిరుగుతుంటాయి. పదకొండేళ్ల అమ్మాయి ఆ పరిధి దాటి ఓ పుస్తకం రాయాలని ఆలోచిస్తే? నిత్య జీవితంలో తారసపడిన మనుషులనే 'పాత్రలు' (క్యారెక్టర్లు)గా మలుచుకుంటే? వీడియోగేమ్‌లోని ఓ రాక్షస రూపమే 'విలన్'గా ఊహించుకుంటే?

చిన్నారుల కోసం 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్' అనే పదకొండేళ్ల చిన్నారి ఒక నవల రాసింది. తన తోటి స్నేహితులు, తాను చూసిన మనుషులే ఈ నవలలో పాత్రలుగా ప్రాణం పోసుకున్నారు. తన తొలి పుస్తకానికి 'కైరోస్- ద పర్‌సెప్షన్' అని పేరు పెట్టింది. 'కైరోస్' అనేది గ్రీకు పదం. 'ఏదో ఒకటి చేయడానికి ఇదే మంచి సమయం' అని ఆ పదానికి అర్థం. కేవలం నాలుగున్నర నెలల్లోనే శ్రద్ధ ఈ నవల రాసింది. బెంగళూరులో నివాసముండే శ్రద్ధకు పుస్తకాలు చదవడమంటే ఎంతో ఇష్టం. అన్నం తినే సమయంలో కూడా జామ్, కెచప్, పికిల్ సీసాలపై ఉండే లేబుళ్లను చదువుతుంది. అందులో ఏమేం 'పదార్థాలు' వాడతారో తెలుసుకుంటుంది. భారతదేశపు అతి పిన్న వయస్కురాలైన నవలాకారిణిగా శ్రద్ధను అందరూ అభినందిస్తున్నారు.

'నేను పుస్తకాలు ఎక్కువగా చదువుతుంటాను. పుస్తకాలు నా ఆలోచనలను విస్తృతం చేశాయి. ఎన్నో కొత్త కొత్త విషయాలు తెలిశాయి. ఇక కాల్పనిక నవలలు నాకో మరో కొత్త లోకాన్ని పరిచయం చేశాయి. అవన్నీ నాపైన ప్రభావం చూపాయి. ఒకానొక సమయంలో నేను ఓ కథ రాయాలని నిశ్చయించుకున్నాను. నా ఆలోచనలను ఎప్పటికప్పుడు డైరీలో రాసుకునేదాన్ని. నా స్నేహితులు, ఇంకా మా చుట్టపక్కలవాళ్లు, బంధువులు ఇలా ఎంతోమందిని స్ఫూర్తిగా తీసుకుని క్యారెక్టర్లను డిజైన్ చేసుకుంటూ వచ్చాను. నా ఇష్టాన్ని గమనించిన నాన్న నాకో కంప్యూటర్ కొనిచ్చాడు. నా మైండ్‌లో ఏ ఆలోచన వచ్చినా.. వెంటనే దాన్ని టైప్ చేసేదాన్ని. దాన్నంతా ఓ కథ రూపానికి తీసుకు వచ్చాను. ఎడిటింగ్‌లో అమ్మ నాకు సాయం చేసింది. మొత్తానికి 185 పేజీల నవలగా అది రూపొందింది. అదే 'కైరోస్- ద పర్‌సెప్షన్'. 'ఎడ్యుక్రియేషన్స్' నా నవలను పబ్లిష్ చేసింది. పుస్తకంతో పాటు, 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్, ఆథర్' అనే బిజినెస్ కార్డు కూడా ప్రింట్ చేశారు. పుస్తకం అచ్చయిన ఆనందం కంటే ఆ బిజినెస్ కార్డుపై నా పేరు చూసుకున్నప్పుడు మరెంతో ఆనందం కలిగింది. త్వరలోనే ఈ పుస్తకానికి సీక్వెల్ కూడా తీసుకు రావాలని అనుకుంటున్నాను'

- శ్రద్ధ



పేరు : శ్రద్ధ ఎస్ ఆంగిరస్
స్వస్థలం : బెంగళూరు, కర్ణాటక
అలవాట్లు : పుస్తకాలు చదవడం, రాయడం, పియానో వాయించడం.
ఈ-మెయిల్ : shraddhaaangaras@outlook.com
వెబ్‌సైట్ : shraddhasaangiras.blogspot.in

నవ్వుల్ నవ్వుల్

మంత్రి : నేను మంత్రిని అయ్యాక ఊళ్లో పేదోళ్లు ఎంతో అభివృద్ధి చెందారు.
పీఏ : అవును సార్. ఇంతకుముందు లక్ష మంది పేదోళ్లు ఉండేవాళ్లు. ఇప్పుడు రెండు లక్షలయ్యారు.

ఔనా!



● జీబ్రాలు గంటకు 60 కిలోమీటర్ల వేగంతో పరుగెత్తగలవు.
● ఏ రెండు జీబ్రాల చారలూ ఒకేలా ఉండవు.

పదాలు కనుక్కోండి

i	z	p	p	x	c	k	y	b	h	i	r	o	x	k
w	c	o	l	x	m	l	g	o	k	k	c	m	o	p
w	y	r	g	n	u	h	o	k	u	r	j	o	c	s
g	o	a	e	t	s	d	r	a	j	f	r	o	w	d
r	t	o	m	e	r	x	r	t	k	b	t	y	o	o
a	t	e	d	j	o	x	n	l	e	t	r	m	l	o
n	z	t	k	s	s	n	q	r	a	t	h	f	f	w
d	p	z	v	s	m	n	i	g	h	t	g	o	w	n
m	y	l	s	f	a	a	e	j	v	b	v	w	t	d
a	c	n	l	j	u	b	n	l	u	n	c	h	w	o

basket, brook, cloak, cottage, grandma, hood, hungry, lunch, nightgown, wolf, woods, woodsman



మీకు తెలుసా?

ప్రపంచంలోని పార్లమెంట్ భవనాల్లో ఐస్‌లాండ్‌లోది అత్యంత ప్రాచీనమైంది. దీన్ని క్రీ.శ. 930లో నిర్మించారు.



చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ
వాలులో లేను
లతలో ఉన్నా కానీ
గీతలో లేను
నదిలో ఉన్నా కానీ
మదిలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : పాలన
జంతర్‌మంతర్ : 1. స్వభావం 2.పీడనం 3. విస్తీర్ణం 4. నిర్లక్ష్యం
జంబ్లింగ్ వర్డ్స్ : 1. FIVE 2. BEST 3. CITY 4. KITE

మాజీ సర్పంచ్ హత్య కేసులో నలుగురి అరెస్టు

మండవల్లి: మండవల్లి మాజీ సర్పంచ్ బోడావుల కృష్ణారావు హత్య కేసులో నలుగురు నిందితులను శనివారం అరెస్టు చేసి, కోర్టుకు హాజరుపరిచారు. మండవల్లి పోలీసు స్టేషన్‌లో శనివారం విలేఖరుల సమావేశంలో గుడివాడ డీఎస్పీ పి.మహేష్, కైకలూరు సీఐ రవికుమార్, మండవల్లి ఎస్సై మణికుమార్ నిందితులను హాజరు పరిచారు. డీఎస్పీ కేసు వివరాలను వెల్లడించారు. మండవల్లి మాజీ సర్పంచ్ బోడావుల కృష్ణారావుకు చెందిన రొయ్యల చెరువుపై వాచ్‌మెన్‌గా ఉంటున్న కైకలూరు మండలం అచవరం గ్రామానికి చెందిన కుంచె దుర్గారావు, అతని భార్య వేలంగి, వారి బంధువైన నాగేంద్రబాబు, మరోవ్యక్తి పేరం ఏసుబాబు(చిరుగుకోట)ను అరెస్టు చేసినట్టు చెప్పారు. చెరువుపై పనిచేసిన డబ్బులు కృష్ణారావు ఇవ్వటం లేదని, అక్కడ పెంచిన గొర్రెలను అమ్ముకున్నట్లు ఆరోపణలు చేస్తూ తమను వేధింపులకు గురి చేస్తున్నాడని కక్షకట్టి, హత్య చేసేందుకు వారు పథకం పన్నినట్టు డీఎస్పీ తెలిపారు. ఆ మేరకు దుర్గారావు చిరుగుకోటకు చెందిన పేరం ఏసుబాబుతో ఒప్పందాన్ని కుదుర్చుకున్నాడు. ఈనెల 22న సాయంత్రం ఫోన్ చేసి ఏసుబాబును రమ్మని చెప్పాడు. దుర్గారావు, నాగేంద్రబాబు ఎట్టిపరిస్థితిలోను కృష్ణారావును అంతం చేయాలని నిర్ణయించారు. దుర్గారావు రాత్రి 1గంట సమయంలో కృష్ణారావుకు ఫోన్ చేసి, చెరువుగట్టుపై మోటార్లు దొంగిలించేందుకు ఎవరో వచ్చారని, వెంటనే రమ్మని చెప్పాడు. దీంతో హడావుడిగా కృష్ణారావు మోటార్ సైకిల్‌పై చెరువు వద్దకు బయలుదేరాడు. అయ్యవారి రుద్రవరం రోడ్డులో వస్తుండగా యార్లగడ్డ నారాయణ చెరువు షెడ్ వద్ద పథకం ప్రకారం కృష్ణారావు మోటార్‌సైకిల్‌ను నాగేంద్రబాబు ఆపగా, దుర్గారావు రాడ్డుతోనూ, చాకుతోనూ దాడిచేశాడు. కొన ఊపిరితో ఉన్న కృష్ణారావును మరోమారు రాడ్డుతో కొట్టి చంపేశారని డీఎస్పీ వెల్లడించారు. అనంతరం కృష్ణారావు మోటార్ సైకిల్‌ను అయ్యవారిరుద్రవరం నుంచి కొర్లపాడు వెళ్లే రహదారిలో పడేవేసి పరారయ్యారన్నారు. సీఐ రవికుమార్, ఎస్సై మణికుమార్ నిఘా పెట్టి కైకలూరు మండలం అచవరం గ్రామానికి నిందితులు చేరుకున్న సమాచారాన్ని తెలుసుకుని, అరెస్టు చేశారు. కైకలూరు కోర్టులో దుర్గారావు, వేలంగి, నాగేంద్రబాబు, పేరం ఏసుబాబును హాజరుపరిచినట్టు డీఎస్పీ వెల్లడించారు. హత్య కేసును వేగంగా పరిష్కరించిన సీఐ, ఎస్సైలను డీఎస్పీ అభినందించారు.


నిందితులతో గుడివాడ డీఎస్పీ మహేష్, సీఐ రవికుమార్, ఎస్సై మణికుమార్

అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి

చల్లపల్లి: స్థానిక నారాయణరావునగర్‌లో శుక్రవారం అనుమానాస్పద స్థితిలో ఓ వివాహిత మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, నారాయణరావునగర్‌కు చెందిన సజ్జా రమేష్‌కు పార్వతితో 15 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వారికి ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. భార్య ప్రవర్తనపై అనుమానం వచ్చిన రమేష్ పలుమార్లు ఆమెతో ఘర్షణ పడ్డాడు. పెద్దలు ఇరువురినీ మందలించటంతో కలిసి ఉంటున్నారు. ఈనెల 24న రమేష్ వృత్తిరీత్యా విజయవాడ వెళ్లి అర్ధరాత్రి దాటిన తర్వాత వచ్చి, గ్రామంలో మరో శుభకార్యానికి డెకరేషన్ చేసేందుకు వెంటనే వెళ్లిపోయాడు. అలంకరణ సామగ్రి తగ్గటంతో మళ్లీ ఇంటికి వచ్చిన సమయంలో గదిలో అలికిడి గమనించాడు. ఎంతకీ భార్య తలుపు తీయకపోవటంతో ఆమెపై ఆగ్రహం వ్యక్తంచేశాడు. ఉదయం వచ్చి చూసేసరికి ఇంటిలో పార్వతి ఉరి వేసుకుని కనిపించటంతో ఇరుగుపొరుగు సాయంతో కిందకు దింపి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే పార్వతి మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తమ కుమార్తెను అల్లుడే చంపి ఆత్మహత్యగా చిత్రీకరించి ఉంటాడనీ, లేకపోతే అల్లుడి బెదిరింపులకు భయపడి ఆత్మహత్య చేసుకుని ఉంటుందని తల్లి శీలం నాగులు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్సై దాడి చంద్రశేఖర్ కేసు నమోదు చేశారు. వీఆర్వో మత్తి గోపాలకృష్ణ పంచనామా నిర్వహించగా, అవనిగడ్డ ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు.


మృతిచెందిన పార్వతి

అదుపుతప్పి బోదెలోకి దూసుకు వెళ్లిన కారు

వెలివోలు(చల్లపల్లి): కృష్ణా డబల్ లైన్ కరకట్ట మీదుగా అవనిగడ్డ నుంచి విజయవాడ వైపు వెళుతున్న కారు వెలివోలు వద్ద అదుపుతప్పి మురుగుబోదెలోకి వెళ్లింది. కారులో ఉన్న ఐదుగురికి స్వల్పగాయాలయ్యాయి. వారు హైదరాబాద్ నుంచి అవనిగడ్డలో ఫంక్షన్‌కు వచ్చి వెళుతున్నట్లు సమాచారం. ఇసుక క్వారీ నుంచి ఇసుకను తీసుకువచ్చే ట్రక్కర్ల నుంచి ఇసుక పడుతుండటంతో కొంతమేర రహదారి అంతా ఇసుకమయంగా ఉంటోంది. ఆ ప్రాంతంలోనే కారుకు బ్రేక్ వేయగా జారి అదుపుతప్పి బోదెలోకి వెళ్లినట్టు తెలుస్తోంది.


పక్కకు ఒరిగిపోయిన ట్రక్కు (ఇన్‌సెట్‌లో) మృతిచెందిన సతీష్ (పాతచిత్రం)

ట్రాక్టర్ ట్రక్కు మీదపడి యువకుడి మృతి

జగ్గయ్యపేటరూరల్: మండలంలోని బలుసుపాడులో ట్రాక్టర్ ట్రక్కు మీదపడి యువకుడు మృతి చెందాడు. గ్రామానికి చెందిన మేఖల సతీష్ (27) అర్జున్‌కు చెందిన ట్రాక్టర్‌పై పనిచేస్తుంటాడు. శనివారం గ్రామ సమీపంలో రామాలయం వద్ద ఇసుకను ట్రక్కర్‌లోకి నింపుతుండగా ట్రక్కు ఒక పక్కగా ఒరిగిపడటంతో అందులో ఉన్న సతీష్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. అతడిని విజయవాడ తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. అతడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. చిల్లకల్లు ఎస్సై షణ్ముఖసాయి కేసు నమోదు చేశారు.

ఆత్మహత్యాయత్నం చేసిన యువకుడి మృతి

పామర్రు: ఆత్మహత్యాయత్నం చేసిన యువకుడు చికిత్స పొందుతూ శుక్రవారం మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రిలో మృతిచెందాడు. పామర్రు పోలీసుల కథనం ప్రకారం, బల్లిపర్రుకు చెందిన జురువరపు అలిష్‌బాబు (21) ఎలక్ట్రికల్ పనులు చేస్తుంటాడు. దావులూరుకు చెందిన యువతిని అతడు ప్రేమించగా ఆమె తల్లిదండ్రులు కంకిపాడు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీనిపై ఇరువర్గాల పెద్దలు రాజీ కుదుర్చుకున్నారు. అనంతరం తనను వివాహం చేసుకోవాలని యువతి నుంచి ఒత్తిడి తీవ్రమవడంతో ఈ నెల 23న వ్యవసాయంలో వాడే మందు తాగాడు. అతడు వాంతులు చేసుకుంటుండగా కుటుంబసభ్యులు మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఏఎస్సై కోటేశ్వరరావు కేసు నమోదు చేశారు.

మూడేళ్ల బాలికపై అత్యాచారం

పోరంకి (పెనమలూరు): మద్యం మత్తులో ఓ కామాంధుడు అభంశుభం తెలియని మూడేళ్ల బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన పోరంకిలో శుక్రవారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం ప్రకారం, ఒడిశాకు చెందిన ఒక కుటుంబం పోరంకిలోని ఒక బిల్డింగ్‌లో సెంట్రింగ్ పని నిమిత్తం ఐదు నెలల క్రితం వచ్చారు. పనులు చేసుకుంటూ అక్కడే ఉంటున్నారు. ఆ కుటుంబానికి చెందిన మూడేళ్ల బాలిక శుక్రవారం రాత్రి ఇంటి వద్ద ఆడుకుంటుండగా అదే ప్రాంతంలో కోల్‌కతా నుంచి వచ్చి ఉంటున్న సహ కార్మికుడు రోబిన్ బిస్వాస్ బిస్కెట్ ప్యాకెట్ కొనిపెడతానని పంట పొలాల్లోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. బాలిక తీవ్ర రక్తస్రావంతో ఏడ్చుకుంటూ ఇంటికి చేరుకునే సరికి తల్లిదండ్రులు గుర్తించి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాలికను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. శనివారం అతడిని కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి రిమాండ్ విధించారు.

జడ్పీ కోఆప్షన్ సభ్యుడు షేక్ అన్వర్ మృతి

కంచికచర్ల: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు షేక్ అన్వర్ (63) శనివారం మృతిచెందారు. కొద్ది నెలలుగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. పెండ్యాలలోని ఆయన స్వగృహంలోనే తుదిశ్వాస విడిచారు. టీడీపీ ఆవిర్భావం నుంచి అన్వర్ క్రియాశీలక కార్యకర్తగా పనిచేస్తున్నారు. రెండు దఫాలు జిల్లా మైనార్టీ సెల్ విభాగం చైర్మన్‌గా పనిచేశారు. 2001 నుంచి 2006 వరకు ఎంపీటీసీ సభ్యుడిగా, అదే సమయంలో ఒక ఏడాది ఎంపీపీగా బాధ్యతలు నిర్వర్తించారు. జిల్లా పరిషత్ గత పాలకవర్గంలో కో ఆప్షన్ సభ్యుడిగా పనిచేసిన అన్వర్ 2014లో రెండోసారి కూడా ఎంపిక కావటం విశేషం. వివాదరహితుడుగా పేరొందిన ఆయన మైనార్టీల అభ్యున్నతికి కృషి చేశారు.

పార్టీకి తీరని లోటు: మంత్రి ఉమా

అన్వర్ మృతి టీడీపీకి తీరని లోటని జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. సమాచారం తెలియగానే ఆయన పెండ్యాల చేరుకుని అన్వర్ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. పార్టీ వారికి అండగా ఉంటుందన్నారు. నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, జడ్పీటీసీ సభ్యులు కోగంటి బాబు, వాసిరెడ్డి ప్రసాద్, ఎంపీపీ వేల్పుల ప్రశాంతి, ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు నన్నపనేని నరసింహారావు, జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షుడు మాగంటి బాబు, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు వేల్పుల రమేష్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అల్లాడి కోటేశ్వరరావు, మండల తెలుగు యువత అధ్యక్షుడు వెలగా శ్రీనివాసరావు, మండల ఎంపీటీసీ సభ్యుల సంఘం అధ్యక్షుడు మాగంటి పుల్లారావు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.


అన్వర్ భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న మంత్రి దేవినేని ఉమా, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య (ఇన్‌సెట్‌లో) అన్వర్ పాతచిత్రం

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

గుణదల: రామవరప్పాడు వంతెన వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బాలిక మృతి చెందింది. జక్కంపూడిలో నివసిస్తున్న సొంగన మల్లికార్జునరావు ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్నాడు. ఇతనికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. వీరు ఎనికేపాడులోని విజ్ఞాన్ విహార్ పాఠశాలలో చదువుతున్నారు. వినాయక చవితికి రామవరప్పాడు రాజుల బజార్‌లో ఉంటున్న బాబాయి ఆదినారాయణ ఇంటికి వెళ్లారు. మల్లికార్జునరావు పిల్లలను మోటారు సైకిల్‌పై జక్కంపూడి తీసుకెళుతుండగా రామవరప్పాడు వంతెన సెంటర్ వద్ద అదే మార్గంలో ఏలేశ్వరం నుంచి విజయవాడ వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. మల్లికార్జునరావు పెద్ద కుమార్తె భావన (13) బస్సు వెనక టైరు కిందపడి అక్కడికక్కడే మృతి చెందింది. చిన్న కుమార్తె, మల్లికార్జునరావు స్వల్పంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పటమట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని భావన మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


సాయం చేస్తుంటే ప్రమాదం.. ఒకరి మృతి

ట్రాక్టర్ ట్రక్కు మీదపడి వ్యక్తి మృతి చెందినట్టు పటమట పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం రామవరప్పాడు పంచాయతీలో పారిశుధ్య విభాగం ట్రాక్టర్‌పై సైదాబీ, ఆమె కుమార్తె రసూల్ పనిచేస్తున్నారు. డ్యూటీలో ఉన్న సైదాబీకి క్యారేజ్ ఇచ్చేందుకు అల్లుడు షేక్ హుస్సేన్ రామవరప్పాడు వచ్చాడు. అదే సమయంలో చెత్తను తరలించే ట్రాక్టర్ ట్రక్కు రిపేరు కావడంతో హుస్సేన్‌ను డ్రైవర్ సాయం అడిగాడు. హుస్సేన్ అంగీకరించి రిపేరు చేస్తుండగా ట్రక్కు అదుపుతప్పి హుస్సేన్‌పై పడటంతో తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పటమట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి కుటుంబానికి గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ ఆర్థిక సాయం అందించనున్నట్లు ఉప సర్పంచ్ కొల్లా ఆనంద్ చెప్పారు.

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'

జాతీయం

కొత్త నోట్ల విడుదల



గాంధీ సిరీస్‌కు చెందిన కొత్త 50 రూపాయల నీలం రంగు నోట్లను ఆర్‌బిఐ ఆగస్టు 18న విడుదల చేసింది. దీనిపై చారిత్రక నగరం హంపి రాతి రథం చిత్రాన్ని ముద్రించారు. రూ.200 నోటును కూడా ఆగస్టు 25న విడుదల చేసింది. 50 కోట్ల రూ.200 నోట్లను ముద్రించినట్లు ఆర్‌బిఐ ప్రకటించింది.

ట్రిపుల్ తలాక్ చెల్లదు

ట్రిపుల్ తలాక్ చెల్లదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఈ విధానం రాజ్యాంగానికి, ఖురాన్ మూల సూత్రాలకు విరుద్ధంగా ఉందని వ్యాఖ్యానించింది. ఆగస్టు 22న సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. తలాక్‌పై సుప్రీంను ఆశ్రయించిన ఐదుగురు మహిళలు సాయరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, ఆఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీ. ముంబైకి చెందిన భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ సంస్థ ఆరో పిటిషనర్‌గా న్యాయ పోరాటంలో భాగస్వామి అయ్యారు. ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం లోని న్యాయమూర్తులు సీజే జస్టిస్ ఖేహర్, జస్టిస్ నారిమన్, జస్టిస్ జోసెఫ్, జస్టిస్ లలిత్, జస్టిస్ నజీర్. ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమని, దాన్ని ఆరు నెలల పాటు నిలుపుదల చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖేహర్, జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌లు తమ తీర్పులో అభిప్రాయపడ్డారు. మిగతావారు దీనితో ఏకీభవించలేదు. ముమ్మారు తలాక్ రాజ్యాంగ అతిక్రమణేనని వారు పేర్కొన్నారు. ఈ మేరకు 3-2 ఆధిక్యంతో సీజేఐ తీర్పు వెలువరించారు.

అంతర్జాతీయం

'బ్రిటన్ చైల్డ్ జీనియస్' రాహుల్

ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్తలు ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌లకు మించిన మేధస్సు కలిగినవాడిగా మన్ననలు పొందిన బ్రిటన్‌లోని భారత సంతతి బాలుడు(12) రాహుల్ దోషి బాల మేధావి కిరీటాన్ని దక్కించుకున్నాడు. చానల్ 4 చైల్డ్ జీనియస్ పేరుతో నిర్వహిం చిన పోటీలో రాహుల్ విజేతగా నిలిచాడు. 9 ఏళ్ల రోనన్‌తో పోటీ పడి 10-4తో విజయం సాధించాడు.

చైనాలో వేగవంతమైన బుల్లెట్ రైలు



ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన బుల్లెట్ రైలును చైనా 2017 సెప్టెంబరు 21 నుంచి నడపనుంది. బీజింగ్ నుంచి వాణిజ్య రాజధాని షాంఘైకి 1250 కి.మీ. దూరాన్ని ఈ రైలు కేవలం నాలుగున్నర గంటల్లోనే చేరుకోగలదు. 'ఫక్సింగ్' పేరుతో ప్రవేశపెట్టనున్న ఈ బుల్లెట్ రైళ్లు గంటకు 350 కి.మీ. వేగంతో ప్రయాణించగలవు.

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

రాష్ట్రీయం

ఎలిమినేడులో వైమానిక పార్కు

తెలంగాణలో మూడో వైమానిక పార్కును రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడులో ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం ఆదిభట్ల, శంషాబాద్‌లలో ఉన్నాయి. కొత్తగా వైమానిక, రక్షణ పరికరాలు తయారీ పరిశ్రమల ఏర్పాటుకు మరికొన్ని సంస్థలు ముందుకొచ్చాయి. ఈ నేపథ్యంలో ఎలిమినేడులో మూడో పార్కు ఏర్పాటు చేయనుంది.

దేశంలోనే అతి పెద్ద ఎఫ్‌డిఐ

ఎస్సార్ ఆయిల్‌ను మాస్కోకు చెందిన చమురు దిగ్గజం రాస్‌నెఫ్ట్ విక్రయించే ప్రక్రియ పూర్తి అయింది. ఎస్సార్‌కు ఈ విక్రయం వల్ల రూ.83850 కోట్లు లభించాయి. భారత్‌లోకి అతి పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ఇదే. రష్యా నుంచి ఏ దేశానికైనా వెళ్లిన భారీ పెట్టుబడి కూడా ఇదే.

పురస్కారం

జాతీయ క్రీడా అవార్డులు

కేంద్ర ప్రభుత్వం 2017 ఆగస్టు 22న జాతీయ క్రీడా అవార్డులను ప్రకటించింది. ఇద్దరికి ఖేల్ రత్న, 17 మందికి అర్జున, ముగ్గురిని ధ్యాన్‌చంద్, ఏడుగురిని ద్రోణాచార్య అవార్డులకు ఎంపిక చేసింది. ఆగస్టు 29న రాష్ట్రపతిభవన్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఈ అవార్డులను క్రీడాకారులకు అందజేస్తారు.

రాజీవ్ ఖేల్‌రత్న..



దేశంలో అత్యున్నత క్రీడా పురస్కారం. ఈ అవార్డు కింద రూ.7.5 లక్షల నగదు ఇస్తారు. దేవేంద్ర ఝఝారియా (పారా అథ్లెట్ - జావెలిన్ త్రో), సర్దార్‌సింగ్ - హాకీ

ద్రోణాచార్య...

కోచ్‌లకు ఇచ్చే అత్యున్నత పురస్కారం. ఈ అవార్డు కింద రూ. 5 లక్షల నగదు బహుమతి ఇస్తారు. ఆర్.గాంధీ (మరణానంతరం) - అథ్లెటిక్స్, హీరానంద్ కటారియా - కబడ్డీ, జీఎస్ఎస్‌వీ ప్రసాద్ - బ్యాడ్మింటన్, బ్రిజ్‌భూషణ్ మొహంతి - బాక్సింగ్, పి.ఎ.రాఫెల్ - హాకీ, సంజయ్ చక్రవర్తి - షూటింగ్, రోషన్ లాల్ - రెజ్లింగ్

అర్జున..

17 మందిని అర్జున అవార్డుకి ఎంపిక చేశారు. అవార్డు కింద రూ.5లక్షల నగదు అందిస్తారు. సురేఖ - ఆర్చరీ, కుష్బీర్ కౌర్ - అథ్లెటిక్స్, ఆరోకియా రాజీవ్ - అథ్లెటిక్స్, ప్రశాంతి సింగ్ - బాస్కెట్‌బాల్, లైష్‌రాం దేవేంద్రోసింగ్ - బాక్సింగ్, చటేశ్వర్ పుజారా - క్రికెట్, హర్మన్‌ప్రీత్ కౌర్ - క్రికెట్, ఓయినమ్ బెంబెందేవి - ఫుట్‌బాల్, ఎస్‌ఎస్‌పి చౌరాసియా - గోల్ఫ్, ఎస్‌వి సునీల్ - హాకీ, జస్వీర్‌సింగ్ - కబడ్డీ, ప్రకాశ్ - షూటింగ్, అమల్‌రాజ్ - టేబుల్ టెన్నిస్, సాకేత్ మైనేని - టెన్నిస్, సత్య వ్రత్ కడియన్ - రెజ్లింగ్, మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్, వరుణ్ సింగ్ భాటి - పారా అథ్లెట్

ధ్యాన్‌చంద్..

క్రీడా రంగానికి విశేష సేవలు అందించినవారికి ఈ జీవిత సాఫల్య పురస్కారాన్ని బహూకరిస్తారు. ఈ అవార్డు కింద రూ.5 లక్షల నగదు అందజేస్తారు. భూపేంద్రసింగ్ - అథ్లెటిక్స్, సయ్యద్ షహీద్ హాకీం - ఫుట్‌బాల్, సుమరాయ్ టెటె - హాకీ

కెసిఆర్‌కి 'గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్'



తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ప్రతిష్ఠాత్మక గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్- 2017 అవార్డుకు ఎంపిక య్యారు. తెలంగాణలో రైతులు, వ్యవసాయరంగం అభివృద్ధికి సీఎం తీసుకొంటున్న చర్యలు, రైతుల సంక్షేమానికి చేసిన విశేష సేవలకు ఈ అవార్డు దక్కింది. రైతులకు దాదాపు 17 వేల కోట్ల రుణాలు మాఫీ చేశారు. ఎరువుల కొనుగోలుకు ఎకరానికి ప్రతి పంట కాలానికి రూ.నాలుగు వేలు అందించడం వంటి నూతన పథకాలను ప్రవేశపెట్టారు. 2008లో 'ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్' ఈ అవార్డును ఏర్పాటు చేసింది. 2009లో స్వామినాథన్, 2011లో శరద్‌పవార్, 2013లో రమణ్‌సింగ్, 2014లో ప్రకాశ్‌సింగ్ బాదల్, 2015లో అఖిలేష్ యాదవ్, 2016లో శివరాజ్‌సింగ్ చౌహాన్, రతన్ టాటాలకు ఈ అవార్డును అందించారు.

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'

హైదరాబాద్‌కు చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ సంస్థకు చెందిన శాస్త్రవేత్తల బృందానికి ప్రతిష్ఠాత్మక నైనా సక్సేనా అవార్డు దక్కింది. సామాజిక సంక్షేమం, పారిశ్రామిక పురోగతి కోసం మెంబ్రేన్ టెక్నాలజీని వృద్ధి చేయడంలో చేసిన కృషికి ఖరగ్‌పూర్ ఐఐటీ నైనా సక్సేనా ఎక్సెలెన్స్ ఇన్ టెక్నాలజీ అవార్డు- 2017ను అందజేసింది. కెమికల్ ఇంజనీరింగ్ విభాగం ముఖ్య శాస్త్రవేత్త శ్రీధర్ ఆధ్వర్యంలోని బృంద సభ్యులు పావని వాద్యా, సిద్ధార్థ మాలిక్, వైవిఎల్ రవికుమార్, గోవర్ధన్, చంద్రశేఖర్ ఈ పురస్కారాన్ని అందుకొన్నారు. ఔషధ, ఉక్కు, వస్త్ర, పెట్రో కెమికల్ విభాగాల్లో అవసరమయ్యే ఎలక్ట్రోడయాలసిస్, నానోఫిల్ట్రేషన్ ప్లాంట్లను రూపొందించడంలో ఈ బృందం కీలకంగా వ్యవహరించింది. సామాజిక సంక్షేమంలో భాగంగా 14 అధునాతన ఆర్వో ప్లాంట్లను వీరు రూపొందించారు.

కపిలవాయి లింగమూర్తికి 'దేవులపల్లి'

దేవులపల్లి రామానుజరావు పురస్కారానికి ప్రముఖ కవి పండితుడు, పరిశోధకుడు కపిలవాయి లింగమూర్తి ఎంపికయ్యారు. రామానుజరావు శతజయంతిని పురస్కరించుకొని తెలంగాణ సారస్వత పరిషత్ ఈ అవార్డును అందిస్తోంది. పాలమూరు జిల్లాలో 1928లో జన్మించిన లింగమూర్తి కవితలు, గీతాలు, వచనాలు, శతకాలు, కావ్యాలు, నాటకాలు, స్థల చరిత్రలు, బాల సాహిత్యం వంటి అనేక ప్రక్రియల్లో శతాధిక గ్రంథాలు రచించారు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

ఫైబర్ సిమెంట్ బోర్డులు

సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధితో వివిధ రంగాల్లో నూతన ఉత్పత్తుల ఆవిష్కారం సర్వ సాధారణమైంది. ఇదే కోవలో భవన నిర్మాణ రంగం కూడా విభిన్నమైన ఉత్పత్తులకు నాంది పలికింది. కృత్రిమ ఇసుక, కృత్రిమ కంకర, కృత్రిమ చెక్క బోర్డులు, యుపివిసి ద్వారబంధాలు, తలుపులు, ఎఎసి బ్లాకులు వంటి అనేక రకాలు తరాల నాటి సంప్రదాయ ఉత్పత్తులకు ప్రత్యామ్నాయాలుగా వాడుకలోకి వచ్చాయి. అలాగే ప్రస్తుతం నిర్మాణ రంగంలో పర్యావరణానికి అనుకూలంగా ఉండే ఫైబర్ సిమెంట్ బోర్డులు వచ్చి చేరాయి.

ఫైబర్ సిమెంట్ బోర్డులు: పోర్టులాండ్ సిమెంట్, ఫ్లైయాష్, రంపపు మిల్లు పొట్టు/ చెక్కపొడి, ఉడ్ పల్ప్, సిలికా / క్వార్ట్జ్ పొడి, ఇసుక, కొన్ని రసాయనాలను నిర్ణీత నిష్పత్తిలో బాగా కలిపి 4, 6, 8, 10, 12, 14, 16 మిల్లీ మీటర్ల మందంతో బోర్డులు తయారు చేస్తారు. వీటిని నునుపుగా ఉండేలా



వివిధ డిజైన్లలో సిమెంటు రంగు/ ఇతర రంగుల్లో కూడా తయారు చేస్తున్నారు. సాధారణంగా ఈ బోర్డులు 122 సెం.మీ. వెడల్పు, 244 సెం.మీ. పొడవుతో ఉంటాయి. అవసరాన్ని బట్టి పొడవు / వెడల్పులను మార్చుకోవచ్చు.

లక్షణాలు: ● నీటిని పీల్చుకొనే లక్షణం తక్కువగా ఉంటుంది. త్వరగా ఎండుతుంది. ● మంటలను తట్టుకొనే లక్షణాలు ఉంటాయి. ● పర్యావరణానికి హాని చేకూర్చే ఆస్‌బెస్టాస్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. ● దృఢంగా ఉండి దీర్ఘకాలం మన్నికతో ఉంటాయి. ● మేకులు కొట్టడానికి, సిమెంట్‌తో అతికించడానికి అనుకూలంగా ఉంటాయి. ● వాతావరణ పరిస్థితులను తట్టుకొని నిలబడతాయి. ● శబ్దాన్ని, వేడిని ప్రసరించవు. అంటే ఇన్సులేటర్‌గా పనిచేస్తాయి. దీని వల్ల భవన విద్యుత్ ఆదా అవుతుంది. ● వీటి అమరిక వల్ల భవనం లోపలి, బయటి భాగాలు అందంగా, రిచ్‌గా కనిపిస్తాయి.

వినియోగం: ● ఫైబర్ సిమెంట్ బోర్డులను భవనం లోపలి భాగాల్లో ఫ్లై ఉడ్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. అరల విభజనకు వాడవచ్చు. ● కిచెన్, బాత్ రూమ్స్‌లో టేబుల్ టాప్‌గా వాడవచ్చు. ● గోడల ప్లాస్టరింగ్‌కు బదులు వీటిని అమర్చడం ద్వారా భవన లోపలి భాగాలను అందంగా మార్చవచ్చు ● నేలమీద టైల్స్ వేయడానికి ముందు ఈ బోర్డులను పరచి వాటిపై ఉడెన్ టైల్స్, సిరామిక్ టైల్స్ అతికించవచ్చు. ● వాణిజ్య ప్రదేశాల్లో తక్కువ మందం పార్టిషన్స్ కోసం ఇనుప లేదా చెక్క చట్రాల్లో ఈ బోర్డులను బిగించి తక్కువ ఖర్చుతో కేబిన్స్ ఏర్పరచవచ్చు. ● రూఫ్ సీలింగ్ కోసం వీటిని వాడవచ్చు ● భవనం లోపలి గోడలకు సగం వరకు లేదా మొత్తంగా వీటిని అంటించవచ్చు. ● ప్రి ఫ్యాబ్రికేటెడ్ గృహాల నిర్మాణంలో విస్తృతంగా వాడవచ్చు. ● భవనం బయటి గోడలకు వీటిని అతికించడం ద్వారా గోడలను వాతావరణ ప్రభావ మార్పుల నుంచి రక్షించడమే కాకుండా ఆకర్షణీయంగా కనిపించేలా ఉంచవచ్చు. ● అన్ని రకాల భవన నిర్మాణాల్లో అంటే నివాస గృహాలు, కార్యాలయాలు, వాణిజ్య భవనాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, హోటళ్లు, వంటి అన్ని రకాల భవన నిర్మాణాలకు ఈ బోర్డులను వినియోగించవచ్చు.

యంత్ర పరికరాలు: ఆటోమేటిక్ ఫైబర్ సిమెంట్ బోర్డ్ ప్రొడక్షన్ ప్లాంట్, బోర్డ్ కటింగ్ పరికరాలు, లిఫ్టింగ్ యంత్రాలు, ఇతర పరికరాలు

ముడి పదార్థాలు

● పోర్టులాండ్ సిమెంట్ ● ఫ్లైయాష్ ● రంపపు పొట్టు ● ఇసుక ● సిలికా పొడి ● రసాయనాలు

తయారీ: నిర్ణీత నిష్పత్తిలో ముడి పదార్థాలను నీటితో కలిపి జావగా తయారుచేసి మౌల్డ్‌లో వేసి బోర్డులను తయారు చేస్తారు. తరవాత వీటిని ఆటో క్లేవ్‌లో ఉంచి స్టీమ్ ద్వారా తేమ తొలగిస్తారు. గోదాములో భద్రపరచి మార్కెట్‌కు తరలిస్తారు.

మార్కెటింగ్: ఈ బోర్డులను ప్రధానంగా భవన నిర్మాణంలో మాత్రమే కాకుండా గృహ, పారిశ్రామిక, వాణిజ్య, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని నిర్మాణదారులకు వీటిని మార్కెట్ చేయాల్సి ఉంటుంది. ప్యాక్టరీలు, గోదాములు, స్టోర్ కాంప్లెక్స్‌లు, హెల్త్ క్లబ్స్, సూపర్ మార్కెట్లు, మల్టీ ప్లెక్సులు, గృహ సముదాయాలకు వీటిని విస్తృతంగా వినియోగించవచ్చు. కాబట్టి భవన నిర్మాణదారులు, కాంట్రాక్టర్లను టార్గెట్ చేసి డైరెక్ట్ మార్కెటింగ్ పద్ధతిలో అమ్మకాలు జరుపుకోవాల్సి ఉంటుంది.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: రోజుకు 2,000 బోర్డులు(122, 244 సెం.మీ)


పరిశ్రమ వ్యయం: రూ.650 లక్షలు(రూ.6.50 కోట్లు)

What is the total number of...

QUANTITATIVE APTITUDE

Direction (1-5): Study the following bar graph and table carefully and answer the given question.

Bar graph shows the number of employees working in YES & YES Publication in different departments and table shows the ratio between male and female employees



Departments	Male	Female
Content	7	18
Typing	2	3
Account	7	8
Production	2	3
Selling	19	6
HR	4	8

1. What is the total number of males working in all the departments together?
(1) 755 (2) 925 (3) 988 (4) 784 (5) None of these
2. What is the number of females working in the HR department?
(1) 458 (2) 428 (3) 436 (4) 400 (5) None of these
3. What is ratio between the total number of males working in the Production department and Selling department?
(1) 8 : 19 (2) 18 : 7 (3) 14 : 15 (4) 17 : 8
(5) None of these
4. In which department is the lowest number of Females working?
(1) Content (2) Production (3) HR
(4) Account (5) None of these
5. What is the total number of employees from all the departments together in YES & YES Publication?
(1) 1500 (2) 1575 (3) 1525 (4) 1625
(5) None of these
6. A man borrows ₹ 3000 at rate of 10% compounded annually. At the end of each year, he pays back ₹ 1000. How much amount should be pay at the end of the 3rd year to clear all his dues?
(1) ₹1583 (2) ₹1789 (3) ₹1600 (4) ₹1683
(5) None of these
7. How many 4 letter words with or without meaning can be formed out of the letters of the word, 'LOGARITHMS', if repetition of letters is not allowed?
(1) 40 (2) 400 (3) 5040 (4) 2520
(5) None of the above
8. In a lottery, there are 10 prizes and 25 blanks. A lottery is drawn at random. What is the probability of getting a prize?
(1) $\frac{1}{10}$ (2) $\frac{2}{5}$ (3) $\frac{2}{7}$ (4) $\frac{5}{7}$ (5) None of these
9. How many five-digit numbers can be formed using the digits 2, 3, 8, 7, 5 exactly once such that the number is divisible by 125?
(1) 0 (2) 1 (3) 4 (4) 3 (5) 5
10. Bipin invested ₹ 1,50,000 in a business. After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same business while Bipin invested an additional ₹ 3,00,000. Due to its rising popularity, Jawed also invested ₹ 5,00,000 in the same. If the profit earned at the end of one year by Bipin is ₹ 37,400 and by Lucky is ₹ 42,000, then find the profit earned by Jawed.
(1) ₹ 25,200 (2) ₹ 28,800 (3) ₹ 31,200
(4) ₹ 32,200 (5) ₹ 34,280

Direction (11- 15): In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.

Give Answer if

(1) $x > y$ (2) $x \geq y$ (3) $x < y$ (4) $x \leq y$
(5) $x = y$ or Relation between x and y cannot be established.

11. I. $\sqrt{1225}x + \sqrt{4900} = 0$
II. $(81)^{1/4}y + (343)^{1/3} = 0$



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching Centre, Guntur.

RRB, PO's & Clerks Special

12. I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$
II. $y^3 + 9.68 + 5.64 = 16.95$
13. I. $\frac{(2)^5 + (11)^3}{6} = x^3$
II. $4y^3 = -(589 \div 4) + 5y^3$
14. I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$
II. $13y^2 - 18y + 3 = 9y^2 - 10y$
15. I. $(x^{7/5} \div 9) = 169 \div x^{3/5}$
II. $y^{1/4} \times y^{1/4} \times 7 = 273 \div y^{1/2}$

Answers With Explanation

(1-5):

1. (3) Required total
$= \frac{100}{25} \times 7 + \frac{200}{5} \times 2 + \frac{300}{15} \times 7 + \frac{400}{5} \times 2 + \frac{500}{25} \times 19 + \frac{600}{12} \times 4$
$= 28 + 80 + 140 + 160 + 380 + 200$
$= 988$

2. (4) Required no. of female in HR department
$= 600 \times \frac{8}{12} = 400$

3. (1) Required ratio
$= 400 \times \frac{2}{5} : 500 \times \frac{19}{25}$
$= 160 : 380$
$= 8 : 19$

4. (1) No. of females working in Content department
$= \frac{100}{25} \times 18 = 72$
Production department
$= \frac{400}{5} \times 3 = 240$
HR department $= \frac{600}{12} \times 8 = 400$
Account department $= \frac{300}{15} \times 8 = 160$
∴ Required answer is Content department

5. (5) Required total
$= 100 + 200 + 300 + 400 + 500 + 600$
$= 2100$

6. (4) Let he should pay ₹ x at the third year.
ATQ,
$x = 3000\left(1 - \frac{10}{100}\right)^3 - 1000\left(1 + \frac{10}{100}\right)^2 - 1000\left(1 + \frac{10}{100}\right)^1$
$\Rightarrow x = 3993 - 1210 - 1100$
$\Rightarrow x = ₹\,1683$

7. (3) 'LOGARITHMS' contains 10 different letters.
Required no. of words
= No. of arrangement of 10 letters, taking 4 at a time.
$= 10_{P_4} = \frac{10 \times 9 \times 8 \times 7 \times 6!}{6!}$
$= 5040$

8. (3) Here, n(s) = 10 + 25 = 35
and n(E) = 10
So, P (E) $= \frac{n(E)}{n(S)}$
P (getting a prize) $= \frac{10}{10 + 25}$
$= \frac{10}{35} = \frac{2}{7}$

9. (4) Let us find some of the smaller multiples of 125. They are 125, 250, 375, 500, 625, 750, 875, 1000 ...
A five-digit number is divisible by 125, if the last three digits are divisible by 125. So the possibilities are 375 and 875, 5 should come in unit's place, and 7 should come in ten's place. Thousand's place should contain 3 or 8. We can do it in 2! ways. Remaining first two digits, we can arrange in 2! ways. So we can have 2! × 2! = 4 such numbers.
There are: 23875, 32875, 28375, 82375.

10. (2) Bipin invested ₹1,50,000 in an educational startup.
After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same startup while Bipin invested an additional ₹ 3,00,000.
Total investment made by Bipin
= 150000 × 5 + 450000 × 7 = ₹ 39,00,000
Total investment made by Lucky
= 625000 × 7 = ₹ 43,75,000
Let the number of months for which Jawed made the investment be ₹ a
Ratio of profits
= 3900000 : 4375000 : 500000 a
= 156 : 175 : 20a
Let the total profits be ₹ b
Given, profit earned at the end of one year by Bipin is ₹ 37,440 and by Lucky is ₹ 42,000.
$\frac{156}{156 + 175 + 20a} \times b - 37440$
and $\frac{175}{156 + 175 + 20a} \times b - 42000$
Solving these two equations we get,
$a = 6$
and $b = ₹\,1,08,240$
Profit made by Jawed
= 108240 − 37440 − 42000
= ₹ 28,800

(11-15):

11. (5) I. $\sqrt{1225}x + \sqrt{4900} = 0$
$\Rightarrow 35x = -70$
$\Rightarrow x = -2$
II. $(81)^{\frac{1}{4}}y + (343)^{\frac{1}{3}} = 0$
$\Rightarrow 3y = -7$
$\Rightarrow y = \frac{-7}{3}$
Clearly, $x > y$

12. (3) I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$
$\Rightarrow \frac{18 + 6x - 12}{x^2} = \frac{8}{x^2}$
$\Rightarrow 6x + 6 = 8$
$\Rightarrow 6x = 2 \quad \Rightarrow x = \frac{2}{6} = \frac{1}{3}$
II. $y^3 + 9.68 + 5.64 = 16.95$
$\Rightarrow y^3 = 16.95 - 15.32$
$\Rightarrow y^3 = 1.63 \quad \Rightarrow y = \sqrt[3]{1.63}$
Clearly, $x < y$

13. (1) I. $\frac{(2)^5 + (11)^3}{6} = x^3$
$\Rightarrow \frac{32 + 1331}{6} = x^3 \quad \Rightarrow \frac{1363}{6} = x^3$
$\Rightarrow x^3 = 227.16$
II. $4y^3 = -(589 \div 4) + 5y^3$
$\Rightarrow y^3 = \frac{589}{4} \quad \Rightarrow y^3 = 147.25$
Clearly, $x > y$

14. (2) I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$
$\Rightarrow 2x^2 - 11x + 12 = 0$
$\Rightarrow 2x^2 - 8x - 3x + 12 = 0$
$\Rightarrow 2x(x - 4) - 3(x - 4) = 0$
$\Rightarrow (2x - 3)(x - 4) = 0$
$\Rightarrow x = \frac{3}{2}, 4$
II. $13y^2 - 18y + 3 = 9y^2 - 10y$
$\Rightarrow 4y^2 - 8y + 3 = 0$
$\Rightarrow 4y^2 - 2y - 6y + 3 = 0$
$\Rightarrow 2y(2y - 1) - 3(2y - 1) = 0$
$\Rightarrow (2y - 3)(2y - 1) = 0$
$\Rightarrow y = \frac{3}{2}, 1$
Clearly, $x \geq y$

15. (5) I. $\left(x^{\frac{7}{5}} \div 9\right) = 169 \div x^{\frac{3}{5}}$
$\Rightarrow \frac{x^{\frac{7}{5}}}{9} = \frac{169}{x^{\frac{3}{5}}}$
$\Rightarrow x^{\frac{7}{5}+\frac{3}{5}} = 169 \times 9$
$\Rightarrow x^{\frac{10}{5}} = 169 \times 9$
$\Rightarrow x^2 = 169 \times 9 \quad \Rightarrow x = 39 - 39$
II. $y^{\frac{1}{4}} \times y^{\frac{1}{4}} \times 7 = 273 \div y^{\frac{1}{2}}$
$\Rightarrow y^{\frac{1}{2}+\frac{1}{2}} = \frac{273}{7} \quad \Rightarrow y = 39$
Clearly, $x \geq y$

ఉద్యోగాలు

గెయిల్ ఇండియా

గెయిల్ ఇండియా లిమిటెడ్- **ఎస్ 3, ఎస్ 5 గ్రేడ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 151
ఎస్ 5 గ్రేడ్ పోస్టులు
ఫోర్‌మన్
విభాగం: ఎలక్ట్రికల్ **ఖాళీలు:** 40
అర్హత: 60 శాతం మార్కులతో డిప్లొమా(ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి
విభాగం: ఇన్‌స్ట్రుమెంటేషన్ **ఖాళీలు:** 35
అర్హత: ఫస్టుక్లాస్ మార్కులతో డిప్లొమా (ఇన్‌స్ట్రుమెం టేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఎలక్ట్రికల్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఎలక్ట్రానిక్స్ / ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్) పూర్తిచేసి ఉండాలి
జూనియర్ కెమిస్ట్ **ఖాళీలు:** 12
అర్హత: 55 శాతం మార్కులతో ఎమ్మెస్సీ(కెమిస్ట్రీ) ఉత్తీర్ణులై ఉండాలి
జూనియర్ సూపరింటెండెంట్
విభాగం: అఫీషియల్ లాంగ్వేజ్ **ఖాళీలు:** 5
అర్హత: 55 శాతం మార్కులతో డిగ్రీ (హిందీ లిటరేచర్)/ డిగ్రీ + డిప్లొమా(ట్రాన్స్‌లేషన్ ఇన్ హిందీ టు ఇంగ్లీష్ వైస్ వర్సా) పూర్తిచేసి ఉండాలి ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.
ఎస్ 3 గ్రేడ్ పోస్టులు
అసిస్టెంట్
విభాగం: స్టోర్స్ & పర్చేజ్ **ఖాళీలు:** 15
అర్హత: 55 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత+ కంప్యూటర్ అప్లికేషన్ స్కిల్స్
అకౌంట్స్ అసిస్టెంట్ **ఖాళీలు:** 24
అర్హత: 55 శాతం మార్కులతో బికాం డిగ్రీ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
మార్కెటింగ్ అసిస్టెంట్ **ఖాళీలు:** 20
అర్హత: 55 శాతం మార్కులతో బిబిఎ/ బిబిఎస్/ బిబిఎం/ బిఎంఎస్ ఉత్తీర్ణత + కంప్యూటర్ అప్లికేషన్స్‌లో బేసిక్ నాలెడ్జ్ & ఎమ్మెస్ ఆఫీస్ పరిజ్ఞానం ఉండాలి
వయసు: దరఖాస్తు నాటికి 18 ఏళ్లు నిండి ఎస్ 5 గ్రేడ్ పోస్టులకు 30 ఏళ్లు, ఎస్ 3 గ్రేడ్ పోస్టులకు 28 ఏళ్లు మించరాదు
ప్రొబెషన్: ఏడాది
ఎంపిక: రాత పరీక్ష, ట్రేడ్ టెస్ట్, స్కిల్ టెస్ట్, కంప్యూటర్ ప్రొఫిషియెన్సీ టెస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.50
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.gailonline.com

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- 24 వారాల **పీజీ డిప్లొమా (ఇండస్ట్రియల్ ఆటోమేషన్ సిస్టం డిజైన్)** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 25 నుంచి
అర్హత: బిఇ/ బిటెక్ ఉత్తీర్ణత
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

మేనేజ్

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్(మేనేజ్)- పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ (అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్) కోర్స్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: రెండేళ్లు
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నిర్వహించే క్యాట్ 2017లో అర్హత పొంది ఉండాలి.
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: 2018 జనవరి 1
వెబ్‌సైట్: www.manage.gov.in

సినిమాలు

నటరాజ్	: నక్షత్రం
రేవతి	: ఫిదా
మినీ రేవతి	: లై
వినాయక్	: జయజానకినాయక
సిరికృష్ణ	: అర్జున్‌రెడ్డి
సిరి వెంకట్	: వివేకం
వెంకటేశ్వర	: నేనే రాజు నేనే మంత్రి
రామ్‌శాంతి	: గౌతమ్‌నంద
బృందావన్	: వివిపి-2
రామరాజు	: ఆనందోబ్రహ్మ

శిథిలావస్థలో రక్షిత భవనాలు



చిన్నాపురంలోని ఎస్టీ కాలనీలో శిథిలావస్థలో ఉన్న రక్షిత భవనం

తుఫానులు, భారీ వర్షాల వంటి ప్రకృతి వైపరీత్యాలలో ప్రజల ప్రాణాలను కాపాడేందుకు గ్రామాల్లో ప్రభుత్వం నిర్మించిన రక్షిత భవనాలు శిథిలావస్థలో ఉన్నాయి. కొన్ని భవనాల పైకప్పులు పెచ్చులు ఊడి పడుతుండగా మరికొన్ని పూర్తిగా శిథిలమయ్యాయి. కొన్నిచోట్ల శిథిలావస్థలో ఉన్న భవనాలను తరగతి గదులుగా, పంచాయతీ కార్యాలయాలుగా ఉపయోగిస్తున్నారు. ఈ భవనాల వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్థులు భయాందోళన చెందుతున్నారు

మచిలీపట్నం-రూరల్: మండలంలోని నెలకుర్రు గ్రామంలో నిర్మించిన రక్షిత భవనం పైకప్పు నుంచి పెచ్చులు ఊడిపడుతున్నాయి. ఈ గ్రామంలో పాఠశాలకు భవనం లేకపోవడంతో ఈ రక్షిత భవనంలోనే విద్యార్థులకు చదువులు చెబుతున్నారు. పెచ్చులు ఊడిపడుతుండటంతో విద్యార్థులు, తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురువుతున్నారు. పాతేరులో రక్షిత భవనం శిథిలావస్థలో ఉంది. దీని పక్కనే అంగన్‌వాడీ పాఠశాల నిర్వహిస్తున్నారు. ఈ రక్షిత భవనం ఎప్పుడు కూలుతుందోనని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. అలాగే చిన్నాపురం ఎస్టీ కాలనీ లోని రక్షిత భవనం, భోగిరెడ్డిపల్లి రామఖండంలోని రక్షిత భవనం, వాడపాలెంలోని సత్యనారాయణపురంలో రక్షితభవనం, మరికొన్ని గ్రామాల్లో రక్షిత భవనాలు పూర్తిగా శిథిలమయ్యాయి. తపశిపూడిలో శిథిలావస్థలో ఉన్న రక్షితభవనంలో పంచాయతీ కార్యాలయం నిర్వహిస్తున్నారు. ఎన్నో ఏళ్ళ క్రితం నిర్మించిన ఈ రక్షిత భవనాలు నేడు ప్రమాదకరంగా ఉన్నాయని గ్రామస్థులు అంటున్నారు.కానూరు, తాళ్లపాలెం, పోలాటితిప్ప గ్రామాల్లో గత మూడేళ్లలో రక్షిత భవనాలు ఒక్కొక్కటి కోటి నుంచి 2 కోట్ల రూపాయల పైబడి వ్యయంతో నిర్మించారు. ప్రస్తుతం మంగినపూడి, గరాలదిబ్బ గ్రామాల్లో రక్షిత భవనాలు నిర్మాణ దశలో ఉన్నాయి. పట్టణానికి, తీర ప్రాంతానికి కూతవేటు దూరంలో ఉన్న కోన గ్రామంలో రక్షిత భవన నిర్మాణం కోసం గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు స్థలం ఏర్పాటు చేసినా నిర్మాణానికి అధికారులు చర్యలు తీసుకోలేదు. పాతేరులో రక్షిత భవన నిర్మాణం కోసం ఊరంతా ప్రజా ప్రతినిధుల చుట్టూ తిరుగుతున్నా ఉపయోగం లేకపోయింది. మండల శివారు కేపిటి పాలెం గ్రామ పంచాయతీలో కేవలం 40 మంది ఉండే కమ్మవారిచెరువులో నూతనంగా కోటి 40 లక్షలతో రక్షిత భవనం నిర్మించారు. దీనిని వారు ధాన్యం నిల్వ చేసుకొనేందుకు ఉపయోగిస్తున్నారు. దీంతో అధికారుల తీరుపై పలు గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా మండలంలో ఆయా గ్రామాల్లో శిథిలమవుతున్న రక్షిత భవనాల స్థానంలో నూతన భవన నిర్మాణలపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.



ఎన్.గొల్లపాలెం పంచాయతీ తుమ్మలపాలెంలో శిథిలావస్థలో ఉన్న రక్షిత భవనం, కోన గ్రామంలో రక్షిత భవన నిర్మాణం కోసం కేటాయించిన స్థలం



ఆటో డ్రైవర్లు, మత్స్యకారులతో చర్చిస్తున్న సీఐ నరసింహమూర్తి, ఎస్సైలు శ్రీనివాసరావు, మధు

వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు

మచిలీపట్నం-రూరల్: మండల పరిధిలోని తాళ్లపాలెంలో గల మంగినపూడి బీచ్ వద్ద వినాయక నిమజ్జనాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు రూరల్ సీఐ నరసింహమూర్తి అన్నారు. శనివారం బీచ్ ప్రాంతంలో ఆటో డ్రైవర్లు, స్థానిక మత్స్యకార సంఘ సభ్యులతో నిమజ్జనాలకు ఏర్పాట్లపై సీఐ చర్చించారు. సముద్రంలో నిమజ్జనాలకు వాహనాలను గిరిపురం గ్రామం మీదుగా తరలించి, తిరుగు ప్రయాణంలో గిరిపురం - సత్రవపాలెం మీదుగా రాకపోకలు సాగేటట్లు చర్యలు తీసుకుంటే ఎటువంటి అసౌకర్యం ఉండదని సీఐ చెప్పారు. పట్టణం, రూరల్ ప్రాంతాల నుంచి వందలాది వినాయక విగ్రహాలు నిమజ్జనానికి తరలి రానుండటంతో ముందుగానే చర్యలు చేపడుతున్నామన్నారు. లారీలు, ట్రాక్టర్లపై విగ్రహాల వెంట తరలి వచ్చే భక్తులు, సాంస్కృతిక కార్యక్రమాలకు కూడా ఇబ్బంది ఉండదన్నారు. నిమజ్జన సమయంలో పర్యవేక్షించేందుకు మత్స్యకార సంఘాల ద్వారా బోట్లు సమకూర్చాల్సిందిగా ఎస్సై శ్రీనివాసరావుకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మధు, రూరల్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

29న రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు

మచిలీపట్నం-రూరల్: ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు కార్పొరేషన్ల ద్వారా 2017-18 సంవత్సరానికి రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 29న మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని శనివారం ఎమ్పీవో జి.వి.సూర్యనారాయణ తెలిపారు. 2015-16 సంవత్సరంలో రుణాలకు దరఖాస్తు చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరైన వారు రానవసరం లేదని ఎమ్పీవో పేర్కొన్నారు.

నేడు రక్తదాన శిబిరం

మచిలీపట్నం-రూరల్: పరాసుపేటలోని కొట్టె వెంకటేశ్వరరావు మున్సిపల్ పార్కులో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్టు 9వ వార్డు కౌన్సిలర్ కొట్టె వెంకట్రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, యువత విరివిగా పాల్గొనాలని సూచించారు.

30న మునిసిపల్ కౌన్సిల్ సమావేశం

మచిలీపట్నం-టౌన్: బందరు పురపాలక సంఘ కౌన్సిల్ సమావేశం ఈనెల 30న నిర్వహించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కౌన్సిలర్లు ఇచ్చిన లేఖల ఆధారంగా అభివృద్ధి పనుల ఆమోదానికి కౌన్సిల్ సమావేశంలో ప్రతిపాదనలు ఉంచేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ అధ్యక్షతన సమావేశం జరుగనుంది.

గణేశ పంచరత్న పారాయణ

మచిలీపట్నం-టౌన్: వినాయక చవితి పండుగ సందర్భంగా స్థానిక పరాసుపేట ఆంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం రాత్రి ఆది శంకరాచార్యులు రచించిన గణేశ పంచరత్న స్తోత్రాన్ని విద్యార్థులు 108 సార్లు పారాయణ చేశారు. దివంగత సంస్కృత పండితులు జొన్నలగడ్డ నారాయణశాస్త్రి శిష్యులు బి.సి.సింగ్, ఆలయ కార్యనిర్వహణాధికారి కె.వి.గోపాలరావు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

29న పద్య పఠన పోటీలు

మచిలీపట్నం-రూరల్: తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా స్థానిక ఆర్.కె.గుడ్‌టైమ్స్ పక్క వీధిలోని యూటీఎఫ్ భవనంలో ఈనెల 29న తెలుగు పద్య పఠన పోటీలు జరుగుతాయని మచిలీపట్నం యూటీఎఫ్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.

అదే రోజు తెలుగు భాషా కోవిదుడు గిడుగు వేంకటరామమూర్తి పంతులు జయంతి కార్యక్రమం తెలుగు భాషా సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న బాలబాలికలకు మాత్రమే తెలుగు పద్య పఠన పోటీలు నిర్వహిస్తారన్నారు. ప్రధానోపాధ్యాయుడి గుర్తింపు పత్రం తప్పనిసరిగా ఉండాలన్నారు. ఒక్కొక్క పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులను ఈ పోటీలకు ఆహ్వానిస్తామన్నారు. ఆటవెలది లేదా తేటగీతి పద్యం, కందపద్యం, వృత్త పద్యాలను ఒక్కొక్కటి చూడకుండా భావయుక్తంగా చదవాలని తెలిపారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇస్తారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా రచయితల సంఘ అధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు, కొమ్మరాజు కనకదుర్గామహలక్ష్మి, గుడిపూడి రాధికారాణి, పైడిపాటి రామదేవ్, పోతురాజు తదితర ప్రముఖులు పాల్గొంటారని వెంకటేశ్వరరావు తెలిపారు.



నియామక పత్రాన్ని అందజేస్తున్న చైర్మన్ బాబాప్రసాద్

కారుణ్య నియామకం

మచిలీపట్నం-టౌన్: మునిసిపల్ ఉద్యోగి విజయలక్ష్మి ఆరోగ్యం సరిగా లేక స్వచ్ఛందంగా పదవీ విరమణ చేసినందున కుటుంబ భద్రతా పథకం కింద ఆమె కుమారుడు వి.కృష్ణసాయిని శనివారం అటెండరుగా నియమించారు. శనివారం సాయికి చైర్మన్ కారుణ్య నియామక పత్రం అందజేశారు.

చవితి పందిళ్లను సందర్శించిన బాబాప్రసాద్

మచిలీపట్నం-టౌన్: వినాయక చవితి సందర్భంగా మునిసిపల్ చైర్మన్ బాబాప్రసాద్ శనివారం పలు చవితి పందిళను సందర్శించారు. వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయాన్ని, కోనేరుసెంటర్‌లోని చవితి పందిరిని, 4వ వార్డులోని వినాయకుని గుడిని సందర్శించారు. కౌన్సిలర్ చలమలశెట్టి లక్ష్మీమాధురి, రమేష్, అబ్దుల్ అజం తదితరులు పాల్గొన్నారు.



కన్యకాపరమేశ్వరిదేవి ఆలయంలో విఘ్నేశ్వరుడిని దర్శించుకున్న చైర్మన్ బాబాప్రసాద్

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. మెడికల్ క్లెయిములు మంజూరవుతాయి. పెట్టుబడులు లాభిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

మిథునరాశి: (మే21-జూన్21): పరిశ్రమలు, వ్యవసాయం, రిటైల్ రంగాల వారికి ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. వృత్తి, వ్యాపారాల్లో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి శుభప్రదం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సంకల్పం నెరవేరుతుంది. స్టేషనరీ, ఏజెన్సీలు, రవాణా, విద్యా సంస్థలకు చెందిన వారు సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులకు శుభప్రదం.

సింహరాశి: (జూలై24-ఆగస్టు23): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల కోసం విలువైన కొనుగోలు చేస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): ప్రయాణాలు, చర్చలకు సంబంధించి ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విద్యార్థులు ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పొదుపు పథకాలు, పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సినీ, రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉన్నత విద్య, విదేశీవ్యవహారాలకు అనుకూలం. రాజకీయ, సినీ రంగాల వారు గతాన్ని సమీక్షించుకుంటారు. ప్రయాణాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, చర్చలు ఆనందం కలిగిస్తాయి. పెట్టుబడుల్లో జాగ్రత్త అవసరం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): సినీ, రాజకీయ రంగాల వారు గౌరవ మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. ప్రముఖును కలుసుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది. సహకార సంఘాలు, యూనియన్‌లకు చెందిన పనుల్లో లక్ష్యాలు సాధిస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఇంక్రిమెంట్లు అందుకుంటారు. వ్యాపార రంగంలోని వారికి ఆర్థికంగా లాభిస్తుంది. పింఛన్, బీమా, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. రుణ ప్రయత్నాల్లో పెద్దల సహకారం లభిస్తుంది.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): వేడుకలు, శుభకార్యాల్లో కీలక పాత్ర పోషిస్తారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. న్యాయం, బోధన, కమ్యూనికేషన్ రంగాల వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	91, 99, 110
చికెన్ విత్ స్కిన్	176
చికెన్ స్కిన్‌లెస్	186

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్ (రూ.లలో)

ఫారం ధర	84
రిటైల్ ధర	99
చికెన్ విత్ స్కిన్	139
చికెన్ స్కిన్‌లెస్	163

బులియన్

బిస్కెట్ (100 గ్రా)బిస్కెట్ బంగారం	రూ.3,00,000
22 క్యారెట్లు (10 గ్రా)	రూ.27,750
వెండి (కిలో)	రూ40,200
వెండి (10 గ్రా)	రూ.402

గన్నవరం నుంచి విమాన వేళలు

ఎయిరిండియా	సమయం
దిల్లీ	9.05 (మంగళవారం మినహా)
	17.20, 20.40(ప్రతిరోజూ)
హైదరాబాద్	12.10 (బుధవారం)
	17.20 (ప్రతిరోజూ)
విశాఖపట్నం	10.55(బుధవారం మినహా)
	15.35 (బుధవారం)
తిరుపతి	7.55(బుధవారం మినహా)
స్పైస్‌జెట్	
హైదరాబాద్	9.35 (ప్రతిరోజూ)
	17.35 (ప్రతిరోజూ)
చెన్నై	14.00 (మంగళవారం)
	17.20 (మంగళ మినహా)
బెంగళూర్	14.00 (మంగళ మినహా)
	20.00 (ప్రతిరోజూ)
ట్రూజెట్	
హైదరాబాద్	21.55 (ప్రతిరోజూ)
చెన్నై	7.55 (ప్రతిరోజూ)
	17.15 (మంగళ,బుధ, గురు)

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.59

శ్రీవాహినిలో సంగీత విభావరి



తిరువూరు : స్థానిక శ్రీవాహిని ఇంజనీరింగ్ కాలేజీలో మైలవరానికి చెందిన శ్రీవిశ్వనాథాచారి సంగీత విభావరి నిర్వహించారు. శనివారం కాలేజీలో ఏర్పాటు చేసిన గణపతి మందిరంలో ప్రత్యేక పూజల అనంతరం అన్నమాచార్య సంకీర్తనలు ఆలపించారు. విద్యార్థులు స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అన్నమాచార్య సంకీర్తినలు ఆలకించారు. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రంగా నాగేంద్రబాబు, కాలేజీ యాజమాన్యం, అధ్యాపకులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన బీజేపీ నాయకులు



తిరువూరు : పట్టణంలోని బైపాస్ సమీపంలో బీజేపీ నాయకులు స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో శనివారం మొక్కలు నాటారు. రిటైర్డ్ ఎన్‌ఎస్పీ ఉద్యోగి జిల్లా బీజేపీ నాయకుడు సింహాచలం, నాయకులు వెంకటేశ్వరరెడ్డి, రాము, ఎస్.నాగేశ్వరరావు తదితరులు బైపాస్ రోడ్డు మార్జిన్‌లో, సుగాలీ కాలనీ సమీపంలో మొక్కలు నాటారు.

జీపు వేలం తేదీ పొడిగింపు

ఉయ్యూరు: స్థానిక ఐసీడీఎస్ కార్యాలయానికి చెందిన పాత జీపు వేలం పాట తేదీని ఈ నెల 30కు పొడిగించినట్లు శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారి ఆర్.ఎల్.అన్నపూర్ణ తెలిపారు. 1996 మోడల్ ఏపీ 16 ఎం 466 నంబరు జీపు ఈ నెల 26న వేలం వేస్తున్నట్లు ప్రకటించామని కొన్ని కారణాలవల్ల వేలం తేదీని 30 వరకు పొడిగించినట్లు వివరించారు. పూర్తి వివరాలకు 08676-233841 నంబర్‌కు ఫోన్ చేయవచ్చన్నారు.

అలరించిన హరికథ

ఉయ్యూరు: కేసీపీ కర్మాగారం సమీపాన నిర్వహిస్తున్న వినాయక చవితి నవరాత్రులు సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. దీనిలో భాగంగా శనివారం పోతులూరివీరబ్రహ్మేంద్రస్వామి చరిత్రను బాగవతార్ జగన్మోహనదాస్ హరికథగానంవీనుల విందుచేసింది. పరిసరప్రాంతప్రజలు తరలివచ్చి వీర బ్రహ్మేంద్రస్వామి చరిత్రను శ్రద్ధగా విన్నారు.

దేవీశరన్నవరాత్రి ఉత్సవాల పనులకు సీల్డ్ కొటేషన్లు

కైకలూరు : శ్యామలాంబ ఆలయంలో దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో వివిధ పనుల నిర్వహణకు సీల్డ్ టెండర్లు స్వీకరించనున్నట్లు ఆలయ మేనేజర్ శింగనపల్లి శ్రీనివాసరావు తెలిపారు. ఆలయ చైర్మన్ జంపన రామలింగరాజు, ధర్మకర్తల ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. వచ్చే నెల 21వ తేదీ నుండి ఆక్టోబర్ 1వ తేదీ వరకు శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు నిర్వహించబడుతాయని, అందుకు కావాల్సిన 44 పనులకు సీల్డ్ కోటేషన్‌లను సెప్టెంబర్ 1వ తేదీ లోపు అర్హులైన వారి నుండి స్వీకరించబడుతాయని అన్నారు. మరిన్ని వివరాల కొరకు ఆలయ కార్యాలయ పనిచేయు వేళల్లో, సెల్ నెంబర్ 9866631608 సంప్రదించాలని కోరారు.

ఉత్కంఠ భరితంగా గొడవర్రు సొసైటీ ఎన్నికలు

మొదట మూడు గ్రూపులు... అనంతరం రెండు గ్రూపులు

గొడవర్రు (కంకిపాడు): గొడవర్రులో ఫిషర్‌మెన్ సొసైటీ ఎన్నికలు శనివారం హోరాహోరీగా సాగాయి. చివరి క్షణం వరకు నువ్వా నేనా అంటూ ఉత్కంఠ కొనసాగింది. గతంలో అవినీతి జరిగిందంటూ మాజీ అధ్యక్షుడు రాజుపై ఫిర్యాదు చేసిన భాస్కరరావు ఈ ఎన్నికల్లో రాజుతో చేయి కలపడంతో భాస్కరరావు విజయం సాధించారు. గ్రామంలోని ఫిషర్‌మెన్ సొసైటీ కార్యవర్గం పదవీ కాలం గత ఏడాది పూర్తయింది. అప్పటి అధ్యక్షుడు రాజు పలు అవినీతి అక్రమాలకు పాల్పడ్డాడని కె.భాస్కరరావు, మరికొంత మం ది మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఫిర్యాదులు చేసుకుంటూ వచ్చారు. పలుమార్లు జిల్లా అధికారులు సైతం విచారణ చేపట్టారు. గత మే నెలలో ఫిషర్‌మెన్ సొసైటీకి ఎన్నికలు నిర్వహించాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. అనివార్య కారణాల వల్ల ఎన్నికలు వాయిదా పడ్డాయి. మళ్లీ కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 26న గొడవర్రు జడ్పీ హైస్కూల్‌లో ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో సీతారామయ్య, రాజు, కె.భాస్కరరావు వర్గాలు పోటీ పడ్డాయి. భాస్కరరావు, రాజు కలిసి సీతారామయ్యపై పోటీ పడ్డారు. కేవలం మూడు ఓట్లతో సీతారామయ్యపై గెలుపొందారు. రాజు, భాస్కరరావుకు కలిపి 67 ఓట్లు రాగా సీతారామయ్యకు 64 ఓట్లు వచ్చాయి. దీంతో ఎన్నికల అధికారి పోతురాజు భాస్కరరావును అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా రాజును ఎన్నిక చేశారు. పరిశీలకులుగా బి.అప్పారావు, జి.శ్రీనివాస్, సిహెచ్.సురేష్, ఏఎస్సై రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



'యువతపై సామాజికమాధ్యమ ప్రభావం- స్వీయరక్షణ' అంశంపై మాట్లాడుతున్న డి.రామకృష్ణ

యువతపై సామాజిక మాధ్యమ దుష్ప్రభావం

ఉయ్యూరు: సామాజిక మాధ్యమం వల్ల యువతకు ప్రయోజనాలతో పాటు దుష్ప్రయోజనాలు కలుగుతున్నాయని మెరీస్టెల్లా కళాశాల అధ్యాపకుడు డి.రామకృష్ణ అన్నారు. ఉమెన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏజీ అండ్ ఎస్‌జీ కళా శాలలో యువతపై సా మాజిక మాధ్యమం- స్వీయ రక్షణ అనే అంశంపై విద్యార్థినులకు నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొని పలు విషయాలపై అవ గాహన కలిగించారు. సామాజిక మాధ్యమం వల్ల దుష్ప్రయోజనాలను తెలుపుతూ స్వీయ రక్షణ గురించి వివరించారు. ప్రిన్సిపాల్ సత్యనారాయణ, అసోసియేషన్ కన్వీనర్ వి.ఇందిర పాల్గొన్నారు.

చెన్నై, బెంగుళూరు, హైదరాబాద్‌లకు ప్రత్యేక బస్సులు

బస్‌స్టేషన్ (వన్‌టౌన్) : వినాయక చవితి పండుగ సెలవులు తరువాత తిరిగి చెన్నై, బెంగుళూరు, విశాఖపట్నం, హైదరాబాద్, ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు బస్‌స్టేషన్ నుంచి ఆదివారం ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు బస్‌స్టేషన్ పీఎన్‌బీఎస్ డీసీటీఎం నాగేంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రయాణీకుల రద్దీ బట్టి ప్రతిరోజు నడిపే బస్సులకంటే అదనంగా 115 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారని తెలియజేశారు. ఈ ప్రత్యేక బస్సులన్నింటికీ అడ్వాన్సు రిజర్వేషన్ సౌకర్యం కూడా ఏర్పాటు చేశారన్నారు. ప్రత్యేక బస్సులన్నీ బస్‌స్టేషన్‌లోని ఎరైవల్ బ్లాక్‌లోని 53 నుంచి 59 ప్లాట్ ఫారం వద్ద నుంచి నడుపుతారని తెలిపారు. కెఎస్‌ఆర్‌టీసీ, టీఎస్‌ఆర్‌టీసీ స్పెషల్ బస్సులు కూడా ఎరైవల్ బ్లాక్ నుంచి నడుపుతారని, ప్రయాణికుల రద్దీని బట్టి బస్సులను ఏర్పాటు చేస్తామని డీసీటీఎం తెలిపారు. ప్రయాణికులు ముందుగా అడ్వాన్సు రిజర్వేషన్ చేయించుకుని సురక్షితంగా ప్రయాణం చేయాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

పొంచి ఉన్న గండి ముప్పు

- వరద ఉధృతికి ప్రమాదకరంగా తమ్మిలేరు కాజ్‌వే
- నెలల తరబడి రాకపోకలకు అంతరాయం
- రోజురోజుకూ కోతకు గురవుతున్న అప్రోచ్ రోడ్డు
- పట్టించుకోని అధికారులు

మండలంలోని చిన్నంపేట గ్రామంవద్ద ఉన్న తమ్మిలేరు కాజ్‌వేకి గండి ముప్పు ముంచుకువస్తోంది. కృష్ణా-పశ్చిమగోదావరి జిల్లాల ప్రజలు నిత్యం ఈ కాజ్‌వేపై నుంచి రాకపోకలు సాగిస్తుంటారు. కాజ్‌వేకి కృష్ణాజిల్లా వైపువున్న అప్రోచ్ రోడ్డు రోజురోజుకు కోతకు గురవుతుండటంతో తమ్మిలేరులోని వరద ఉధృతికి ఎప్పుడు గండిపడుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ముప్పు పొంచి ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని రెండు జిల్లాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



చాట్రాయి : 1992లో తమ్మిలేరు కాజ్‌వే అసంపూర్తిగా నిర్మించి ఉపయోగంలోకి తేవడంతో ప్రజలకు తరచూ కష్టాలు ఎదురవుతున్నాయి. కృష్ణాజిల్లా వైపు కాజ్‌వేకి తక్కువ ఖానాలు నిర్మించి ఆ స్థానంలో అప్రోచ్‌రోడ్డు నిర్మించారు. దీంతో అధిక వర్షాలు, వరదలు వస్తే అప్రోచ్‌రోడ్డు కొట్టుకుపోయి కొన్నినెలల పాటు రాకపోకలకు అంతరాయం కలగటం షరా మామూలైంది. 2005లో వచ్చిన భారీవర్షాలు, వరదలకు అప్రోచ్‌రోడ్డు కొట్టుకుపోయి పశ్చిమగోదావరి జిల్లా పరిధిలోని యేటి ఒడ్డు గ్రామం శివపురం ముంపుకు గురికావడంతో అప్పుడు ప్రతిపక్షనేతగా వున్న నేటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వచ్చి ఈ కాజ్‌వేపై నడిచి పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆరేళ్లక్రితం భారీవరదలు వచ్చి అప్రోచ్‌రోడ్డు కొట్టుకుపోయి మూడునెలల పాటు రాకపోకలు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అప్పటి నూజివీడు ఎమ్మెల్యే చిన్నం రామకోటయ్య నిధులు మంజూరు చేయించి అప్రోచ్‌రోడ్డు నిర్మించి కాజ్‌వేని ఉపయోగంలోకి తెచ్చారు. కృష్ణాజిల్లా రైతులకు పశ్చిమగోదావరి జిల్లాలో, ఆ జిల్లా రైతులకు మన జిల్లాలో వ్యవసాయ భూములు ఉన్నాయి. ఈ కారణంవల్ల నిత్యం ఈ కాజ్‌వేపై రాకపోకలు ఎక్కువగా జరుగుతుంటాయి. పాలకులు, ఉన్నతాధికారులు స్పందించి తమ్మిలేరు కాజ్‌వేకి అవసరమైన మరమ్మతులు చేపట్టి గండిముప్పు నివారించాలని రెండు జిల్లాల ప్రజలు కోరుతున్నారు.

శాశ్వత మరమ్మతులు చేయాలి



శివపురం నుంచి ప్రతిరోజూ 200 మంది విద్యార్థులు తమ్మిలేరు దాటి చిన్నంపేట పాఠశాలలకు వచ్చి చదువుతున్నారు. కాజ్‌వేకి రెయిలింగ్స్ లేకపోవడం ప్రమాదకరంగా ఉంది. ప్రభుత్వం కాజ్‌వేకి శాశ్వత మరమ్మతులు చేయాలి.

- చిన్నం వెంకటేశ్వరరావు, రైతు శివపురం

ప్రమాదకరంగా ఉంది



చిన్నంపేట తమ్మిలేరు కాజ్‌వే ప్రమాదకరంగా తయారైంది. రెయిలింగ్స్ లేక ఇటీవల ప్రమాదాలు జరిగి ఓ మహిళ, మరోవ్యక్తి మృతిచెందారు. చాలామంది గాయాలపాలయ్యారు. ప్రభుత్వం నిధులు మంజూరుచేసి మరమ్మతులు చేయాలి.

- అడ్డకట్ల మార్కేండేయులు రైతు, చిన్నంపేట

ఇబ్బందులు పడుతున్నాం



చిన్నంపేట తమ్మిలేరు కాజ్‌వే మరమ్మతులకోసం నిధులు మంజూరు చేయాలని రెండుజిల్లాల ప్రజాప్రతినిధులు, ప్రజలు ఎన్నోసార్లు విజ్ఞప్తులు చేసినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. భారీవర్షాలు, వరదలు వస్తే కాజ్‌వేకి గండిపడి కొన్నినెలలు పాటు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాము.**- ఇడుపులపాటిజాన్ - రైతుశివపురం**

రోడ్డుపై నాట్లు

- అధ్వానంగా మారిన రామన్నపేట- పెద్దవరం రోడ్డు



చందర్లపాడు: మండలంలోని రామన్నపేట-పెద్దవరం గ్రామాల మధ్య రోడ్డు అధ్వానంగా మారడంతో ఆయా గ్రామాల ప్రజలు రోడ్లపై నాట్లు వేసి నిరసన తెలిపారు. రెండు గ్రామాల మధ్య పెద్దయెత్తు రైతులు, ఇతర ప్రయాణీకుల నిత్యం వందల సంఖ్యలో పర్యటిస్తుంటారు. రోడ్డు మరమ్మతులు చేయించాలని ఆయా గ్రామాల ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేసినా పట్టించుకోక పోవడంతో విసుగు చెందిన ప్రజలు రోడ్డుపై వరి నాట్లు వేసి నిరసన తెలిపారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి రోడ్లు వేయాలని డిమాండ్ చేశారు.

బీమా కాలం ముగిసి మూడేళ్లు

- కొత్త హెల్త్ కార్డుల కోసం చేనేత కార్మికుల ఎదురుచూపు
- వైద్యానికి డబ్బులు చెల్లించలేని స్థితిలో ఉన్నామని ఆందోళన

పెడన-రూరల్ : చేనేత కార్మికుల ఆరోగ్య బీమా కార్డులు కాలం ముగిసి మూడేళ్లయింది. కొత్త కార్డుల కోసం కార్మికులు ఎదురుచూస్తున్నారు. గతంలో ఐసీఐసీఐ లాంబార్డ్ ద్వారా జిల్లాలో 6220 కుటుంబాలకు హెల్త్‌కార్డులు మంజూరు చేశారు. ఈ కార్డులపై చేనేత కార్మికుల కుటుంబ సభ్యులు జలుబు, దగ్గు, బీపీ, షుగర్ వంటి చిన్న ఆరోగ్యసమస్యలు తలెత్తితే దగ్గరలో ఉన్న ప్రైవేటు వైద్యశాలకు వెళ్ళి ఉచితంగా సేవలు, మందులు అందుకునే వారు. ఈ కార్డు పొందేందుకు లబ్దిదారుడు వందరూపాయలు చెల్లించగా, 950 రూపాయలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీగా అందించాయి. ఏడాది కాలం పాటు ఆ కుటుంబ సభ్యుల వైద్య అవసరాల కోసం ఔట్ ‌పేషంట్‌గా రూ.7,500, ఇన్‌పేషంట్‌గా రూ.7,500లు కలిపి 15వేలు లైఫ్ ఇన్సూరెన్సు ఉండేది. ఈ కార్డు ఉన్న కాలంలో చేనేత కార్మికులకు ఏ కొద్దిపాటి అనారోగ్యం కలిగినా ఎంతో ఉపయోగకరంగా ఉండేదని తెలిపారు. మూడేళ్లుగా హెల్త్‌కార్డులు లేక పోవడంతో ప్రతి చిన్న వైద్యానికి డబ్బులు చెల్లించలేని పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. ఎన్టీఆర్ వైద్యసేవలలో అదనంగా వైద్యసేవలు కల్పించామని, వాటితో వైద్యసౌకర్యాలు పొందవచ్చని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ ఔట్ పేషెంట్‌గా సేవలందుకునేందుకు ఈ పథకం పనిచేయదని కార్మికులు అంటున్నారు. పేద చేనేత కార్మికులు తమ చిన్నపాటి ఆరోగ్య సమస్యల కోసం హెల్త్ కార్డులు పునరుద్ధరించాలని కోరుతున్నారు.



చేనేత హెల్త్‌కార్డులు

ఎంతగానో ఉపయోగపడ్డాయి

- బూసం కోటయ్య, చేనేత కార్మికుడు



చేనేత కార్మికుల ఆరోగ్య సమస్యల పట్ల హెల్త్‌కార్డులు సంజీవనిలా ఉపయోగపడ్డాయి. చిన్నపాటి వైద్యమైనా కార్డుతోనే సేవలందించి మందులు అందించారు. మూడేళ్లుగా కార్డులు లేకపోవడంతో కార్మికులు ఆరోగ్యంపట్ల ఆందోళన చెందుతున్నారు. చేసిన పని తినడానికే చాలని సమయంలో వైద్యానికి దూరంగా ఉంటున్నారు.

కొత్త కార్డులు వస్తున్నాయి

- సిహెచ్.లక్ష్మణరావు, చేనేత సహాయ సంచాలకులు



చేనేత కార్మికుల ఆరోగ్య అవసరాల కోసం త్వరలో కేంద్ర ప్రభుత్వం కొత్త కార్డులను పునరుద్దరించనుంది. నేషనల్ హ్యాండ్‌లూమ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో కారె సంస్థ ద్వారా ఇంటింటి సర్వే చేస్తున్నారు. త్వరలో రాష్ట్రీయ స్వచ్ఛత బీమా యోజన (ఆర్ఎస్‌బివై) పథకం అమలులోకి రానుంది. దీనివల్ల మరిన్ని వైద్య సౌకర్యాలు పొందవచ్చు.

అవనిగడ్డలో కుండపోత

● రెండు రోజుల్లో 12.50 సెం.మీ వర్షపాతం ● రోడ్లన్నీ జలమయం


అవనిగడ్డ మెయిన్ రోడ్‌పై వర్షపునీరు


అవనిగడ్డ ఆర్ అండ్ బి అతిథి గృహం ఆవరణలో వర్షపునీరు

అవనిగడ్డ : అవనిగడ్డలో కుండపోత వర్షం కురిసింది. రెండు రోజుల వ్యవధిలో కురిసిన వర్షం 12.50 సెంటీమీటర్లుగా నమోదైంది. వినాయక చవితి పర్వదిన మైన శుక్రవారం ఉదయం భారీవర్షం కుండపోతగా పడటంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. వ్యాపారాలు సైతం పూర్తిగా నిలిచిపోయేలా వర్షం కురిసింది. పల్లపు ప్రాంతాలన్నీ నీటిముంపుకు గురవగా, తహసీల్దార్ కార్యాలయ ఆవరణ, ప్రధాన రహదారి చెరువులను తలపించాయి.

ప్రభుత్వ కార్యాలయాల ఆవరణల్లో భారీగా నీరు చేరగా, లంకమ్మ మాన్యం, రాజశేఖరపురం, మండలిపురంతోపాటు పలు ప్రాంతాల్లోని రహదారులు నీటమునిగాయి. పండగ పూజాసామాగ్రి సైతం కొనేందుకు బయటకు రాలేని విధంగా వర్షం కురిసింది. ఈ వర్షం రైతులకు మాత్రం మేలుచేసింది.

సుబ్రహ్మణ్యేశ్వరుడికి బంగారు ఆభరణాలు బహూకరణ


బంగారు ఆభరణాలు ఈవోకి అందజేస్తున్న దాతలు

మోపిదేవి : మోపిదేవిలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి హైదరాబాద్‌కు చెందిన జి.కృష్ణారావు - వసంత దంపతులు 119 గ్రాముల బంగారు ఆభరణాలను బహూకరించారు. శనివారం ఉదయం వారు మోపిదేవి విచ్చేసి స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రత్యేకంగా తయారు చేయించిన మంగళసూత్రాలు, రెండు నాంతాడులు, ఈవో ఎం.శారదాకుమారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు మధుసూదనరావు, నాగమల్లేశ్వరరావు, ప్రధాన అర్చకుడు పవన్‌కుమారశర్మ, వేదపండితులు నౌడూరి విశ్వనాథ సుబ్రహ్మణ్యశర్మలు ఉన్నారు.

తిరుపతమ్మను దర్శించుకున్న ఐఎఫ్‌ఎస్ అధికారి



పెనుగంచిప్రోలు: రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ఐఎఫ్‌ఎస్ అధికారి పి.ఎస్.రాఘవయ్య సతీసమేతంగా శనివారం తిరుపతమ్మని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పి.ఎస్.రాఘవయ్యకు ఛైర్మన్ కర్ల వెంకట నారాయణ, ఏఈవో మేడా గోపాలరావులు స్వాగతం పలికి ఆలయంలోకి తోడ్కొని వెళ్లారు. దర్శనానంతరం రాఘవయ్య కుటుంబ సభ్యులకు అమ్మవారి, స్వామి వారి శేష వస్త్రాలు, ప్రసాదాలను అందజేశారు.

వేదాద్రి యోగానంద లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో

జగ్గయ్యపేటరూరల్ : వేదాద్రి యోగానంద లక్ష్మీనరసింహస్వామిని ప్రపంచబ్యాంక్ ప్రాజెక్టు డైరెక్టర్ పి.ఎస్.రాఘవయ్య దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు స్వామి శేషవస్త్రం, చిత్ర పటం, ప్రసాదాన్ని అందచేశారు. అర్చకులు వారికి దేవాలయ స్థల పురాణాన్ని వివరించారు.

ఘనంగా కల్చరల్ డే

గుడివాడ వికెఆర్ విఎన్‌బి అండ్ ఎజికె ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థుల సందడి


విద్యార్థినిల నృత్య ప్రదర్శన


గీతాలు ఆలపిస్తున్న విద్యార్థులు

గుడివాడ (రాజేంద్రనగర్) : గుడివాడ వికెఆర్ విఎన్‌బి అండ్ ఎజికె ఇంజినీరింగ్ కళాశాలలో కల్చరల్ డే వేడుకలు వేములపల్లి కోదండరామయ్య కన్వెన్షన్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి, కళాశాల కార్యదర్శి వేముపల్లి వెంకటేశ్వరరావు(నందివాడ బాబు) మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు క్రీడా సాంస్కృతిక కార్యక్రమాల్లో సైతం ముందుండేలా శిక్షణ ఇస్తామన్నారు. ప్రతి వ్యక్తిలో ఏదో రకమైన కళ జిజ్ఞాస ఉంటుందని, దానిని వెలికి తీసి అందరూ మెచ్చేలా తీర్చిదిద్దాలన్నారు. కళల ద్వారా భావ వ్యక్తీకరణ సామర్థ్యాలు పెరుగుతాయన్నారు. కరస్పాండెంట్ వేములపల్లి వెంకటేశ్వర కోదండరామయ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.విజయకుమార్, ఏవో అంజని, వివిధ విభాగాల అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలతో కన్వెన్షన్ హాల్ కేరింతలతో నిండిపోయింది.

గోధుమపిండితో బొజ్జగణపయ్య



చల్లపల్లికి చెందిన ఉపాధ్యాయుడు వేములపల్లి అనిల్ కుమార్ కుమార్తె వాత్సల్య శ్రీసాయి (ఐదో తరగతి) గోధుమపిండితో బొజ్జగణపయ్యను తయారుచేసి సహజ రంగులను అద్ది ఆకర్షణీయంగా తీర్చిదిద్దింది. ప్రతి ఏటా గణనాథుని బొమ్మలను తయారుచేస్తూ తన అభిరుచిని చాటుకుంటోంది. గోధుమపిండితో తయా రు చేసిన వినాయకుని బొమ్మ విశేషంగా ఆకట్టుకుంది. -చల్లపల్లి

దేవస్థానం అభివృద్ధికి సహకారం

ముదినేపల్లి : సింగరాయపాలెం - చేవూరుపాలెం సెంటర్‌లో వేంచేసి ఉన్న వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానం మరింత అభివృద్ధి చేసి భక్తులకు సౌకర్యాలను పెంచేందుకు అందరూ కృషి చేయాలని దేవాదాయ శాఖ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ సత్యనారాయణ ఆకాంక్షించారు. శనివారం సాయంత్రం ఆయన ఆ దేవస్థానాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం ఛైర్మన్ పరసా విశ్వేశ్వరరావు, అర్చకులు తోలేటి వీరభద్రశర్మ, రుద్రపాక బాలగంగాధర్ తిలక్, ఆలయ సిబ్బంది ఏసీకి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి సత్కరించారు. దేవస్థానాన్ని అభివృద్ధి చేయాల్సిన అంశాన్ని, సౌకర్యాల పెంపు విషయాన్ని ఛైర్మన్ ఏసీ సత్యనారాయణ దృష్టికి తీసుకురాగా అందుకు తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. దాతల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని కూడా ఏసీ సూచించారు. ఆలయం వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఆయన ప్రశంసించారు.


దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సత్యనారాయణను సత్కరిస్తున్న దేవస్థానం ఛైర్మన్ విశ్వేశ్వరరావు, అర్చకుడు

సినిమాలు

నటరాజ్	: నక్షత్రం
రేవతి	: ఫిదా
మినీ రేవతి	: లై
వినాయక్	: జయజానకినాయక
సిరికృష్ణ	: అర్జున్‌రెడ్డి
సిరి వెంకట్	: వివేకం
వెంకటేశ్వర	: నేనే రాజు నేనే మంత్రి
రామ్‌శాంతి	: గౌతమ్‌నంద
బృందావన్	: వివిపి-2
రామరాజు	: ఆనందోబ్రహ్మ

శిథిలావస్థలో రక్షిత భవనాలు


చిన్నాపురంలోని ఎస్టీ కాలనీలో శిథిలావస్థలో ఉన్న రక్షిత భవనం

తుఫానులు, భారీ వర్షాల వంటి ప్రకృతి వైపరీత్యాలలో ప్రజల ప్రాణాలను కాపాడేందుకు గ్రామాల్లో ప్రభుత్వం నిర్మించిన రక్షిత భవనాలు శిథిలావస్థలో ఉన్నాయి. కొన్ని భవనాల పైకప్పులు పెచ్చులు ఊడి పడుతుండగా మరికొన్ని పూర్తిగా శిథిలమయ్యాయి. కొన్నిచోట్ల శిథిలావస్థలో ఉన్న భవనాలను తరగతి గదులుగా, పంచాయతీ కార్యాలయాలుగా ఉపయోగిస్తున్నారు. ఈ భవనాల వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్థులు భయాందోళన చెందుతున్నారు

మచిలీపట్నం-రూరల్: మండలంలోని నెలకుర్రు గ్రామంలో నిర్మించిన రక్షిత భవనం పైకప్పు నుంచి పెచ్చులు ఊడిపడుతున్నాయి. ఈ గ్రామంలో పాఠశాలకు భవనం లేకపోవడంతో ఈ రక్షిత భవనంలోనే విద్యార్థులకు చదువులు చెబుతున్నారు. పెచ్చులు ఊడిపడుతుండటంతో విద్యార్థులు, తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురువుతున్నారు. పాతేరులో రక్షిత భవనం శిథిలావస్థలో ఉంది. దీని పక్కనే అంగన్‌వాడీ పాఠశాల నిర్వహిస్తున్నారు. ఈ రక్షిత భవనం ఎప్పుడు కూలుతుందోనని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. అలాగే చిన్నాపురం ఎస్టీ కాలనీ లోని రక్షిత భవనం, భోగిరెడ్డిపల్లి రామఖండంలోని రక్షిత భవనం, వాడపాలెంలోని సత్యనారాయణపురంలో రక్షితభవనం, మరికొన్ని గ్రామాల్లో రక్షిత భవనాలు పూర్తిగా శిథిలమయ్యాయి. తపశిపూడిలో శిథిలావస్థలో ఉన్న రక్షితభవనంలో పంచాయతీ కార్యాలయం నిర్వహిస్తున్నారు. ఎన్నో ఏళ్ళ క్రితం నిర్మించిన ఈ రక్షిత భవనాలు నేడు ప్రమాదకరంగా ఉన్నాయని గ్రామస్థులు అంటున్నారు.కానూరు, తాళ్లపాలెం, పోలాటితిప్ప గ్రామాల్లో గత మూడేళ్లలో రక్షిత భవనాలు ఒక్కొక్కటి కోటి నుంచి 2 కోట్ల రూపాయల పైబడి వ్యయంతో నిర్మించారు. ప్రస్తుతం మంగినపూడి, గరాలదిబ్బ గ్రామాల్లో రక్షిత భవనాలు నిర్మాణ దశలో ఉన్నాయి. పట్టణానికి, తీర ప్రాంతానికి కూతవేటు దూరంలో ఉన్న కోన గ్రామంలో రక్షిత భవన నిర్మాణం కోసం గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు స్థలం ఏర్పాటు చేసినా నిర్మాణానికి అధికారులు చర్యలు తీసుకోలేదు. పాతేరులో రక్షిత భవన నిర్మాణం కోసం ఊరంతా ప్రజా ప్రతినిధుల చుట్టూ తిరుగుతున్నా ఉపయోగం లేకపోయింది. మండల శివారు కెపిటి పాలెం గ్రామ పంచాయతీలో కేవలం 40 మంది ఉండే కమ్మవారిచెరువులో నూతనంగా కోటి 40 లక్షలతో రక్షిత భవనం నిర్మించారు. దీనిని వారు ధాన్యం నిల్వ చేసుకొనేందుకు ఉపయోగిస్తున్నారు. దీంతో అధికారుల తీరుపై పలు గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా మండలంలో ఆయా గ్రామాల్లో శిథిలమవుతున్న రక్షిత భవనాల స్థానంలో నూతన భవన నిర్మాణాలపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.


ఎన్.గొల్లపాలెం పంచాయతీ తుమ్మలపాలెంలో శిథిలావస్థలో ఉన్న రక్షిత భవనం, కోన గ్రామంలో రక్షిత భవన నిర్మాణం కోసం కేటాయించిన స్థలం


ఆటో డ్రైవర్లు, మత్స్యకారులతో చర్చిస్తున్న సీఐ నరసింహమూర్తి, ఎస్సైలు శ్రీనివాసరావు, మధు

వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు

మచిలీపట్నం-రూరల్: మండల పరిధిలోని తాళ్లపాలెంలో గల మంగినపూడి బీచ్ వద్ద వినాయక నిమజ్జనాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు రూరల్ సీఐ నరసింహమూర్తి అన్నారు. శనివారం బీచ్ ప్రాంతంలో ఆటో డ్రైవర్లు, స్థానిక మత్స్యకార సంఘ సభ్యులతో నిమజ్జనాలకు ఏర్పాట్లపై సీఐ చర్చించారు. సముద్రంలో నిమజ్జనాలకు వాహనాలను గిరిపురం గ్రామం మీదుగా తరలించి, తిరుగు ప్రయాణంలో గిరిపురం - సత్రవపాలెం మీదుగా రాకపోకలు సాగేటట్లు చర్యలు తీసుకుంటే ఎటువంటి అసౌకర్యం ఉండదని సీఐ చెప్పారు. పట్టణం, రూరల్ ప్రాంతాల నుంచి వందలాది వినాయక విగ్రహాలు నిమజ్జనానికి తరలి రానుండటంతో ముందుగానే చర్యలు చేపడుతున్నామన్నారు. లారీలు, ట్రాక్టర్లపై విగ్రహాల వెంట తరలి వచ్చే భక్తులు, సాంస్కృతిక కార్యక్రమాలకు కూడా ఇబ్బంది ఉండదన్నారు. నిమజ్జన సమయంలో పర్యవేక్షించేందుకు మత్స్యకార సంఘాల ద్వారా బోట్లు సమకూర్చాల్సిందిగా ఎస్సై శ్రీనివాసరావుకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మధు, రూరల్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

29న రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు

మచిలీపట్నం-రూరల్: ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు కార్పొరేషన్‌ల ద్వారా 2017-18 సంవత్సరానికి రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 29న మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని శనివారం ఎమ్డీవో జి.వి.సూర్యనారాయణ తెలిపారు. 2015-16 సంవత్సరంలో రుణాలకు దరఖాస్తు చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరైన వారు రానవసరం లేదని ఎమ్డీవో పేర్కొన్నారు.

నేడు రక్తదాన శిబిరం

మచిలీపట్నం-రూరల్: పరాసుపేటలోని కొట్టె వెంకటేశ్వరరావు మున్సిపల్ పార్కులో ఆదివారం రక్తదానం శిబిరం నిర్వహించనున్నట్టు 9వ వార్డు కౌన్సిలర్ కొట్టె వెంకట్రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, యువత విరివిగా పాల్గొనాలని సూచించారు.

30న మునిసిపల్ కౌన్సిల్ సమావేశం

మచిలీపట్నం-టౌన్: బందరు పురపాలక సంఘ కౌన్సిల్ సమావేశం ఈనెల 30న నిర్వహించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కౌన్సిలర్లు ఇచ్చిన లేఖల ఆధారంగా అభివృద్ధి పనుల ఆమోదానికి కౌన్సిల్ సమావేశంలో ప్రతిపాదనలు ఉంచేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ అధ్యక్షతన సమావేశం జరుగనుంది.

గణేశ పంచరత్న పారాయణ

మచిలీపట్నం-టౌన్: వినాయక చవితి పండుగ సందర్భంగా స్థానిక పరాసుపేట ఆంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం రాత్రి ఆది శంకరాచార్యులు రచించిన గణేశ పంచరత్న స్తోత్రాన్ని విద్యార్థులు 108 సార్లు పారాయణ చేశారు. దివంగత సంస్కృత పండితులు జొన్నలగడ్డ నారాయణశాస్త్రి శిష్యులు బి.సి.సింగ్, ఆలయ కార్యనిర్వహణాధికారి కె.వి.గోపాలరావు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

29న పద్య పఠన పోటీలు

మచిలీపట్నం-రూరల్: తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా స్థానిక ఆర్.కె.గుడ్‌టైమ్స్ పక్క వీధిలోని యూటీఎఫ్ భవనంలో ఈనెల 29న తెలుగు పద్య పఠన పోటీలు జరుగుతాయని మచిలీపట్నం యూటీఎఫ్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.

అదే రోజు తెలుగు భాషా కోవిదుడు గిడుగు వేంకటరామమూర్తి పంతులు జయంతి కార్యక్రమం తెలుగు భాషా సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న బాలబాలికలకు మాత్రమే తెలుగు పద్య పఠన పోటీలు నిర్వహిస్తారన్నారు. ప్రధానోపాధ్యాయుడి గుర్తింపు పత్రం తప్పనిసరిగా ఉండాలన్నారు. ఒక్కొక్క పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులను ఈ పోటీలకు ఆహ్వానిస్తామన్నారు. ఆటవెలది లేదా తేటగీతి పద్యం, కందపద్యం, వృత్త పద్యాలను ఒక్కొక్కటి చూడకుండా భావయుక్తంగా చదవాలని తెలిపారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇస్తారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా రచయితల సంఘ అధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు, కొమ్మరాజు కనకదుర్గామహలక్ష్మి, గుడిపూడి రాధికారాణి, పైడిపాటి రామదేవ్, పోతురాజు తదితర ప్రముఖులు పాల్గొంటారని వెంకటేశ్వరరావు తెలిపారు.


నియామక పత్రాన్ని అందజేస్తున్న చైర్మన్ బాబాప్రసాద్

కారుణ్య నియామకం

మచిలీపట్నం-టౌన్: మునిసిపల్ ఉద్యోగి విజయలక్ష్మి ఆరోగ్యం సరిగా లేక స్వచ్ఛందంగా పదవీ విరమణ చేసినందున కుటుంబ భద్రతా పథకం కింద ఆమె కుమారుడు వి.కృష్ణసాయిని శనివారం అటెండరుగా నియమించారు. శనివారం సాయికి చైర్మన్ కారుణ్య నియామక పత్రం అందజేశారు.

చవితి పందిళ్లను సందర్శించిన బాబాప్రసాద్

మచిలీపట్నం-టౌన్: వినాయక చవితి సందర్భంగా మునిసిపల్ చైర్మన్ బాబాప్రసాద్ శనివారం పలు చవితి పందిళను సందర్శించారు. వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయాన్ని, కోనేరుసెంటర్‌లోని చవితి పందిరిని, 4వ వార్డులోని వినాయకుని గుడిని సందర్శించారు. కౌన్సిలర్ చలమలశెట్టి లక్ష్మీమాధురి, రమేష్, అబ్దుల్ అజం తదితరులు పాల్గొన్నారు.


కన్యకాపరమేశ్వరిదేవి ఆలయంలో విఘ్నేశ్వరుడిని దర్శించుకున్న చైర్మన్ బాబాప్రసాద్

యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

ఎక్సైజ్ సీఐ వైకుంఠరావు

మచిలీపట్నం-టౌన్: యువత మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎక్సైజ్ సీఐ వేములపల్లి వైకుంఠరావు అన్నారు. స్థానిక హర్ష కళాశాలలో శనివారం కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో వైకుంఠరావు మాట్లాడారు. విద్యార్థి దశ నుంచి మంచి అలవాట్లు కలిగి ఉండాలన్నారు. మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.సురేష్, ఈశ్వరసుహాన్, కిరణ్‌పాల్, మల్లేశ్వరరావు, సంజీవ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు

ఆర్ఐ బొర్రా అనురాధ

మచిలీపట్నం-రూరల్: మీ ఇంటికి - మీ భూమి ద్వారా ప్రభుత్వం రైతుల భూ సమస్యలు పరిష్కరించేందుకు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్టు ఆర్ఐ బొర్రా అనురాధ అన్నారు. మండల పరిధిలోని కరగ్రహారంలో శనివారం జరిగిన రెవెన్యూ గ్రామ సభలో ఆమె మాట్లాడారు.

భూ సమస్యల వల్ల ప్రభుత్వం అందించే విత్తనాల సబ్సిడీ, సహకార సంఘాల రుణాలు తదితర వాటిని రైతులు పొందలేకపోతున్నారని, ప్రభుత్వం ఈ దృష్టితోనే భూ సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తోందని అన్నారు. పొలం విస్తీర్ణం, వారసత్వపు హక్కులు, పట్టాదారు పాసుపుస్తకాలు, తదితర సమస్యలు పరిష్కారం చేస్తామన్నారు. సభలో గ్రామస్థుల నుంచి 18 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు.

రెండో విడత జరిగిన మీ ఇంటికి - మీ భూమిలో వచ్చిన దరఖాస్తులలో సమస్యలు పరిష్కారమైన వారి పేర్లను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శొంఠి కళ్యాణి, ఎంపీటీసీ సభ్యుడు బోలెం అయోధ్య రామయ్య, సర్వేయర్ గోవాడ రాజబాబు, వీఆర్వో కొండపల్లి రామానుజయ, తదితరులు పాల్గొన్నారు.


రిజిస్ట్రారు కార్యాలయం ఎదుట విఘ్నేశ్వరుడు, రామానాయుడుపేట సెంటర్‌లో హిమాలయాలలో విఘ్నేశ్వరుడు, జలాల్‌పేటలో ద్వాదశ లింగాల సహిత విఘ్నేశ్వరుడు

వైభవంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

మచిలీపట్నం-టౌన్: పట్టణంలోని ఆలయాలు, వీధివీధినా వెలసిన పందిళ్లలో వినాయక చవితిని ఘనంగా నిర్వహించారు. బుట్టాయిపేటలోని చిట్టి పిళ్ళారయ్య స్వామి దేవాలయంలో శనివారం ఉదయం లక్ష్మీగణపతి హోమం నిర్వహించారు. చతుర్వేద పారాయణ కార్యక్రమం జరిగింది. జిల్లాపరిషత్ సెంటర్‌లోని గణపతి దేవాలయంలో విశేష అర్చనలు నిర్వహించారు. కోనేరుసెంటర్, చిలకలపూడి, కొజ్జిలిపేట, ట్రాన్స్‌ఫార్మర్ సెంటర్, కాలేఖాన్‌పేట, మూడుస్తంభాలసెంటర్, బైపాస్‌రోడ్డులోని బ్రహ్మంగారి గుడిసెంటర్, ఈడేపల్లి, రాజుపేట, రామానాయుడుపేట, సర్కారుతోట, సర్కిల్‌పేట తదితర ప్రాంతాల్లోని చలువ పందిళ్ళ కింద వినాయకునికి ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. జిల్లా రిజిస్ట్రారు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయక పందిరి వద్ద బ్రాహ్మణ కార్పొరేషన్ జిల్లా కోఆర్డినేటర్ వాడపల్లి బాలాజీ ఆధ్వర్యంలో వినాయకునికి విశేష అర్చనలు నిర్వహించారు.

లింగాకారంలో వినాయక పందిరి

బైపాస్‌రోడ్డులోని బ్రహ్మంగారి మఠం వద్ద లింగాకారంలో వినాయకుని పందిరి సెట్టింగ్ ఏర్పాటు చేశారు. జలాల్‌పేటలో ద్వాదశ లింగాలలో వినాయక ప్రతిమను ఏర్పాటు చేశారు. రామానాయుడుపేట సెంటర్‌లో నిలువెత్తు వినాయక పందిరిలో వేదపండితులు గూడూరు రామకృష్ణ ఆధ్వర్యంలో లక్ష్మీగణపతి హోమం జరిగింది.

జడ్పీ సెంటర్‌లోని వినాయకుని గుడి వద్ద నాట్యాచార్యుడు ఏలేశ్వరపు పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో కళాకారులు కూచిపూడి నాట్యప్రదర్శన నిర్వహించారు.

ఇకపై ఆర్టీసీ ఆధ్వర్యంలోనే ఏఎన్‌ఎల్ కేంద్రాలు


డిపోలోని ఏఎన్‌ఎల్ కేంద్రాన్ని స్వాధీనం చేసుకున్న ఆర్టీసీ కమర్షియల్ ఈడీ శశిధర్ తదితరులు

మచిలీపట్నం - టౌన్: ఆర్టీసీ డిపోల్లోని ఏఎన్‌ఎల్ కేంద్రాలను ఇకపై ఆర్టీసీనే నిర్వహి స్తుందని ఆర్టీసీ కమర్షియల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్.శశిధర్ పేర్కొన్నారు. స్థానిక ఆర్టీసీ డిపోలో ఉన్న ఏఎన్‌ఎల్ సర్వీసు కేంద్రాన్ని శనివారం ప్రైవేటు ఏజెంట్ల నుంచి ఈడీ స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటి వరకు ఏఎన్‌ఎల్ సర్వీసుల వలన ఆర్టీ సీకి రూ.25 కోట్లు మాత్రమే ఆదాయం లభించిందని, ఇకపై రూ.100 కోట్లు ఆదాయం వచ్చే విధంగా పనిచేస్తామన్నారు. మరో 15 రోజుల్లో ఈ సర్వీసులను కంప్యూటరీకరిస్తామన్నారు. ఏఎన్‌ఎల్ ద్వారా పంపే వస్తువులకు ఇన్సూరెన్సు సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిప్యూటీ సీటీ యం.జి.నాగేంద్రరావు, అసిస్టెంట్ డిప్యూటీ మేనేజరు సునీల్ కుమార్, సంఘ నాయకులు నారాయణ, నాంచారయ్య, ప్రసాద్, గంగాధర రావు తదితరులు పాల్గొన్నారు.

రేపు రుణాలకు ఇంటర్వ్యూలు

మచిలీపట్నం-టౌన్: బందరు పురపాలక సంఘ పరిధిలో వివిధ కార్పొరేషన్ల ద్వారా రుణాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి ఈనెల 28న స్థానిక అంబేద్కర్ భవన్‌లో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు మునిసిపల్ కమిషనర్ ఎం.జస్వంతరావు తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు.


బొబ్బిలి వేణుగోపాలస్వామి ఆలయంలో జానపద నృత్య ప్రదర్శన నిర్వహిస్తున్న కళాకారుడు దామోదర గణపతి బృందం

మారుమూల ప్రాంతాల్లో తాగునీటి ఇబ్బందులు

మచిలీపట్నం - టౌన్: వర్షాకాలం వచ్చినా ఇంకా స్లమ్ ఏరియాల్లో ప్రజలకు తాగునీటి కష్టాలు తప్పడంలేదు. మహిళలు వాటర్ ట్యాంకుల కోసం ఎదురు చూస్తున్నారు. కుళాయిల్లో సరిగా నీరు రాకపోవడం వల్ల కొన్ని ప్రాంతాలలో తాగునీటికి అవస్థలు తప్పడం లేదు. రిజర్వాయర్ల నిర్మాణాలు పూర్తి అయితే గాని ఈ తిప్పలు తప్పవంటున్నారు. రిజర్వాయర్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఉర్రూతలూగించిన జానపద నృత్య ప్రదర్శన

అర్హత: 55 శాతం మార్కులతో బిబిఎ/ బిబిఎస్/ బిబిఎం/ బిఎంఎస్ ఉత్తీర్ణత + కంప్యూటర్ అప్లికేషన్స్‌లో బేసిక్ నాలెడ్జ్ & ఎమ్మెస్ ఆఫీస్ పరిజ్ఞానం ఉండాలి
వయసు: దరఖాస్తు నాటికి 18 ఏళ్లు నిండి ఎస్ 5 గ్రేడ్ పోస్టులకు 30 ఏళ్లు, ఎస్ 3 గ్రేడ్ పోస్టులకు 28 ఏళ్లు మించరాదు
ప్రొబెషన్: ఏడాది
ఎంపిక: రాత పరీక్ష, ట్రేడ్ టెస్ట్, స్కిల్ టెస్ట్, కంప్యూటర్ ప్రొఫిషియెన్సీ టెస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.50
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.gailonline.com

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- 24 వారాల **పీజీ డిప్లొమా (ఇండస్ట్రియల్ ఆటోమేషన్ సిస్టం డిజైన్)** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 25 నుంచి
అర్హత: బిఇ/ బిటెక్ ఉత్తీర్ణత
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

మేనేజ్

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్(మేనేజ్)- పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ (అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్) కోర్స్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: రెండేళ్లు
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నిర్వహించే క్యాట్ 2017లో అర్హత పొంది ఉండాలి.
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: 2018 జనవరి 1
వెబ్‌సైట్: www.manage.gov.in

సినిమాలు

కైకలూరు
వెంకటరమణ : అర్జున్‌రెడ్డి
విజయలక్ష్మి : జయ జానకి నాయక
మాగంటి : వివేకం
ముదినేపల్లి
పూర్ణిమ : జయ జానకి నాయక

'అన్న సంజీవి' ప్రారంభం


కైకలూరులో చంద్రన్న బీమా చెక్కులను అందజేస్తున్న మంత్రి కామినేని

కైకలూరు: పేదలకు అతి తక్కువ ధరలకు మందులను సరఫరా చేసేందుకు 'అన్న సంజీవి' జనరిక్ మందుల షాపును ఏర్పాటు చేస్తున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. కైకలూరు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద డీఆర్‌డీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జనరిక్ మందుల దుకాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగుల కొనుగోలు చేసే మందులపై 30 నుంచి 40 శాతం వరకు ధర రాయితీ ఉంటుందని వీటిని పేద ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 77 మందికి డీఆర్‌డీపీ ద్వారా చంద్రన్న బీమా పథకంలో రూ. 32 లక్షల పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, జడ్పీటీసీ సభ్యురాలు బొమ్మనబోయిన విజయలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ సామర్ల శివకృష్ణ, కైకలూరు సర్పంచ్ నర్సిపల్లి అప్పారావు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గురజాడ ఉదయశంకర్, డీఆర్‌డీపీ అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక చవితి వేడుకలు



కైకలూరులో ఆదివినాయక స్వామి దర్శించుకుంటున్న మంత్రి కామినేని దంపతులు.
కానుకొల్లులో మట్టి విగ్రహాలను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ



కలిదిండిలో వినాయకుడికి పూజలు చేస్తున్న భక్తులు,
సోమేశ్వరస్వామి ఆలయంలో వినాయకుడికి పూజలు జరుపుతున్న చైర్మన్, ఆలయ సిబ్బంది

కైకలూరు: వినాయకచవితి వేడుకలను ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం నుంచి విఘ్నేశ్వర ఆలయాల వద్ద భక్తులతో కిటకిటలాడాయి. కైకలూరు కూరగాయల, పండ్ల వర్తక సంఘం ఆధ్వర్యంలో 43వ గణపతి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా భారీ వినాయకుడిని ప్రతిష్ఠించారు. వైద్యఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్, సతీమణి మనోరమ ప్రత్యేక పూజలను నిర్వహించారు. వారితో పాటు మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, జడ్పీటీసీ సభ్యురాలు బొమ్మనబోయిన విజయలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ సామర్ల శివకృష్ణ, బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు అడవి కృష్ణ, కైకలూరు సర్పంచ్ నర్సిపల్లి అప్పారావు తదితరులు పాల్గొని పూజలు చేశారు. కైకలూరు బైపాస్‌రోడ్డులో శ్యామలసౌండ్ సిస్టం శివ, సాంబ ఆధ్వర్యంలో భారీ వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అలాగే బ్రహ్మంగారి గుడివీధిలోని వైసీపీ నాయకుడు దూలం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివినాయక స్వామి ఉత్సవాలను నిర్వహించారు. కైకలూరు రైతు బజార్‌లో ఏర్పాటు చేసిన వినాయకస్వామి ఉత్సవాల్లో ఏఎంసీ మాజీ చైర్మన్ చింతపల్లి వీరరాజ రాజేశ్వరి దంపతులు విశేషపూజలు చేశారు. అలాగే అన్ని గ్రామాల్లోను వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి భక్తులు పూజలను నిర్వహించారు. కొల్లేటికోట శ్రీపెద్దింది అమ్మవారి ఆలయంలో కొలువైయున్న విఘ్నేశ్వరస్వామి వారికి ఆలయ అర్చకుడు పేటేటి పరమేశ్వరశర్మ పంచామృతాలతో అభిషేకాలను, స్వామికి విశేష పూజలను నిర్వహించారు.

● **మండవల్లి:** పర్యావరణ పరిరక్షణ కాపాడుకుంటూ ప్రజలు మట్టి విగ్రహాలను పూజించి ఆనందంగా పండుగలను జరుపుకోవాలని మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ అన్నారు. వినాయకచవితి సందర్భంగా మండవల్లి మండలం కానుకొల్లు గ్రామంలో 1009 మట్టి వినాయక ప్రతిమలను అందజేశారు. చావలిపాడు గ్రామంలో భారీ ఎత్తున చవితి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. గ్రామానికి చెందిన తలారి అన్నిబాబు, మాడపాటి నాగేంద్రబాబు దంపతులు విశేష పూజలను నిర్వహించారు.

● **కలిదిండి :** మండలంలో వినాయక చవితి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కలిదిండిలో ఏర్పాటుచేసిన భారీ వినాయక విగ్రహాన్ని భక్తులు పెద్దఎత్తున పాల్గొని పూజలు చేశారు. భజన, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జడ్పీటీసీ నున్న రమాదేవి, ఆలయ చైర్మన్ గోవింద్, మేకా భోగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు, రత్నారావు, నాగమల్లేశ్వరి సందర్శించి దర్శించుకున్నారు. అలాగే కోరుకొల్లులోని సంత మార్కెట్‌లో ఏర్పాటు చేసిన ఐదు అడుగుల మట్టి వినాయకుడి విగ్రహాన్ని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. మాజీ జడ్పీటీసీ కోదండరామయ్య, మాజీ ఎంపీపీలు వలవల రామారావు, మురళీకృష్ణ, వైస్ ఎంపీపీ బంగారమ్మలు సందర్శించి దర్శించుకున్నారు. గురవాయిపాలెం, మూలలంక, పెదలంక గ్రామాల్లో వినాయకుడి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

● **ముదినేపల్లి :** మండలంలో గణేష్ నవరాత్రులు వైభవంగా జరుగుతున్నాయి. మండలంలో సుమారు 250 చోట్ల వినాయకుడి నవరాత్రుల ఉత్సవాలు జరుగుతున్నాయి.సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్‌లో ఉన్న వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో వినాయకుడిని ప్రతిష్ఠించి చైర్మన్ పరసా విశ్వేశ్వరరావు, సభ్యులు, అధికారులు పూజలు నిర్వహించారు. ముదినేపల్లి, గురజ, పెదగొన్నూరు, చేవూరుపాలెం, శ్రీహరిపురం, సింగరాయపాలెం, విశ్వనాద్రిపాలెం, పెదపాలపర్రు తదితర గ్రామాల్లో వినాయకుడి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.

శిక్షా కాలంలో పరివర్తన పొందాలి

కైకలూరు: జైలులో ఖైదీలు శిక్షా కాలంలో పరివర్తన సాధించి సమాజంలో గౌరవప్రదంగా జీవించాలని కైకలూరు జూనియర్ సివిల్ జడ్జి సత్య కుమారి అన్నారు. శనివారం కైకలూరు సబ్ జైలును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఖైదీలు ఏఏ కేసుల్లో జైలుకు వచ్చింది ఆరా తీశారు. ఖైదీలకు పెట్టే మెనూ, ఇతర వసతులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన న్యాయవిజ్ఞాన సదస్సులో చట్టాల పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జైలు అధికారి పిళ్ళా రమేష్, న్యాయవాదులు మేడిశెట్టి పాములు, బందేల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

వేగనియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత

మండవల్లి: రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు అతి వేగంగా ప్రయాణించే వాహనాలను అదుపు చేసేందుకు ప్రతి ఒక్కరూ దృష్టి సారించవలసిన అవసరం ఉందని, అప్పుడే ప్రమాదాలు తగ్గుముఖం పడతాయని గుడివాడ డీఎస్పీ మహేష్ పేర్కొన్నారు. మండవల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై ఏ. మణికుమార్ వ్యూహాత్మకంగా రూపొందించిన వేగ నియంత్రణ పరికరాలను ఆయన శనివారం ప్రారంభించారు. జాతీయ రహదారిలో ట్రాఫిక్ నిరంతరం పెరుగుతుందని, వేగాన్ని నియంత్రించేందుకు ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలన్నారు. మండవల్లి ఎస్సై మణికుమార్ వ్యూహాత్మకంగా నిరూపొందించిన ఈ పరికరాలు ఎంతో దోహదపడుతాయని, రేడియం స్టిక్కర్లు రాత్రి సమయంలో పనిచేస్తాయని, రోడ్డు నియంత్రణపై ఎస్సై చూపిన చొరవ అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కైకలూరు సీఐ రవికుమార్, మండవల్లి ఎస్సై మణికుమార్‌లు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా పనిచేయాలి

ముదినేపల్లి : ఆంధ్రప్రదేశ్‌లో 2019 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తిరిగి విజయాన్ని సాధించే లక్ష్యంతో ఇప్పటి నుంచే నాయకులు, కార్యకర్తలు సమష్టిగా, ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని కైకలూరు మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ అన్నారు. ముదినేపల్లి మండల తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశం శనివారం మండల పార్టీ అధ్యక్షుడు చల్లగుళ్ల శోభనాద్రిచౌదరి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జయమంగళ మాట్లాడుతూ ప్రజలతో మరింత సన్నిహితంగా మెలుగుతూ సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా నాయకులు పనిచేయాలని కోరారు. సమావేశంలో తెలుగు రైతు జిల్లా ఉపాధ్యక్షులు చలసాని జగన్‌మోహన్‌రావు, బొప్పన సుందరరామయ్య, రైతాంగం ప్రయోజనాలను కాపాడేందుకు ముఖ్యమంత్రి చేస్తున్న కృషికి అభినందనలు తెలిపారు. లింగమనేని భానుప్రసాద్, మాజీ ఎంపీపీ వీరమల్లు నరసింహారావు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొత్తూరి విఠల్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బొంగు రవికుమార్, జిల్లా పార్టీ కార్యదర్శి కోడూరి శేషుబాబు, టీడీపీ నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు పరసా విశ్వేశ్వరరావు, పాండురంగారావు, నీరొట్టి కొండ, కనకా రావు, రాంబాబు, కుమారస్వామి తదితరులు పాల్గొని పార్టీ కార్యకర్తలు పార్టీ పటిష్టతకు మరింత కృషిచేసే విధంగా నియోజకవర్గంలో బూత్‌స్థాయి కమిటీల ఏర్పాటుకు సహకరించాలని కోరారు.


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జయమంగళ

థెరెసా ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

జయంతి కార్యక్రమంలో నేతల నివాళి


మదర్‌థెరెసా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

కైకలూరు: నేటి యువత మదర్ థెరెసా ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ అన్నారు. కైకలూరులో శనివారం మదర్ థెరెసా జయంతిని ఘనంగా నిర్వహించారు. కోరుకొల్లు రోడ్డు సెంటర్‌లోని మదర్ థెరెసా విగ్రహానికి టీడీపీ నాయకులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద గల మదర్ థెరెసా విగ్రహానికి జనసేన పార్టీ నాయకులు కెవిఎన్ఎం నాయుడు, నల్లగోపుల చలపతి, కాళ్ళపాలం బుజ్జి, కొల్లి వరప్రసాద్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కైకలూరు బాష్యం స్కూల్ విద్యార్థులు ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు బొమ్మనబోయిన విజయలక్ష్మి, వైస్ ఎంపీపీ ఎంఏ రహీం, జిల్లా టీడీపీ నాయకుడు దోనేపూడి రంగారావు, మండల పార్టీ అధ్యక్షుడు పెన్మెత్స త్రినాథ్‌రాజు, తెలుగుయువత ఉపాధ్యక్షుడు వీరాబత్తిన సుధ, తెలుగుమహిళా నాయకురాలు పోలవరపు లక్ష్మిరాణి, టీడీపీ నాయకులు, ఎంపీటీసీ సభ్యులు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు వేగిరెడ్డి సురేష్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో మహిళ మృతి

ముదినేపల్లి : ముదినేపల్లి మండలం కోడూరు గ్రామంలో ఓ మహిళ శనివారం ఉదయం విద్యుదాఘాతానికి గురై దుర్మరణం పాలైంది. ఆ గ్రామానికి చెందిన వల్లభనేని లావణ్య(39) అనే మహిళ తన ఇంటి వద్ద విద్యుత్ మోటార్‌ను స్విచ్ ఆన్‌చేసి నీటిని నింపుకుంటున్నది. ఆ సమయంలో విద్యుత్ మోటారు పక్కకు పడిపోగా ఆ మోటారును పైకి లేపేందుకు పట్టుకోగా విద్యుదాఘాతానికి గురై వెంటనే మరణించింది. కేసు నమోదు చేసి ముదినేపల్లి హెచ్‌సీ శివనాగేశ్వరరావు దర్యాప్తు చేస్తున్నారు.

'ఇంటింటికి టీడీపీ' విజయవంతం చేయాలి

కలిదిండి : ఇంటింటికి టీడీపీని విజయవంతం చేయాలని మార్కెట్‌యార్డుచైర్మన్ వల్లభనేని శ్రీనివాస్‌చౌదరి(నాని) అన్నారు. శుక్రవారం కలిదిండిలో టీడీపీ మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీని పటిష్ఠం చేయడానికి నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. సమావేశంలో జడ్పీటీసీ రమాదేవి, టీడీపీ మండల అధ్యక్షుడు జోగిరాజు, ప్రధాన కార్యదర్శి సీతారామాంజనేయులు, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ తాడినాడ బాబు, టీడీపీ జిల్లా కార్యదర్శి చిట్టూరి రవీంద్ర, ఉపాధ్యక్షుడు శ్రీహరి, సారిక వెంకటేశ్వరరావు, పిహెచ్‌సి అభివృద్ధి కమిటీ చైర్మన్ తులసీరావు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు ప్రారంభం

(ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్)

కలిదిండి : మండలంలోని కోరుకొల్లులో పంచాయతీ అధికారులు పారిశుధ్య పనులను శుక్రవారం ప్రారంభించారు. ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కోరుకొల్లులో పారిశుధ్యం అధ్వాన్నం కథనానికి అధికారులు స్పందించారు. సంత మార్కెట్‌లో పేరుకుపోయిన చెత్త కుప్పలను తొలగించారు. రోడ్లపై నిల్వ ఉన్న నీరును తొలగించారు. డ్రైనేజీల పూడికతీత పనులను చేపట్టారు. బ్లీచింగ్ పౌడర్, దోమల నివారణ మందులను చల్లుతున్నారు. వీధులలో పేరుకుపోయిన చెత్త కుప్పలను తొలగిస్తున్నారు. పారిశుధ్య పనులు పంచాయతీ అధికారులు చేపట్టడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కార్పొరేషన్‌తో వైశ్యులకు ఆర్థిక భరోసా : పిచ్చేశ్వరరావు

పమిడిముక్కల: ఎంతో మంది వైశ్యులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీ వారి జీవితాల్లో వెలుగులు నింపుతాయని మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు యెండూరి పిచ్చేశ్వరరావు అన్నారు. వీరంకిలాకులోని శ్రీసీతారామాంజనేయస్వామి దేవస్థానంలో శనివారం సంఘ సమావేశం జరిగింది. పిచ్చేశ్వరరావు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఇటీవల ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించడంపై హర్షం వ్యక్తంచేశారు. ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.



తాడంకిలో మదర్‌థెరెసాకు నివాళులర్పిస్తున్న రోటరీక్లబ్ సభ్యులు



వృద్ధురాలికి దుస్తులు పంపిణీ చేస్తున్న ఉదయభాస్కరరెడ్డి

మదర్ థెరెసాను యువత ఆదర్శంగా తీసుకోవాలి

తాడంకి (పమిడిముక్కల): నేటి యువత మదర్‌థెరెసాను ఆదర్శంగా తీసుకోవాలని ఉయ్యూరు రోటరీ క్లబ్ అధ్యక్షుడు సంపత్‌కుమార్ తెలిపారు. తాడంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మదర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులకు రూ.20 వేల విలువైన నోట్‌పుస్తకాలను రోటరీక్లబ్ అధ్యక్షుడు సంపత్‌కుమార్, సభ్యులు అందజేశారు. రోటరీక్లబ్ కార్యదర్శి సయ్యద్ అనీష్, పులి శ్రీనివాసరావు, కొండలు, రియాజ్, సుబ్బారావు, నాగరాజు, జి.గౌరీశంకర్ పాల్గొన్నారు.

పామర్రులో..

పామర్రు : మదర్ థెరెసా జయంతిని శనివారం సేవా సమితి ఆధ్వర్యంలో పామర్రులో నిర్వహించారు. మదర్ చిత్రపటానికి సమితి అధ్యక్షుడు, కొండిపర్రు సర్పంచ్ గుజవర్తి ఉదయభాస్కరరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దళిత గిరిజన హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు రాయవరపు వెంకటేశ్వరరావు, బల్లిపర్రు సర్పంచ్ దున్నా నాగేశ్వరరావు, అల్లంశెట్టి సురేష్, మల్లెల బాబూరావు, అల్లంశెట్టి అంజిబాబు, కట్టా వెంకటేశ్వరరావు, ఎ.కె. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అదుపులోకి వచ్చిన జ్వరాలు
డాక్టర్ గోపాలనాయక్

పాములలంక(తోట్లవల్లూరు) : పాములలంకలో జ్వరాలు అదుపులోకి వచ్చాయని డాక్టర్ ఎన్.గోపాలనాయక్ తెలిపారు. ప్రత్యేక వైద్య శిబిరానికి శనివారం 49 మంది రోగులు వచ్చారని, వీరిలో కొత్తం జ్వరం సోకిన వ్యక్తి ఒక్కరే ఉన్నారన్నారు. మిగిలిన వారు వివిధ సమస్యలతో వచ్చారన్నారు. మరో రెండు రోజులు ప్రత్యేక వైద్య శిబిరాన్ని కొనసాగిసామని గోపాలనాయక్ తెలిపారు.

గ్రామంలో శనివారం ఇంటింటికి దోమల నివారణ మందుని మరొకసారి స్ప్రే చేశారు. సర్పంచ్ పాముల శ్రీనివాసరావు, కార్యదర్శి అశోక్, హెల్త్ సూపర్‌వైజర్ సోమరాజు పర్యవేక్షించారు.



ప్రత్యేక వైద్యశిబిరంలో సేవలందిస్తున్న డాక్టర్ గోపాలనాయక్



శంకుస్థాపన చేస్తున్న గురుమూర్తి, ఉమాదేవి తదితరులు

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

తోట్లవల్లూరు : తోట్లవల్లూరులో ఉర్దూ స్కూల్ రోడ్డుకు రూ.5.20 లక్షలతో చేపట్టిన సిమెంటు రోడ్డు నిర్మాణ పనులకు శనివారం రాష్ట్ర ఉపాధిహామీ మండలి డైరెక్టర్ వీరంకి వెంకట గురుమూర్తి, సర్పంచ్ చిరుమామిళ్ళ ఉమాదేవి శంకుస్థాపన చేశారు. ఉపాధి నిధులు 70శాతం, పంచాయతీ నుంచి 30శాతం 14వ ఆర్థిక సంఘం నిధులు ఇందులో ఉన్నాయని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి డి.రాణి, గ్రామ టీడీపీ అధ్యక్షుడు చింతా శ్రీనివాసరావు(రాజా), మండల తెలుగురైతు అధ్యక్షుడు నెక్కలపూడి మురళీ, జన్మభూమి కమిటీ సభ్యుడు వల్లూరు సుదర్శనరావు, వార్డు సభ్యుడు మహ్మద్ రఫీ, బుడా తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ఎంపీడీవోగా బొజ్జగాని

పెదపారుపూడి : మండల పరిషత్ ఇన్‌చార్జి ఎంపీడీవోగా బొజ్జగాని శ్రీనివాసరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న యద్దనపూడి రామకృష్ణ శిక్షణ నిమిత్తం బాపట్ల ట్రైనింగ్ సెంటర్‌కు వెళ్లారు. శిక్షణ కాలం ఆరు నెలు ఉంటుంది. ఇన్‌చార్జి ఎంపీడీవో మాట్లాడుతూ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధివైపు నడిపిస్తానన్నారు. గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు వేగవంతమయ్యేలా చూస్తానన్నారు. ప్రజలందరూ సహకరిస్తే మండలాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.

దేవస్థాన కమిటీ చైర్మన్ రామలింగేశ్వరరెడ్డి మృతి



పామర్రు : శ్రీగంగానమ్మ దేవస్థాన కమిటీ చైర్మన్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ బొమ్మారెడ్డి రామలింగేశ్వరరెడ్డి (58) గురువారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఎమ్మెల్యే కల్పన, టీడీపీ నాయకులు పామర్తి విజయశేఖర్, ఈడే గంటేశ్వరరావు, పొనిపిరెడ్డి శ్రీహరి, ఆరేపల్లి నాంచారయ్య, పామర్తి అర్జునరావు తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు.

మహిళా వృత్తి శిక్షణ కేంద్ర భవనానికి శంకుస్థాపన

కూచిపూడి: జడ్పీ నిధులు రూ.10 లక్షలతో మొవ్వలో నిర్మించనున్న మహిళా వృత్తి శిక్షణ కేంద్ర భవనానికి శనివారం పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు శంకుస్థాపన చేశారు. ఎంపీపీ కిలారు మంగమ్మ, వైస్ ఎంపీపీ నన్నపనేని వీరేంద్ర, ఏఈ చంద్రశేఖరరావు, వివిధ గ్రామాల ఎంపీటీసీ సభ్యులు రాజులపాటి నాగశ్రీలక్ష్మి, చికులూరి నాగేశ్వరరావు, మురారి సత్యనారాయణ, రాయపాటి అరుణకుమార్, గోంతుపులి రాము పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ మంగమ్మ, వీరేంద్ర తదితరులు

హిందువు మతం కాదు..

నాగాయలంక: హిందువు అంటే మతం కాదని, సనాతన ధర్మమని సమరసతా సేవా ఫౌండేషన్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ముద్దు సాయిరామ్ అన్నారు. శనివారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో మండలస్థాయి సమావేశం జరిగింది. సాయిరామ్ మాట్లాడుతూ మతం అన్నపదానికి ఆలోచన, అభిప్రాయమని అర్థమన్నారు. క్రైస్తవమతానికి ఏసు, ముస్లింలకు అల్లా ఒక్కడే దేవుడన్నారు. హిందువులకు ముక్కోటి దేవతలు ఉండటంతో దీనిని సనాతన ధర్మంగా పరిగణిస్తున్నారన్నారు. హిందూ భావజాలాన్ని మారుమూల ప్రాంతాలకు వ్యాప్తి చేసి హిందూ ఆలయాలను భక్తికేంద్రాలుగా కాకుండా శక్తి కేంద్రాలుగా రూపొందించేందుకు ఫౌండేషన్ కృషి చేయాలని సాయిరామ్ పిలుపునిచ్చారు. సమరసతా సేవా ఫౌండేషన్ మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

విద్యార్థులకు చేయూత

పెదపారుపూడి : ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చేయూత నందించడం అభినందనీయమని భూషణగుళ్ల నీటి సంఘం అధ్యక్షుడు కొల్లి రమణకుమార్ అన్నారు. భూషణగుళ్ల ప్రాథమిక పాఠశాలలో శనివారం ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ విజయవాడ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు, పాదరక్షణలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ క్లబ్ 50 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా పాఠశాలను దత్తత తీసుకున్నామన్నారు. రాబోయే రోజుల్లో పాఠశాల అభివృద్ధికి మరింత సేవలు అందిస్తామని క్లబ్ సభ్యులు తెలిపారు. ప్రెసిడెంట్ రెష్మిసమరన్, చిట్టా విజయశ్రీ, మణిప్రభ , మహేశ్వరి, ఉమ, గోగం రామారావు, అన్న కన్‌స్ట్రన్స్ అధినేత మాటూరి రంగనాథ్ పాల్గొన్నారు.



పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేస్తున్న ఇన్నర్‌వీల్ క్లబ్ సభ్యులు

వరినాట్లు పూర్తి...
కలుపు తీసే పనిలో రైతులు

పమిడిముక్కల: మండలంలో వరినాట్లు పూర్తి అయ్యాయి. రైతులు ప్రస్తుతం కలుపు తీసే పనిలో నిమగ్నమైయ్యారు. మండలంలో 17వేల 500 ఎకరాల్లో ఖరీఫ్ వరి సాగు జరుగుతోంది. గత ఏడాది 2 వేలకు పైగా ఎకరాల్లో వరినాట్లు వేయక రైతులు ఆర్థిక నష్టాన్ని చవిచూశారు. ఈ ఏడాది కాల్వలకు సాగునీరు సకాలంలో విడుదల కావటం, వాతావరణం అనుకూలించి వర్షాలు కురవటంతో నూరు శాతం సాగుకు అవకాశం ఏర్పడింది. పట్టిసీమ జలాలు డెల్టా రైతాంగాన్ని ఆదుకున్నాయి. మండలంలో మూడు ప్రధాన కాల్వలు ప్రవహిస్తుండటంతో నీరు పొలాలకు సర్దుబాటు చేసుకొనేందుకు రైతులకు వెసులుబాటు అయ్యింది. కొందరు రైతులు బోరుల ద్వారా నీటిని పొలాలకు అందిస్తున్నారు. పైరు ఏపుగా పెరుగుతోంది. యూరియా, కాంప్లెక్స్‌లను తగిన మోతాదులో వరిపొలాల్లో చల్లుతున్నారు. సకాలంలో పంట వేయటం వలన రెండో పంట మినుమును సాగు చేసేందుకు అనుకూలంగా ఉంటుందని రైతులు భావిస్తున్నారు. ఈ సంవత్సరం మంచి దిగుబడి సాధించే అవకాశం ఉందని మండల వ్యవసాయ అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

పామర్రులో సినిమాలు

శివరామ: అర్జున్‌రెడ్డి
గగన్‌మహల్: ఆనందో బ్రహ్మం

గ్యాస్ సమాచారం

శ్రీ ప్రియ ఇండేన్, పామర్రు
ఏరోజుకారోజు, ఫోన్:254333
సెల్ నెం. 98488 24365

పామర్రు రైతుబజారు ధరలు

టమాట 36.00, వంగ 22.00, బెండ 11.00, పచ్చిమిర్చి 19.00, కాకర 12.00, బీర 16.00, కాలిఫ్లవర్ 10/12.00, క్యాబేజి 15.00, క్యారెట్ 44.00, దొండ 20.00, బంగాళాదుంప 14.00, ఉల్లిపాయలు 20.00, గోరుచిక్కుళ్ళు 19.00, దోస 12.00, సొర 10/8.00, పొట్ల 12/10.00, అరటి 8/7.00, చిక్కుళ్లు హైబ్రిడ్ 24.00, చామదుంప 27.00, మునగ 6/5, కంద 25.00, బీట్‌రూట్ 27.00, కీర దోస18.00, బీన్స్ 50.00, కాప్సికం 44.00, నిమ్మకాయలు (12)12/10.00, కొత్తి మీర 14/7, పొదీన 8/4, ముల్లంగి 6.00, చిలకడదుంప 17.00.



ప్రామర్రు ప్రసన్న కళాశాలలో కరెన్సీ పందిరిలో వినాయకుడు



తోట్లవల్లూరు రైస్‌మిల్లు రోడ్డులోని మట్టి వినాయకుడికి నగదుమాల



వెంట్రప్రగడలో పూజలు..



వెంట్రప్రగడ పాటిమీద..



గుర్రాలంకలో పూజలు..



పూజలో పాల్గొన్న వీరేంద్ర దంపతులు

విఘ్నేశ్వరునికి విశేష పూజలు

● వివిధ ఆకృతుల్లోని గణపతి ప్రతిమల ప్రతిష్ఠ ● వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

పామర్రు : గణపతి నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అనేక ప్రాంతాల్లో స్థానిక యువత పందిళ్లు వేసి వినాయకుని విగ్రహాలను ఏర్పాటు చేశారు. నాలుగురోడ్ల కూడలిలో పరిశ దిలీప్‌కుమార్ ట్రస్టు ఆధ్వర్యంలో 800మట్టి ప్రతిమలు, పూజాపుస్తకాలు అధ్యక్షుడు పరిశ నాంచారయ్య, నారికిమిల్లి విజయకుమార్, పరిశ హర్షవర్ధన్, పరిశ వంశీకృష్ణ, నారికిమిల్లి సందీప్, మడుపల్లి రామకృష్ణ పంపిణీ చేశారు. లయన్స్‌క్లబ్ మట్టి ప్రతిమలు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో 27న చండీసహిత రుద్రహోమం, అన్నసమారాధన, సెప్టెంబరు 3న ఊరేగింపు నిర్వహించనున్నామని ప్రోగ్రామ్ కమిటీ చైర్మన్ బొగ్గరపు సాయిబాబు, పీఆర్‌వో చిన్నం సుధాకర్ తెలిపారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మానేపల్లి రఘురాంబాబు, మానేపల్లి సత్యసాయి పాల్గొన్నారు. శాలివాహనపేటలోని శ్రీవిఘ్నేశ్వరస్వామి దేవస్థానంలో కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు మొవ్వ వెంకటేశ్వరరావు, కొండేటి పెద్దతాతయ్య, సెక్రటరీ బాడిశ సాంబశివరావు, సుంకర చినకోటేశ్వరరావు పాల్గొన్నారు. ప్రసన్న జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన వినాయకుడిని కరెన్సీ నోట్లతో అలంకరించగా, పూజాల్లో ప్రిన్సిపాల్ సంగెపు వెంకట్రామయ్య, విద్యార్థులు పాల్గొన్నారు. అరండల్‌పేట రామాలయం, వెలమపేట, బాపూజీపేట, కోటిరెడ్డిపేట రామాలయం వినాయకుడిని పూజించారు.

● తోట్లవల్లూరు మండలంలో

వినాయక చవితి వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. 35ప్రదేశాల్లో నిర్మించిన పందిళ్లలో భక్తులు వినాయకుని విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేశారు. తోట్లవల్లూరు రైస్‌మిల్లు బజారులో కాలుష్య రహిత వరసిద్ధి వినాయకుడు అందరిని ఆకర్షిస్తున్నాడు. నోట్లతో స్వామిని అలంకరించారు.

● పమిడిముక్కల మండలంలో

వినాయకుని ప్రతిమలను పందిళ్లలో ప్రతిష్ఠించారు. గుర్రాలంకలో బాలగణేష్ సంఘం ఆధ్వర్యంలో మట్టి వినాయకుని ఏర్పాటు చేసి పర్యావరణ పరిరక్షణకు నడుంబిగించారు. గణేష్‌యూత్ ఆధ్వర్యంలో లింగమూర్తి బజారు లోను, ఎన్టీఆర్ కాలనీ, వీరంకిలాకు దిగువ సెంటర్‌లో విద్యుత్ దీపాలంకరణతో అలంకరించారు. శ్రీరంగపురం, చోరగుడి, కృష్ణాపురం, హనుమంతపురం, కపిలేశ్వరపురం, ముళ్లపూడి, ఐనంపూడి, అగినపర్రు, వీరంకి, అమీనపురం, మంటాడ, తాడంకి, గోపువానిపాలెం, మర్రివాడ, గురజాడ, పెనుమెత్స తదితర గ్రామాల్లో పూజలు చేశారు.

● మొవ్వ మండలంలో..

కూచిపూడి: వినాయక చవితి వేడుకలను మండల ప్రజానీకం అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. చలువ పందిళ్లు వేసి, వివిధ ఆకృతుల్లో ఉన్న గణనాథుల ప్రతిష్ఠించి, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పెడసనగల్లులో వైస్ ఎంపీపీ నన్నపనేని వీరేంద్ర, స్వర్ణలత దంపతులు మట్టి వినాయకున్ని పూజించారు. చినముత్తేవి, మొవ్వ కూచిపూడి, కాజ, నిడుమోలు, బట్లపెనుమర్రు గ్రామాల్లో గణనాథులు పూజలందుకుంటున్నారు. తొమ్మిది రోజుల పూజా అనంతరం గణనాథుడిని మేళతాళాలు, ఊరేగింపుల నడుమ నిమజ్జనం చేస్తారు.

● పెదపారుపూడి మండలంలో

చవితి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వెంట్రప్రగడలో పాటిమీద గణేషుడికి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు. ఎర్ర చెరువు వద్ద చిన్నారులు తమ పాకెట్ మనీతితో గణపతిని ఏర్పాటు చేసి పూజలు చేశారు. వానపాముల, వింజరంపాడు, పెదపారుపూడి, దోసపాడు, మోపర్రు, చినపారుపూడి, అప్పికట్ల, యలమర్రు, ఈదులమద్దాలి తదితర గ్రామాల్లో పూజలు నిర్వహించారు. మూడో రోజు నిమజ్జనంచేయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. దోసపాడులో వినాయకుడికి జడ్పీటిసి సభ్యురాలు మూల్పూరి హరీష ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెదపారుపూడిలో ఎంపీపీ కాజ విజయలక్ష్మి పూజలు చేశారు.

పేదలకు వరం సీఎంఆర్ఎఫ్

కూచిపూడి: సీఎం రిలీఫ్ ఫండ్‌ను ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన భట్లపెనమర్రు గ్రామానికి చెందిన బేతపూడి నిర్మలకు రూ. 15వేలు, మండలపూడి గాయత్రికి రూ. 1.19లక్షల చెక్కులను శనివారం అందజేశారు. వైస్ ఎంపీపీ నన్నపు వీరేంద్ర, గొట్టిపాటి వెంకట్రావ్, సర్పంచ్ కొడాలి దయాకర్ పాల్గొన్నారు.

ఇద్దరికి పంపిణీ

పామర్రు : ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఇద్దరికి ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన శుక్రవారం టీడీపీ కార్యాలయంలో పంపిణీ చేశారు. పామర్రు, కురుమద్దాలికు చెందిన వారికి రూ.45 వేలు సహాయం మంజూరైంది. కార్యక్రమంలో విజయవాడ కనకదుర్గ దేవస్థాన సభ్యుడు పామర్తి విజయశేఖర్, ప్రోగ్రాం కమిటీ చైర్మన్ పరుచూరి లాల్‌కిషోర్, కురుమద్దాలి సర్పంచ్ కొనరాజు స్వప్న, కోటి పాండురంగారావు, పెదపూడి నాగేశ్వరరావు, బీసీ సెల్ అధ్యక్షుడు పొనిపిరెడ్డి శ్రీహరి, వీరంకి వెంకటేశ్వరరావు, దాలిపర్తి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబ సభ్యులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కల్పన

సమస్యల పరిష్కారానికి 'మీ ఇంటికి మీ భూమి'

పామర్రు : రెవెన్యూ సమస్యల పరిష్కారానికి మీ ఇంటికి మీ భూమి వినియోగించుకోవాలని తహసీల్దార్ ఎం.పద్మాకుమారి కోరారు. పోలవరం, ఉండ్రపూడిలో శనివారం గ్రామసభ జరిగింది. పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. అడంగళ్ళలో మార్పులపై అభ్యంతరాలు స్వీకరించారు. సూపరింటెండెంట్ నాగభూషణం, సర్వేయర్ మధుసూదనరావు, ఆర్ఐ అనంద్‌కుమార్, వీఆర్వోలు లంకా మీనా, శివశంకర్, కానుకొల్లు రామారావు తదితరులు పాల్గొన్నారు.




పట్టాదారు పాస్‌పుస్తకం అందజేస్తున్న తహసీల్దార్

What is the total number of...

QUANTITATIVE APTITUDE

Direction (1-5): Study the following bar graph and table carefully and answer the given question.

Bar graph shows the number of employees working in YES & YES Publication in different departments and table shows the ratio between male and female employees



Departments	Male	Female
Content	7	18
Typing	2	3
Account	7	8
Production	2	3
Selling	19	6
HR	4	8

1. What is the total number of males working in all the departments together?
(1) 755 (2) 925 (3) 988 (4) 784 (5) None of these
2. What is the number of females working in the HR department?
(1) 458 (2) 428 (3) 436 (4) 400 (5) None of these
3. What is ratio between the total number of males working in the Production department and Selling department?
(1) 8 : 19 (2) 18 : 7 (3) 14 : 15 (4) 17 : 8
(5) None of these
4. In which department is the lowest number of Females working?
(1) Content (2) Production (3) HR
(4) Account (5) None of these
5. What is the total number of employees from all the departments together in YES & YES Publication?
(1) 1500 (2) 1575 (3) 1525 (4) 1625
(5) None of these
6. A man borrows ₹ 3000 at rate of 10% compounded annually. At the end of each year, he pays back ₹ 1000. How much amount should be pay at the end of the 3rd year to clear all his dues?
(1) ₹1583 (2) ₹1789 (3) ₹1600 (4) ₹1683
(5) None of these
7. How many 4 letter words with or without meaning can be formed out of the letters of the word, 'LOGARITHMS', if repetition of letters is not allowed?
(1) 40 (2) 400 (3) 5040 (4) 2520
(5) None of the above
8. In a lottery, there are 10 prizes and 25 blanks. A lottery is drawn at random. What is the probability of getting a prize?
(1) $\frac{1}{10}$ (2) $\frac{2}{5}$ (3) $\frac{2}{7}$ (4) $\frac{5}{7}$ (5) None of these
9. How many five-digit numbers can be formed using the digits 2, 3, 8, 7, 5 exactly once such that the number is divisible by 125?
(1) 0 (2) 1 (3) 4 (4) 3 (5) 5
10. Bipin invested ₹ 1,50,000 in a business. After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same business while Bipin invested an additional ₹ 3,00,000. Due to its rising popularity, Jawed also invested ₹ 5,00,000 in the same. If the profit earned at the end of one year by Bipin is ₹ 37,400 and by Lucky is ₹ 42,000, then find the profit earned by Jawed.
(1) ₹ 25,200 (2) ₹ 28,800 (3) ₹ 31,200
(4) ₹ 32,200 (5) ₹ 34,280

Direction (11- 15): In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.

Give Answer if
(1) $x > y$ (2) $x \geq y$ (3) $x < y$ (4) $x \leq y$
(5) $x = y$ or Relation between x and y cannot be established.

11. I. $\sqrt{1225}x + \sqrt{4900} = 0$
II. $(81)^{1/4} y + (343)^{1/3} = 0$



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

12. I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$
II. $y^3 + 9.68 + 5.64 = 16.95$
13. I. $\frac{(2)^5 + (11)^3}{6} = x^3$
II. $4y^3 = -(589 \div 4) + 5y^3$
14. I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$
II. $13y^2 - 18y + 3 = 9y^2 - 10y$
15. I. $(x^{7/5} \div 9) = 169 \div x^{3/5}$
II. $y^{1/4} \times y^{1/4} \times 7 = 273 \div y^{1/2}$

Answers With Explanation

(1-5):

1. (3) Required total
$= \frac{100}{25} \times 7 + \frac{200}{5} \times 2 + \frac{300}{15} \times 7 + \frac{400}{5} \times 2 + \frac{500}{25} \times 19 + \frac{600}{12} \times 4$
$= 28 + 80 + 140 + 160 + 380 + 200$
$= 988$

2. (4) Required no. of female in HR department
$= 600 \times \frac{8}{12} = 400$

3. (1) Required ratio
$= 400 \times \frac{2}{5} : 500 \times \frac{19}{25}$
$= 160 : 380$
$= 8 : 19$

4. (1) No. of females working in Content department
$= \frac{100}{25} \times 18 = 72$
Production department
$= \frac{400}{5} \times 3 = 240$
HR department $= \frac{600}{12} \times 8 = 400$
Account department $= \frac{300}{15} \times 8 = 160$
∴ Required answer is Content department

5. (5) Required total
$= 100 + 200 + 300 + 400 + 500 + 600$
$= 2100$

6. (4) Let he should pay ₹ x at the third year.
ATQ,
$x = 3000\left(1 - \frac{10}{100}\right)^3 - 1000\left(1 + \frac{10}{100}\right)^2 - 1000\left(1 + \frac{10}{100}\right)^1$
$\Rightarrow x = 3993 - 1210 - 1100$
$\Rightarrow x = ₹\ 1683$

7. (3) 'LOGARITHMS' contains 10 different letters.
Required no. of words
= No. of arrangement of 10 letters, taking 4 at a time.
$= {}^{10}P_4 = \frac{10 \times 9 \times 8 \times 7 \times 6!}{6!}$
$= 5040$

8. (3) Here, n(s) = 10 + 25 = 35
and n(E) = 10
So, $P(E) = \frac{n(E)}{n(S)}$
P (getting a prize) $= \frac{10}{10+25}$
$= \frac{10}{35} = \frac{2}{7}$

9. (4) Let us find some of the smaller multiples of 125. They are 125, 250, 375, 500, 625, 750, 875, 1000 ...
A five-digit number is divisible by 125, if the last three digits are divisible by 125. So the possibilities are 375 and 875, 5 should come in unit's place, and 7 should come in ten's place. Thousand's place should contain 3 or 8. We can do it in 2! ways. Remaining first two digits, we can arrange in 2! ways. So we can have 2! × 2! = 4 such numbers.
There are: 23875, 32875, 28375, 82375.

10. (2) Bipin invested ₹1,50,000 in an educational startup.
After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same startup while Bipin invested an additional ₹ 3,00,000.
Total investment made by Bipin
$= 150000 \times 5 + 450000 \times 7 = ₹\ 39,00,000$
Total investment made by Lucky
$= 625000 \times 7 = ₹\ 43,75,000$
Let the number of months for which Jawed made the investment be ₹ a
Ratio of profits
$= 3900000 : 4375000 : 500000a$
$= 156 : 175 : 20a$
Let the total profits be ₹ b
Given, profit earned at the end of one year by Bipin is ₹ 37,440 and by Lucky is ₹ 42,000.
$\frac{156}{156+175+20a} \times b - 37440$
and $\frac{175}{156+175+20a} \times b - 42000$
Solving these two equations we get,
$a = 6$
and $b = ₹\ 1,08,240$
Profit made by Jawed
$= 108240 - 37440 - 42000$
$= ₹\ 28,800$

(11-15):

11. (5) I. $\sqrt{1225}x + \sqrt{4900} = 0$
$\Rightarrow 35x = -70$
$\Rightarrow x = -2$
II. $(81)^{\frac{1}{4}} y + (343)^{\frac{1}{3}} = 0$
$\Rightarrow 3y = -7$
$\Rightarrow y = \frac{-7}{3}$
Clearly, $x > y$

12. (3) I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$
$\Rightarrow \frac{18 + 6x - 12}{x^2} = \frac{8}{x^2}$
$\Rightarrow 6x + 6 = 8$
$\Rightarrow 6x = 2 \quad \Rightarrow x = \frac{2}{6} = \frac{1}{3}$
II. $y^3 + 9.68 + 5.64 = 16.95$
$\Rightarrow y^3 = 16.95 - 15.32$
$\Rightarrow y^3 = 1.63 \quad \Rightarrow y = \sqrt[3]{1.63}$
Clearly, $x < y$

13. (1) I. $\frac{(2)^5 + (11)^3}{6} = x^3$
$\Rightarrow \frac{32 + 1331}{6} = x^3 \quad \Rightarrow \frac{1363}{6} = x^3$
$\Rightarrow x^3 = 227.16$
II. $4y^3 = -(589 \div 4) + 5y^3$
$\Rightarrow y^3 = \frac{589}{4} \quad \Rightarrow y^3 = 147.25$
Clearly, $x > y$

14. (2) I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$
$\Rightarrow 2x^2 - 11x + 12 = 0$
$\Rightarrow 2x^2 - 8x - 3x + 12 = 0$
$\Rightarrow 2x(x - 4) - 3(x - 4) = 0$
$\Rightarrow (2x - 3)(x - 4) = 0$
$\Rightarrow x = \frac{3}{2}, 4$
II. $13y^2 - 18y + 3 = 9y^2 - 10y$
$\Rightarrow 4y^2 - 8y + 3 = 0$
$\Rightarrow 4y^2 - 2y - 6y + 3 = 0$
$\Rightarrow 2y(2y - 1) - 3(2y - 1) = 0$
$\Rightarrow (2y - 3)(2y - 1) = 0$
$\Rightarrow y = \frac{3}{2}, 1$
Clearly, $x \geq y$

15. (5) I. $\left(x^{\frac{7}{5}} \div 9\right) = 169 \div x^{\frac{3}{5}}$
$\Rightarrow \frac{x^{\frac{7}{5}}}{9} = \frac{169}{x^{\frac{3}{5}}}$
$\Rightarrow x^{\frac{7}{5}+\frac{3}{5}} = 169 \times 9$
$\Rightarrow x^{\frac{10}{5}} = 169 \times 9$
$\Rightarrow x^2 = 169 \times 9 \quad \Rightarrow x = 39 - 39$
II. $y^{\frac{1}{4}} \times y^{\frac{1}{4}} \times 7 = 273 \div y^{\frac{1}{2}}$
$\Rightarrow y^{\frac{1}{2}+\frac{1}{2}} = \frac{273}{7} \quad \Rightarrow y = 39$
Clearly, $x \geq y$

ఉద్యోగాలు

గెయిల్ ఇండియా

గెయిల్ ఇండియా లిమిటెడ్- **ఎస్ 3, ఎస్ 5 గ్రేడ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 151
ఎస్ 5 గ్రేడ్ పోస్టులు
ఫోర్‌మన్
విభాగం: ఎలక్ట్రికల్ **ఖాళీలు:** 40
అర్హత: 60 శాతం మార్కులతో డిప్లొమా(ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి
విభాగం: ఇన్‌స్ట్రుమెంటేషన్ **ఖాళీలు:** 35
అర్హత: ఫస్టుక్లాస్ మార్కులతో డిప్లొమా (ఇన్‌స్ట్రుమెం టేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఎలక్ట్రికల్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఎలక్ట్రానిక్స్ / ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్) పూర్తిచేసి ఉండాలి
జూనియర్ కెమిస్ట్ **ఖాళీలు:** 12
అర్హత: 55 శాతం మార్కులతో ఎమ్మెస్సీ(కెమిస్ట్రీ) ఉత్తీర్ణులై ఉండాలి
జూనియర్ సూపరింటెండెంట్
విభాగం: అఫీషియల్ లాంగ్వేజ్ **ఖాళీలు:** 5
అర్హత: 55 శాతం మార్కులతో డిగ్రీ (హిందీ లిటరేచర్)/ డిగ్రీ + డిప్లొమా(ట్రాన్స్‌లేషన్ ఇన్ హిందీ టు ఇంగ్లీష్ వైస్ వర్సా) పూర్తిచేసి ఉండాలి ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.
ఎస్ 3 గ్రేడ్ పోస్టులు
అసిస్టెంట్
విభాగం: స్టోర్స్ & పర్చేజ్ **ఖాళీలు:** 15
అర్హత: 55 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత+ కంప్యూటర్ అప్లికేషన్ స్కిల్స్
అకౌంట్స్ అసిస్టెంట్ **ఖాళీలు:** 24
అర్హత: 55 శాతం మార్కులతో బికాం డిగ్రీ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
మార్కెటింగ్ అసిస్టెంట్ **ఖాళీలు:** 20
అర్హత: 55 శాతం మార్కులతో బిబిఎ/ బిబిఎస్/ బిబిఎం/ బిఎంఎస్ ఉత్తీర్ణత + కంప్యూటర్ అప్లికేషన్స్‌లో బేసిక్ నాలెడ్జ్ & ఎమ్మెస్ ఆఫీస్ పరిజ్ఞానం ఉండాలి
వయసు: దరఖాస్తు నాటికి 18 ఏళ్లు నిండి ఎస్ 5 గ్రేడ్ పోస్టులకు 30 ఏళ్లు, ఎస్ 3 గ్రేడ్ పోస్టులకు 28 ఏళ్లు మించరాదు
ప్రొబెషన్: ఏడాది
ఎంపిక: రాత పరీక్ష, ట్రేడ్ టెస్ట్, స్కిల్ టెస్ట్, కంప్యూటర్ ప్రొఫిషియెన్సీ టెస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.50
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.gailonline.com

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- 24 వారాల **పీజీ డిప్లొమా (ఇండస్ట్రియల్ ఆటోమేషన్ సిస్టం డిజైన్)** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 25 నుంచి
అర్హత: బిఇ/ బిటెక్ ఉత్తీర్ణత
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

మేనేజ్

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్(మేనేజ్)- పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ (అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్) కోర్స్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: రెండేళ్లు
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నిర్వహించే క్యాట్ 2017లో అర్హత పొంది ఉండాలి.
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: 2018 జనవరి 1
వెబ్‌సైట్: www.manage.gov.in

స్వాగతం



ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు శనివారం విజయవాడలో నిర్వహించిన పౌర సన్మాన కార్యక్రమానికి గుడ్లవల్లేరు మండలం నుంచి పంచాయతీరాజ్, రెవెన్యూ శాఖల ఉద్యోగులు ప్రత్యేక బస్సులలో తరలివెళ్ళారు. ఆయనకు విజయవాడలో మండల ఉద్యోగులు స్వాగతం పలికారు. ఎంపీడీవో ఎ.వి. రమణ, ఎంఈవో భవిరి శంకర్‌నాథ్‌బాబు, కార్యదర్శులు కిషోర్, సత్యనారాయణ, శ్రావణకుమార్, తహశీల్దార్ స్వర్ణమేరి పాల్గొన్నారు. **గుడ్లవల్లేరు**

లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు, కమిటీ సభ్యులు

నందివాడ: మండలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపు కార్పోరేషన్‌లకు సంబంధించిన వివిధ రుణాలకు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీడీవో సువర్ణరాజు, కమిటీ సభ్యులు యార్లగడ్డ రవి, పిల్లా సాల్మన్, మరియమ్మ, బ్యాంక్ అధికారుల సమక్షంలో రుణాలకు దరఖాస్తు చేసుకున్న 250 మంది అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూలకు లబ్దిదారులు భారీగా తరలి వచ్చారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



దూడలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తున్న పశువైద్యులు

నందివాడ: పశువులను వ్యాధుల బారి నుంచి కాపాడుకోవడానికి గాలికుంటు టీకాలు కచ్చితంగా వేయాలని పోలుకొండ పశువైద్యశాల వైద్యుడు ఆదినారాయణ అన్నారు. యలమర్రు పశువైద్యాధికారి, ఏడీఏ దివాకర్ ఆదేశాల మేరకు మండలంలో అన్ని గ్రామాల్లో గాలికుంటు టీకాలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. రుద్రపాక, పోలుకొండ, తమిరిశ గ్రామాల్లో గాలికుంటు టీకాలను వైద్యులు వేశారు. వచ్చే నెల 8వ తేదీ వరకు ఈ టీకాలను వేయనున్నట్టు అధికారులు తెలిపారు.

గుడివాడకు అగ్రిగోల్డ్ బాధితుల బస్సుయాత్ర



అగ్రిగోల్డ్ చైతన్య యాత్ర వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

గుడివాడ టౌన్: అగ్రిగోల్డ్ బాధితులు ఆత్మహత్యలను నివారించాలని, మరణించిన వారికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే చైతన్యయాత్ర ఈ నెల 28వ తేదీన ఎన్‌టిఆర్ స్టేడియం వద్దకు చేరుకుంటుందని సీపీఐ ఏరియా కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబు తెలిపారు. స్థానిక ఎన్జీవో హోంలో గుడివాడ అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీకాకుళం నుంచి ఇచ్ఛాపురం వరకు జరిగే బస్సు యాత్రకు వాల్‌పోస్టర్‌ను శనివారం అవిష్కరించారు. ఈ యాత్రలో అగ్రిగోల్డ్ బాధితులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వై. రామారావు, కె. రాంబాబు, హరి, శ్యాం, రవికుమార్, విజయకుమార్ పాల్గొన్నారు.

జయ...జయ...వినాయక



మున్సిపల్ కార్యాలయంలో గణపతికి పూజలు నిర్వహిస్తున్న చైర్మన్ యలవర్తి, కమిషనర్ ప్రమోద్‌కుమార్



టెలీఫోన్‌నగర్‌లో పూజలు చేస్తున్న భక్తులు



గంగానమ్మ వీధిలో పూజలు నిర్వహిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ అడపా బాబ్జి

గుడివాడ టౌన్: పట్టణంలో వాడవాడలా గణపతి నవరాత్రి మహోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మెయిన్‌రోడ్డులో వేంచేసి ఉన్న విఘ్నేశ్వరస్వామి దేవస్థానంలో ఆలయ పాలకవర్గం ఆధ్వర్యంలో వినాయక చవితి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. దేవస్థానం చైర్మన్ పరిసే వెంకటేశ్వరరావు, మేనేజర్ ఎస్.కె. కిషోర్‌లు పూజలు నిర్వహించి మహోత్సోవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మ కర్తలు పాల్గొన్నారు. మార్కెట్‌లోని విఘ్నేశ్వరస్వామి దేవస్థానంలో మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు దంపతులు స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. వైసీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలువ పందిరిలో కొడాలి నాగేశ్వరరావు (చిన్ని), మున్సిపల్ వైస్ చైర్మన్ అడపా వెంకటరమణ(బాబ్జి)లు పూజలు నిర్వహించారు. బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నవరాత్రి ఉత్సవాల్లో మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, కమిషనర్ ప్రమోద్ కుమార్‌లు పూజలు నిర్వహిచారు.

నందివాడలో...

మండలంలోని గ్రామాల్లో వినాయక చవితి పర్వదినాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. గ్రామాల్లో వీది వీధినా, వాడ వాడలా వినాయకుని పందిళ్ళు వేశారు. పోలుకొండ చినవంతెన, ప్రధాన సెంటర్‌లలో వినాయకుడికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. తమిరిశ శివారు అంబేద్కర్ నగర్‌లో యువత ఆధ్వర్యంలో గణేష్‌నికి పూజలు నిర్వహించారు. వెంకటరాఘవాపురంలో మహిళలు గణనాథుడికి పూజలు చేసి ప్రసాదం సమర్పించారు. టెలీఫోన్ నగర్‌లో ఏర్పాటు చేసిన వినాయకునికి విశేష పూజలు నిర్వహించారు. లడ్లు, ఉండ్రాళ్ళు సమర్పించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పండుగను జరుపుకున్నారు.

గుడ్లవల్లేరులో...

వినాయక నవరాత్రుల ఉత్సవాలు మండలంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. మండలంలోని భారీ విగ్రహం స్థానిక ఎస్ఇఆర్‌ఎం విద్యా సంస్థల ప్రాంగణంలో ఏఎంసీ మాజీ చైర్మన్ వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ ఏడాది దాదాపు పన్నెండున్నర అడుగుల సిద్ధి, బుద్ధి సమేత విఘ్నేశ్వరస్వామి విగ్రహం ఏర్పాటు చేశారు. ఈ విగ్రహం అందరిని ఆకట్టుకుంటోంది. భారీ షెడ్డు ఏర్పాటు చేసి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. శనివారం సర్పంచ్ వల్లభనేని వెంకట సుబ్బారావు చౌదరి, ఈశ్వరి దంపతులు, పుల్లేటి పాపారావు-కృష్ణజ్యోతి దంపతులు, నాగళ్ళ వంశి దంపతులు, గుడివాడ సుధాకర్ దంపతులు ఉభయదాతలుగా పూజలు నిర్వహించారు. పూజాధి కార్యక్రమాలను ప్రముఖ పురోహితులు కార్తీక్‌శర్మ బృందం నిర్వహించారు. అలానే స్థానిక సిద్ధేశ్వరస్వామి ఆలయంలో సంత బజారు విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో, ఎన్‌టిఆర్ బృందావన్ కాలనీ యూత్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహాలు వేర్పాటు చేసి పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో ఏఎంసీ మాజీ చైర్మన్ వల్లభనేని వెంకట్రావు, కొసరాజు వెంకటాద్రి చౌదరి, ఈడ్పుగంటి ఉమామహేశ్వరరావు, వల్లభనేని వరప్రసాద్, వల్లభనేని బాపయ్య, నాదెళ్ళ సాంబశివరావు, వల్లభనేని కృష్ణప్రసాద్, చాపరాల రామారావు, జాస్తి సుబ్రహ్మణ్యేశ్వరరావు, పోలవరపు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

గుడివాడ రూరల్‌లో...

గుడివాడ రూరల్ మండలంలో శుక్రవారం గణేష్ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో భక్తులు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే మండలంలోని ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ గ్రామాన చలువ పందిళ్ళు నిర్మించి గణనాథులను ప్రత్యేకంగా ప్రతిష్టించి ఉత్సవాలు నిర్వహించారు.



వైసీపీ పందిరిలో పూజలు నిర్వహిస్తున్న కొడాలి చిన్ని తదితరులు

ఆర్టీసీలో కార్గో పార్సిల్ సర్వీస్ ప్రారంభం

గుడివాడ టౌన్: ఆర్టీసీలో పార్సిల్ సర్వీస్‌ను 1985 నుంచి నిర్వహిస్తున్న ఎఎన్‌ఎల్ పార్సిల్ సర్వీస్ శనివారం రాత్రితో ముగుస్తుందని, కార్గో పార్సిల్ సర్వీస్‌ను కొత్తగా ప్రవేశపెట్టినట్టు ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కమర్షియల్ అండ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆర్.. శశిధర్ చెప్పారు. గుడివాడ ఆర్టీసి డిపోలోని పార్సిల్ బుకింగ్ కౌంటర్ వద్ద నూతనంగా ప్రవేశపెట్టిన కార్గో పార్సిల్ సర్వీస్‌ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ఏడాది ఎపిఎస్ ఆర్టీసి కార్గో సర్వీస్‌ను ప్రవేశపెట్టగా రూ. 25 కోట్లు లాభం గడించిందని చెప్పారు. ఈ ఏడాది ప్రభుత్వానికి సంబంధించిన స్కూల్ టెక్ట్‌బుక్స్, పూలు, ఇతర పుస్తకాలు, విత్తనాలు తదితర రవాణాకు సంబంధించిన పార్సిల్స్‌ను తీసుకెళుతుందన్నారు. కార్గో సర్వీస్‌లో పార్సిల్ వస్తువులకు ఇన్సూరెన్స్ ఉంటుందన్నారు. బుకింగ్ చేయగానే మెసేజ్ వెళుతుందన్నారు. డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ ప్రాజెక్ట్ ఆఫీసర్ పి. నాగేంద్రరావు, డిపో మేనేజన్ బాలాజి దయాళ్ తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

టమోట	38					కంద	24
వంకాయ	24					బీట్‌రూట్	22
బీర	14					కీరదోస	20
బెండ	18	క్యారెట్	46	దోస	10	బీన్స్	58
దొండ	22	బంగాళాదుంప	13	చిక్కుళ్ళు	28	కాప్సికం	49
కాకర	10	ఉల్లిపాయలు	21	చేమదుంప	25		
మిర్చి	20	గోరుచిక్కుడు	20	క్యాబేజి	20		

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365

సినిమాలు

కమల	: అర్జున్‌రెడ్డి
నటరాజ్ ఏసీ	: వివేకం
సాయికృప	: నేనేరాజు నేనేమంత్రి

జగ్గయ్యపేట బులియన్ మార్కెట్

బంగారం	: రూ. 29,920 (24 క్యారెట్లు-10గ్రా)
	: రూ. 27,510 (22 క్యారెట్లు-10గ్రా)
వెండి	: రూ.40,000 (కేజీ)

ఘనంగా గణేష్ నవరాత్రోత్సవాలు



విశేషాలంకరణలో శ్రీస్వయంభూ విఘ్నేశ్వరస్వామి



మహిళా కళాకారుల నాదస్వర కచేరి



వాసవీ మార్కెట్‌లో ఏర్పాటుచేసిన గణపతి విగ్రహం



అమ్మాణి కాలేజ రోడ్డులో సాయి గణపతి



చిల్లకల్లులో...

జగ్గయ్యపేట: పట్టణంలో బంగారపు కొట్ల సెంటర్‌లో ఉన్న స్వయంభూ విఘ్నేశ్వరస్వామి దేవస్థానంలో వినాయక నవరాత్రోత్సవాలు ప్రారంభమయ్యాయి. షరాబువర్తక సంఘ ఆధ్వర్యంలో చవితి ఉత్సవాలు జరుగు తున్నాయి. స్వామివారికి ప్రత్యేక పూజలు, అలంకరణలు నిర్వహించారు. లక్ష్మీగణపతి హోమం, సూర్య నమస్కారాలు, మహిళ కళాకారులతో నాద స్వర సమ్మేళనం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. షరాబు వర్తక సంఘం ప్రతినిధులు మాజీచైర్మన్ శ్రీరాం సుబ్బారావు, శ్రీరాం రామకృష్ణ, కొంకిమళ్ల మల్లికార్జునరావు తదితరులు భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశారు.

పట్టణంలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో వినాయకుల విగ్రహాలు భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. చేపల మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన లక్ష్మీ గణపతి విగ్రహం విశేషంగా ఆకర్షిస్తోంది. అమ్మాణి కాలేజి వీధిలో యూత్ ఏర్పాటు చేసిన సాయి సహిత గణపతి విగ్రహం ఆకర్షిస్తోంది. దుర్గాపురంలో ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన మండపం వద్ద లక్ష్మీగణపతి హోమం నిర్వహించారు.

● **జగ్గయ్యపేటరూరల్:** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో వినాయక పందిళ్లను ఏర్పాటు చేశారు. ఆయా గ్రామాల్లో ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. తొమ్మిది రోజులపాటు నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయా మండపాల వద్ద ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చిల్లకుల్ల ఎస్సై షణ్ముఖసాయి ఆధ్వర్యంలో పోలీసులు నిర్వాహకులను కలిసి నిమజ్జనంలో తీసుకోవాల్సిన చర్యలు, ప్రతి మండపం వద్ద రాత్రి వేళ్లలో పహరా ఉండాలని సూచించారు.

● **పెనుగంచిప్రోలు :** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను మండలంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రమైన పెనుగంచిప్రోలులో పలు సెంటర్‌లలో వినాయక చవితి పందిళ్లను ఏర్పాటు చేసి గ్రామంలో విగ్రహాలను ఊరేగించి ఆయా పందిళ్లలో శుక్రవారం పీటంపై ఉంచి పూజలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.

● **వత్సవాయి:** మండలంలోని పలుగ్రామాల్లో వినాయకచవితి పండుగను ఘనంగా నిర్వహించారు. వాడవాడల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పందిళ్లు వేశారు. రాత్రి వేళ్లలో పూజల అనంతరం భజనలు, లయబద్ధమైన శాస్త్రీయ నృత్యాలు ఏర్పాటు చేశారు. లింగాల శివాలయంలో శుక్రవారం రాత్రి విద్యార్థులతో ఏర్పాటు చేసిన నాట్యం, భక్తులకు ఆకట్టుకుంది. 9 రోజులపాటు నిర్వహించనున్న వినాయక ఉత్సవాలకు ఎలాంటి అటంకం లేకుండా వర్షం వచ్చినా భక్తులకు ఇబ్బంది కలగకుండా కమిటి సభ్యులు పందిళ్లు వేశారు. పూజల అనంతరం పలహారం, లడ్డులు పంపిణీ చేశారు.



గండ్రాయిలో...



రావిరాలలో ...



పెనుగంచిప్రోలు బ్రాహ్మణ వీధిలో పూజలు నిర్వహిస్తున్న యువకులు



లింగాల శివాలయం వద్ద భరతనాట్యం చేస్తున్న చిన్నారులు



మక్కపేటలో పూజలందుకుంటున్న గణపతి

గరికపాడులో 'సంకల్పంతో సిద్ధి' కార్యక్రమం

జగ్గయ్యపేటరూరల్: గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రంలో సోమవారం సంకల్పంతో సిద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ రాజశ్రీ తెలిపారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ నవ భారత్ నిర్మాణంలో భాగంగా 2022 సంవత్సరం నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసే విధివిధానాలపై సంకల్పంతో సిద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, వ్యవసాయ విద్యాలయ అధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొంటారని, రైతులందరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు.



మాట్లాడుతున్న ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ రాజశ్రీ

అంతర్గత డ్రైనేజీకి నిధులు మంజూరు

పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలులో అంతర్గత డ్రైనేజీ ఏర్పాటు చేసేందుకు రూ. 3.75 కోట్ల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తెలిపారు. ఈ నిధులతో పెనుగంచిప్రోలులో 15 కిలోమీటర్ల మేర అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయనున్నట్లు శ్రీరాం రాజగోపాల్ తెలిపారు. నియోజక వర్గంలో పెనుగంచిప్రోలుకు మాత్రమే ఈ నిధులు మంజూరైనట్లు ఆయన తెలిపారు.

నిధులను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్. జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారని ఎమ్మెల్యే తెలిపారు. పెనుగంచిప్రోలు గ్రామానికి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి పెద్దమొత్తంలో నిధులు మంజూరు కావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, ఎమ్మెల్సీ తొండపు దశరధ జనార్దన్‌లకు సర్పంచ్ చింతల శ్రీలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు గింజుపల్లి శ్రీదేవి, టీడీపీ మండల అధ్యక్షుడు చింతల వెంకట సీతారామయ్యలు కృతజ్ఞతలు తెలిపారు.

అన్నదాన సత్రం ప్రారంభం

జగ్గయ్యపేట: చిల్లకల్లు రోడ్డులో సంతాన వేణుగోపాల స్వామి దేవస్థానంలో ప్రైవేట్ అభివృద్ధి కమిటీ ప్రతి శుక్రవారం చేయతలపెట్టిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీమంత్రి నెట్టెం రఘురామ్ ప్రారంభించారు. పట్టణ ప్రముఖ బంగారపు వ్యాపారి కొత్తమాసు మల్లికార్జునరావు, పచ్చిపాల నాగేశ్వరరావు, కౌన్సిలర్ కొర్రకూటి సైదులు తదితరులు పాల్గొన్నారు.



అన్నదాన సత్రాన్ని ప్రారంభిస్తున్న మాజీ మంత్రి నెట్టెం

సామాజిక సేవా కార్యక్రమాల్లో పోలీసులు

జగ్గయ్యపేటరూరల్: నిత్యం కేసుల్లో దృష్టిసారించే పోలీసులు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం మంచి పరిణామమని గ్రామస్థులు అంటున్నారు. చిల్లకల్లులోని కూడలి సెంటర్‌లో స్టేషన్ ముందు ఫ్లైవోవర్ కింద పరిసర ప్రాంతాల్లో రహదారిపై గోతులు పడ్డాయి. ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఆ గోతులలో నిలిచిన నీరు పాదచారులు, ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారు తరచూ ప్రమాదాలకు గురవుతుండటంతో ఆర్అండ్‌బి అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేసిన స్పందించకపోవడంతో చిల్లకుల్లు ఎస్సై షణ్ముఖసాయి ఆధ్వర్యంలో ఆ గుంటలను శనివారం పూడ్చి వేశారు. శాంతి భద్రతలే కాదు సామాజిక సేవా కార్యక్రమాల్లో పోలీసులు స్పందించడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



రోడ్డుపై ఏర్పడిన గోతులను పూడ్చివేయిస్తున్న చిల్లకల్లు ఎస్సై షణ్ముఖసాయి

క్రీమీలేయర్ ఎత్తి వేయాలి: బీసీ నేతలు

జగ్గయ్యపేట: బీసీ గణన లేకుండా ఓబీసీ వర్గీకరణ ఎలా చేస్తారని స్థానిక బీసీ సంక్షేమసంఘం నేతలు కేంద్రాన్ని ప్రశ్నించారు. శనివారం కేంద్ర ప్రకటనపై వారు స్పందిస్తు రిజర్వేషన్ వర్తిస్తున్న ఎస్సీ, ఎస్టీలకు లేని క్రీమీలేయర్ బీసీలకు వర్తింపచేయటం దారుణమని అన్నారు. క్రీమీలేయర్ ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. కేవలం ఉప ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కేంద్రం క్రీమీలేయర్‌ను రూ.6 లక్షల నుంచి రూ.8 లక్షలకు పెంచిందని ఆరోపించారు. కార్యక్రమంలో రాఘవాచారి, రాంబాబుగౌడ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రేమానురాగాలకు ప్రతీక 'థెరెసా'


జగ్గయ్యపేట మునిసిపల్ కారాల్యయంలో నివాళులర్పిస్తున్న ఇన్‌చార్జి చైర్మన్ అక్బర్


వత్సవాయి జడ్పీహెచ్ పాఠశాలలో నివాళులర్పిస్తున్న హెచ్‌ఎం సూరిబాబు తదితరులు


థెరెసా సేవలను వివరిస్తున్న హెచ్‌ఎం అప్పన్నబాబు

వత్సవాయి: ప్రేమ, అనురాగం రంగరించి పేదలకు సేవలందించిన మదర్‌థెరెసా ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని, వత్సవాయి జడ్పీహెచ్ పాఠశాల హెచ్‌ఎం అజ్మీరు సూరిబాబు అన్నారు. థెరెసా జయంతి సందర్భంగా హైస్కూల్‌లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి ప్రేమ అనురాగం ప్రతి ఒక్కరూ పుణికి పుచ్చుకోవాలని ఉద్బోధించారు. థెరెసా చూపిన మార్గంలో నడవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, ఎస్‌కె దస్తగిరి, బ్రహ్మారెడ్డి, పలువురు ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● **జగ్గయ్యపేట:** మధర్ థెరెసా జయంతి సందర్భంగా పట్టణంలో సెయింట్ ఆన్స్ ఆమెరికన్ ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న మధర్ థెరెసా విగ్రహానికి ఎస్సై కె.వెంకటేశ్వరరావు, పొట్టి శ్రీరాములు సేవాసమితి వ్యవస్థాపకులు చారుగుండ్ల కొండాలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కొత్తా పురుషోత్తం, సీఎస్సార్ ప్రసాద్, కొత్తా సురేష్, సన్నె రామారావు, రమేష్, వరగాని రాజశేకర్, నోముల శివకుమార్, స్వామి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మునిసిపల్ కార్యాలయంలో...

మునిసిపల్ కార్యాలయంలో థెరెసా చిత్రపటానికి ఇన్‌చార్జ్ చైర్మన్ అక్బర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ వైసీపీ అధ్యక్షుడు చౌడవరపు జగదీష్, ప్రధాన కార్యదర్శి తుమ్మల ప్రభాకర్, మదార్‌సాహెబ్, ఇన్‌చార్జ్ కమిషనర్ ఎస్ఎస్‌వీ అప్పారావు, డీఈఈ శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

● **జగ్గయ్యపేటరూరల్:** మదర్ థెరెసా జయంతి కార్యక్రమాన్ని చిల్లకల్లు జిల్లా పరిషత్ పాఠశాల, ధర్మవరప్పాడు ఎంపీయూపీ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. మదర్ థెరెసా సేవలను విద్యార్థులకు వివరించారు. ఆమె సేవాభావాన్ని ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అప్పన్నబాబు, నేలవెల్లి రమేష్, ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సుబాబుల్ రైతు సమస్యలు పరిష్కరించాలి

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు

పెనుగంచిప్రోలు : సుబాబుల్ రైతుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే పరిష్కరించకపోతే తాము జాతీయ రహదారిని దిగ్బంధం చేస్తామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి. మధు హెచ్చరించారు. మండలంలోని నవాబుపేట గ్రామంలో సుబాబుల్ రైతుల సమస్యలపై సంబంధిత రైతులతో శనివారం సీపీఎం ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మధు మాట్లాడుతూ సుబాబుల్ రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. సుబాబుల్ రైతుల సమస్యలపై రాష్ట్ర మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, దేవినేని ఉమామహేశ్వరరావులను ఈ నెల 28న కలవనున్నట్లు వారు తెలిపారు. సుబాబుల్ రైతుల సమస్యల పరిష్కారం కోసం 28న మంత్రులు ప్రభుత్వం తరుపున సరిగ్గా స్పందించకపోతే జాతీయ రహదారిని దిగ్బంధం చేస్తామని స్పష్టం చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి అక్కినేని వనజ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగ అభివృద్ధికి ఏమాత్రం సహకరించడంలేదన్నారు. సుబాబుల్ కొనుగోళ్లను వేగవంతం చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గింజుపల్లి శ్రీవాణి, గ్రామ ప్రముఖుడు గింజుపల్లి శ్రీనివాస్, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై కేశవరావు, జిల్లా అధ్యక్షుడు పీవీ


మధుకు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

ఆంజనేయులు, సీపీఐ నాయకులు చుండూరు సుబ్బారావు, సీపీఎం జగ్గయ్యపేట డివిజన్ కార్యదర్శి సుమోజు నాగమణి, మండల నాయకులు డోర్నాల నాగయ్య, దారా నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ గంటా నాంచారయ్య, రైతులు పాల్గొన్నారు.

రైతుబజార్ ధరలు

టమాటో (కిలో)రూ. 35, వంగ 25, వంగ (గుండ్రం)22, బెండ 12, పచ్చిమిర్చి 20, బజ్జిమిర్చి 24, కాకర 13, బీర 16, క్యాబేజి 16, క్యారెట్ 43, దొండ 20, బంగాళాదుంప 15, ఉల్లిపాయలు 24, గోరుచిక్కుళ్లు, 19, దోస 10, సొర 10/8, పొట్ల 20, అరటి (పెద్దది/చిన్నది)7/6, చిక్కుళ్లు 25, చామదుంప 25, మునగ 5/4, ఆకుకూరలు2.50, కంద 24, బీట్‌రూట్ 26, కీర దోస 20, ఫ్రెంచ్ బీన్స్ 50, కాప్సికం 42, బఠాణి కాయలు--, ఆకాకర 130, కూర గుమ్మడి 16, బూడిద గుమ్మడి 16, చిలకడదుంప --, విడి గోంగూర --, నిమ్మకాయలు, (పెద్దవి/చిన్నవి) 16/14, బొప్పాయి 22, కొత్తిమీర కట్ట (పెద్దది/చిన్నది) 14/7 పొదీన (పెద్దది/చిన్నది) 7/3, స్వీట్‌కార్న్ --, ముల్లంగిదుంప 8, పచ్చిమామిడి (పెద్దది/చిన్నది) 10/8 కోడిగుడ్డు -1 రూ.3.85

అన్నదానం

పెనుగంచిప్రోలు: కొణకంచి గ్రామంలోని దక్షిణ బజార్ వినాయక పందిరి వద్ద శనివారం భారీ యెత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గత 24 సంవత్సరాలుగా ఈ పందిరివద్ద గణేష్ నవరాత్రులను వైభవంగా నిర్వహిస్తున్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం భక్తులకు అన్నదానం నిర్వహించారు.

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
● జయసంతోషి (ఇండేన్)	23.8.17వరకు	222359, 223492	9848824365
● అన్నపూర్ణ(హెచ్‌పీ)	24.8.17 వరకు	225500, 225400	9666023456
● శ్రీరామసత్య(ఇండేన్)	25.8.17 వరకు	225666	9848824365

విగ్రహాల తరలింపునకు 'ఫంటు' సిద్ధం


విగ్రహాలను తరలించేందుకు తాత్కాలికంగా ఏర్పాటు చేసిన ఫంటు

జగ్గయ్యపేటరూరల్ : వినాయక విగ్రహాల నిమజ్జనాన్ని పురస్కరించుకుని వేదాద్రి లక్ష్మీనరసింహాస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఫంటును తయారు చేశారు. నదిలో నీటి మట్టం తక్కువగా ఉండటంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విగ్రహాలను ఈ ఫంటుపైకి ఎక్కించి నది పైభాగంలో విగ్రహాల నిమజ్జనం చేస్తామని ఆలయ ఈవో దాసరి శ్రీరామవరప్రసాద రావు తెలిపారు. గజఈతగాళ్లు ప్రత్యేక పడవలు కూడా ఏర్పాటు చేసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

అగ్రిగోల్డ్ బాధితుల చైతన్య యాత్ర నేడు


సమావేశంలో మాట్లాడుతున్న జరబన నాగేశ్వరరావు

జగ్గయ్యపేట: నందిగామలో ఆదివారం జరిగే అగ్రిగోల్డ్ బాధితుల చైతన్య యాత్రకు జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఉన్న బాధితులంతా హాజరు కావాలని సీపీఐ జిల్లా నేత జరబన నాగేశ్వరరావు కోరారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో శనివారం మాట్లాడుతూ బాధితుల తరపున సీపీఐ నేత ముప్పాళ్ల నాగేశ్వరరావు చేపట్టిన యాత్రకు హాజరై ప్రభుత్వానికి ఓ హెచ్చరిక చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎన్.చలపతిరావు, కరీం, నాగులు, ఆసదుల్లా, మీరా, సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వభారతి విజయకేతనం

జగ్గయ్యపేట: కృష్ణా విశ్వవిద్యాలయం డిగ్రీ రెండో సెమిస్టర్ ఫలితాల్లో జేఆర్సీ ఆధ్వర్యంలోని విశ్వభారతి డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని కళాశాల చైర్మన్ రంగాపురం నరసింహారావు చెప్పారు. గణితంలో 14 మంది, ఫిజిక్స్‌లో 10 మంది, కెమిస్ట్రీలో 10 మంది నూటికి నూరుశాతం మార్కులు సాధించారని చెప్పారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను రంగాపురం, సీఏ బదరీనారాయణ, జె.అబ్బులు, కేఎన్ రమేష్, జే.తిరుపతిరావు తదితరులు అభినందించారు.

ప్రతిభ చూపిన వాగ్దేవి కళాశాల విద్యార్థులు

జగ్గయ్యపేట: కృష్ణా విశ్వవిద్యాలయం డిగ్రీ రెండో సెమిస్టర్ ఫలితాల్లో వాగ్దేవి కళాశాల విద్యార్థులు నలుగురు గణితంలో, ఒకరు స్టాటిటిక్స్‌లో నూరుశాతం మార్కులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ బి.సురేష్ చెప్పారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ సరిత అభినందించారు.

What is the total number of...

QUANTITATIVE APTITUDE




B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

Direction (1-5): Study the following bar graph and table carefully and answer the given question.

Bar graph shows the number of employees working in YES & YES Publication in different departments and table shows the ratio between male and female employees



Departments	Male	Female
Content	7	18
Typing	2	3
Account	7	8
Production	2	3
Selling	19	6
HR	4	8

1. What is the total number of males working in all the departments together?
(1) 755 (2) 925 (3) 988 (4) 784 (5) None of these

2. What is the number of females working in the HR department?
(1) 458 (2) 428 (3) 436 (4) 400 (5) None of these

3. What is ratio between the total number of males working in the Production department and Selling department?
(1) 8 : 19 (2) 18 : 7 (3) 14 : 15 (4) 17 : 8
(5) None of these

4. In which department is the lowest number of Females working?
(1) Content (2) Production (3) HR
(4) Account (5) None of these

5. What is the total number of employees from all the departments together in YES & YES Publication?
(1) 1500 (2) 1575 (3) 1525 (4) 1625
(5) None of these

6. A man borrows ₹ 3000 at rate of 10% compounded annually. At the end of each year, he pays back ₹ 1000. How much amount should be pay at the end of the 3rd year to clear all his dues?
(1) ₹1583 (2) ₹1789 (3) ₹1600 (4) ₹1683
(5) None of these

7. How many 4 letter words with or without meaning can be formed out of the letters of the word, 'LOGARITHMS', if repetition of letters is not allowed?
(1) 40 (2) 400 (3) 5040 (4) 2520
(5) None of the above

8. In a lottery, there are 10 prizes and 25 blanks. A lottery is drawn at random. What is the probability of getting a prize?
(1) $\frac{1}{10}$ (2) $\frac{2}{5}$ (3) $\frac{2}{7}$ (4) $\frac{5}{7}$ (5) None of these

9. How many five-digit numbers can be formed using the digits 2, 3, 8, 7, 5 exactly once such that the number is divisible by 125?
(1) 0 (2) 1 (3) 4 (4) 3 (5) 5

10. Bipin invested ₹ 1,50,000 in a business. After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same business while Bipin invested an additional ₹ 3,00,000. Due to its rising popularity, Jawed also invested ₹ 5,00,000 in the same. If the profit earned at the end of one year by Bipin is ₹ 37,400 and by Lucky is ₹ 42,000, then find the profit earned by Jawed.
(1) ₹ 25,200 (2) ₹ 28,800 (3) ₹ 31,200
(4) ₹ 32,200 (5) ₹ 34,280

Direction (11- 15): In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.

Give Answer if
(1) $x > y$ (2) $x \geq y$ (3) $x < y$ (4) $x \leq y$
(5) $x = y$ or Relation between x and y cannot be established.

11. I. $\sqrt{1225}x + \sqrt{4900} = 0$
II. $(81)^{1/4} y + (343)^{1/3} = 0$

12. I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$
II. $y^3 + 9.68 + 5.64 = 16.95$

13. I. $\frac{(2)^5 + (11)^3}{6} = x^3$
II. $4y^3 = -(589 \div 4) + 5y^3$

14. I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$
II. $13y^2 - 18y + 3 = 9y^2 - 10y$

15. I. $(x^{7/5} \div 9) = 169 \div x^{3/5}$
II. $y^{1/4} \times y^{1/4} \times 7 = 273 \div y^{1/2}$

Answers With Explanation

(1-5) :

1. (3) Required total
$= \frac{100}{25} \times 7 + \frac{200}{5} \times 2 + \frac{300}{15} \times 7 + \frac{400}{5} \times 2 + \frac{500}{25} \times 19 + \frac{600}{12} \times 4$
$= 28 + 80 + 140 + 160 + 380 + 200$
$= 988$

2. (4) Required no. of female in HR department
$= 600 \times \frac{8}{12} = 400$

3. (1) Required ratio
$= 400 \times \frac{2}{5} : 500 \times \frac{19}{25}$
$= 160 : 380$
$= 8 : 19$

4. (1) No. of females working in Content department
$= \frac{100}{25} \times 18 = 72$
Production department
$= \frac{400}{5} \times 3 = 240$
HR department $= \frac{600}{12} \times 8 = 400$
Account department $= \frac{300}{15} \times 8 = 160$
∴ Required answer is Content department

5. (5) Required total
$= 100 + 200 + 300 + 400 + 500 + 600$
$= 2100$

6. (4) Let he should pay ₹ x at the third year.
ATQ,
$x = 3000\left(1 - \frac{10}{100}\right)^3 - 1000\left(1 + \frac{10}{100}\right)^2 - 1000\left(1 + \frac{10}{100}\right)^1$
$\Rightarrow x = 3993 - 1210 - 1100$
$\Rightarrow x = ₹\,1683$

7. (3) 'LOGARITHMS' contains 10 different letters.
Required no. of words
= No. of arrangement of 10 letters, taking 4 at a time.
$= {}^{10}P_4 = \frac{10 \times 9 \times 8 \times 7 \times 6!}{6!}$
$= 5040$

8. (3) Here, n(s) = 10 + 25 = 35
and n(E) = 10
So, $P(E) = \frac{n(E)}{n(S)}$
$P(\text{getting a prize}) = \frac{10}{10 + 25}$
$= \frac{10}{35} = \frac{2}{7}$

9. (4) Let us find some of the smaller multiples of 125. They are 125, 250, 375, 500, 625, 750, 875, 1000 ...
A five-digit number is divisible by 125, if the last three digits are divisible by 125. So the possibilities are 375 and 875, 5 should come in unit's place, and 7 should come in ten's place. Thousand's place should contain 3 or 8. We can do it in 2! ways. Remaining first two digits, we can arrange in 2! ways. So we can have 2! × 2! = 4 such numbers.
There are: 23875, 32875, 28375, 82375.

10. (2) Bipin invested ₹1,50,000 in an educational startup.
After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same startup while Bipin invested an additional ₹ 3,00,000.
Total investment made by Bipin
= 150000 × 5 + 450000 × 7 = ₹ 39,00,000
Total investment made by Lucky
= 625000 × 7 = ₹ 43,75,000
Let the number of months for which Jawed made the investment be ₹ a
Ratio of profits
= 3900000 : 4375000 : 500000 a
= 156 : 175 : 20a
Let the total profits be ₹ b
Given, profit earned at the end of one year by Bipin is ₹ 37,440 and by Lucky is ₹ 42,000.
$\frac{156}{156 + 175 + 20a} \times b - 37440$
and $\frac{175}{156 + 175 + 20a} \times b - 42000$
Solving these two equations we get,
$a = 6$
and $b = ₹\,1,08,240$
Profit made by Jawed
= 108240 – 37440 – 42000
= ₹ 28,800

(11-15) :

11. (5) I. $\sqrt{1225}x + \sqrt{4900} = 0$
$\Rightarrow 35x = -70$
$\Rightarrow x = -2$
II. $(81)^{\frac{1}{4}} y + (343)^{\frac{1}{3}} = 0$
$\Rightarrow 3y = -7$
$\Rightarrow y = \frac{-7}{3}$
Clearly, $x > y$

12. (3) I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$
$\Rightarrow \frac{18 + 6x - 12}{x^2} = \frac{8}{x^2}$
$\Rightarrow 6x + 6 = 8$
$\Rightarrow 6x = 2 \quad \Rightarrow x = \frac{2}{6} = \frac{1}{3}$
II. $y^3 + 9.68 + 5.64 = 16.95$
$\Rightarrow y^3 = 16.95 - 15.32$
$\Rightarrow y^3 = 1.63 \quad \Rightarrow y = \sqrt[3]{1.63}$
Clearly, $x < y$

13. (1) I. $\frac{(2)^5 + (11)^3}{6} = x^3$
$\Rightarrow \frac{32 + 1331}{6} = x^3 \quad \Rightarrow \frac{1363}{6} = x^3$
$\Rightarrow x^3 = 227.16$
II. $4y^3 = -(589 \div 4) + 5y^3$
$\Rightarrow y^3 = \frac{589}{4} \quad \Rightarrow y^3 = 147.25$
Clearly, $x > y$

14. (2) I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$
$\Rightarrow 2x^2 - 11x + 12 = 0$
$\Rightarrow 2x^2 - 8x - 3x + 12 = 0$
$\Rightarrow 2x(x - 4) - 3(x - 4) = 0$
$\Rightarrow (2x - 3)(x - 4) = 0$
$\Rightarrow x = \frac{3}{2}, 4$
II. $13y^2 - 18y + 3 = 9y^2 - 10y$
$\Rightarrow 4y^2 - 8y + 3 = 0$
$\Rightarrow 4y^2 - 2y - 6y + 3 = 0$
$\Rightarrow 2y(2y - 1) - 3(2y - 1) = 0$
$\Rightarrow (2y - 3)(2y - 1) = 0$
$\Rightarrow y = \frac{3}{2}, 1$
Clearly, $x \geq y$

15. (5) I. $\left(x^{\frac{7}{5}} \div 9\right) = 169 \div x^{\frac{3}{5}}$
$\Rightarrow \frac{x^{\frac{7}{5}}}{9} = \frac{169}{x^{\frac{3}{5}}}$
$\Rightarrow x^{\frac{7}{5}+\frac{3}{5}} = 169 \times 9$
$\Rightarrow x^{\frac{10}{5}} = 169 \times 9$
$\Rightarrow x^2 = 169 \times 9 \quad \Rightarrow x = 39 - 39$
II. $y^{\frac{1}{4}} \times y^{\frac{1}{4}} \times 7 = 273 \div y^{\frac{1}{2}}$
$\Rightarrow y^{\frac{1}{2}+\frac{1}{2}} = \frac{273}{7} \quad \Rightarrow y = 39$
Clearly, $x \geq y$

ఉద్యోగాలు

గెయిల్ ఇండియా

గెయిల్ ఇండియా లిమిటెడ్- **ఎస్ 3, ఎస్ 5 గ్రేడ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 151
ఎస్ 5 గ్రేడ్ పోస్టులు
ఫోర్‌మన్
విభాగం: ఎలక్ట్రికల్ **ఖాళీలు:** 40
అర్హత: 60 శాతం మార్కులతో డిప్లొమా(ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి
విభాగం: ఇన్‌స్ట్రుమెంటేషన్ **ఖాళీలు:** 35
అర్హత: ఫస్టుక్లాస్ మార్కులతో డిప్లొమా (ఇన్‌స్ట్రుమెం టేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఎలక్ట్రికల్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఎలక్ట్రానిక్స్ / ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్) పూర్తిచేసి ఉండాలి
జూనియర్ కెమిస్ట్ **ఖాళీలు:** 12
అర్హత: 55 శాతం మార్కులతో ఎమ్మెస్సీ(కెమిస్ట్రీ) ఉత్తీర్ణులై ఉండాలి
జూనియర్ సూపరింటెండెంట్
విభాగం: అఫీషియల్ లాంగ్వేజ్ **ఖాళీలు:** 5
అర్హత: 55 శాతం మార్కులతో డిగ్రీ (హిందీ లిటరేచర్)/ డిగ్రీ + డిప్లొమా(ట్రాన్స్‌లేషన్ ఇన్ హిందీ టు ఇంగ్లీష్ వైస్ వర్సా) పూర్తిచేసి ఉండాలి ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.

ఎస్ 3 గ్రేడ్ పోస్టులు

అసిస్టెంట్
విభాగం: స్టోర్స్ & పర్చేజ్ **ఖాళీలు:** 15
అర్హత: 55 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత+ కంప్యూటర్ అప్లికేషన్ స్కిల్స్
అకౌంట్స్ అసిస్టెంట్ **ఖాళీలు:** 24
అర్హత: 55 శాతం మార్కులతో బికాం డిగ్రీ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
మార్కెటింగ్ అసిస్టెంట్ **ఖాళీలు:** 20
అర్హత: 55 శాతం మార్కులతో బిబిఎ/ బిబిఎస్/ బిబిఎం/ బిఎంఎస్ ఉత్తీర్ణత + కంప్యూటర్ అప్లికేషన్స్‌లో బేసిక్ నాలెడ్జ్ & ఎమ్మెస్ ఆఫీస్ పరిజ్ఞానం ఉండాలి
వయసు: దరఖాస్తు నాటికి 18 ఏళ్లు నిండి ఎస్ 5 గ్రేడ్ పోస్టులకు 30 ఏళ్లు, ఎస్ 3 గ్రేడ్ పోస్టులకు 28 ఏళ్లు మించరాదు
ప్రొబెషన్: ఏడాది
ఎంపిక: రాత పరీక్ష, ట్రేడ్ టెస్ట్, స్కిల్ టెస్ట్, కంప్యూటర్ ప్రొఫిషియెన్సీ టెస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.50
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.gailonline.com

అడ్మిషన్స్

ఎన్‌ఐఇఎల్‌ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్‌ఐఇఎల్‌ఐటి)- 24 వారాల **పీజీ డిప్లొమా (ఇండస్ట్రియల్ ఆటోమేషన్ సిస్టం డిజైన్)** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 25 నుంచి
అర్హత: బిఇ/ బిటెక్ ఉత్తీర్ణత
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

మేనేజ్

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్(మేనేజ్)- పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ (అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్) కోర్స్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: రెండేళ్లు
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నిర్వహించే క్యాట్ 2017లో అర్హత పొంది ఉండాలి.
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: 2018 జనవరి 1
వెబ్‌సైట్: www.manage.gov.in

సిమెంటు బల్లలు ధ్వంసం



తొర్రగుడిపాడులో సర్పంచ్ చెరుకూరి హైమారావు ఏర్పాటు చేసిన సిమెంట్ బల్లలను శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. శనివారం సర్పంచ్ హైమారావు ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ఆటంకం కలిగించే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. రాజకీయ కక్షతోనే ఈ ఘటనకు పాల్పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. - నందిగారూరల్



నందిగామ ముక్కోటి మహా మండపంలో గణపతికి పూజలు



కంచికచర్లలో కంకర బొందల వద్ద పూజలందుకుంటున్న గణపతి

నమో.. మహాగణపతి

నందిగామ: పట్టణంలోని పలు కూడళ్లలో భారీ మండపాలు ఏర్పాటు చేసి వినాయకుడి ప్రతిమలు పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాసవీ మార్కెట్, గాంధీ సెంటర్, ముక్కోటి మహా మండపం, రైతుపేట, నెహ్రూనగర్‌లలో భారీ గణనాధులను భక్తులు పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనాసాగరంలో..

నందిగామరూరల్: వినాయకచవితి పర్వదినాన్ని శుక్రవారం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనాసాగరంలో సీతారామాజంనేయ భజన సమాజం ఆధ్వర్యంలో సంకీర్తనా కార్యక్రమాలు జరిగాయి. దాములూరు, జొన్నలగడ్డ, కొండూరు, చందాపురంలో భారీ గణనాథులను ఏర్పాటు చేసి పూజలు చేశారు. కేతవీరునిపాడులో నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని గుమ్మడిదుర్రు గ్రామానికి చెందిన చిన్నారుల భక్తి గేయాల కోలాట ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది.

● చందర్లపాడు మండలంల..

వినాయకచవితిని మండలంలో భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శుక్రవారం గ్రామాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పందిళ్లలో భారీ గణనాథుడి ప్రతిమలు ఉంచి పూజలు నిర్వహించారు.

● కంచికచర్లరూరల్: కంచికచర్లలోని ముఖ్యకూడళ్లలో ప్రత్యేకంగా పందిళ్లు వేసి గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు చేస్తున్నారు. 20కిపైగా విగ్రహాలు ఏర్పాటు చేశారు. వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు పందిళ్లను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.

● వీరులపాడు మండలంలో..

శుక్రవారం వినాయకచవితిని ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా జుజ్జూరు, అల్లూరు, పెద్దాపురం, కొణతాలపల్లి, వెల్లంకి, వీరులపాడు, దొడ్డదేవరపాడు, పొన్నవరం, జమ్మవరం గ్రామాల్లో గణేష్ విగ్రహ కమిటీ వివిధ ఆకృతుల్లో ప్రత్యేక విగ్రహాలను ఏర్పాటు చేసి స్వామికి పూజలు నిర్వహించారు. రాజకీయాల పార్టీల నాయకులు, మహిళలు, రైతులు పాల్గొన్నారు.



హనుమాన్‌పేటలో పూజలు



గొట్టుముక్కలలో..



దాములూరులో..

జాతీయ లోక్ అధాలత్‌ను విజయవంతం చేయాలి

జిల్లా అదనపు న్యాయమూర్తి పాపిరెడ్డి

నందిగామ: కేసుల సత్వర పరిష్కారానికి ప్రభుత్వం సెప్టెంబరు 9వ తేదీన నిర్వహించే జాతీయ లోక్‌అధాలత్‌ను విజయవంతం చేయాలని జిల్లా అదనపు న్యాయమూర్తి బి.పాపిరెడ్డి కోరారు. జిల్లా కోర్టులో న్యాయమూర్తులు, పోలీసు అధికారులతో శనివారం సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న కేసులు లోక్‌అధాలత్‌లో పరిష్కారం చేసుకునేందుకు కక్షిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. సాధ్యమైనంత పెద్దయెత్తున కేసుల పరిష్కారం కోసం స్టేషన్లవారీగా పోలీసులు దృష్టి సారించాలన్నారు. సీనియర్ సివిల్ జడ్జి కుమార్ వివేక్, అడిషనల్ జడ్జి జి.ప్రభాకర్, జూనియర్ సివిల్‌జడ్జి పి.లక్ష్మీకుమారి, సీఐలు పి.వి.రమణ,వై.సత్యకిషోర్ ఎస్సైలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి పాపిరెడ్డి

కలెక్టర్ పల్లెనిద్రతో సమస్య పరిష్కారం

నందిగామరూరల్: కలెక్టర్ పల్లెనిద్రతో ఏటిపట్టు గ్రామాల విద్యుత్ సమస్యకు పరిష్కారం లభించింది. జొన్నలగడ్డలో బుధవారం పల్లెనిద్ర చేసిన కలెక్టర్‌కు ఏటిపట్టు గ్రామాల ప్రజలు కరెంటు సమస్యను వివరించారు. స్పందించిన ఆయన సమస్య పరిష్కరించాలని ట్రాన్స్‌కో ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ మేరకు టవర్ నిర్మాణానికి ముందుకు వచ్చిన ట్రాన్స్‌కో అధికారులకు మాగల్లులో తహసీల్దార్ శ్రీరామకృష్ణ స్థలం కేటాయించారు. కార్యక్రమంలో సర్వేయర్ బసవేశ్వరరావు, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్, సి.హెచ్.శేషగిరిరావు, ట్రాన్స్‌కో అధికారులు పాల్గొన్నారు.



విద్యుత్ టవర్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు, నాయకులు

కొణతాలపల్లి వైద్యశిబిరంలో 20 మందికి పరీక్షలు

వీరులపాడు: గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు డాక్టర్ దుర్గాభవాని తెలిపారు. కొణతాలపల్లిలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. దుర్గాభవాని మట్లాడుతూ సీజనల్ వ్యాధుల నుంచి ప్రజలను దూరం చేసేందుకే ముందస్తుగా గ్రామంలో పారిశుధ్య చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతి వీధిలో మురుగునీరు నిల్వ ఉండకుండా చూడటంతోపాటు ఎప్పటికప్పుడు బ్లీచింగ్ చల్లిస్తున్నామన్నారు. శిబిరంలో సుమారు 20 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. సర్పంచ్ ఐలూరి వెంకట్రావమ్మ, కొండ్రగుంట శ్రీనివాసకుమార్, నీటి సంఘం అధ్యక్షుడు కె.పి.శర్మ, మాజీ ఎంపీటీసీ సభ్యుడు నండ్రు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

డ్రెడ్జింగ్‌తో ఎత్తిపోతలలు నిర్వీర్యం

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు

చందర్లపాడు: జల రవాణా కోసం ప్రభుత్వం ఎత్తిపోతల పథకాలను నిర్వీర్యయం చేసేందుకు సిద్ధపడడం హేయమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు విమర్శించారు. కృష్ణానదిపై పలు ఎత్తిపోతల పథకాలను శనివారం సీపీఎం బృందం పరిశీలించింది. మధు మాట్లాడుతూ గుంటూరు జిల్లా వైపు కృష్ణానదిలో జల రవాణా కోసం డ్రెడ్జింగ్ చేయడం వల్ల కృష్ణాజిల్లా వైపు ఉన్న ఎత్తిపోతల పథకాలకు నీరందని పరిస్థితి నెలకొంటుందన్నారు. దీని వల్ల వేలాది ఎకరాలు ఎడారిగా మారనున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జలరవాణా వల్ల ప్రభుత్వానికి నిజంగా ప్రయోజనం ఉంటే తక్షణమే కృష్ణా జిల్లా వైపు ఎత్తిపోతల పథకాలకు శాశ్వతంగా సప్లయి చానల్ ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై త్వరలో సీఎం చంద్రబాబు, జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమాలను కలసి వినతి పత్రాలు అందజేస్తామన్నారు. రైతులకు నష్టం జరిగితే సహించేది లేదన్నారు. సీపీఎం నాయకులు డి.రఘు, యార్లగడ్డ జోయ, చనుమోలు సైదులు, సయ్యద్ ఖాసిం, కోట కళ్యాణ్, కటారపు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



ఎత్తిపోతల పథకాల వద్ద కృష్ణానదిని పరిశీలిస్తున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు

ప్రధానమంత్రి ఆవాస్ యోజన గృహాలను నిర్మించాలి

నందిగామ: పేదల నివాసం ఉంటున్న ఇళ్లు ఖాళీ చేయించి ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస్‌యోజన గృహాలను నిర్మించాలని ప్రయత్నిస్తే సహించేది లేదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు హెచ్చరించారు. పట్టణంలోని డీవీఆర్ కాలనీ ఫేజ్-3లో శనివారం పర్యటించిన ఆయన మాట్లాడుతూ ఇళు నిర్మించాలంటే ప్రభుత్వం ఖాళీగా ఉన్న భూమలను ఎంచుకోవాలన్నారు. ప్రజలు నివాసం ఉంటున్న భూమలు లాక్కోవాలని చూడడం హేయమన్నారు. పేదల సంక్షేమం పట్ల తెలుగుదేశం ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. ప్రభుత్వం బలవంతంగా ఇళ్లు ఖాళీ చేయిస్తే చూస్తూ ఊరుకోమన్నారు. ప్రజలు కూడా ప్రభుత్వంపై తిరగడలాన్నారు. ప్రజల తరుపున చివరి వరకూ ఉద్యమిస్తామన్నారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోక పోతే తీవ్ర పరిణామాలు తప్పవన్నారు. సీపీఎం నాయకులు యార్లగడ్డ జోయ, చనుమోలు సైదులు, కటారపు గోపాల్, కళ్యాణ్, ఏసోబు, సయ్యద్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

సిమెంటు బల్లలు ధ్వంసం

తొర్రగుడిపాడులో సర్పంచ్ చెరుకూరి హైమారావు ఏర్పాటు చేసిన సిమెంట్ బల్లలను శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. శనివారం సర్పంచ్ హైమారావు ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ఆటంకం కలిగించే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. రాజకీయ కక్షతోనే ఈ ఘటనకు పాల్పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. - నందిగారూరల్





నందిగామ ముక్కోటి మహా మండపంలో గణపతికి పూజలు



కంచికచర్లలో కంకర బొందల వద్ద పూజలందుకుంటున్న గణపతి

నమో.. మహాగణపతి

నందిగామ: పట్టణంలోని పలు కూడళ్లలో భారీ మండపాలు ఏర్పాటు చేసి వినాయకుడి ప్రతిమలు పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాసవీ మార్కెట్, గాంధీ సెంటర్, ముక్కోటి మహా మండపం, రైతుపేట, నెహ్రూనగర్‌లలో భారీ గణనాథులను భక్తులు పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనాసాగరంలో..

నందిగామరూరల్: వినాయకచవితి పర్వదినాన్ని శుక్రవారం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనాసాగరంలో సీతారామాంజనేయ భజన సమాజం ఆధ్వర్యంలో సంకీర్తనా కార్యక్రమాలు జరిగాయి. దాములూరు, జొన్నలగడ్డ, కొండూరు, చందాపురంలో భారీ గణనాథులను ఏర్పాటు చేసి పూజలు చేశారు. కేతవీరునిపాడులో నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని గుమ్మడిదుర్రు గ్రామానికి చెందిన చిన్నారుల భక్తి గేయాల కోలాట ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది.

● చందర్లపాడు మండలంల..

వినాయకచవితిని మండలంలో భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శుక్రవారం గ్రామాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పందిళ్లలో భారీ గణనాథుడి ప్రతిమలు ఉంచి పూజలు నిర్వహించారు.

● **కంచికచర్లరూరల్:** కంచికచర్లలోని ముఖ్యకూడళ్లలో ప్రత్యేకంగా పందిళ్లు వేసి గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు చేస్తున్నారు. 20కిపైగా విగ్రహాలు ఏర్పాటు చేశారు. వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు పందిళ్లను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.

● వీరులపాడు మండలంలో..

శుక్రవారం వినాయకచవితిని ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా జుజ్జూరు, అల్లూరు, పెద్దాపురం, కొణతాలపల్లి, వెల్లంకి, వీరులపాడు, దొడ్డదేవరపాడు, పొన్నవరం, జమ్మవరం గ్రామాల్లో గణేష్ విగ్రహ కమిటీ వివిధ ఆకృతుల్లో ప్రత్యేక విగ్రహాలను ఏర్పాటు చేసి స్వామికి పూజలు నిర్వహించారు. రాజకీయాల పార్టీల నాయకులు, మహిళలు, రైతులు పాల్గొన్నారు.



హనుమాన్‌పేటలో పూజలు



గొట్టుముక్కలలో..



దాములూరులో..

జాతీయ లోక్ అధాలత్‌ను విజయవంతం చేయాలి

జిల్లా అదనపు న్యాయమూర్తి పాపిరెడ్డి

నందిగామ: కేసుల సత్వర పరిష్కారానికి ప్రభుత్వం సెప్టెంబరు 9వ తేదీన నిర్వహించే జాతీయ లోక్‌అధాలత్‌ను విజయవంతం చేయాలని జిల్లా అదనపు న్యాయమూర్తి బి.పాపిరెడ్డి కోరారు. జిల్లా కోర్టులో న్యాయమూర్తులు, పోలీసు అధికారులతో శనివారం సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న కేసులు లోక్‌అధాలత్‌లో పరిష్కారం చేసుకునేందుకు కక్షిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. సాధ్యమైనంత పెద్దయెత్తున కేసుల పరిష్కారం కోసం స్టేషన్లవారీగా పోలీసులు దృష్టి సారించాలన్నారు. సీనియర్ సివిల్ జడ్జి కుమార్ వివేక్, అడిషనల్ జడ్జి జి.ప్రభాకర్, జూనియర్ సివిల్‌జడ్జి పి.లక్ష్మీకుమారి, సీఐలు పి.వి.రమణ,వై.సత్యకిషోర్ ఎస్సైలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి పాపిరెడ్డి

కలెక్టర్ పల్లెనిద్రతో సమస్య పరిష్కారం

నందిగామరూరల్: కలెక్టర్ పల్లెనిద్రతో ఏటిపట్టు గ్రామాల విద్యుత్ సమస్యకు పరిష్కారం లభించింది. జొన్నలగడ్డలో బుధవారం పల్లెనిద్ర చేసిన కలెక్టర్‌కు ఏటిపట్టు గ్రామాల ప్రజలు కరెంటు సమస్యను వివరించారు. స్పందించిన ఆయన సమస్య పరిష్కరించాలని ట్రాన్స్‌కో ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ మేరకు టవర్ నిర్మాణానికి ముందుకు వచ్చిన ట్రాన్స్‌కో అధికారులకు మాగల్లులో తహసీల్దార్ శ్రీరామకృష్ణ స్థలం కేటాయించారు. కార్యక్రమంలో సర్వేయర్ బసవేశ్వరరావు, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్, సి.హెచ్.శేషగిరిరావు, ట్రాన్స్‌కో అధికారులు పాల్గొన్నారు.



విద్యుత్ టవర్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు, నాయకులు

కొణతాలపల్లి వైద్యశిబిరంలో 20 మందికి పరీక్షలు

వీరులపాడు: గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు డాక్టర్ దుర్గాభవాని తెలిపారు. కొణతాలపల్లిలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. దుర్గాభవాని మట్లాడుతూ సీజనల్ వ్యాధుల నుంచి ప్రజలను దూరం చేసేందుకే ముందస్తుగా గ్రామంలో పారిశుధ్య చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతి వీధిలో మురుగునీరు నిల్వ ఉండకుండా చూడటంతోపాటు ఎప్పటికప్పుడు బ్లీచింగ్ చల్లిస్తున్నామన్నారు. శిబిరంలో సుమారు 20 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. సర్పంచ్ ఐలూరి వెంకట్రావమ్మ, కొండ్రగుంట శ్రీనివాసకుమార్, నీటి సంఘం అధ్యక్షుడు కె.పి.శర్మ, మాజీ ఎంపీటీసీ సభ్యుడు నంద్రు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

డ్రెడ్జింగ్‌తో ఎత్తిపోతలలు నిర్వీర్యం

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు

చందర్లపాడు: జల రవాణా కోసం ప్రభుత్వం ఎత్తిపోతల పథకాలను నిర్వీర్యయం చేసేందుకు సిద్ధపడడం హేయమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు విమర్శించారు. కృష్ణానదిపై పలు ఎత్తిపోతల పథకాలను శనివారం సీపీఎం బృందం పరిశీలించింది. మధు మాట్లాడుతూ గుంటూరు జిల్లా వైపు కృష్ణానదిలో జల రవాణా కోసం డ్రెడ్జింగ్ చేయడం వల్ల కృష్ణాజిల్లా వైపు ఉన్న ఎత్తిపోతల పథకాలకు నీరందని పరిస్థితి నెలకొంటుందన్నారు. దీని వల్ల వేలాది ఎకరాలు ఎడారిగా మారనున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జలరవాణా వల్ల ప్రభుత్వానికి నిజంగా ప్రయోజనం ఉంటే తక్షణమే కృష్ణా జిల్లా వైపు ఎత్తిపోతల పథకాలకు శాశ్వతంగా సప్లయి చానల్ ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై త్వరలో సీఎం చంద్రబాబు, జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమాలను కలసి వినతి పత్రాలు అందజేస్తామన్నారు. రైతులకు నష్టం జరిగితే సహించేది లేదన్నారు. సీపీఎం నాయకులు డి.రఘు, యార్లగడ్డ జోయ, చనుమోలు సైదులు, సయ్యద్ ఖాసిం, కోట కళ్యాణ్, కటారపు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



ఎత్తిపోతల పథకాల వద్ద కృష్ణానదిని పరిశీలిస్తున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు

ప్రధానమంత్రి ఆవాస్ యోజన గృహాలను నిర్మించాలి

నందిగామ: పేదల నివాసం ఉంటున్న ఇళ్లు ఖాళీ చేయించి ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస్‌యోజన గృహాలను నిర్మించాలని ప్రయత్నిస్తే సహించేది లేదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు హెచ్చరించారు. పట్టణంలోని డీవీఆర్ కాలనీ ఫేజ్-3లో శనివారం పర్యటించిన ఆయన మాట్లాడుతూ ఇళు నిర్మించాలంటే ప్రభుత్వం ఖాళీగా ఉన్న భూమలను ఎంచుకోవాలన్నారు. ప్రజలు నివాసం ఉంటున్న భూమలు లాక్కోవాలని చూడడం హేయమన్నారు. పేదల సంక్షేమం పట్ల తెలుగుదేశం ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. ప్రభుత్వం బలవంతంగా ఇళ్లు ఖాళీ చేయిస్తే చూస్తూ ఊరుకోమన్నారు. ప్రజలు కూడా ప్రభుత్వంపై తిరగడలాన్నారు. ప్రజల తరుపున చివరి వరకూ ఉద్యమిస్తామన్నారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోక పోతే తీవ్ర పరిణామాలు తప్పవన్నారు. సీపీఎం నాయకులు యార్లగడ్డ జోయ, చనుమోలు సైదులు, కటారపు గోపాల్, కళ్యాణ్, ఏసోబు, సయ్యద్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి

నందిగామ

5

కృష్ణా ●ఆదివారం 27 ఆగస్టు 2017

నందిగామ । కంచికచర్ల । చందర్లపాడు । వీరులపాడు

నందిగామలో సినిమాలు

లక్ష్మీప్రసన్న : అర్జున్‌రెడ్డి
విజయ : వీఐపీ-2
మయూరి : వివేకం
● కంచికచర్ల..
పీవీఆర్ సినీప్లెక్స్ స్క్రీన్ 1 : వివేకం
స్క్రీన్ 2 : జయజానకి
శ్రీనివాస ఏసీ : అర్జున్‌రెడ్డి

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ బుకింగ్ నెం.
హెచ్‌పీ గ్యాస్ (కంచికచర్ల)	25 వరకు	273234	9666023456
ఇండేన్ గ్యాస్(నందిగామ)	25 వరకు	275238	9848824365



నందిగామ ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు రొట్టెల పంపిణీ



మాగల్లు కేకే వృద్ధాశ్రమంలో..



రమణ ఘాట్ ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ

ఘనంగా మదర్ థెరెసా జయంతి వేడుకలు

నందిగామ: నందిగామ డీవీఆర్ ప్రభుత్వ వైద్యశాలలో మధర్‌థెరెసా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. వైద్యశాల చైర్మన్ వాసిరెడ్డి సత్యనారాయణ ప్రసాద్ థెరెసా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ సేవా భావంతో మెలగాలని కోరారు. క్లబ్ అధ్యక్షుడు తొర్లికొండ సీతా రామయ్య, కార్యదర్శి కె.లక్ష్మీకాంత్, కోశాధికారి ఆర్.రామారావు, మారం సత్యనారాయణ, ఎం.సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

● **నందిగామరూరల్:** మండలంలో మదర్‌థెరెసా జయంతిని ఘనంగా నిర్వహించారు. మాగల్లు కేకే వృద్ధాశ్రమంలో శనివారం లయన్స్ క్లబ్ ఆఫ్ భవ్య ఆధ్యక్షుడు ఆర్.ఎల్.నరసింహారావు సౌజన్యంతో వృద్ధులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామిరెడ్డిపల్లి, పల్లగిరి, కంచల ప్రాథమికోన్నత పాఠశాలలో థెరెసా జయంతిని ఘనంగా నిర్వహంచారు. రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యుడు వీరంకి వీరాస్వామి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. క్లబ్ సభ్యులు ఎన్.నరసింహారావు, రఘురామిరెడ్డి, ఎం.శ్రీనివాసరావు, టీడీపీ మైనార్టీ నాయకుడు షేక్ కరీముల్లా పాలొన్నారు.

● **కంచికచర్లరూరల్:** మదర్‌థెరెసా జయంతి సందర్భంగా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శనివారం రమణ ఘాట్‌లోని ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. తొలుత మదర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ పుల్లగూర ప్రభాకరరావు, దేవినేని శ్రీమన్నారాయణ, క్లబ్ అధ్యక్షుడు పెద్దినీడి కోటేశ్వరరావు, కార్యదర్శి కాజ వెంకటేశ్వరరావు, వేమా రామసుబ్బారావు, దేవిరెడ్డి చంద్రశేఖర్, నంబూరి పెదబాబు, కందుల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన కూరగాయలు విక్రయించండి

ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల



కూరగాయలను పరిశీలిస్తున్న శ్రీనివాసరావు

నందిగామ: వినియోగదారులకు నాణ్యమైన కూర గాయలు అందించాలని ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు సూచించారు. రైతుబజార్‌ను శనివారం సందర్శించి కూరగాయల నాణ్యతను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వినియోగదారులపై కొందరు కౌంటర్ల నిర్వాహకులు దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. అటువంటి వారిని సహించేది లేదన్నారు. దళారులకు తావు లేకుండా పూర్తిగా రైతులతో రైతుబజార్ నిర్వహించేందుకు చర్యలు చేపడతామన్నారు. సౌకర్యాల గురించి ఆరా తీశారు. ఎస్టేట్ ఆఫీసర్ అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అన్వర్‌కు నివాళి

కంచికచర్ల: జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు షేక్ అన్వర్‌కు మృతి పట్ల టీడీపీ నాయకులు తీవ్ర విచారం వ్యక్తంచేశారు. పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేమా వెంకట్రావు, ఎంపీటీసీ సభ్యులు అల్లీపాషా, కృష్ణ వెంకట శివపార్వతి, ఒంటిపులి శివశంకర్, గుమ్మా శ్రీనివాసరావు, చాన్‌బహుదూర్, బడేహజరత్, సర్పంచ్‌లు సూర్యదేవర శ్రీనివాసరావు, తెలప్రోలు రమణయ్య, గోగినేని అమర్‌నాథ్, మండల టీడీపీ ఉపాధ్యక్షుడు గుత్తా ఓంకార్, వెలగా నరసింహారావు, సొసైటీ అధ్యక్షుడు మందడపు రామకృష్ణ. అన్నదాత రామకృష్ణ, మైనార్టీ నాయకుడు షేక్ రఫీ నివాళులర్పించారు.

రైతుబజార్ల ధరలు

	నందిగామ	కంచికచర్ల			
టమాటో	35	35	ఉల్లిపాయలు	21	21
వంగ	24	24	గోరు చిక్కుళ్లు	18	18
బెండ	11	11	దోస	12	12
పచ్చిమిర్చి	18	19	సొరకాయ	8	10
బజ్జీ మిర్చి	22	22	అరటికాయ	8	8
కాకర	10	10	చామ దుంప	26	25
బీర	15	16	మునగకాయ	5	5
కాలిఫ్లవర్	18	17	కంద	25	25
క్యాబేజి	15	15	బీట్‌రూట్	22	26
క్యారెట్	43	43	కీరదోస	18	18
దొండ	20	20	బీన్స్	50	50
బంగాళ దుంప	14	14	కాప్సికం	43	43
			చిలకడ దుంప	26	28

నరసింహారావు రాజీనామా


నందిగామ: హనుమంతుపాలెం గ్రామ టీడీపీ అధ్యక్షుడు వేజెండ్ల నరసింహావు తన పదవికి రాజీనామా చేశారు. తన రాజీ నామా పత్రాన్ని శనివారం జిల్లా అధ్యక్షుడు బచ్చుల అర్జునుడుకు ఫ్యాక్స్ ద్వారా పంపారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి పథకాలు చేపడుతుం దని, అయితే స్థానిక నాయకులు మాత్రం సరిగా పని చేయడం లేదని ఆరోపించారు. తనకు ఏమాత్రం గుర్తింపు ఇవ్వకుండా గ్రామంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నార న్నారు. దీనిపై పలు మార్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినా స్పందించలేదన్నారు. పదవి వీడినా పార్టీని వీడేది లేదని నరసింహారావు అన్నారు.

What is the total number of...

QUANTITATIVE APTITUDE

Direction (1-5): Study the following bar graph and table carefully and answer the given question.

Bar graph shows the number of employees working in YES & YES Publication in different departments and table shows the ratio between male and female employees



Departments	Male	Female
Content	7	18
Typing	2	3
Account	7	8
Production	2	3
Selling	19	6
HR	4	8

1. What is the total number of males working in all the departments together?
(1) 755 (2) 925 (3) 988 (4) 784 (5) None of these
2. What is the number of females working in the HR department?
(1) 458 (2) 428 (3) 436 (4) 400 (5) None of these
3. What is ratio between the total number of males working in the Production department and Selling department?
(1) 8 : 19 (2) 18 : 7 (3) 14 : 15 (4) 17 : 8
(5) None of these
4. In which department is the lowest number of Females working?
(1) Content (2) Production (3) HR
(4) Account (5) None of these
5. What is the total number of employees from all the departments together in YES & YES Publication?
(1) 1500 (2) 1575 (3) 1525 (4) 1625
(5) None of these
6. A man borrows ₹ 3000 at rate of 10% compounded annually. At the end of each year, he pays back ₹ 1000. How much amount should be pay at the end of the 3rd year to clear all his dues?
(1) ₹1583 (2) ₹1789 (3) ₹1600 (4) ₹1683
(5) None of these
7. How many 4 letter words with or without meaning can be formed out of the letters of the word, 'LOGARITHMS', if repetition of letters is not allowed?
(1) 40 (2) 400 (3) 5040 (4) 2520
(5) None of the above
8. In a lottery, there are 10 prizes and 25 blanks. A lottery is drawn at random. What is the probability of getting a prize?
(1) $\frac{1}{10}$ (2) $\frac{2}{5}$ (3) $\frac{2}{7}$ (4) $\frac{5}{7}$ (5) None of these
9. How many five-digit numbers can be formed using the digits 2, 3, 8, 7, 5 exactly once such that the number is divisible by 125?
(1) 0 (2) 1 (3) 4 (4) 3 (5) 5
10. Bipin invested ₹ 1,50,000 in a business. After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same business while Bipin invested an additional ₹ 3,00,000. Due to its rising popularity, Jawed also invested ₹ 5,00,000 in the same. If the profit earned at the end of one year by Bipin is ₹ 37,400 and by Lucky is ₹ 42,000, then find the profit earned by Jawed.
(1) ₹ 25,200 (2) ₹ 28,800 (3) ₹ 31,200
(4) ₹ 32,200 (5) ₹ 34,280

Direction (11- 15): In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.

Give Answer if

(1) $x > y$ (2) $x \geq y$ (3) $x < y$ (4) $x \leq y$
(5) $x = y$ or Relation between x and y cannot be established.

11. I. $\sqrt{1225}x + \sqrt{4900} = 0$
II. $(81)^{1/4} y + (343)^{1/3} = 0$



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

12. I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$
II. $y^3 + 9.68 + 5.64 = 16.95$
13. I. $\frac{(2)^5 + (11)^3}{6} = x^3$
II. $4y^3 = -(589 \div 4) + 5y^3$
14. I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$
II. $13y^2 - 18y + 3 = 9y^2 - 10y$
15. I. $(x^{7/5} \div 9) = 169 \div x^{3/5}$
II. $y^{1/4} \times y^{1/4} \times 7 = 273 \div y^{1/2}$

Answers With Explanation

(1-5) :

1. (3) Required total
$= \frac{100}{25} \times 7 + \frac{200}{5} \times 2 + \frac{300}{15} \times 7 + \frac{400}{5} \times 2 + \frac{500}{25} \times 19 + \frac{600}{12} \times 4$
$= 28 + 80 + 140 + 160 + 380 + 200$
$= 988$
2. (4) Required no. of female in HR department
$= 600 \times \frac{8}{12} = 400$
3. (1) Required ratio
$= 400 \times \frac{2}{5} : 500 \times \frac{19}{25}$
$= 160 : 380$
$= 8 : 19$
4. (1) No. of females working in Content department
$= \frac{100}{25} \times 18 = 72$
Production department
$= \frac{400}{5} \times 3 = 240$
HR department $= \frac{600}{12} \times 8 = 400$
Account department $= \frac{300}{15} \times 8 = 160$
∴ Required answer is Content department
5. (5) Required total
$= 100 + 200 + 300 + 400 + 500 + 600$
$= 2100$
6. (4) Let he should pay ₹ x at the third year.
ATQ,
$x = 3000\left(1 - \frac{10}{100}\right)^3 - 1000\left(1 + \frac{10}{100}\right)^2 - 1000\left(1 + \frac{10}{100}\right)$
$\Rightarrow x = 3993 - 1210 - 1100$
$\Rightarrow x = ₹ 1683$
7. (3) 'LOGARITHMS' contains 10 different letters.
Required no. of words
= No. of arrangement of 10 letters, taking 4 at a time.
$= 10_{P_4} = \frac{10 \times 9 \times 8 \times 7 \times 6!}{6!}$
$= 5040$
8. (3) Here, n(s) = 10 + 25 = 35
and n(E) = 10
So, P (E) $= \frac{n(E)}{n(S)}$
P (getting a prize) $= \frac{10}{10+25}$
$= \frac{10}{35} = \frac{2}{7}$
9. (4) Let us find some of the smaller multiples of 125. They are 125, 250, 375, 500, 625, 750, 875, 1000 ...
A five-digit number is divisible by 125, if the last three digits are divisible by 125. So the possibilities are 375 and 875, 5 should come in unit's place, and 7 should come in ten's place. Thousand's place should contain 3 or 8. We can do it in 2! ways. Remaining first two digits, we can arrange in 2! ways. So we can have 2! × 2! = 4 such numbers.
There are: 23875, 32875, 28375, 82375.
10. (2) Bipin invested ₹1,50,000 in an educational startup.
After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same startup while Bipin invested an additional ₹ 3,00,000.
Total investment made by Bipin
= 150000 × 5 + 450000 × 7 = ₹ 39,00,000
Total investment made by Lucky
= 625000 × 7 = ₹ 43,75,000
Let the number of months for which Jawed made the investment be ₹ a
Ratio of profits
= 3900000 : 4375000 : 500000 a
= 156 : 175 : 20a
Let the total profits be ₹ b
Given, profit earned at the end of one year by Bipin is ₹ 37,440 and by Lucky is ₹ 42,000.
$\frac{156}{156+175+20a} \times b = 37440$
and $\frac{175}{156+175+20a} \times b = 42000$
Solving these two equations we get,
$a = 6$
and $b =$ ₹ 1,08,240
Profit made by Jawed
= 108240 – 37440 – 42000
= ₹ 28,800

(11-15) :

11. (5) I. $\sqrt{1225}x + \sqrt{4900} = 0$
$\Rightarrow 35x = -70$
$\Rightarrow x = -2$
II. $(81)^{\frac{1}{4}} y + (343)^{\frac{1}{3}} = 0$
$\Rightarrow 3y = -7$
$\Rightarrow y = \frac{-7}{3}$
Clearly, $x > y$
12. (3) I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$
$\Rightarrow \frac{18 + 6x - 12}{x^2} = \frac{8}{x^2}$
$\Rightarrow 6x + 6 = 8$
$\Rightarrow 6x = 2 \Rightarrow x = \frac{2}{6} = \frac{1}{3}$
II. $y^3 + 9.68 + 5.64 = 16.95$
$\Rightarrow y^3 = 16.95 - 15.32$
$\Rightarrow y^3 = 1.63 \Rightarrow y = \sqrt[3]{1.63}$
Clearly, $x < y$
13. (1) I. $\frac{(2)^5 + (11)^3}{6} = x^3$
$\Rightarrow \frac{32 + 1331}{6} = x^3 \Rightarrow \frac{1363}{6} = x^3$
$\Rightarrow x^3 = 227.16$
II. $4y^3 = -(589 \div 4) + 5y^3$
$\Rightarrow y^3 = \frac{589}{4} \Rightarrow y^3 = 147.25$
Clearly, $x > y$
14. (2) I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$
$\Rightarrow 2x^2 - 11x + 12 = 0$
$\Rightarrow 2x^2 - 8x - 3x + 12 = 0$
$\Rightarrow 2x(x - 4) - 3(x - 4) = 0$
$\Rightarrow (2x - 3)(x - 4) = 0$
$\Rightarrow x = \frac{3}{2}, 4$
II. $13y^2 - 18y + 3 = 9y^2 - 10y$
$\Rightarrow 4y^2 - 8y + 3 = 0$
$\Rightarrow 4y^2 - 2y - 6y + 3 = 0$
$\Rightarrow 2y(2y - 1) - 3(2y - 1) = 0$
$\Rightarrow (2y - 3)(2y - 1) = 0$
$\Rightarrow y = \frac{3}{2}, 1$
Clearly, $x \geq y$
15. (5) I. $\left(x^{\frac{7}{5}} \div 9\right) = 169 \div x^{\frac{3}{5}}$
$\Rightarrow \frac{x^{\frac{7}{5}}}{9} = \frac{169}{x^{\frac{3}{5}}}$
$\Rightarrow x^{\frac{7}{5}+\frac{3}{5}} = 169 \times 9$
$\Rightarrow x^{\frac{10}{5}} = 169 \times 9$
$\Rightarrow x^2 = 169 \times 9 \Rightarrow x = 39 - 39$
II. $y^{\frac{1}{4}} \times y^{\frac{1}{4}} \times 7 = 273 \div y^{\frac{1}{2}}$
$\Rightarrow y^{\frac{1}{2}+\frac{1}{2}} = \frac{273}{7} \Rightarrow y = 39$
Clearly, $x \geq y$

ఉద్యోగాలు

గెయిల్ ఇండియా

గెయిల్ ఇండియా లిమిటెడ్- **ఎస్ 3, ఎస్ 5 గ్రేడ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 151
ఎస్ 5 గ్రేడ్ పోస్టులు
ఫోర్‌మన్
విభాగం: ఎలక్ట్రికల్ **ఖాళీలు:** 40
అర్హత: 60 శాతం మార్కులతో డిప్లొమా(ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి
విభాగం: ఇన్‌స్ట్రుమెంటేషన్ **ఖాళీలు:** 35
అర్హత: ఫస్టుక్లాస్ మార్కులతో డిప్లొమా (ఇన్‌స్ట్రుమెం టేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఎలక్ట్రికల్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఎలక్ట్రానిక్స్ / ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్) పూర్తిచేసి ఉండాలి
జూనియర్ కెమిస్ట్ **ఖాళీలు:** 12
అర్హత: 55 శాతం మార్కులతో ఎమ్మెస్సీ(కెమిస్ట్రీ) ఉత్తీర్ణులై ఉండాలి
జూనియర్ సూపరింటెండెంట్
విభాగం: అఫీషియల్ లాంగ్వేజ్ **ఖాళీలు:** 5
అర్హత: 55 శాతం మార్కులతో డిగ్రీ (హిందీ లిటరేచర్)/ డిగ్రీ + డిప్లొమా(ట్రాన్స్‌లేషన్ ఇన్ హిందీ టు ఇంగ్లీష్ వైస్ వర్సా) పూర్తిచేసి ఉండాలి ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.
ఎస్ 3 గ్రేడ్ పోస్టులు
అసిస్టెంట్
విభాగం: స్టోర్స్ & పర్చేజ్ **ఖాళీలు:** 15
అర్హత: 55 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత+ కంప్యూటర్ అప్లికేషన్ స్కిల్స్
అకౌంట్స్ అసిస్టెంట్ **ఖాళీలు:** 24
అర్హత: 55 శాతం మార్కులతో బికాం డిగ్రీ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
మార్కెటింగ్ అసిస్టెంట్ **ఖాళీలు:** 20
అర్హత: 55 శాతం మార్కులతో బిబిఎ/ బిబిఎస్/ బిబిఎం/ బిఎంఎస్ ఉత్తీర్ణత + కంప్యూటర్ అప్లికేషన్స్‌లో బేసిక్ నాలెడ్జ్ & ఎమ్మెస్ ఆఫీస్ పరిజ్ఞానం ఉండాలి
వయసు: దరఖాస్తు నాటికి 18 ఏళ్లు నిండి ఎస్ 5 గ్రేడ్ పోస్టులకు 30 ఏళ్లు, ఎస్ 3 గ్రేడ్ పోస్టులకు 28 ఏళ్లు మించరాదు
ప్రొబెషన్: ఏడాది
ఎంపిక: రాత పరీక్ష, ట్రేడ్ టెస్ట్, స్కిల్ టెస్ట్, కంప్యూటర్ ప్రొఫిషియెన్సీ టెస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.50
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.gailonline.com

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూ్ట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- 24 వారాల **పీజీ డిప్లొమా (ఇండస్ట్రియల్ ఆటోమేషన్ సిస్టం డిజైన్)** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 25 నుంచి
అర్హత: బిఇ/ బిటెక్ ఉత్తీర్ణత
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

మేనేజ్

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్(మేనేజ్)- పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ (అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్) కోర్స్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: రెండేళ్లు
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నిర్వహించే క్యాట్ 2017లో అర్హత పొంది ఉండాలి.
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: 2018 జనవరి 1
వెబ్‌సైట్: www.manage.gov.in

సినిమాలు

కమల	: అర్జున్‌రెడ్డి
నటరాజ్ ఏసీ	: వివేకం
సాయికృప	: నేనేరాజు నేనేమంత్రి

జగ్గయ్యపేట బులియన్ మార్కెట్

బంగారం	: రూ. 29,920 (24 క్యారెట్లు-10గ్రా)
	: రూ. 27,510 (22 క్యారెట్లు-10గ్రా)
వెండి	: రూ.40,000 (కేజీ)

ఘనంగా గణేష్ నవరాత్రోత్సవాలు


విశేషాలంకరణలో శ్రీస్వయంభూ విఘ్నేశ్వరస్వామి


మహిళా కళాకారుల నాదస్వర కచేరి


వాసవీ మార్కెట్‌లో ఏర్పాటుచేసిన గణపతి విగ్రహం


అమ్మాణి కాలేజ రోడ్డులో సాయి గణపతి


చిల్లకల్లులో...

జగ్గయ్యపేట: పట్టణంలో బంగారపు కొట్ల సెంటర్‌లో ఉన్న స్వయంభూ విఘ్నేశ్వరస్వామి దేవస్థానంలో వినాయక నవరాత్రోత్సవాలు ప్రారంభమయ్యాయి. షరాబువర్తక సంఘ ఆధ్వర్యంలో చవితి ఉత్సవాలు జరుగు తున్నాయి. స్వామివారికి ప్రత్యేక పూజలు, అలంకరణలు నిర్వహించారు. లక్ష్మీగణపతి హోమం, సూర్య నమస్కారాలు, మహిళ కళాకారులతో నాద స్వర సమ్మేళనం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. షరాబు వర్తక సంఘం ప్రతినిధులు మాజీచైర్మన్ శ్రీరాం సుబ్బారావు, శ్రీరాం రామకృష్ణ, కొంకిమళ్ల మల్లికార్జునరావు తదితరులు భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశారు.

పట్టణంలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో వినాయకుల విగ్రహాలు భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. చేపల మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన లక్ష్మీ గణపతి విగ్రహం విశేషంగా ఆకర్షిస్తోంది. అమ్మాణి కాలేజి వీధిలో యూత్ ఏర్పాటు చేసిన సాయి సహిత గణపతి విగ్రహం ఆకర్షిస్తోంది. దుర్గాపురంలో ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన మండపం వద్ద లక్ష్మీగణపతి హోమం నిర్వహించారు.

● **జగ్గయ్యపేటరూరల్:** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో వినాయక పందిళ్లను ఏర్పాటు చేశారు. ఆయా గ్రామాల్లో ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. తొమ్మిది రోజులపాటు నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయా మండపాల వద్ద ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చిల్లకుల్ల ఎస్సై షణ్ముఖసాయి ఆధ్వర్యంలో పోలీసులు నిర్వాహకులను కలిసి నిమజ్జనంలో తీసుకోవాల్సిన చర్యలు, ప్రతి మండపం వద్ద రాత్రి వేళ్లలో పహరా ఉండాలని సూచించారు.

● **పెనుగంచిప్రోలు :** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను మండలంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రమైన పెనుగంచిప్రోలులో పలు సెంటర్‌లలో వినాయక చవితి పందిళ్లను ఏర్పాటు చేసి గ్రామంలో విగ్రహాలను ఊరేగించి ఆయా పందిళ్లలో శుక్రవారం పీటంపై ఉంచి పూజలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.

● **వత్సవాయి:** మండలంలోని పలుగ్రామాల్లో వినాయకచవితి పండుగను ఘనంగా నిర్వహించారు. వాడవాడల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పందిళ్లు వేశారు. రాత్రి వేళ్లలో పూజల అనంతరం భజనలు, లయబద్ధమైన శాస్త్రీయ నృత్యాలు ఏర్పాటు చేశారు. లింగాల శివాలయంలో శుక్రవారం రాత్రి విద్యార్థులతో ఏర్పాటు చేసిన నాట్యం, భక్తులకు ఆకట్టుకుంది. 9 రోజులపాటు నిర్వహించనున్న వినాయక ఉత్సవాలకు ఎలాంటి అటంకం లేకుండా వర్షం వచ్చినా భక్తులకు ఇబ్బంది కలగకుండా కమిటి సభ్యులు పందిళ్లు వేశారు. పూజల అనంతరం పలహారం, లడ్డులు పంపిణీ చేశారు.


గండ్రాయిలో...


రావిరాలలో ...


పెనుగంచిప్రోలు బ్రాహ్మణ వీధిలో పూజలు నిర్వహిస్తున్న యువకులు


లింగాల శివాలయం వద్ద భరతనాట్యం చేస్తున్న చిన్నారులు


మక్కపేటలో పూజలందుకుంటున్న గణపతి

గరికపాడులో 'సంకల్పంతో సిద్ధి' కార్యక్రమం

జగ్గయ్యపేటరూరల్: గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రంలో సోమవారం సంకల్పంతో సిద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ రాజశ్రీ తెలిపారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ నవ భారత్ నిర్మాణంలో భాగంగా 2022 సంవత్సరం నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసే విధివిధానాలపై సంకల్పంతో సిద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, వ్యవసాయ విద్యాలయ అధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొంటారని, రైతులందరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు.


మాట్లాడుతున్న ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ రాజశ్రీ

అంతర్గత డ్రైనేజీకి నిధులు మంజూరు

పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలులో అంతర్గత డ్రైనేజీ ఏర్పాటు చేసేందుకు రూ. 3.75 కోట్ల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తెలిపారు. ఈ నిధులతో పెనుగంచిప్రోలులో 15 కిలోమీటర్ల మేర అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయనున్నట్లు శ్రీరాం రాజగోపాల్ తెలిపారు. నియోజక వర్గంలో పెనుగంచిప్రోలుకు మాత్రమే ఈ నిధులు మంజూరైనట్లు ఆయన తెలిపారు.

నిధులను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్. జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారని ఎమ్మెల్యే తెలిపారు. పెనుగంచిప్రోలు గ్రామానికి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి పెద్దమొత్తంలో నిధులు మంజూరు కావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, ఎమ్మెల్సీ తొండపు దశరధ జనార్దన్‌లకు సర్పంచ్ చింతల శ్రీలక్ష్మీ, జడ్‌పీటీసీ సభ్యురాలు గింజుపల్లి శ్రీదేవి, టీడీపీ మండల అధ్యక్షుడు చింతల వెంకట సీతారామయ్యలు కృతజ్ఞతలు తెలిపారు.

అన్నదాన సత్రం ప్రారంభం

జగ్గయ్యపేట: చిల్లకల్లు రోడ్డులో సంతాన వేణుగోపాల స్వామి దేవస్థానంలో ప్రైవేట్ అభివృద్ధి కమిటీ ప్రతి శుక్రవారం చేయతల పెట్టిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీమంత్రి నెట్టెం రఘురామ్ ప్రారంభించారు. పట్టణ ప్రముఖ బంగారపు వ్యాపారి కొత్తమాసు మల్లికార్జునరావు, పచ్చిపాల నాగేశ్వరరావు, కౌన్సిలర్ కొర్రకూటి సైదులు తదితరులు పాల్గొన్నారు.


అన్నదాన సత్రాన్ని ప్రారంభిస్తున్న మాజీ మంత్రి నెట్టెం

సామాజిక సేవా కార్యక్రమాల్లో పోలీసులు

జగ్గయ్యపేటరూరల్: నిత్యం కేసుల్లో దృష్టిసారించే పోలీసులు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం మంచి పరిణామమని గ్రామస్థులు అంటున్నారు. చిల్లకల్లులోని కూడలి సెంటర్‌లో స్టేషన్ ముందు ఫ్లైవోవర్ కింద పరిసర ప్రాంతాల్లో రహదారిపై గోతులు పడ్డాయి. ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఆ గోతులలో నిలిచిన నీరు పాదచారులు, ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారు తరచూ ప్రమాదాలకు గురవుతుండటంతో ఆర్‌అండ్‌బి అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేసిన స్పందించకపోవడంతో చిల్లకుల్లు ఎస్సై షణ్ముఖసాయి ఆధ్వర్యంలో ఆ గుంటలను శనివారం పూడ్చి వేశారు. శాంతి భద్రతలే కాదు సామాజిక సేవా కార్యక్రమాల్లో పోలీసులు స్పందించడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



రోడ్డుపై ఏర్పడిన గోతులను పూడ్చివేయిస్తున్న చిల్లకల్లు ఎస్సై షణ్ముఖసాయి

గ్యాస్ సమాచారం

లక్ష్మిగ్యాస్ ఏజన్సీ: 24వ తేదీ వరకు గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ అందిస్తారు.

వైష్ణవి గ్యాస్ ఏజన్సీ: 24వ తేదీవరకు గ్యాస్ బుక్‌చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ ఇస్తారు.

సినిమాలు

ద్వారకా - నేనేరాజు-నేనేమంత్రి
తిరుమల -వివేకం
సత్యనారాయణ - జైజానకినాయక
మినీసత్యనారాయణ - అర్జున్‌రెడ్డి


ఆధార్ సెంటర్ ప్రారంభిస్తున్న పోస్టల్ సూపరింటెండెంట్

ఆధార్ కేంద్రం ప్రారంభం

నూజివీడు టౌన్ : నూజివీడు హెడ్‌పోస్టాఫీస్‌వద్ద శనివారం ఆధార్ అప్‌గ్రేడేషన్ సెంటర్‌ను పోస్టల్ సూపరింటెండెంట్ సీహెచ్ శ్యామ్ బాబు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వివిధ పథకాలకు ఆధార్‌ను ప్రామాణికంగా తీసుకోవడంతో వృద్ధులు, పేర్లుతప్పుగా పడినవారు సంక్షేమ పథకాలను వినియోగించుకోలేకపోతున్నారని, అలాంటివారిని దృష్టిలోపెట్టుకుని ఆధార్ సవరణల కేంద్రాన్ని నూజివీడు హెడ్‌పోస్టాఫీస్‌లో ప్రారంభించటం జరిగిందన్నారు. రూ.25 చెల్లించి ఆధార్‌లోని తప్పుఒప్పులను సవరించుకోవచ్చని ఈ సందర్భంగా ఆయన సూచించారు. అదేవిధంగా పోస్టల్‌శాఖపరిధిలో వివిధ బీమా పథకాలను కూడా అమలు పర్చటం జరుగుతోందని, నిరుపేదలను దృష్టిలోపెట్టుకుని సురక్ష బీమాను కేవలం రూ.12లు ప్రీమియంతో రెండుసంవత్సరాల కాలపరిమితితో అమలుపరుస్తుండగా, గ్రామీణ తపాలా బీమా కింద రూ.50లు ప్రీమియం జీవన్‌జ్యోతికింద రూ.332 ప్రీమియంతో బీమాపథకాలను అమలుపరుస్తున్నట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పోస్ట్‌మాస్టర్ ఎన్.నాగేశ్వరరావు, అసిస్టెంట్ పోస్ట్‌మాష్టర్ పి.రాజగోపాల్, శివరామకృష్ణ, దేవానంద్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల అర్జీలు పరిష్కరించండి

- తహసీల్దార్ సీతారామ్


సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ కె.బి.సీతారామ్

ముసునూరు: మండలంలో నిర్వహించిన 'మీఇంటికి మీభూమి' గ్రామసభల్లో రైతుల సమస్యల అర్జీలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ కె.బిసీతారామ్ అన్నారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన వీఆర్వోల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభల్లో 1089 అర్జీలు వచ్చాయన్నారు. ఆయాగ్రామాల వీఆర్వోలు వాటిని వెంటనే పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంవహిస్తే సహించేది లేదని తహసీల్దార్ హెచ్చరించారు.

కనసానపల్లిలో 13 దరఖాస్తులు

ఆగిరిపల్లి : మండలపరిధిలోని కనసానపల్లి గ్రామంలో మీఇంటికి మీభూమి గ్రామసభ గ్రామసభలో రెవెన్యూసమస్యలపై 13మంది రైతులు దరఖాస్తులు సమర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీతహసీల్దార్ కె.లక్ష్మి, ఆర్ఐ పి.విజయలక్ష్మి, మండల సర్వేయర్ రామకృష్ణ బాబు, వీఆర్వో అజయ్‌కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

వరిలో అగ్గితెగులు నివారించండి



చాట్రాయి : వరిపైరులో అగ్గితెగులు కనిపిస్తున్నదని, రైతులు వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని, వ్యవసాయ అధికారి చిన్నసూరిబాబు సూచించారు. 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో భాగంగా చాట్రాయి, ఆరుగొలనుపేట గ్రామాల్లో ఏవో చిన్నసూరిబాబు రైతులతో కలిసి వరిపొలాలు పరిశీలించారు. ఏవో మాట్లాడుతూ పగలు అధిక ఉష్ణోగ్రత, రాత్రివేళల్లో చల్లనివాతావరణం ఉండటం వల్ల అగ్గితెగులు సోకుతున్నదని, తెగులు నివారణకు ముందుగా పొలంగట్లపై గడ్డిని నివారించుకోవాలన్నారు. మెర్జిన్ ఎకరానికి 200గ్రాములు లేదా పోలిక్యూర్ ఒక ఎంఎల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు, ఎంపీఈవోలు, ఆత్మా సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాలకు ఉరుకులు.. పరుగులు..

- సమస్యలపై స్పందించిన అధికారులు
- పారిశుధ్య పనులకు సత్వర ఆదేశాలు

ముసునూరు : మండలంలోని రమణక్కపేటకు అధికారులు ఉరుకులు పరుగులు పెట్టారు. పారిశుధ్యం అధ్వానంగా ఉందని, సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామంటూ గ్రామస్థులు పలుసమస్యలను ఆంధ్రజ్యోతి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలను అధికారులదృష్టికి తీసుకువెళ్ళగా శనివారం అధికారులు, పంచాయతీపాలకులు హుటాహుటిన గ్రామంలోని పలుకాలనీల్లో పారిశుధ్యమెరుగు కార్యక్రమాలు చేపట్టారు. ముఖ్యంగా ఎస్సీకాలనీలో అధ్వానంగారోడ్లు, డ్రైనేజిలు లేక మురుగునీరు నిల్వవున్న ప్రదేశాలు, కాలనీవాసుల ఇళ్ళలో దోమలవిజృంబణ తదితర సమస్యలపై వైద్యఆరోగ్యశాఖ, పంచాయతీల ఆధ్వ


పనులను పర్యవేక్షిస్తున్న ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ



మురుగునీరు నిల్వవున్న ప్రదేశాల్లో బ్లీచింగ్, రమణక్కపేట ఎస్సీకాలనీలో మలాథియాన్ స్ప్రేయింగ్

ర్యంలో మలాథిన్ స్ప్రేయింగ్, బ్లీచింగ్, డ్రెయినేజిపూడికతీత, మురుగునీరు తొలగింపు తదితర కార్యక్రమాలను శెరవేగంగా చేపట్టారు. ఈవోపీఆర్డీ పి.శంకర్‌రావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కరుణాభాయ్, సర్పంచ్ జుజ్జునూరివెంకమ్మ, కార్యదర్శి యోహాను ఆధ్వర్యంలో గ్రామంలోని పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా కాలనీవాసులు రహదారులను గ్రావెల్‌తో అభివృద్ధిచేసి డ్రెయినేజీలను ఏర్పాటును అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఈవోపీఆర్డీ శంకర్‌రావు మాట్లాడుతూ 14వ ఆర్థికసంఘం నిధులతో సత్వరమే గ్రామంలో అంతర్గత రహదారులను గ్రావెల్‌తో అభివృద్ధిచేసి డ్రెయిన్ల పూడికతీత పనులను చేపట్టాలని సర్పంచ్, కార్యదర్శులను ఆదేశించారు. గ్రామస్థుల నుంచి ఎటువంటి ఫిర్యాదులు వచ్చినా, విషజ్వరాలు వ్యాప్తిచెందినా, కార్యదర్శులపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. సమస్యలపై ఆంధ్రజ్యోతి చొరవకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంతోనే రైతుకు భవిత

ఆగిరిపల్లి : ప్రకృతి వ్యవసాయాన్ని అవలంబిస్తేనే రైతుకు రాబోయేరోజుల్లో మంచిభవిష్యత్ ఉంటుందని, జడ్‌బిఎన్‌ఎఫ్ కన్వీనర్ వి.రెహమాన్ చెప్పారు. మండలపరిధిలోని పలుగ్రామాల్లో శనివారం పెట్టుబడిరహిత ప్రకృతివ్యవసాయ విధానం ద్వారా పండిస్తున్న పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానంలో ప్రధానమైన విత్తనశుద్ధి, తీగపంటల పెంపకం అంతర్‌పంటల సాగు, మిశ్రమపంటల సాగు, లింగాకర్షకబుట్టల ఏర్పాటు, పక్షిస్థావరాల ఏర్పాటువంటి వాటిని పాటించాలని సూచించారు. వరిలో కాలిబాటలు తీయటం, జిగురుపూసిన పసుపు, తెలుపుఅట్టల వినియోగంద్వారా మంచి దిగుబడులు సాధించవచ్చన్నారు.


ఆగిరిపల్లిలో కరివేపాకు తోట పరిశీలిస్తున్న అధికారులు

థెరెసా సేవలు ఆదర్శనీయం



చాట్రాయి : మండలంలోని చనుబండ సెయింట్ జాన్ యుపీస్కూల్లో బాబుజగ్జీవన్‌రామ్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం మదర్‌థెరెసా 107వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ సిస్టర్ ఫ్లోరా, కరస్పాండెంట్ సిస్టర్ మరియన్ కేక్‌కట్‌చేసి విద్యార్థులకు, గ్రామస్థులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో కనకపూడి ఆంధ్రీయ, మోదుగు ముత్తయ్య, కంచర్ల వెంకటేశ్వరరావు, మోదుగు ఏసుపాదం, తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూజివీడు రూరల్‌లో..

నూజివీడుమండలం గొల్లపల్లి జడ్పీ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మదర్‌థెరెసా జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ పాఠశాల ప్రధానోపాధ్యాయినీ దుర్గామల్లేశ్వరి, సీనియర్ ఉపాధ్యాయులు స్టాన్లీ ప్రభాకర్, పి.రవీంద్రలు మదర్‌థెరెసా చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం విద్యార్థులకు వక్తృత్వపోటీలను నిర్వహించారు.

తుక్కులూరు జేబిఎల్‌హోమ్‌లో

తుక్కులూరు జేబిఎల్‌హోమ్‌లో లయన్స్‌క్లబ్ సభ్యులు, వృద్ధులు మదర్‌థెరెసా జయంతిని ఘనంగా నిర్వహించారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మడుపల్లిభాస్కర్‌రావు మాట్లాడుతూ జేబిఎల్ హోమ్‌లో వృద్ధులకు లయన్స్‌క్లబ్ సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్



సభ్యులు వృద్ధులకు రొట్టి, పండ్లు పంచిపెట్టారు.

ముసునూరులో..

మదర్‌థెరెసా సేవలను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషిచేయాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. మదర్‌థెరిసా జయంతిని



మండలంలోని పలు గ్రామాలతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్‌పాఠశాలల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. లోపూడిలోని ఆశ్చర్యపాఠశాలలో ప్రిన్సిపల్ వి.ప్రతాప్, చెక్కపల్లి చైతన్య ఇంగ్లీష్‌మీడియం స్కూల్లో ప్రిన్సిపల్ నాగరాజు, ముసునూరు ఆర్‌సీఎం చర్చిలో, ప్రేరణాలయ స్వచ్ఛందసంస్థ చైర్మన్ సిస్టర్ యాన్, ముసునూరు జిల్లా పరిషత్ వున్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు తోటకూర సాంబశివరావు తదితరులు మదర్‌థెరిసా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.

రైతుబజార్ ధరలు

వంగ - రూ. 23	పచ్చిమిర్చి - రూ.27	కంద - రూ.28
బెండ - రూ. 12	బంగాళదుంప - రూ.16	క్యారెట్ - రూ.28
బీర - రూ.17	చామదుంప - రూ.29	దొండ - రూ.22
కాకర - రూ.12	ఉల్లిపాయలు - రూ.24	ఆకుకూర కట్టలు - రూ.2
టమాట - రూ.37	దోస - రూ.15	చిక్కుడు - రూ.28
		బీట్‌రూట్ -25
		బీన్స్ - రూ.60


వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయసంఘాల నేతలు

మిలియన్ మార్చ్‌కు తరలిరండి..

నూజివీడు రూరల్ : నూతన పింఛన్‌విధానాన్ని రద్దుచేయాలనే ప్రధాన డిమాండ్‌తో సెప్టెంబర్ 1న విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం నుంచి బిషప్ అజరయ్య ఉన్నత పాఠశాల వరకు జరిగే భారీ ర్యాలీలో నూజివీడు మండలం నుంచి అధికసంఖ్యలో ఉద్యోగులు తరలిరావాలని ఉపాధ్యాయసంఘాల నేతలు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద మిలియన్ మార్చ్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. విజయవాడలో సెప్టెంబర్ 1న ఉదయం 10 గంటలకు తుమ్మలపల్లికళాక్షేత్రంవద్ద ర్యాలీగా బయల్దేరిన అనంతరం అజరయ్య హైస్కూల్లో బహిరంగసభ జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో నూజివీడుమండల విద్యాశాఖ అధికారి ఆర్ఎస్‌వి ప్రసాద్, ఎస్టీయూ అధ్యక్షుడు కె.రాజేంద్రప్రసాద్, యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి బి.ఎస్ పార్థ సారథి, డీటీఎఫ్ అధ్యక్షుడు బి.వెంకటేశ్వరరావు, ఎస్టీయూ జిల్లాసభ్యుడు శేఖర్‌బాబు, సీపీఎస్‌సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న దళిత నేతలు

మంత్రి ఆదినారాయణరెడ్డిని బర్తరఫ్ చేయాలి

నూజివీడు : దళితులను కించపరుస్తూ మాట్లాడిన మంత్రి ఆదినారాయణరెడ్డిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని దళితబహుజన పరిరక్షణసంఘం రాష్ట్ర అధ్యక్షుడు అన్నవరపు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం నూజివీడు ఆర్డీవో కార్యాలయం వద్ద డీబీపీఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దళితులను కించపరుస్తూ వివాదస్పద వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. ఆదినారాయణరెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి యాక్ట్ కింద కేసు నమోదుచేయాలని ఆయన డిమాండ్ చేశారు. ధర్నాలో దళితబహుజనపరిరక్షణసంఘం నేతలు అన్నవరపు అవినాష్, మొగదాటిమధుబాబు, చంటిబాబు, కాసులు, కోటేశ్వరరావు, అంబేద్కర్, దళిత జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మేదర సంఘాలకు రుణాల పంపిణీ



నూజివీడు : నియోజకవర్గంలోని చాట్రాయి మండలం చనుబండ గ్రామపంచాయతీ పరిధిలోని మేదరసంఘాలకు నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు లాంఛనంగా రుణాలను పంపిణీ చేశారు. శ్రీశ్రీనివాసామేదరసహకారసంఘం పరిధిలో రెండుగ్రూపులకు కలిపి 30 మంది సభ్యులకు ఒక్కొక్కరికి రూ.3లక్షల చొప్పున రూ.90లక్షలు రుణాలను ఈ సందర్భంగా పంపిణీ చేశారు. కాగా రుణాల మంజూరులో చొరవచూపిన మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావుకు మేదరసంఘాల సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

పేద విద్యార్థులు ఉన్నతశిఖరాలకు ఎదగాలి



చాట్రాయి : పేదవిద్యార్థులు ప్రభుత్వప్రోత్సాహం, దాతల సహకారం వినియోగించుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని అట్లూరిరమేష్ చారిటబుల్‌ట్రస్ట్ చైర్మన్ అట్లూరి రమేష్ అన్నారు. మండలంలోని పోతనపల్లిలో యుపీస్కూల్ ఎస్సీకాలనీస్కూల్లో చదువుతున్న 150మంది పేద విద్యార్థులకు శనివారం నోటుపుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక నేతలు, ట్రస్ట్‌సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జై జై గణేశా..

- వాడవాడలా ఘనంగా గణపతి నవరాత్రులు
- చలువ పందిళ్లలో కొలువుదీరిన గణనాథులు
- భక్తి శ్రద్ధలతో పూజల్లో పాల్గొన్న పిల్లలు, పెద్దలు

తొండమునేకదంతము దోరపుబొజ్జవు.. మెల్లనిచూపుల మందహాసమున్ అంటూ గణనాథుని చల్లని చూపులు కోరుతూ వాడవాడలా గణపతినవరాత్రులను ఘనంగా నిర్వహిస్తున్నారు. నూజివీడు పట్టణంలోని 30 వార్డుల్లో దాదాపు వందకుపైగా ఉత్సవవిగ్రహాలను ఏర్పాటుచేసి చలువపందిళ్ళ నడుమ గణనాథులకు ప్రత్యేకపూజా కార్యక్రమాలతో పట్టణం వేదఘోషతో మారుమోగింది.


నూజివీడు రూరల్ మీర్జాపురంలో పూజలందుకుంటున్న మహాగణపతి

నూజివీడు టౌన్: నూజివీడు ముసలిరామమందిరం వద్ద పసుపుకొమ్ములు, తెల్లజిల్లేడుతో రూపొందించిన విగ్రహం పలువురిని విశేషంగా ఆకట్టుకోగా పండ్లమార్కెట్ సెంటర్లో ఏర్పాటుచేసిన గణనాథుడు, 25వ వార్డులో కౌన్సిలర్ పాదం సత్యనారాయణ ఆధ్వర్యంలోనూ, దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం వద్ద ఏర్పాటుచేసిన గణపతి విగ్రహాలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

ఉత్సవమూర్తులకు నగరోత్సవం

అంగరంగ వైభవంగా నాగగణపతికి నగరోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. నూజివీడు పట్టణంలోని నాగవిఘ్నేశ్వరస్వామి దేవస్థానంలో వినాయకచవితిని పురస్కరించుకుని కల్యాణమహోత్సవాన్ని వేదపండితులు మంత్రోచ్ఛరణల నడుమ ఘనంగా నిర్వహించారు. అనంతరం సాయంత్రం పట్టణంలోని నగరోత్సవ కార్యక్రమాన్ని అశ్వరథం పై ఘనంగా నిర్వహించారు.

ముసునూరులో..

మండలంలోని పలుగ్రామాల్లో వినాయకచవితి పర్వదినాన్ని శుక్రవారం ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. వివిధ గ్రామాల్లోని పలుదేవాలయాలు, ప్రధానకూడళ్లలో గణనాథుల ఉత్సవవిగ్రహాలను ఏర్పాటుచేసి ఉత్సవకమిటీలు ప్రత్యేక పూజలను అంగరంగ వైభవంగా ప్రారంభించారు. మేళతాళాలు, డప్పువాయిద్యాల నడుమ వేదమంత్రాలతో గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ముసునూరు పోలీస్‌స్టేషన్ సమీపంలో ఏర్పాటుచేసిన మహాగణపతి, గోగులంపాడు ఆంజనేయస్వామి దేవాలయంలో ఏర్పాటుచేసిన గణేషుడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. చెక్కపల్లిలో గణనాథులకు ప్రత్యేక అలంకరణతో పూజలు నిర్వహించగా మండలంలోని వివిధ గ్రామాల్లో 80 గణనాథులను ఏర్పాటుచేసి ఆయాఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

నూజివీడు రూరల్‌లో

నూజివీడుమండలంలోని అన్నిగ్రామాల్లో వినాయకచవితిని పురస్కరించుకుని శుక్రవారం వినాయకుడికి భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా జంగంగూడెం, తుక్కులూరు, గొల్లపల్లి, దిగవల్లి, మీర్జాపురం, సీతారాంపురం, మిట్టగూడెం, హనువంతుల గూడెం, బత్తులవారి గూడెం, యనమదల, సుంకొల్లు తదితర గ్రామాల్లో గణపతి నవరాత్రులు ఘనంగా ప్రారంభమయ్యాయి. బొజ్జగణపతికి ఉండ్రాళ్ళు, కుడుములు తదితర పిండి వంటలు నైవేద్యంగా సమర్పించి భక్తులు పూజాకార్యక్రమాలు నిర్వహించారు. గణేశునికి తొమ్మిదిరోజుల పాటు విశేషపూజలు నిర్వహించడంతో పాటు భారీ అన్నసంతర్పణతో పాటు నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

చాట్రాయిలో..



చాట్రాయి : మండలంలో వినాయకచవితి పర్వదినాన్ని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. వ్యాపారులు, చేతివృత్తిదారులు, విద్యార్థులు, అన్నివర్గాల ప్రజలు వినాయకవిగ్రహాలు ఏర్పాటుచేసి పూజలు చేశారు. బూరగ్గూడెం రామాలయంలో ఏర్పాటుచేసిన వినాయకవిగ్రహానికి జడ్పీటీసీ దేశిరెడ్డిరాఘవరెడ్డి, మాజీఎంపీపీ హైమావతి దంపతులు పూజలు నిర్వహించారు. మండలంలో మొత్తం 65 గణేష్‌విగ్రహాలు ఏర్పాటుచేశారని, గణేష్‌నవరాత్రులు ప్రశాంతంగా జరగటానికి అవసరమైన అన్నిముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు పోలీస్‌స్టేషన్ ఇన్‌చార్జ్ శ్రీనివాసరావు తెలిపారు.


ఆగిరిపల్లిలో..

ఆగిరిపల్లి వేదపాఠశాలలో మెట్లకోనేరువద్ద గల శివాలయంలో మట్టివినాయక విగ్రహాలను ఏర్పాటుచేసి పర్యావరణ హితాన్ని చాటిచెప్పారు. స్థానిక శోభనాచలరామకృష్ణభజనమందిరంలో దమ్మన్నమండపంపై ట్యాక్సీస్టాండువద్ద వినాయకనవరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు. ఈదరసెంటర్లో వట్టిగుడిపాడు సెంటర్ రామాలయంలో భారీ వినాయకవిగ్రహాలను ఏర్పాటు చేశారు.




ముసునూరు బీసీ కాలనీలో గణనాథుడు


జంగంగూడెంలో నెమలివాహనంపై..



శివాలయంలో ఎకోఫ్రెండ్లీగణేషుడు వట్టిగుడిపాడులో..



ముసునూరు పోలీస్‌స్టేషన్ సమీపంలో

What is the total number of...

QUANTITATIVE APTITUDE

Direction (1-5): Study the following bar graph and table carefully and answer the given question.

Bar graph shows the number of employees working in YES & YES Publication in different departments and table shows the ratio between male and female employees



Departments	Male	Female
Content	7	18
Typing	2	3
Account	7	8
Production	2	3
Selling	19	6
HR	4	8

1. What is the total number of males working in all the departments together?
(1) 755 (2) 925 (3) 988 (4) 784 (5) None of these

2. What is the number of females working in the HR department?
(1) 458 (2) 428 (3) 436 (4) 400 (5) None of these

3. What is ratio between the total number of males working in the Production department and Selling department?
(1) 8 : 19 (2) 18 : 7 (3) 14 : 15 (4) 17 : 8
(5) None of these

4. In which department is the lowest number of Females working?
(1) Content (2) Production (3) HR
(4) Account (5) None of these

5. What is the total number of employees from all the departments together in YES & YES Publication?
(1) 1500 (2) 1575 (3) 1525 (4) 1625
(5) None of these

6. A man borrows ₹ 3000 at rate of 10% compounded annually. At the end of each year, he pays back ₹ 1000. How much amount should be pay at the end of the 3rd year to clear all his dues?
(1) ₹1583 (2) ₹1789 (3) ₹1600 (4) ₹1683
(5) None of these

7. How many 4 letter words with or without meaning can be formed out of the letters of the word, 'LOGARITHMS', if repetition of letters is not allowed?
(1) 40 (2) 400 (3) 5040 (4) 2520
(5) None of the above

8. In a lottery, there are 10 prizes and 25 blanks. A lottery is drawn at random. What is the probability of getting a prize?
(1) $\frac{1}{10}$ (2) $\frac{2}{5}$ (3) $\frac{2}{7}$ (4) $\frac{5}{7}$ (5) None of these

9. How many five-digit numbers can be formed using the digits 2, 3, 8, 7, 5 exactly once such that the number is divisible by 125?
(1) 0 (2) 1 (3) 4 (4) 3 (5) 5

10. Bipin invested ₹ 1,50,000 in a business. After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same business while Bipin invested an additional ₹ 3,00,000. Due to its rising popularity, Jawed also invested ₹ 5,00,000 in the same. If the profit earned at the end of one year by Bipin is ₹ 37,400 and by Lucky is ₹ 42,000, then find the profit earned by Jawed.
(1) ₹ 25,200 (2) ₹ 28,800 (3) ₹ 31,200
(4) ₹ 32,200 (5) ₹ 34,280

Direction (11-15): In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.

Give Answer if
(1) $x > y$ (2) $x \geq y$ (3) $x < y$ (4) $x \leq y$
(5) $x = y$ or Relation between x and y cannot be established.

11. I. $\sqrt{1225}x + \sqrt{4900} = 0$
II. $(81)^{1/4} y + (343)^{1/3} = 0$



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

12. I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$
II. $y^3 + 9.68 + 5.64 = 16.95$

13. I. $\frac{(2)^5 + (11)^3}{6} = x^3$
II. $4y^3 = -(589 \div 4) + 5y^3$

14. I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$
II. $13y^2 - 18y + 3 = 9y^2 - 10y$

15. I. $(x^{7/5} \div 9) = 169 \div x^{3/5}$
II. $y^{1/4} \times y^{1/4} \times 7 = 273 \div y^{1/2}$

Answers With Explanation

(1-5) :

1. (3) Required total
$= \frac{100}{25} \times 7 + \frac{200}{5} \times 2 + \frac{300}{15} \times 7 + \frac{400}{5} \times 2 + \frac{500}{25} \times 19 + \frac{600}{12} \times 4$
$= 28 + 80 + 140 + 160 + 380 + 200$
$= 988$

2. (4) Required no. of female in HR department
$= 600 \times \frac{8}{12} = 400$

3. (1) Required ratio
$= 400 \times \frac{2}{5} : 500 \times \frac{19}{25}$
$= 160 : 380$
$= 8 : 19$

4. (1) No. of females working in Content department
$= \frac{100}{25} \times 18 = 72$
Production department
$= \frac{400}{5} \times 3 = 240$
HR department $= \frac{600}{12} \times 8 = 400$
Account department $= \frac{300}{15} \times 8 = 160$
∴ Required answer is Content department

5. (5) Required total
$= 100 + 200 + 300 + 400 + 500 + 600$
$= 2100$

6. (4) Let he should pay ₹ x at the third year.
ATQ,
$x = 3000\left(1 - \frac{10}{100}\right)^3 - 1000\left(1 + \frac{10}{100}\right)^2 - 1000\left(1 + \frac{10}{100}\right)$
$\Rightarrow x = 3993 - 1210 - 1100$
$\Rightarrow x = ₹ 1683$

7. (3) 'LOGARITHMS' contains 10 different letters.
Required no. of words
= No. of arrangement of 10 letters, taking 4 at a time.
$= {}^{10}P_4 = \frac{10 \times 9 \times 8 \times 7 \times 6!}{6!}$
$= 5040$

8. (3) Here, n(s) = 10 + 25 = 35
and n(E) = 10
So, P (E) $= \frac{n(E)}{n(S)}$
P (getting a prize) $= \frac{10}{10 + 25}$
$= \frac{10}{35} = \frac{2}{7}$

9. (4) Let us find some of the smaller multiples of 125. They are 125, 250, 375, 500, 625, 750, 875, 1000 ...
A five-digit number is divisible by 125, if the last three digits are divisible by 125. So the possibilities are 375 and 875, 5 should come in unit's place, and 7 should come in ten's place. Thousand's place should contain 3 or 8. We can do it in 2! ways. Remaining first two digits, we can arrange in 2! ways. So we can have 2! × 2! = 4 such numbers.
There are: 23875, 32875, 28375, 82375.

10. (2) Bipin invested ₹1,50,000 in an educational startup.
After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same startup while Bipin invested an additional ₹ 3,00,000.
Total investment made by Bipin
= 150000 × 5 + 450000 × 7 = ₹ 39,00,000
Total investment made by Lucky
= 625000 × 7 = ₹ 43,75,000
Let the number of months for which Jawed made the investment be ₹ a
Ratio of profits
= 3900000 : 4375000 : 500000 a
= 156 : 175 : 20a
Let the total profits be ₹ b
Given, profit earned at the end of one year by Bipin is ₹ 37,440 and by Lucky is ₹ 42,000.
$\frac{156}{156 + 175 + 20a} \times b = 37440$
and $\frac{175}{156 + 175 + 20a} \times b = 42000$
Solving these two equations we get,
$a = 6$
and $b = ₹ 1,08,240$
Profit made by Jawed
= 108240 − 37440 − 42000
= ₹ 28,800

(11-15) :

11. (5) I. $\sqrt{1225}x + \sqrt{4900} = 0$
$\Rightarrow 35x = -70$
$\Rightarrow x = -2$
II. $(81)^{\frac{1}{4}} y + (343)^{\frac{1}{3}} = 0$
$\Rightarrow 3y = -7$
$\Rightarrow y = \frac{-7}{3}$
Clearly, $x > y$

12. (3) I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$
$\Rightarrow \frac{18 + 6x - 12}{x^2} = \frac{8}{x^2}$
$\Rightarrow 6x + 6 = 8$
$\Rightarrow 6x = 2 \Rightarrow x = \frac{2}{6} = \frac{1}{3}$
II. $y^3 + 9.68 + 5.64 = 16.95$
$\Rightarrow y^3 = 16.95 - 15.32$
$\Rightarrow y^3 = 1.63 \Rightarrow y = \sqrt[3]{1.63}$
Clearly, $x < y$

13. (1) I. $\frac{(2)^5 + (11)^3}{6} = x^3$
$\Rightarrow \frac{32 + 1331}{6} = x^3 \Rightarrow \frac{1363}{6} = x^3$
$\Rightarrow x^3 = 227.16$
II. $4y^3 = -(589 \div 4) + 5y^3$
$\Rightarrow y^3 = \frac{589}{4} \Rightarrow y^3 = 147.25$
Clearly, $x > y$

14. (2) I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$
$\Rightarrow 2x^2 - 11x + 12 = 0$
$\Rightarrow 2x^2 - 8x - 3x + 12 = 0$
$\Rightarrow 2x(x - 4) - 3(x - 4) = 0$
$\Rightarrow (2x - 3)(x - 4) = 0$
$\Rightarrow x = \frac{3}{2}, 4$
II. $13y^2 - 18y + 3 = 9y^2 - 10y$
$\Rightarrow 4y^2 - 8y + 3 = 0$
$\Rightarrow 4y^2 - 2y - 6y + 3 = 0$
$\Rightarrow 2y(2y - 1) - 3(2y - 1) = 0$
$\Rightarrow (2y - 3)(2y - 1) = 0$
$\Rightarrow y = \frac{3}{2}, 1$
Clearly, $x \geq y$

15. (5) I. $\left(x^{\frac{7}{5}} \div 9\right) = 169 \div x^{\frac{3}{5}}$
$\Rightarrow \frac{x^{\frac{7}{5}}}{9} = \frac{169}{x^{\frac{3}{5}}}$
$\Rightarrow x^{\frac{7}{5} + \frac{3}{5}} = 169 \times 9$
$\Rightarrow x^{\frac{10}{5}} = 169 \times 9$
$\Rightarrow x^2 = 169 \times 9 \Rightarrow x = 39 - 39$
II. $y^{\frac{1}{4}} \times y^{\frac{1}{4}} \times 7 = 273 \div y^{\frac{1}{2}}$
$\Rightarrow y^{\frac{1}{2} + \frac{1}{2}} = \frac{273}{7} \Rightarrow y = 39$
Clearly, $x \geq y$

ఉద్యోగాలు

గెయిల్ ఇండియా

గెయిల్ ఇండియా లిమిటెడ్- **ఎస్ 3, ఎస్ 5 గ్రేడ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 151
ఎస్ 5 గ్రేడ్ పోస్టులు
ఫోర్‌మన్
విభాగం: ఎలక్ట్రికల్ **ఖాళీలు:** 40
అర్హత: 60 శాతం మార్కులతో డిప్లొమా(ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి
విభాగం: ఇన్‌స్ట్రుమెంటేషన్ **ఖాళీలు:** 35
అర్హత: ఫస్టుక్లాస్ మార్కులతో డిప్లొమా (ఇన్‌స్ట్రుమెం టేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఎలక్ట్రికల్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఎలక్ట్రానిక్స్ / ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్) పూర్తిచేసి ఉండాలి
జూనియర్ కెమిస్ట్ **ఖాళీలు:** 12
అర్హత: 55 శాతం మార్కులతో ఎమ్మెస్సీ(కెమిస్ట్రీ) ఉత్తీర్ణులై ఉండాలి
జూనియర్ సూపరింటెండెంట్
విభాగం: అఫీషియల్ లాంగ్వేజ్ **ఖాళీలు:** 5
అర్హత: 55 శాతం మార్కులతో డిగ్రీ (హిందీ లిటరేచర్)/ డిగ్రీ + డిప్లొమా(ట్రాన్స్‌లేషన్ ఇన్ హిందీ టు ఇంగ్లీష్ వైస్ వర్సా) పూర్తిచేసి ఉండాలి ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.

ఎస్ 3 గ్రేడ్ పోస్టులు
అసిస్టెంట్
విభాగం: స్టోర్స్ & పర్చేజ్ **ఖాళీలు:** 15
అర్హత: 55 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత+ కంప్యూటర్ అప్లికేషన్ స్కిల్స్
అకౌంట్స్ అసిస్టెంట్ **ఖాళీలు:** 24
అర్హత: 55 శాతం మార్కులతో బికాం డిగ్రీ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
మార్కెటింగ్ అసిస్టెంట్ **ఖాళీలు:** 20
అర్హత: 55 శాతం మార్కులతో బిబిఎ/ బిబిఎస్/ బిబిఎం/ బిఎంఎస్ ఉత్తీర్ణత + కంప్యూటర్ అప్లికేషన్స్‌లో బేసిక్ నాలెడ్జ్ & ఎమ్మెస్ ఆఫీస్ పరిజ్ఞానం ఉండాలి
వయసు: దరఖాస్తు నాటికి 18 ఏళ్లు నిండి ఎస్ 5 గ్రేడ్ పోస్టులకు 30 ఏళ్లు, ఎస్ 3 గ్రేడ్ పోస్టులకు 28 ఏళ్లు మించరాదు
ప్రొబెషన్: ఏడాది
ఎంపిక: రాత పరీక్ష, ట్రేడ్ టెస్ట్, స్కిల్ టెస్ట్, కంప్యూటర్ ప్రొఫిషియెన్సీ టెస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.50
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.gailonline.com

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూ్ట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- 24 వారాల **పీజీ డిప్లొమా (ఇండస్ట్రియల్ ఆటోమేషన్ సిస్టం డిజైన్)** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 25 నుంచి
అర్హత: బిఇ/ బిటెక్ ఉత్తీర్ణత
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

మేనేజ్

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్(మేనేజ్)- పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ (అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్) కోర్స్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: రెండేళ్లు
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నిర్వహించే క్యాట్ 2017లో అర్హత పొంది ఉండాలి.
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: 2018 జనవరి 1
వెబ్‌సైట్: www.manage.gov.in

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
• శ్రీ రఘు గ్యాస్ ఏజెన్సీ	ఏరోజుకారోజు	252208	9848824365
• శ్రీసాయి వెంకరాఘవ ఏజెన్సీ	ఏరోజుకారోజు	251644	9966552447

(నూతన గ్యాస్ కనెక్షన్ల మంజూరు కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు)

సినిమాలు

వెంకటేశ్వర-అర్జున్‌రెడ్డి
న్యూప్యాలెస్ - ఫిదా
శ్రీకృష్ణా - వివేకం
వెంకట్రామా - జయ జానకి నాయక

వినగడపలో విషజ్వరాల అదుపునకు చర్యలు

మండల సమావేశం ఆదేశం

గంపలగూడెం : వినగడపలో విషజ్వరాల అదుపునకు వైద్యశాఖాధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ కోటగిరి శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఎంపీపీ అధ్యక్షతన అధికారులు మండల సర్వసభ్య సమావేశం జరిగింది.

ఎంపీపీ మాట్లాడుతూ వినగడప బీసీ ఏరియాలో వైరల్ జ్వరాలు ఎక్కువగా ఉన్నా యన్నారు. వెంటనే వైద్య సిబ్బందిని గ్రామానికి పంపి ఇంటింటి సర్వే నిర్వహించి అవసరమైతే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయాలన్నారు.

కనుమూరు విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద విద్యుత్ పదే పదే ట్రిప్ అవుతోందని, దీనిని అరికట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలని విద్యుత్ ఏఈ పామర్తి నాగరాజును ఆదేశించారు. తోటమూల - చీమలపాడు ఆర్ అండ్ బీ నూతన రహదారి నిర్మాణానికి సంబంధించి కాంట్రాక్టర్ ప్రభుత్వానికి అగ్రిమెంట్ రాయడం జరిగిందని, శంకుస్థాపన చేపడితే పనులు మొదలుపెడతామని ఆర్ అండ్ బీ ఏఈ రాజారావు వివరించారు. మం డలపరిషత్ స్థలంలో నిర్మించిన ఎన్ఎస్‌పి క్వార్టర్స్ శిథిలావస్థకు చేరుకో వడంతో వాటిని పడగొట్టించామని, ఇక్కడే నూతన భవనం నిర్మించాల్సి ఉందన్నారు. స్థలం అసంబద్ధంగా ఉం డటంతో పరిశీలన చుట్టూ ఫెన్సింగ్ వేయ నున్నట్లు ఎంపీడీవో కుర్రా ప్రభాకరరావు తెలిపారు. ఏఈ సురేష్ మహిళా ఎంపీఈవో, కేజీబీవీ స్పెషలాఫీసర్ శ్యామల ఉత్తమ అవార్డులు అందుకున్నారని ఎంపీ డీవో సమావేశంలో తెలిపారు. జడ్పీటీసీ సభ్యుడు దిరిశాల వెంకటకృష్ణారావు, ఎంఈవో సోమశేఖర నాయక్, డీసీఎంఎస్ డైరెక్టర్ చెరుకూరి రాజేశ్వ రరావు, ఎన్ఎస్‌పి ఎడమకాలువ కమిటీ ఛైర్మన్ వై. పుల్లయ్యచౌదరి, మండల ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు రేగళ్ళ వీరారెడ్డి, చతుర్వేదుల శ్రీనివాస రావు, ఊటుకూరు మెడికల్ ఆఫీసర్ వై. పల్లవి, ఏవో వల్లభనేని హరీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కోటగిరి శ్రీనివాసరావు

రోడ్డుపై పశువుల నియంత్రణకు చర్యలు

తిరువూరు : పట్టణంలో ప్రధాన రహదారిపై సంచరిస్తున్న ఆవులు, గెదేలను నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ జి.రఘుకుమార్ శనివారం తెలిపారు. పట్టణంలో విచ్చలవిడిగా తిరుగుతున్న పందులు, రోడ్డుపై ఉంటున్న పశువుల్ని సోమవారం నుంచి పట్టించి దూరంగా విడిచి పెట్టడం జరుగుతుందన్నారు. పట్టణంలో ప్లాస్టిక్ క్యారీబ్యాగులను అమ్మటం, వినియోగించటం చట్టరీత్యా నేరమని, నిబంధలనకు విరుద్ధంగా ప్రవర్తించే వారిపట్ల కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.

అఖిలపక్ష కమిటీ ఆమోదించిన వారికే స్థలం

తిరువూరు : స్థానిక నగర పంచాయతీ పరిధిలో నిర్మించనున్న గృహసముదాయంలో అఖిలపక్ష కమిటీ అమోదించిన లబ్ధిదారులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని నివేశన స్థలాల పోరాట కమిటీ కన్వీనర్ సానికొమ్ము నాగేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. సుందరయ్య భవనంలో శనివారం నివేశన స్థలాల లబ్ధిదారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో స్థలాల పంపిణీ నిమిత్తం 1253 మందిని ఎంపిక చేశారని వారికి స్థలం ఇచ్చేం దుకు ప్రభుత్వం 38 ఎకరాలు కొనుగోలు చేసిందన్నారు. ప్రస్తు తం ప్రభుత్వం కొనుగోలు చేసిన స్థలం లో గృహసమూదాయం లో ఎంపిక చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పంతంగి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో భద్రం, బేగం, పద్మావతి, నాగమ్మ, మరియమ్మ, జాన్‌మీయా, ఆలిబాబా, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడు సోమశేఖరరావు మృతి

తిరువూరు : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కఠారు సోమశేఖరరావు(71)శుక్రవారం ఉదయం మృతి చెందారు. కొత్తగూడెం థర్మల్ పవర్‌స్టేషన్‌లో ఉన్నత స్థాయి బాధ్యతలు నిర్వహించిన ఆయన పదవీ విరమణ అనంతరం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించారు. సోమశేఖరరావుకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జి పరసా రాజీవ్ రతన్, పల్లెపాటి శ్రీనివాసరావు, తాడిశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పలపాటి లక్ష్మీదాసు, టీడీపీ నాయకులు ఏఎంసీ చైర్మన్ తాళ్ళూరి రామారావు, ముత్యాల మధు, సీపీఎం నాయకులు గుళ్ళపల్లి వెంకటరత్నం, వైసీపీ నాయకులు కలకొండ రవికుమార్, శీలం నాగనర్సిరెడ్డి, కాపు సంఘం నాయకులు రామిశెట్టి జగన్నాథం, బెల్లంకొండ హరికృష్ణ, ముత్యాల నాగేశ్వరరావు, కంచి చిన్న అంజయ్య, సింగంశెట్టి రాంబాబు తదితరులు సోమశేఖరావు భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.



కఠారు సోమశేఖరరావు (ఫైల్‌ఫొటో)

ఘనంగా మదర్ థెరెసా జయంతి

తిరువూరు : మదర్ థెరెసా జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు నల్లగట్ల సుధారాణి అన్నారు. శనివారం మదర్‌థెరిస్సా జయంతిని ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేసి స్వీట్లు పంచారు. దేవసహాయం, ఆర్‌సీయం చర్చి ఫాదర్ సుగుణరావు, మాజీ జడ్పీటీసీ గద్దె రమణ మాట్లాడుతూ మదర్‌థెరెసా జీవిత విశేషాలు వివరించారు. గొల్లమందల జిన్నా, మోదుగు వెంకటేశ్వరరావు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. స్థానిక సిద్దార్థ ఇంగ్లీషు మీడియంలో థెరిస్సా జయంతిని నిర్వహించారు. స్కూల్ కరస్పాండెంట్ యూ.చక్రపాణి, రవికుమార్, ఉపాధ్యాయులు పాల్గొని ఆమెకు నివాళి అర్పించారు. పట్టణ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక రమణ మహర్షి ఆశ్రమంలో మదర్ థెరెసా జయంతి నిర్వహించారు. దివ్యాంగులకు దుప్పట్లు అందించారు. లయన్స్‌క్లబ్ పట్టణ అధ్యక్షుడు గంగిరెడ్డి రాధాకృష్ణ, భాస్కారరావు, అడుసుమిల్లి సుబ్రహ్మణ్యం, నాగుబండి రాజేశ్వరరావు, నాళ్ళా సాయిప్రసాదు, కొమ్మినేని రాజేష్‌ఖన్నా, నాగుబండి శ్యాంసుందర్, ఆశ్రమ నిర్వాహకుడు వెంపాటి అబ్రహం తదితరులు పాల్గొన్నారు.



గంపలగూడెంలో



మదర్‌థెరెసా 107వ జయంతిని పీఆర్టీయు శాఖ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మదర్ థెరెసా చిత్రపటానికి పూలమాలలు వేసి పీఆర్టీయు నాయకులు ఘనంగా నివాళుల ర్పించారు. మండల పీఆర్టీయు నాయకులు బూరుగు జమలయ్య, అట్లూరి సుధాకరరెడ్డి, ఎ. శ్రీనివాసరావు, అంజిరెడ్డి, గిరిధర్, గోదా వెంకట్రామయ్య, సుబ్బారెడ్డి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఆయుర్వేద శిబిరం నేడు

తిరువూరు : స్థానిక వాసవిక్లబ్, ఆయుర్వేద విజ్ఞాన వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత ఆరోగ్య శిక్షణ, వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు వాసవి క్లబ్ నిర్వాహకులు తెలిపారు. ఉదయం గం.9ల నుంచి షిర్డిసాయి కల్యాణ మండపంలో శిబిరం జరుగుతుందని, సద్వినియోగం చేసుకోవాలని క్లబ్ సభ్యులు కోరారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

తిరువూరు : విజన్ హైస్కూల్‌లో రామాయణంపై విద్యార్థులకు శనివారం క్విజ్ పోటీలు నిర్వహించారు. తెలుగు ఉపాధ్యాయుడు తోట ఉమామహేశ్వరరావు ఈ క్విజ్ పోటీ నిర్వహించారు. విజేతలకు శ్రీనిధి జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ జయంత్ బహుమతులు అందించారు. విజన్ స్కూల్ యాజమాన్యం అశోక్, సోమశేఖర్, శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ సోమేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

గన్నవరం తరలి వెళ్ళిన అధికారులు

తిరువూరు : గన్నవరంలో ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడికి స్వాగతం పలికే కార్యక్రమంలో పాల్గొనేందుకు మండలం నుంచి వివిధ శాఖల సిబ్బంది తరలి వెళ్ళారు. స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద నుంచి తహసీల్దార్ జి.బాలకృష్ణారెడ్డి, ఎమ్డీవో వీరమాచనేని వరప్రసాదు, పలువురు మహిళలు, ఇతర సంఘాల సభ్యుల్లో బస్సులో గన్నవరం వెళ్ళారు.

మీ ఇంటికి మీ భూమి అర్జీల తక్షణ పరిష్కారం

ఎ.కొండూరు : ఆగస్టు నెలలో నిర్వహించిన మీ ఇంటికి మీభూమి లో ప్రజల నుంచి వచ్చిన అర్జీలు 56 శాతం తక్షణం పరిష్కరించినట్లు తహసీల్దార్ ఎన్. సురేష్‌కుమార్ తెలిపారు. ఈనెల 10వ తేదీ నుండి 22వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించామని మొత్తం 1256 అర్జీలు రాగా 689 అర్జీలను తక్షణ పరిష్కరించామన్నారు. ముఖ్యంగా ఆన్‌లైన్‌లో 1బి, అడంగల్ మార్పులు, కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల మంజూరు చేశామన్నారు. మరికొందరికి మీసేవ ద్వారా అర్జీలు పెట్టుకోవాలన సూచించామన్నారు. పిత్రార్జితం నుంచి వచ్చిన భూములు, అన్నదమ్ముల మధ్య సఖ్యత లేనివాటిని పరిష్కరిం చలేదని ఆయన తెలిపారు. రెవెన్యూ సేవల పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు.

ఆర్లపాడు హైస్కూల్లో వ్యాసరచన పోటీలు

గంపలగూడెం : తెలుగుభాష వారోత్సవాలను పురస్కరించుకుని ఆర్లపాడు జిల్లాపరిషత్ హైస్కూల్లో తెలుగు పండిట్ ఆధ్వర్యంలో వ్యాసరచన, డిబేట్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు ఈనెల 29న బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలుగు పండిట్ వి. వెంకట్రావు తెలిపారు. ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు నర్సిరెడ్డి, తెలుగు పండిట్ జయ, తదితర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో మీ ఇంటికి మీ భూమి

గంపలగూడెం : నెమలి, కొణిజర్ల గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద శనివారం రెవెన్యూ అధికారులు మీ ఇంటికి మీ భూమి గ్రామసభలు నిర్వహిం చారు. నెమలి గ్రామసభలో 11 అర్జీలు, కొణిజర్ల గ్రామసభలో 12 అర్జీలు అధికా రులకు అందజేశారు. అనంతరం రైతులకు ఇ-పాస్ పుస్తకాలను అధికారులు పంపిణీ చేశారు. డిప్యూటీ తహసీల్దార్ షేక్ హుస్సేన్, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ నాగమల్లేశ్వరరావు, సర్పంచ్‌లు ముత్తయ్య, రాణి, ఎంపీటీసీ సభ్యులు వడ్లమూడి వెంకట్రావు, బొల్లా కరుణాకర్, వీఆర్వోలు శ్రీధర్, ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గణపతి నవరాత్రులు

తిరువూరు : పట్టణం, మండలంలోని పలు గ్రామాల్లో గణపతి నవరాత్సోవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. పట్టణంలో పలు సెంటర్లలో ఏర్పాటు చేసిన వినాయ విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక మధిర రోడ్డు సెంటర్‌లో, మున్సిపల్ కార్యాలయం అవరణలో మట్టి గణపతి విగ్రహాన్ని ఏర్పాటుచేసి పూజలు చేస్తున్నారు.



మునిసిపల్ కార్యాలయం వద్ద, పెనుగొలనులో

కోడూరులో అన్నదానం

ఎ.కొండూరు: మండలంలోని కోడూరు గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం రెండో రోజు ఉత్సవ కమిటీ 1200 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ ముఖ్య అతిథిగా పాల్గొని వినాయకుడికి పూజలు చేశారు. అధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా ప్రజల్లో మానసిక స్థైర్యం పెరుగుతుందని, ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలని తహసీల్దార్ సూచించారు. వీఆర్వో మధుబాబు, ఆర్ఐ మోహనరావు, గ్రామపెద్దలు చంద్రశేఖరరావు, మోహనరావు, ఉత్సవకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గంపలగూడెంలో

మండలంలోని గ్రామాల్లో గణపతి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. పర్యావరణ కాలుష్యాన్ని నివారించేందుకు గంపలగూడెం విజ్ఞాన్ విద్యాలయం విద్యార్థులు గంపలగూడెంలోని పలు వీధులలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. పెనుగొలను, ఉటుకూరు, నెమలి తదితర గ్రామాల్లో మట్టి గణపతి విగ్రహాలను ఆయా సెంటర్లలో ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.